XIV

k No. 5

18th December, 1987

Friday

(27 Agrahayana, 1909 S. E.)

THE ANDHRA PRADESH

Legislative Assembly Debates

OFFICIAL REPORT

CONTENTS

		Pages
1. Announcement re: Placing of Answers to Starred and Unstarred Questions on the Table of the House	...	571
2. Starred Questions and Answers	...	571
3. Unstarred Questions and Answers	...	606

Printed by the Director of Printing, Government of Andhra Pradesh
At the Government Regional Press, Vijayawada
1989.

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

PRINCIPAL OFFICERS

Speaker : Sri G. Narayana Rao

Deputy Speaker : Sri A V Suryanarayana Raju

Panel of Chairmen :

1. Sri M. Rajaiah
2. Sri P. Chandra Sekhar
3. Smt. A. Bhanumathi
4. Smt. Y. Sita Devi
5. Sri Azmera Govind Naik
6. Sri Md Jani

Secretary : Sri E. Sadasiva Reddy

Joint Secretaries :
1. Sri A V G. Krishna Murthy
2. Sri C. Venkatesan

Deputy Secretaries :
1. Sri N. Pattabhi Rama Rao
2. Sri P. Satyanarayana Sastry
3. Sri P.V.K.S.N.V. Raghava Sharma

Assistant Secretaries :
1. Sri K. R. Gopal
2. Sri T. Muralidhara Rao
3. Sri V. V. Bhaskara Rao
4. Sri S. Suryanarayana Murthy
5. Sri B. K. Rama Rao
6. Smt. S. G. Sumitra Bai
7. Sri A Iswara Sastry
8. Sri A. Padmanabhan
9. Sri G. Suryanarayana Reddy
10. Smt. M. V. S. Jayalaksmi

Chief Reporter : M. H. Kesava Rao

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
OFFICIAL REPORT

Sixth day of the Ninth Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday, the 18th December, 1987

The House met at Half-past Eight of the Clock

(Mr. Speaker in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS

Dam Across Thungabhadra at 'Sunkesula'

51—

*7902—Q.—Sri P.Chandrasekhar (Mahaboobnagar) —Will the Minister for Major and Medium Irrigation be pleased to state :

(a) whether there is any proposal to construct another Dam across Thungabhadra river at Sunkesula;

(b) if so, the districts to which water will be supplied from that reservoir; and

(c) whether there is any proposal for the utilisation of the water from the said reservoir in Telangana area either through canals or by Lift Irrigation Scheme ?

పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల శాఖమంత్రి (శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి):—(ఎ) అవునండీ. ప్రస్తుతంవున్న సుంకేసుల ఆనకట్టదిగువన తుంగభద్రానదిపై బ్యారేజిని నిర్మించే ప్రతిపాదన వున్నది.

(బి) పాత సుంకేసుల ఆనకట్ట స్థానంలో ప్రతిపాదిత బ్యారేజ్‌ను తిరిగి నిర్మించడం జరుగుతుంది. కర్నూలు, కడప జిల్లాలలోని కె. సి. కాలువ ఆయకట్టు మొత్తానికి ఇది మరింత నమ్మకంగా నీటి సరఫరా చేస్తుంది.

(సి) ప్రస్తుతానికి లేదండీ.

శ్రీ పి. చంద్రశేఖర్ (మహబూబ్‌నగర్) :— తుంగభద్ర నదిలో యెంత నీరు వాడుతున్నదనేది అప్పుడు బచావత్ కమీషన్‌లో చెప్పినారు.

దాని ప్రకారం తుంగభద్ర డాం నుంచి ఆర్డియస్ కెనాల్ ద్వారా మా మహబూబ్‌నగర్ జిల్లాకు నీరు రావడం లేదు. ఈ తెలంగాణాలో వెనుకబడిన మహబూబ్‌నగర్ జిల్లా యేదైతే వుందో దీనికి ఆర్డియస్ కెనాల్ నుంచి నీరు సరఫరా జరగడం లేదు. కనుక యీ సుంకేసుల దగ్గర కట్టే రిజర్వాయరు నుంచి నీరు సరఫరా చేయడంలో అభ్యంతరం యేమిటి? అట్లాగే అక్కడ క్రొత్త ఆనకట్ట కడుతున్నారు కనుక దాని ఆనకట్టను యెక్కువ పెంచుకొని ఆ పెంచుకొనే దానితో చేయాలనే దానికి ప్రతిపాదనను ఇదివరకు కూడా మంత్రిగారు కూడా దాని విషయంలో 2, 3 సార్లు పరిశీలన చేసినారు. కాని యిప్పుడు యీ ప్రతిపాదన లేదని అంటున్నారు. ఈ విషయంలో మంత్రిగారు క్లియర్ చేయాలి.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— ప్రస్తుతానికి సుంకేసుల బేరేజ్ నిర్మాణం, కె. సి. కెనాల్ బేరేజ్ పునఃనిర్మాణం, కె. సి. కెనాల్ అయకట్టు స్టెబిలైజేషన్ ఆర్డియస్‌కు స్టెబిలైజేషన్ కావాలని అడుగుతున్నారు. అది బ్యారేజ్ నిర్మాణం తర్వాత పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ పి. రాంభూపాల్ చౌదరి(కర్నూలు):—సుంకేసుల దగ్గర ఒకబేరేజ్ నిర్మాణంకోసం 1కోటి రూపాయలు కేటాయించడం జరిగింది. కాని బడ్జెట్ లేదు, కాని నేటివరకు అక్కడ కనీసం ఒక లక్ష రూపాయలు కూడా ఖర్చు చేయలేదు. దానికి కారణాలు ఏమిటి? అంతేకాకుండా కె. సి. కెనాల్‌లో వాటర్ స్టోరింగ్ తెస్తే దానికి అక్కడ బేరేజ్ నిర్మిస్తామని అంటున్నారు. అక్కడ బేరేజ్‌ని నిర్మించిన తర్వాత అక్కడ స్టోరేజ్ కెపాసిటీ యెన్ని క్యూసెక్స్ వుంటుంది? ఆ స్టోరేజ్ నుంచి ఆర్డియస్ కెనాల్‌కు వాటర్ యిచ్చే ప్రతిపాదన ఏమైనా వుందా? సుంకేసుల ఆనకట్ట ద్వారా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— ఈ సంవత్సరం దానికి ఒక కోటి రూపాయలు యీ బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. దీనికోసం ఇన్ స్ట్రాస్ట్రక్చర్ తయారు చేసుకోవడం జరిగింది. అంటే సిమెంటు కొనుక్కోవడం స్టీల్ కొనుక్కోవడం యిది అంతా జరిగింది. అతి త్వరలోనే దీని పని ప్రారంభించడం జరుగుతుంది. కాని యింతకు ముందే చెప్పాను. ఆర్డియస్‌కు వాటర్ యిచ్చి స్టెబిలైజ్ చేసే ప్రతిపాదన ఏమీ లేదు.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి (గద్వాల్) :— ఇప్పుడు కె. సి. కెనాల్ క్రింద ఆయకట్టును స్టెబిలైజ్ చేయడానికి ఎగ్జిస్టింగ్ ఆనకట్ట క్రింద బేరేజ్ కట్టామని మంత్రిగారు చెబుతున్నారు. మరి యీ కట్టబోయే బేరేజ్‌యొక్క ఎత్తు ఎంత? దీని ఎస్టిమేటెడ్ కాస్ట్ ఎంత? ఎన్ని టి. ఎం. సి. వాటర్ దీని ద్వారా ఉపయోగించుకోవడానికి నిర్దేశించడం జరిగింది. మీకు కె. సి. కెనాల్ క్రింద యాక్చువల్‌గా ఉపయోగించుకున్న వాటర్ ఎంత? ఇప్పుడు ఆర్డియస్ కాలువ విషయం అడిగినప్పుడల్లా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో అర్థం కావడం లేదు. యాక్చువల్‌గా రూ. 87,500 ఎకరములు రిజిష్టర్డు ఆయకట్టు ఆర్డియస్ కాలువ క్రింద నీరు సప్లయి చేయడానికివుంటే 50,000 ఎకరములకే నీరు అందుతున్నది. 37,500 acres are lying shallow even today.

అటువంటి దానికి మీరు కట్టబోయే దానిలో టెయిల్‌ఎండ్‌కు వాటర్ యివ్వ డానికి లెఫ్ట్‌సైడ్ ఒక కాలువ త్రవ్వడానికి ప్రతిపాదన వుందా? లేకపోతే మీరు కట్టబోయే బేరేజ్ లెఫ్ట్‌సైడ్ కెనాల్ అటువైపు తెలంగాణా ప్రాంతానికి త్రవ్వడానికి మీరు ఆలోచిస్తారా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— ఈ క్రొత్తగా నిర్మించబోయే బేరేజ్‌కు దాదాపు రూ. 16 కోట్లు అవుతున్నది. దీనిలో యీ బేరేజ్ నిర్మాణం తర్వాత దాదాపు 2 టి.ఎం.సి. నీరు నిల్వచేయటానికి ఏర్పాటుచేయవచ్చును. మనవారు చెప్పినట్లు ఆర్డినెన్స్ కాలువ అంటే ప్రభుత్వానికి నిర్లక్ష్యం లేదు. దీనికోసం నేషనల్ వాటర్ యిన్ ప్రాజక్టు క్రింద ఆర్డినెన్సు మొట్టమొదట ప్రయోగాత్మక యివ్వడం జరిగింది. కొంత డబ్బు యిప్పటికీకూడా కేటాయించడం జరిగింది. పనులు జరుగుతున్నాయి. కాని ఎత్తు గురించి అడిగినారు. ప్రస్తుతం ఆ వివరాలు నా దగ్గర లేవు. కె. సి. కెనాల్‌కు యిప్పుడు పోతున్నటువంటి వాటర్ గురించి అడిగినారు. ఇప్పుడు మనకు క్రిష్ణా బచావత్ ఎవార్డ్ కె. సి. కెనాల్‌కు కేటాయించిన నీరు అంతా తుంగభద్రా డైవర్షన్ క్రింద ఎప్పుడో వెడుతోంది. ప్రస్తుతం బేరేజ్ లేకపోవడంవల్ల రైతులు యిబ్బంది పడుతున్నందున ఈ బేరేజ్ నిర్మాణం తలబెట్టబడింది. కేవలం బేరేజ్ నిర్మాణానికి రూ. 16 కోట్లు అని కాకుండా ఈ నిర్మాణంవల్ల కొంత మేలు జరుగుతోంది. ముఖ్యంగా ఇనరేషన్ ఆఫ్ 15 మెగావాట్స్ పవర్‌కూడా ఉత్పత్తి చేయవచ్చును. అదే విధంగా మహబూబ్‌నగర్, కర్నూలు జిల్లా రెండూ కలిపి మార్గాన్ని ఏర్పరచవచ్చును. అదికాకుండా యింప్రూవ్‌మెంట్ ఆఫ్ ఫిషికల్చర్ యాక్టివిటీస్‌కూడా చేయవచ్చును. అంతేకాకుండా ఎక్స్‌పర్ట్స్ కమిటీ ఒపీనియన్ ప్రకారం ఈ క్రొత్త బేరేజ్‌ను నిర్మించ దలచినాము.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— ఇప్పుడు క్రొత్త బేరేజ్ కట్టండని అని అనడం లేదు. ప్రజల సౌలభ్యం కొరకు మేము యింత పవర్ ఇనరేషన్ చేస్తామని అందుకు ఈ కార్యక్రమం చేస్తున్నామని అన్నారు. సంతోషం. కాని ఒక ప్రశ్న మంత్రిగారిని అడుగుతున్నాను. ఒక ప్రాజక్టు కట్టబోతున్నామంటే దానిని గురించి, ఆ ఎత్తు ఎంత? ఎంత వాటర్ స్టోరేజ్ అవుతుంది? అవన్నీ టెక్నికల్‌గా రడీ అయిన తర్వాత ఆ ఎస్టిమేటెడ్ కాస్ట్ ఎంత అవుతుంది? యివన్నీ అయిన తర్వాతనే కదా దానిని ప్రారంభించేది.

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :— వారు కొన్ని వివరాలు అడిగినారు. టి.ఎం.సి.లు నీరు నిల్వ చేస్తున్నామని చెప్పినాను. దాని తర్వాత దాని ఎస్టిమేటెడ్ కాస్ట్ రూ. 16 కోట్లు అని చెప్పినాను. ఒక ఎత్తు విషయం అడిగినారు. అదిఇప్పుడే చెబుతున్నాను.

Sri D K. Samarasimha Reddy :— The fields are lying under water. ఎందుచేతనంటే యిప్పుడు ఎత్తును బట్టి ఎన్ని గ్రామాలు సబ్‌మెర్జ్ అవుతాయో చూసుకోవాలి కదా.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— ఇప్పుడు సబ్‌మెర్జెన్స్ గ్రామాలు ఏవీకూడా తలబెట్టకుండా బేరేజ్ క్రింద మూడు మీటర్లు ఎత్తున ఈ క్రొత్త బేరేజ్

నిర్మాణం చేపట్టబోతున్నాము. దీనివల్ల ఏ గ్రామంకూడా సబ్‌మెర్జ్ కాబోవడం లేదు.

శ్రీ పి. చంద్రశేఖర్ :— మంత్రిగారు ఏదీ సబ్‌మెర్జ్ కాబోవడం లేదని అన్నారు. దీనివల్ల రాజోలీ గ్రామం మొత్తం మునిగే అవకాశం వుంది. యిప్పుడు సుంకేసులకు రాజోలీ ఆనుకొని వుంది. ఈ బేరేజ్ కడితే మొట్ట మొదట దీని క్రింద రాజోలీ గ్రామం ఆయకట్టు మునిగిపోతుంది. మంత్రిగారు లేదని అంటున్నారు.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— అధ్యక్షా! రాజోలీ గ్రామంకు ఏ మాత్రం ముంపు పరిస్థితి ఏర్పడదు. కాని రాజోలీ ఔట్‌స్కర్ట్స్‌లో వున్న కొలాలకు ముంపు పరిస్థితి ఏర్పడుతుంది. రాజోలీకి యిది లింక్‌మార్గంగా ఒక రోడ్డు ఏర్పడుతుందని కూడా సంతోషించాలి. అక్కడ గ్రామాలకు దాని విషయంలో ఆక్షేపణ లేదని అనుకుంటాను.

Regulator to Srisailam Left Canal

52—

*5508—Q.—Sri C. Narsi Reddy (Makthal):—Will the Minister for Major and Medium Irrigation be pleased to state :

(a) whether the construction of regulator for the Srisailam Left Canal was completd; and

(b) whether it is a fact that the regulator has to be constructed at the time of the construction of the project itself; and

(c) if so, why it was not done and the time by which it will be completed?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— (ఎ) లేదండి.

(బి, సి) శ్రీశైలం డామునై క్రెస్టుగేట్ల ఏర్పాటుకు ముందే ప్రధాన రెగ్యులేటరు నిర్మించాలనే తలంపు మొదటవున్నప్పటికిని ఒకసారి క్రెస్టుగేట్లు ఏర్పాటు చేశాక, రిజర్వాయరు మట్టం వరకు పూర్తిగా నీటిని నిల్వ చేయడం మూలంగా పని కాలం తగ్గిపోతుంది.

1987, జూన్‌నాటికి పూర్తి చేయవలసిందిగా నిర్ణయిస్తూ 16-3-84 తేదీన కాంట్రాక్టరుకు పని అప్పగించడమయింది. కాంట్రాక్టరు 8-4-84 తేదీన పని ప్రారంభించారు. పని జరుగుతున్న సమయంలో, ప్రతిపాదించిన కాపర్ డాము వద్దగల లెఫ్ట్ సైడ్ రంధ్రాన్ని గమనించడం జరిగింది. అందుమూలంగా ఆ ప్రాంతంలో కాపర్ డామును నిర్మించడానికి సాధ్యం కాదు. కాపర్ డాము నిర్మాణం ఉద్దేశాన్ని వదులుకోవలసి వచ్చింది. ప్రధాన రెగ్యులేటరుకు పునాదులు త్రవ్వకం పని చేపట్టడం జరిగింది. జులై 1987, నాటికి 40,843 క్యూబిక్ మీటర్ల పరిమాణం త్రవ్వడమయింది. ఇంతవరకు చేసిన పని విలువ సుమారు రూ. 35.00 లక్షలు వుంటుంది.

శ్రీ సి. నర్సిరెడ్డి :— రెగ్యులేటరు నిర్మాణము ప్రాజెక్టుతో పాటుగా 8-40 a.m. జరుగవలసి ఉన్నది. అక్కడ ఎప్పుడూ నీరు వుంటుంది. నీరు వుంది కాబట్టి రెగ్యులేటరు నిర్మాణము జరుగలేదు అని చెబుతున్నారు. ముందుగానే రెగ్యులేటరు నిర్మాణము పూర్తి చేయలేదు. దీనిని వదులుకోవాలనే ఉద్దేశ్యంతోనే మీరు క్రెస్టుగేట్స్ నిర్మాణము మొదట మొదలుపెట్టారు. రెగ్యులేటరు నిర్మాణము వదులుకోవాలనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగా నీరు వారికి యివ్వకూడదనే ఉద్దేశ్యముతో చేసినట్లుగా మాకు కనపడుతున్నది. ఆ విషయము వాస్తవమేనా? దీని ఎస్టిమేట్ కాస్టు ఎంత? ఇప్పటికి 25 లక్షల రూపాయలు ఖర్చు అయినదని మంత్రిగారు చెబుతున్నారు. ఇంకా ఎంత ఖర్చు కావలసి వుంది? ఈ రెగ్యులేటరు నిర్మాణము ఎప్పటికి పూర్తి అవుతుంది?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— నా సమాధానంలో వుంది. శ్రీశైలం డాముపై క్రెస్టుగేట్ల ఏర్పాటుకు ముందే ప్రధాన రెగ్యులేటరు నిర్మించాలనే తలంపుతో 16-3-1984 వ తేదీన కంట్రాక్టరుతో ఎగ్రిమెంటు చేసుకోవడం జరిగింది. అయితే కంట్రాక్టరుకు మొట్టమొదట సంవత్సరానికి 7 నెలలు పని చేయాలని చెప్పి ముందు కాపర్‌డాము నిర్మాణము కోసం ఆదేశాలు యివ్వడం జరిగింది. పని జరుగుతున్న సమయంలో పరిణామించిన కాపర్‌డాము వద్ద గల లెడ్జిపై కేవిటీస్ గమనించడం జరిగింది. చాలా లోతుగా తవ్వలేని పరిస్థితులు ఏర్పడడం నీరు నిలువ చేసేసరికి తవ్వలేని పరిస్థితులు ఏర్పడడం, తరువాత ఇంజనీర్లు ఎగ్జామిన్ చేసి డిస్‌ఫన్స్ చేయమని చెప్పడం జరిగింది. హెడ్ రెగ్యులేటరు నిర్మాణము పని జరుగుతున్నది. కాని సంవత్సరానికి రెండు నెలలు మాత్రమే పని చేయగలుగుతున్నారు. క్రెస్టుగేట్స్ వద్ద ఎప్పుడు 810 అడుగులు నీరు నిలువ ఉండడము వలన పర్కు చాలా స్లోగా జరుగుతున్న మాట వాస్తవమే. నాలుగు సంవత్సరాలలో ఆరు నెలల మాత్రమే కంట్రాక్టరు పని చేయించగలిగాడు. మిషనరీ, ఎర్త్ వర్కు మొదలైన వాటి గురించి ఆరు కోట్ల రూపాయలు ఆని అంచనా వేయడం జరిగింది.

శ్రీ సి. నర్సిరెడ్డి :— ఆరు కోట్ల రూపాయలలో యిప్పటికి 25 లక్షల రూపాయలు ఖర్చు పెడితే హెడ్ రెగ్యులేటరు నిర్మాణానికి మరొక 20 సంవత్సరాలు పడుతుంది. క్రెస్టుగేట్స్ నిర్మాణానికి ముందే హెడ్ రెగ్యులేటరు నిర్మాణము చేయవలసి వుంది. అందువలన కాపర్‌డాము కట్టేందుకు వీలులేని పరిస్థితులు ఏర్పడినవి. హెడ్ రెగ్యులేటరు నిర్మాణము ఎంత కాలములో పూర్తి అవుతుంది.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— నీరు నిలువ చేయకుండా—కాపర్‌డాము క్రెస్టుగేట్స్ ముందే నిర్మించాలని ఎగ్రిమెంటు చేయడం జరిగింది. కాపర్‌డాము కడుతూ వుండగా కేవిటీస్ ఏర్పడడంవలన ఇంజనీర్లు ఎగ్జామిన్‌చేసి డిస్‌ఫన్స్ చేయమన్నారు. కాపర్‌డాము కట్టినట్లయితే సంవత్సరానికి 7 నెలలు పని జరిగి వుండేది. టెక్నికల్ ఎక్స్‌పర్ట్సు ఒపీనియన్ యిచ్చారు. అక్కడ వాటరు నిలువ లేకుండా వుంటే, వరదలు రాకుండా వుంటే సంవత్సరములో

ఏడు నెలలు పని జరిగి వుండేది. హెడ్ రెగ్యులేటరు పని మొదలు పెట్టాము. కాని అనుకోని అవాంతరాలు ఎదురు అవుతున్నాయి. అక్కడ షెడ్స్ వేసుకోనివ్వడం లేదు. అక్కడ షెడ్లు వేసుకుని సరుకు నిలువ చేసుకుందామంటే ఫారెస్టు డిపార్టుమెంటు వారు పర్మిషను ఇవ్వడం లేదు. అక్కడ గుడిసెలు వేసుకింటే ఫారెస్టు డిపార్టుమెంటు వారు వాటిని కాల్చివేయడం జరిగింది. ప్రభుత్వము తంపునుంచి వారితో మూడుసార్లు మాట్లాడి వారికి ఇబ్బందులు లేకుండా చూడవలసిందిగాను, వారి మినిమమ్ రిక్వైర్‌మెంట్సు యిబ్బంది కలుగకుండా చూడవలసిందిగానూ కోరడం జరిగింది. అక్కడ ఫారెస్టు డిపార్టు మెంటు ప్రతిబంధకాలుపలన నిర్మాణములో ఆలస్యమవుతున్నది.

శ్రీ సి. నర్సిరెడ్డి :— ఈ హెడ్ రెగ్యులేటరు నిర్మాణము జరుగు తుందా? లేదా? ఎప్పటికి పూర్తి అవుతుంది?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— 1991 సంవత్సరము నాటికి హెడ్ రెగ్యు లేటరు నిర్మాణము పూర్తి చేస్తామని రివైజ్డ్ ప్రోగ్రాము కంట్రాక్టరు యిచ్చాడు. ఇచ్చినటువంటి ప్రపోజల్సు పరిశీలిస్తున్నాము. రెన్యువల్ చేయాలా లేదా అనే విషయం ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

శ్రీ యస్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట) :— శ్రీశైలం లెఫ్ట్ బ్యాంకు కెనాల్‌మీద కాలువలు త్రవ్వుతున్నారు. కాలువలకు ఎంత కేటాయించారు? ఎంత ఖర్చు పెట్టారు. ఎప్పటిలోగా పూర్తి అవుతుంది? లిఫ్ట్ ఇరిగేషను అని ఇంతకు ముందు చెప్పినారు. లిఫ్ట్ ఇరిగేషనా? టన్నెలా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— కాలువలు గురించి 74 కోట్ల రూపాయలు ఎడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ యివ్వడం జరిగింది. 25 కోట్ల రూపాయలు యిప్పటికి ఖర్చు అయినది. లిఫ్ట్ ఇరిగేషనా, టన్నెలా అనే విషయంమీద— గత నవంబరు మాసంలో జరిగిన కేబినెట్ మీటింగులో ఎక్స్‌పర్ట్సు ఒపీనియన్ తీసుకోవాలి అని అనుకున్నాము. హరియానాలో లిఫ్ట్ ఇరిగేషన్ పెట్టారు. బియాస్ సట్లజ్‌మీద లిఫ్ట్ ఇరిగేషనుకు సంబంధించిన ఇంజనీర్లు వారి ఎక్స్ పర్ట్సు ఒపీనియన్ తీసుకునేందుకు ఒక కమిటీ ఏర్పాటుచేసి 1988 మార్చిలోగా ఎక్స్‌పర్ట్సు ఒపీనియన్ యిచ్చినట్లయితే లిఫ్ట్ లేక టన్నెలా అనేది తేలుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ యం. భాగారెడ్డి (జహీరాబాద్) :— గౌరవనీయులైన మంత్రి గారు లెఫ్ట్ బ్యాంకు కెనాల్ గురించి వారు చెబుతున్నటువంటి విషయాలమీద శంకించవలసి వస్తున్నది. హెడ్ రెగ్యులేటరు 1991 సంవత్సరము నాటికి పూర్తిఅవుతుందని చెబుతున్నారు. టన్నెలా, లిఫ్ట్ ఇరిగేషనా అనే విషయంలో ఆల్ పార్టీ లీడర్సు సమావేశములో డిసైడు చేసిన తరువాత లిఫ్ట్ ఇరిగేషనా, లేక టన్నెలా అని అంటారేమిటి? విజయవాడకు ట్రైనులో వెళ్ళుతూ వుంటే మనం కాలువలు తవ్వడం చూశాం. తమరు కూడా చూసే వుంటారు అధ్యక్ష, కెనాల్స్ మీద 25 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినాము అని చెబుతున్నారు. యింతవరకు హెడ్ రెగ్యులేటరు నిర్మాణము పూర్తి కాలేదు..... ఇబ్బందులు

ఏమయినా వస్తే ప్రతిపక్షాలవారితో కూడా చర్చించండని ఎన్నోసార్లు చెబుతున్నాము. ఏ యినా అవసరం వుంటే చెప్పండి. ఈ యిస్యూ ఒక్క ప్రభుత్వం వారిదే అని అనను. ఇబ్బందులు ఏమయినా వుంటే, కలసి కూర్చొని మాట్లాడుకుందాం. నేను ఢిల్లీ వెళ్ళినప్పుడు, నేనూ, సమరసింహారెడ్డి గారు ఫారెస్టు మినిస్టరును కలిసాము. వారు కొంత యిన్‌ఫర్మేషన్ కోసం ఒక క్వశ్చనీర్ పంపారు. దాన్ని ప్రెస్‌కు యివ్వకుండా, శాసనసభ అయిన తరువాత ప్లానింగ్ కమీషన్ మెంబర్స్‌తో మినిస్టర్‌గారితో మాట్లాడి, గవర్నమెంటు ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌కు పంపిన క్వశ్చనీర్‌ను వారికి యిచ్చాము. ప్రభుత్వం కావాలంటే ప్రతిపక్షాల వారి సహకారం కూడా తీసుకొని ఎంత త్వరగా వీలయితే అంత త్వరగా చేయవలసి వుంటుంది. ఫారెస్టువారు, గుడిసెలను కాలబెట్టారు. కనుక చేతులు ముడుచుకొని కూర్చున్నామంటే, లక్షలాది ఎకరాలకు నీరు యిచ్చే ఈ స్కీమును ఢిలే చేస్తే, అందువల్ల ఎస్టిమేట్స్ పెరుగుతాయి. రేట్స్ ఆఫ్ షెడ్యూల్స్ కూడా పెరుగుతాయి. హెడ్ రెగ్యులేటర్ కొరకు రూ. 8 కోట్లు కేటాయించారు. సంవత్సరం తరువాత రూ 16 కోట్లు కావచ్చు. ఢిలే కాకుండా వుండడం కోసం మా అందరి సహాయ సహకారాలను తీసుకొని ప్రాబ్లమ్స్‌ను సాల్వ్ చేసుకోడానికి ప్రయత్నం చేయాలి. రూ. 35 లక్షలు ఖర్చు చేశామనడం విచారకరమైన విషయం. మీకూ, మీ ప్రభుత్వానికి యింటరెస్టు లేనట్లుగా కనబడుతున్నది.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— అధ్యక్షా, ఈ ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వంయొక్క లక్ష్యాన్ని, చిత్తశుద్ధిని ఏమాత్రం శంకించవసరం లేదు. ఎందుకంటే అఖిలపక్ష పార్టీల మీటింగ్ పెట్టి ప్రతిపక్షాలు చెప్పినట్లుగా రెగ్యులేటర్ నిర్మాణం ప్రభుత్వం ఆపకుండా ఒరుపుతోంది. కానీ కొన్ని ప్రతిబంధకాల వలన స్లో ప్రోగ్రెస్ జరిగిందని ఒప్పుకుంటున్నాను. తరువాత, టన్నల్ విషయంలో వెస్ట్ జర్మనీ ఫర్మ్‌తో, ప్రాజెక్టు రిపోర్టును తయారు చేయడానికి ఒప్పందం కుదుర్చుకుంటున్నాము. దానికోసం రూ. 80 లక్షలకు ఫారిన్ ఎక్స్‌ఛేంజ్ యివ్వవలసిందిగా గవర్నమెంటు ఆఫ్ ఇండియా వారిని కోరడం జరిగింది. భారత ప్రభుత్వం వారు వెస్టు జర్మనీ ఫర్మ్ కోసం ఫారిన్ ఎక్స్‌ఛేంజ్ యివ్వడానికి ఒప్పుకోవడం కూడా జరిగింది. కాని రీసెంట్‌గా దాన్ని కూడా రిజెక్టు చేస్తూ లెటర్ పంపించడం జరిగింది. దాన్ని గురించి ప్రతిపక్ష నాయకులు ఏదయినా సహాయంచేస్తే సంతోషిస్తాను. అందుకు కావలసిన డిటెయిల్స్ యిస్తాను. వెస్టు జర్మనీ ప్రాజెక్టుకు కావలసిన ఫారిన్ ఎక్స్‌ఛేంజ్, ఫీజిబిలిటీ రిపోర్టులను వారు వెళ్ళి తీసుకువస్తే ప్రభుత్వం సంతోషిస్తుంది.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి :— అధ్యక్షా, ఈ సంవత్సరం పనిని ఆపుచేయండని గవర్నమెంట్ యిన్‌స్ట్రక్షన్స్ యిచ్చింది. హెడ్ రెగ్యులేటర్ పనిని ఆపుచేయండని గవర్నమెంట్ ఇన్‌స్ట్రక్షన్స్ యిచ్చిందా? పని చేయలేదు అంటున్నారు. అసలు పర్మిషన్ యివ్వాలి కదా.

శ్రీ యం. బాగారెడ్డి :— అధ్యక్షా! వెస్టు జర్మనీ గ్లోబల్ టెండర్స్ ఏ తారీకున కాల్‌ఫర్ చేశారు? పోలెండ్ ఫర్మ్ ఒకటి రూపీ పేమెంట్‌తో చేస్తామని చెప్పిన మాట వాస్తవమా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— అధ్యక్షా: రెండు, మూడు ఫర్మ్స్ పని చేస్తామని ఆఫర్ యిచ్చిన మాట వాస్తవమే. కాని ఫారెన్ ఎక్స్చేంజ్ యిబ్బందులవల్ల చేసులేకపోతున్నాము. కన్‌స్ట్రక్షన్ పనిని నిలిపి వేయండని చెప్పలేదు. రేపో, మరునాడో, కంట్రాక్టును రెన్యూ చేయాలా, కొత్త కంట్రాక్టర్‌ను పెట్టాలా అనేది ఆలోచన చేస్తున్నాము.

శ్రీ యస్. ఇంద్రసేనారెడ్డి :— అధ్యక్షా: ఈ ఏడు ఎండా కాలంలో చెరువులో నీరు లేకున్నా పని ప్రారంభించలేదు.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— అధ్యక్షా: వాటర్ 1810 కి బిలో వుందో లేదో చెక్ చేసుకోమనండి. 1810 కి కిందకి డిప్లీట్ చేస్తేనే వర్క్ టేకప్ చేయడానికి సాధ్యపడుతుంది.

శ్రీ యస్. ఇంద్రసేనారెడ్డి :— అధ్యక్షా: నీరు 1810కి తగ్గదు. మనం హెడ్ రెగ్యులేటర్ కట్టము.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి: — అధ్యక్షా: పోలెండు ప్రభుత్వం నుండి ఆఫర్ ఏమీ రాలేదు. ఇండియాలో వున్న ఏజన్సీ ముందుకువచ్చింది. ప్రభుత్వ వుద్దేశ్యంలో అప్పుడు లిఫ్టు ఇరిగేషన్ వుంది కనుక టన్నల్ స్కీమ్‌ను గురించి ఆలోచించలేదు.

శ్రీ యం. భాగారెడ్డి:— అధ్యక్షా: ఒక ఫర్మ్ ముందుకు వచ్చి పోలెండ్ ఫర్మ్ నుండి కొలాబరేషన్ వుండి, రూపీ పేమెంట్‌తో పని చేస్తామని అన్నా, ప్రభుత్వం వెనుకకు పోయే అవసరం ఏమి వుంది? అటువంటి ఆఫర్ వచ్చిందా, లేదా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి:— అధ్యక్షా: అటువంటి అఫర్ ఏదీ రాలేదు. కానీ, ఇండియాలో వున్న ఒక ఏజన్సీ మాత్రం ఫారిన్ ఫర్మ్స్‌తో అగ్రిమెంట్ కుదుర్చుకుని కార్యక్రమాన్ని చేపడతామని, తమకు ఆ బాధ్యతను అప్పగించ మని కోరింది. కాని ఆ తరుణంలో ఈ ప్రభుత్వం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ను గురించి సీరియస్‌గా ఆలోచిస్తూ వుండడంవల్ల ఈ యొక్క టన్నల్ విషయం జాప్యం చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను.

శ్రీ యస్. రాఘవరెడ్డి (నక్రెకల్):— అధ్యక్షా: లిఫ్ట్ ఇరిగేషన్‌ను చేపట్టడము అని ఇదివరలో అసెంబ్లీలో చెప్పారు. ఇప్పుడేమో అది నిర్ణయం కాలేదని అంటున్నారు. రెగ్యులేటర్ నిర్మాణం కోసం రూ. 3 కోట్లు కేటా యించామని, త్వరలో నిర్మాణం అవుతుందని మాకు చెప్పారు. డ్యామ్‌కు యిబ్బందులు ఏర్పడడం వల్ల నిర్మాణం ఆపామనీ, చేయడం లేదని అంటు న్నారు. కాపర్ డ్యాం నిర్మాణంలో యిబ్బందులు వచ్చినా చేయడానికి వీలు వున్నదని ఇంజనీర్లు చెప్పారు. రెగ్యులేటర్‌ను నిర్మించడంలో ఆలశ్యం జరగడానికి గల కారణాలను అర్థం చేసుకోలేక పోతున్నాను. భాగారెడ్డిగారు, ఏమి చెబుతున్నారంటే, తక్షణమే టన్నల్‌కు కావలసిన పర్మిషను తెస్తామని అంటున్నారు. క్వశ్చనీర్‌కు కావలసిన వివరాలు వ్రాసి యిస్తే, రెండు లేక

మూడు మాసాలలో క్లియరెన్సు ఇస్తుంది. టన్నల్‌ను ప్రారంభించడానికి అభ్యంతరం లేదని మీ ప్రభుత్వం ఎందుకు చెప్పకూడదు? ఫారిన్ ఎక్స్‌పెండ్, క్లియరెన్సును తెచ్చే బాధ్యతను తీసుకుంటే, వారికి కావలసిన వివరాలను మీరు ఇవ్వండి. ఆలశ్యం చేయడానికి కారణం ఏమిటి? మరొకటి, నాలుగు మాసాల టైమ్ ఇచ్చి, చేయక పోతే, బాధ్యతను వారి మీద వుంచి ఆ తరువాత లిఫ్టు ఇరిగేషన్ విషయంలో అయినా ఫారిన్ ఎక్స్‌చేంజ్ సమస్య వస్తుంది, మిషనరీ సమస్య కూడా వుంది. దేశంలో వున్న చిన్న యంత్రాలు ద్వారా లిఫ్టు ఎలా సాగిస్తారు? దానికి ఒప్పుకోడానికి వున్న ఫీజిబిలిటి ఏమిటో వివరించండి.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి:— అధ్యక్షా! గౌరవనీయులైన రాఘవరెడ్డి గారి సూచనను తప్పకుండా పాటిస్తాను. ఎక్స్‌పర్ట్సు కమిటీని ఆల్ ఇండియా లెవెల్‌లో వేయడం జరిగింది. గత క్యాబినేట్ మీటింగ్‌లో డెసిషన్ తీసుకోవడం జరిగింది కనుక, వారు లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్, టన్నల్ స్కీమ్‌గురించి యిచ్చేరిపోర్టులను ప్రతిపక్ష నాయకులకు అందజేస్తాము. లిఫ్టుఇరిగేషన్ స్కీమ్ గురించి రాఘవరెడ్డిగారు అడిగారు. వారికి నేను సవినయంగా ఒక విషయం మనవి చేస్తాను. దీనిలో ఫారెన్ ఎక్స్‌చేంజ్ యిన్‌వాల్వ్‌మెంట్ వుంది. కనుక దేశీయ పంప్స్ గురించి ఆలోచన చేశారు. అవికూడా, ఇప్పుడున్న కెపాసిటీతో బ్రీడ్యూస్ చేస్తే చాలదు కనుక హైకెపాసిటీతో బ్రీడ్యూస్‌చేసి యివ్వగలరా అని కొన్ని ఫర్మ్సని అడిగాము. ఒక ఫర్మ్ ముందుకు రావడం జరిగింది. వారితో సంప్రదింపులు జరిపాము. ఇందులో లిఫ్టు ఇరిగేషన్‌కు రూ. 350 కోట్లు వుంది అధ్యక్షా. సంవత్సరానికి రూ. 24 కోట్లు చొప్పున 10 సంవత్సరాల్లో రూ. 240 కోట్లు, అంటే మొత్తం రూ. 600 కోట్లు అవుతుంది. టన్నల్ స్కీమ్‌కు కూడా రూ. 600 కోట్లు అవుతుంది కనుక ఎక్స్‌పర్ట్సు కమిటీ ఏది నిర్ణయిస్తే దాన్ని తీసుకోవడానికి సిద్ధంగా వున్నాము. మార్చిలోగా రిపోర్టు యివ్వవలసిందిగా చెప్పడం జరిగింది.

శ్రీ ఆర్. దామోదరరెడ్డి (తుంగతుర్తి):— 27 వ కె. ఎం. నుంచి 69-00 a.m.
రీచెస్ కోటేశ్వరరావు, సాంబశివయ్య అనే కాంట్రాక్టర్లకు ఇచ్చారు. సాంబశివయ్య దేశవరం సర్పంచి. 85 లో ఇచ్చారు. 85 నుంచి ఇప్పటి వరకూ ఒక లక్ష రూపాయలు కూడా వారు వెచ్చించలేదు. మళ్ళీ దానిని రివైజు చేసేదానికి 2 కోట్లు రూపాయలు వరకు పెంచించి చేస్తున్నట్టు తెలిసింది, అది నిజమేనా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి:— ప్రత్యేక ప్రశ్న వేస్తే ఆన్సరు ఇస్తాను.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:— క్వశ్చను ఒకటి వచ్చింది. మంత్రి గారి జవాబు ఇంకో వర్ధతిలో పోయింది. ఈ మంత్రిగారికి మాతో బాటు 1984 ఆఖరిదాకా ఉన్నప్పుడు వారికి బాగా తెలుసు దీనిలో వున్న విషయం. 1981 లో అఖిల పక్ష సమావేశములో అక్కడ తక్షణం రెగ్యులేటర్ పూర్తి చేయాలి అన్న మాటకాదు. అనడానికి వీలులేదు. అంత జరిగినాక అప్పుడు అక్కడ కట్టే స్థలము విషయంలో కూడా నేను, రాజేంద్రకుమార్‌గారు అప్పుడు

శ్రీశైలము చీఫ్ ఇంజనీరుగా వున్నారు, వారు, రామన్, ప్రిన్సిపల్ సెక్రటరీ, ఇరిగేషన్ అండ్ పవర్, వారు మన రాజారావుగారు నలుగురము సైటుని కూడా చూడడం జరిగింది. అక్కడ టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్‌ని పిలిచి మాట్లాడటం కూడా జరిగింది. ఫ్లోటింగు ఫండ్సు వేసి అక్కడ కడతామని అని అక్కడ అధికారులు చెప్పడం జరిగింది. మూడు సంవత్సరాలలో రెగ్యులేటర్ పూర్తి చేస్తాము, ఒకసారి క్రెస్టుగేట్సు నిర్మాణము పూర్తి అయితే రెగ్యులేటర్ కట్టడం అసాధ్యం అని అప్పుడు అభిప్రాయం వ్యక్త పరిచారు. పూర్తి చేస్తాము అని అప్పుడు ఆ డిపార్టు మెంటువారు చెప్పారు. మరి ఈ రోజు వచ్చి కేవిటీ వచ్చింది అంటున్నారు. కేవిటీ వచ్చింది అక్కడ కాదు ఈ గవర్నమెంటులో వచ్చింది. ఈ గవర్నమెంటుకి చిత్తశుద్ధి లేదు. మంత్రిగారు ఈ రోజు వచ్చి రెగ్యులేటర్ కట్టడానికి ప్రాబ్లమ్ వుంది ఎందుకంటే క్రెస్టు గేట్సు పూర్తి అయినాయి కాబట్టి అంటున్నారు. క్రెస్టు గేట్సు కట్టని క్రితమే మేము చెప్పాము. ఫ్లోటింగు ఫండ్సు లోపల రెగ్యులేటర్ మేము పూర్తి చేస్తామని అని అప్పుడు అన్నారు. రెగ్యులేటర్ పూర్తి చేస్తారా?

(జవాబు లేదు.)

శ్రీ జె. చిత్తరంజన్‌దాస్ (కల్వకుర్తి):— శ్రీశైలము ఎడమ కాలువకి లిఫ్టు ఇరిగేషన్ వరకు అచ్చంపేట, కల్వకుర్తి, నాగర్ కర్నూలు ప్రాంతాలకు నీరు ఇస్తామని ముఖ్యమంత్రిగారు, మంత్రులు వాగ్దానంచేశారు. సర్వే కూడా అప్పుడు పూర్తి అయింది. సర్వేలో ఏమైనా రిపోర్టు వచ్చిందా? నీరు ఇవ్వడానికి మీకు ఉద్దేశం ఉందా, లేదా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి:— వారు అడిగింది సెపరేట్. కల్వకుర్తి లిఫ్టు ఇరిగేషన్ గురించి అడిగారు. దానికి పెర్‌లిమినరీ రిపోర్టు తయారయి పోయింది. డిటేల్డు ఇన్‌వెస్టిగేషన్ జరుగుతోంది.

శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట్):— చెన్నారెడ్డిగారి ప్రభుత్వ హయాములో ప్రారంభమైన ఈ స్కీములో కొంతమంది ఇంజనీర్లు మన రాష్ట్రానికి సంబంధించిన వారు కేంద్రంలో ఉన్నటువంటి తత్సంబంధమైన అధికారుల తోటి ఇది పొలిటికల్ పోరాటగాండ కోనము పెట్టబడినటువంటి ఈ స్కీమే లెఫ్టు బాంకు కెనాల్ అనేది, ఇది అయ్యేది కాదు పొయ్యేది కాదు, కాలయాపన చేయండి అనే విధమైన ఇంప్రెషన్ కలిగించారు అనే ఆలోచన వుంది. దీనిని మీరు థరోగా ఇన్‌వెస్టుగేట్ చేస్తారా? దాని మూలంగానే ఈ స్కీమ్‌కి ఇట్టి దుర్గతి పట్టింది' ఈ విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి:— గత ప్రభుత్వం ఏ ఉద్దేశ్యంతో ఏమి చెప్పారో నాకు తెలియదు. ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో చేయాలని చెప్పి కార్యక్రమానికి పూనుకుంది. అందుకోసం ఈ కాలువల పని మూడో రివర్ వరకూ జరుగుతూవుంది. ఎడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ఇచ్చి ఈ కాలువలు

పని చేయడం జరుగుతోంది. ఈ రిగ్యులేటర్ నిర్మాణం పని ఆపలేదు. తప్పనిసరిగా కార్యక్రమం ప్రారంభం చేయడం జరుగుతుంది.

Sri Basheeruddin Babukhan (Bodhan) :— The Minister stated that in the beginning the Forest Department came in the way of work at the regulator. Has the Central Department of Forest and Environment protection taken any objection to this work on that spot; if so what steps the State Government has taken to overcome the objections raised by the Central Department ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— అధ్యక్షా! కేంద్రమంత్రి భజన్‌లాల్‌గారు ఈ ఫారెస్టు క్లియరెన్సు ఇవ్వము అని చెప్పి వర్కుస్టాప్ చేయమని ఉత్తరం వ్రాయడం జరిగింది. ఉత్తరంలో కారణం ఏమి ఉంది అంటే మీరు ఇంత వరకు ఫారెస్టు క్లియరెన్సును గురించి మమ్మలను కోరలేదు అని వారు వ్రాయడం జరిగింది. దానికి వెంటనే జవాబు కూడా ఇవ్వడం జరిగింది. దాదాపు 24 హెక్టార్లు ఈ రిగ్యులేటర్ నిర్మాణం కోసం అవసరం ఉందని చెప్పి ఇంతకు ముందు గవర్నమెంటాఫ్ ఇండియాకు పంపించడం జరిగింది. దాని తరువాత కాంప్రహెన్సివ్‌గా టోటల్ ప్రోజెక్టుకి ఎంత కావాలి అని అడిగితే 520 హెక్టార్లు క్లియరెన్సు కావాలని చెప్పి సెకండు లెటరు కూడా వంపించడం జరిగిందని వారికి ప్రత్యుత్తరం ఇవ్వడం జరిగిందని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం. భాగారెడ్డి :— ఇప్పుడు రాఘవరెడ్డిగారు నా మీద కొంత బాధ్యత మోపారు. అందువల్ల నేను రెండు మూడు ప్రశ్నలు గౌరవ మంత్రిగారిని అడగదలచుకున్నాను.

మిస్టర్ స్పీకర్ :— ఈ విషయంలో అపోజిషన్ పార్టీలవారితో మీటింగు మంత్రిగారు ఏర్పాటు చేయాలి.

శ్రీ ఎం. భాగారెడ్డి :— ఆ మీటింగు పెట్టేది నేను కాదు. ఇప్పుడు శ్రీశైలం ప్రోజెక్టు హెడ్ రెగ్యులేటర్ పనిపూర్తి చేయడానికి ఫారిన్ఎక్స్చేంజ్ అనేది ప్రభుత్వం సృష్టించిన సమస్య. దానంతట అది వచ్చిందికాదు. ప్రభుత్వం లేని దానిని క్రియేట్ చేస్తున్నారు. ఇండిజినస్ ఫరమ్ ఫారిన్ ఎక్స్చేంజ్ లేకుండా ఆ పని పూర్తి చేయమని అంటుంటే దానికి ప్రభుత్వం ఒప్పుకోవడం లేదు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వానికి శ్రీశైలం ప్రోజెక్టుకు సంబంధించిన పని పూర్తి చేయాలని చిత్తశుద్ధి లేవట్లు కనిపిస్తున్నది. కేంద్ర ప్రభుత్వం వారు వ్రాసిన లెటర్సు కూడా నా దగ్గర ఉన్నాయి. ఇప్పుడు సింగూరు ప్రోజెక్టు విషయంలో కేంద్రం వారు ఒక షరతు పెట్టారు. సింగూరు ప్రోజెక్టు క్రింద ముంపుగిపోయే 40 ఎకరాలకు కాంపెన్‌సేషన్ యిచ్చిన తరువాతనే ప్రోజెక్టు పని మొదలు పెట్టాలని అన్నారు. అయినా అట్లా యీ ప్రభుత్వం రిహాబిలిటేషన్‌పై ఖర్చు పెట్టడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం వీలున్నచోట ప్రోజెక్టు పనులు పూర్తి చేస్తున్నది.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— గౌరవ సభ్యులు చెప్పినదే నిజం అంటే ఎట్లాగు! భజన్‌లాల్‌గారు వ్రాసిన లెటర్ కాపీ నా దగ్గర ఉంది. అది నిజం కాదంటే ఎట్లాగు!

శ్రీ ఎం. బాగారెడ్డి:— శ్రీశైలం ప్రాజెక్టు పని పూర్తి చేయడం రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత కాబట్టి దీనికి సంబంధించిన చీఫ్ ఇంజనీరును పిలిపించి మంత్రిగారు మీటింగు పెట్టండి. అట్లా కాకుండా లెటరు కేంద్ర ప్రభుత్వం వారికి వ్రాసాము ఏమైనా చేసుకోండి అంటే కాదు. ప్రభుత్వం యీ శ్రీశైలం ప్రాజెక్టు పనిని చిత్తశుద్ధితో పూర్తి చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:— ఈ శైలం ప్రాజెక్టు పనులు యీ సంవత్సరం ఏమైనా చేసారా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి:— ఈ సంవత్సరం ఏ పనీ జరుగలేదు. రిజర్వాయర్‌లో 810 అడుగుల లెవెల్ వరకూ నీరు వుంది. అంతకు తక్కువ కాలేదు. అందువల్ల పని జరుగలేదు. రెగ్యులేటర్ పని మొదలు కావాలంటే నీరు తగ్గవలసి వుంటుంది.

శ్రీ నాయుని నరశింహారెడ్డి (ముషీరాబాద్):—మంత్రిగారు,ప్రభుత్వం యీ శ్రీశైలం ప్రాజెక్టు రెగ్యులేటర్ మొదలైన పనుల విషయంలో చిత్తశుద్ధితో పూర్తి చేయడానికి ప్రయత్నిస్తున్నదని అంటున్నారు. కాని యీ ప్రాజెక్టు పని ముందుకు సాగడానికి గాను అప్పోజిషన్ పార్టీలవారినందరినీ పిలిచి ఒక మీటింగు ఏర్పాటు చేస్తే మేమందరము కూడా మంత్రిగారి వెనుక ఉంటాము. ఎందుకంటే యీ ప్రాజెక్టు కట్టడంలో కాలయాపన చేయకూడదు. అసలు యీ ప్రభుత్వం తెలంగాణామీద ఏమి శ్రద్ధ తీసుకుంటున్నది? నల్లగొండ జిల్లాలోని దేవరకొండ ప్రాంతం పెర్మనెంటుగా కరువు ప్రాంతం. నల్లగొండ జిల్లా కరువుజిల్లా. అయినా నల్లగొండ జిల్లాలో కాలువలు తవ్వి నీరు వస్తున్నట్లు చూపించారు. ఇదంతా పొలిటికల్ స్టంట్‌గా వుంటున్నది. కాబట్టి యీ శ్రీశైలం ప్రాజెక్టు పనికి బడ్జెట్‌లో ఎక్కువ డబ్బు కేటాయించాలని మంత్రిగారిని కోరుతున్నాను. ప్రతిపక్షాల నాయకులతో యీ విషయంలో ఒక మీటింగు ఏర్పాటు చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి:— మార్చి నెల లోపల ఎక్స్‌పర్ట్స్ కమిటీ రిపోర్టు వస్తుంది. అప్పుడు రెగ్యులేటరు కట్టాలా లేక లిప్ట టన్నెల్ ద్వారా ఏర్పాటు చేయాలా అనేది రెండు రిపోర్టులు చూసుకొని నిర్ణయం చేసుకోవచ్చును.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:— ఈ ఎక్స్‌పర్ట్స్ కమిటీ దీనికొరకు వేసారు. టన్నెల్‌ను ఏర్పాటు చేయడానికా లేక రెగ్యులేటర్‌ను కట్టడానికి పరిశీలించడానికి వేసారా?

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి:— చాలా మంది సభ్యులు లేచి ప్రశ్నలు అడుగుతున్నారు. ఇంద్రసేనారెడ్డిగారు ఏమో టన్నల్ కడతారా? హెడ్ రెగ్యులేటర్ కడతారా అని అడుగుతున్నారు. అందరికీ ఒక్కసారి సమాధానం చెప్పడానికి నాకు కంప్యూటర్ మైండ్ లేదు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్లా):— ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన యీ శ్రీశైలం ప్రాజెక్టు పని పూర్తి చేయడానికి వాదోపవాదాలు లేకుండా అన్ని రాజకీయపార్టీలవారు కలిసి ఒక నిర్ణయం చేయాలి. హెడ్ రెగ్యులేటర్ కట్టడానికి, క్రస్ట్ గేట్స్ తగ్గడానికి ప్రాజెక్టు రిజర్వాయరులో నీరు తగ్గాలి. ఆ నీరు తగ్గడం 3 సంవత్సరములు పడుతుందో, 10 సంవత్సరములు పడుతుందో తెలియదు. అసలు హెడ్ రెగ్యులేటర్ కట్టకపోతె ప్రాజెక్టు లేదు. కాల్వల మీద 20 కోట్లుగాని, 50 కోట్లు గాని ప్రభుత్వం ఖర్చు పెట్టినా ఏమీ ఉపయోగం లేదు. అంతా అస్తవ్యస్థం అయిపోతుంది. అందువల్ల తెలుగుదేశం పార్టీవారు, కాంగ్రెసు పార్టీవారు అని వాదోవవాదాలు చేసుకొంటే ఆచరణలో యీ ప్రాజక్టు హెడ్ రెగ్యులేటర్ పని మృగ్యం అయిపోయే ప్రమాదం ఉంది. అందువల్ల హెడ్ రెగ్యులేటర్‌ను సాధ్యమైనంత తొందరలో నిర్మాణం చేయడానికి ప్రయత్నం చేయాలి. ఏమైనా ఒకటి రెండు సంవత్సరాల లోపల యీ పని పూర్తి కావాలి కాబట్టి వెంటనే టెక్నికల్ ఇంజనీర్సును పిలిచి ఆలోచన చేస్తారా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి:— ఎపుడైనా పవర్‌కు సంబంధించి కిష్టమైన పరిస్థితులు ఉన్నప్పుడు మనం హెడ్ రెగ్యులేటర్ నిర్మాణానికి కొంత వ్యవది కల్పించవచ్చును. గత సంవత్సరం యీ సంవత్సరం పవర్ పొజిషన్ ప్రకారంగా శ్రీశైలం రిజర్వాయర్‌లో వాటర్‌ను తగ్గించుకొనే పని చేయలేదు. హెడ్ రెగ్యులేటర్ పెట్టే విషయంలో యీ కాంట్రాక్టర్సును తీసివేసి డిపార్టుమెంటువారిచేతనైన పని పూర్తి చేయడానికి ప్రభుత్వం పూనుకొంటుంది. ఎక్స్‌పర్ట్ కమిటీ టర్న్ల్ కీ లేక రెగ్యులేటరా అనే విషయంలో రిపోర్టు వచ్చిన తరువాత ప్రతిపక్షాల వారిని పిలిచి వారి ముందు రిపోర్టు పెడతాము.

SPONSORING OF JUNIOR CANDIDATES BY EMPLOYMENT EXCHANGES

53—

*8208-Q — Smt. Rajana Ramani and Sri G. Butchaiah Choudary:— Will the Minister for Labour and Printing be pleased to state :

(a) whether it is a fact that call letters are being sent to the candidates registered recently in the Employment Exchange offices ignoring the seniority; and

(b) if so, the reasons therefor and the steps taken to follow seniority ?

శ్రీ పి. శివారెడ్డి (కార్మిక, ముద్రణ శాఖ మంత్రి):— (ఎ) సీనియారిటీని ఉపేక్షించి అభ్యర్థులకు కాల్ లెటర్స్ పంపుచున్న విషయం వాస్తవం కాదు.

(బి) పైన చెప్పిన సమాధానం దృష్ట్యా సీనియారిటీని ఉల్లంఘించ లేదు, కావున ఉదహరించవలసిన కారణాలు లేవు. సీనియారిటీని అనుసరించ

వలసిన చర్యలను గురించి అడిగారు. అవి (1) సీనియారిటీ లెడ్జర్‌ను ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ లెడ్జరులో వున్న పేర్లను మాత్రమే పంపించడం జరుగుతుంది. (2) సంబంధిత ఎప్లాయ్‌మెంట్ ఆఫీసులో అభ్యర్థుల లిస్టు పంపించినప్పుడు మొదటి అభ్యర్థి రిజిష్ట్రేషను నెంబరు, చివరి అభ్యర్థి రిజిష్ట్రేషను నెంబరు నోటీసు బోర్డులు అతికించబడుతున్నవి. (3) ఈ వర్ధతిని సక్రమంగా అమలుపరచేందుకు ప్రతి రెండు నెలలకు ఒకసారి రీజినల్ ఎంప్లాయిమెంట్ ఆఫీసరుచే సంబంధిత ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజీలను తనిఖీ చేయించడం జరుగుతున్నది.

శ్రీమతి రజనా రమణి (విశాఖపట్నం):— మొదటి ప్రశ్నకు లేదండీ అని, తరువాత ప్రశ్నకు తావులేదని సమాధానం చెప్పారు. అనేక సందర్భాలలో సీనియారిటీని ఉల్లంఘించడం జరుగుతుందన్న విషయం మా దృష్టికి వచ్చింది. అందువల్ల సీనియారిటీని ఏ విధంగా నిర్ణయిస్తారని అడుగుతున్నాను. ఈ విషయాన్ని విశదీకరించాలి. ఇక లైవ్ రిజిష్టరులో ఇప్పటివరకూ వున్న పోస్ట్ గ్రాడ్యుయేట్స్, ఇంజనీర్స్‌గానీ, డాక్టర్లుగానీ లేక స్కిల్డ్, అన్ స్కిల్డ్ అభ్యర్థుల సంఖ్య ఎంత? ఇక అభ్యర్థులను స్పాన్సర్ చేసేటప్పుడు ఏ రేషియోను పాటిస్తున్నారు?

శ్రీ పి. శివారెడ్డి:— సీనియారిటీని అమలు చేయడానికి ఏ చర్యలు తీసుకొన్నారనేది సమాధానంలోనే చెప్పాను. ఇకపోతే రాష్ట్రంలో ఇప్పటి వరకూ 25 లక్షల 77 వేల 111 మంది అభ్యర్థులు రిజిష్టరు చేసుకొన్నారు. ఆ వివరాలు చెపుతాను.

బి. ఇ. (సివిల్) : 1983లో 1411 మంది, 1984లో 2,059 మంది, 1985లో 2955 మంది, 1986లో 4,016 మంది, 1987 జూన్ వరకు 4346 మంది, 1987 సెప్టెంబరు వరకు 4,544 మంది అభ్యర్థుల వరకు నమోదు చేసుకొన్నారు.

బి. ఇ. (మెకానికల్) : 1983 వరకు 1672 మంది రిజిష్టరు చేసుకొన్నారు. ఆ సంఖ్య 1984కు 19,779కి పెరిగింది. 1985లో 1,794, 1986లో 2,510, 1987 నాటికి 2,588 కి పెరిగింది.

బి. ఇ. (అదర్స్) : 1983 నాటికి 972 మంది అభ్యర్థులు, 1984 నాటికి 992 మంది అభ్యర్థులు, 1985కు 866, 1986 నాటికి 889, 1987 సెప్టెంబరు నాటికి 954 మంది అభ్యర్థులు వున్నారు.

గౌరవసభ్యులు:— ఆ వివరాలు టేబుల్‌పై పెట్టండి.

శ్రీ పి. శివారెడ్డి:— టేబుల్‌పై పెట్టడానికి నాకు అభ్యంతరం లేదు.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:— అనేక ఉపాధి కల్పనా కార్యాలయాలలో ముందుగా రిజిష్టరు చేసుకొన్న వారిని వదిలివేసి తరువాత రిజిష్టరు చేసుకొన్న అభ్యర్థులకు కాల్ లెటర్స్ పంపుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందా? కొంతమంది అధికారులు అవినీతికి పాల్పడడంవల్ల నిరుద్యోగులైన యువతీయువకులు

అన్యాయం జరుగుతోంది. దానిని అరికట్టడానికి సీనియారిటీ ప్రకారం అభ్యర్థులకు కాల్ లెటర్సు పంపేందుకు మీరు తీసుకొన్న చర్యలేమిటో తెలియ జేస్తారా ?

శ్రీ పి. శివారెడ్డి:— సీనియారిటీని ఉల్లంఘించలేదని నా సమాధానంలో చెప్పడం జరిగింది. ఎక్కడైనా అవకతవకలు జరుగుతున్నాయని స్పెసిఫిక్ ఇన్‌స్టెన్సెస్ నా దృష్టికి తెస్తే తప్పకుండా సంబంధిత ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజ్‌లను సందర్శించి అధికారులమీద చర్యలు తీసుకొనడానికి ఏ రకమైన ఇబ్బందిలేదని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. మల్లేష్ (అసిఫాబాద్):— సింగరేణి కాలరీస్‌లో నియామకాల విషయంలో బెల్లంపల్లి, పెద్దపల్లి ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసులనుంచి ఆఫీసర్లు లంచగొండి విధానానికి పాల్పడినందువల్ల అనేక మంది జూనియర్ అభ్యర్థులకు ఉద్యోగాలు దొరికిన మాట వాస్తవమేనా? దానిపై ఎంక్వయిరీ జరిగింది. ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసర్లపై ఏమైనా చర్యలు తీసుకొన్నారా? ఇకపోతే ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజిలనుంచి స్పాన్సర్ చేసిన అభ్యర్థుల లిస్టును ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసుముందు పెడతారా? దీనికి మంత్రిగారు సరైన జవాబు చెప్పాలి.

శ్రీ పి. శివారెడ్డి :— బెల్లంపల్లిలో అవకతవకలు జరిగాయన్నారు, కాని గౌరవ సభ్యులు ఇదివరకు ఏ రకమైన ఫిర్యాదును అందజేయలేదే.

శ్రీ ఎ. నరేంద్ర (హిమాయత్‌నగర్):— ఆ విషయం సభలోనే రెండు సార్లు చర్చకు వచ్చింది.

శ్రీ పి. శివారెడ్డి:— అధికారులు లంచగొండి విధానాన్ని అవలంభిస్తున్నారు అన్నారు. ఆ విషయం మా దృష్టికి వస్తే తప్పకుండా చర్య తీసుకొంటామని తెలియజేశాను. ఎవరికి ఏ రకమైన అన్యాయం జరిగినా దానిని సవరించడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. మల్లేష్:— ఈ విషయం గతంలో రెండుసార్లు చర్చకు వచ్చింది, అధికారులకు తెలుసు. ప్రభుత్వానికి తెలియకపోతే ఎట్లా? నేను ప్రశ్న వేయడానికి సానుభూతితో తమరు అవకాశం ఇచ్చారు. కాని మంత్రిగారు సమాధానం చెప్పలేదు.

శ్రీ పి. శివారెడ్డి:— బెల్లంపల్లి ఎంప్లాయిమెంట్ ఎక్ఛేంజిలో అవకతవకలు జరిగాయన్న విషయమై ఒక ప్రశ్న కూడా ఇవ్వడం జరిగింది, దానికి సమాధానం కూడా రెడీ అయింది. ఆ ప్రశ్న వచ్చినప్పుడు సమాధానం యివ్వడం జరుగుతుంది.

డాక్టర్ జి. కుతూహలమ్మ (వేపంజరి) :— ఇదివరకు ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజిలనుంచి అభ్యర్థులను స్పాన్సర్ చేసేటప్పుడు ఒక లిస్టుకు వీడుగురు అభ్యర్థులను పంపించేవారు.కాని ఇప్పుడు ఒకమ్మదినే పంపిస్తున్నామంటున్నారు. కాని పైరవీలను ఇట్టి కొన్ని లోట్ల వేకెన్సీలకు ఓవర్‌లుక్ చేయడానికి

ఒక పోస్టుకు 25, 30 మంది అభ్యర్థులను కూడా పంపిస్తున్న విషయం వాస్తవమేనా? అలాంటి అధికారులమీద ఏమి చర్య తీసుకొంటారు?

శ్రీ పి. శివారెడ్డి:— 1 : 7లో ఎంప్లాయిమెంట్ ఎక్ఛేంజిలనుంచి అభ్యర్థులను పంపించేవారు. కాని ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజిలలో నమోదు చేసుకొన్న అభ్యర్థులు తమకు కనీసం కాల్ లెటర్స్ కూడా రావడంలేదని అంటున్నందువల్ల రేషియాను పెంచాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకొని 1 : 20 నిష్పత్తిలో పంపించడం జరుగుతోంది. ఇందుకు భిన్నంగా వ్యవహరించే అధికారులపై లిఖితపూర్వకమైన ఫిర్యాదు ఇస్తే చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ సిహెచ్. జయరాంబాబు (గుంటూర్-II):— ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజిలలో పేర్లు నమోదుచేసుకొన్న అభ్యర్థులు పొరపాటున తమ ఎంప్లాయ్‌మెంట్ కార్డులు రెన్యువల్ చేయించుకోలేకపోతే లాప్స్ అయిపోతున్నాయి. లాప్స్ అయిన వాటిని రెన్యువల్ చేయడానికి ఇదివరకు ఎంప్లాయ్‌మెంట్ అధికారులకు అధికారాలు వుండేవి. కాని ఇప్పుడు డైరెక్టరు దగ్గరకు పంపించాలంటున్నారు. అందువల్ల రెన్యువల్ డేట్ అయిపోయిన తరువాత కనీసం ఆరు నెలలవరకైనా లైఫ్ వుండేట్టు రిలాక్స్ చేస్తారా? ఇకపోతే జిల్లా హెడ్‌క్వార్టర్సులో ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజిలు వుండడమేకాక కొన్ని చోట్ల నమోదు కేంద్రాలు పెట్టారు. కృష్ణా జిల్లాలోని బందరు, విజయవాడలలో నమోదు కేంద్రాలు పెట్టారు. అదేవిధంగా గుంటూరు జిల్లాలోని తెనాలి, నరసారావుపేటలలో అటువంటి కేంద్రాలు తెరవాలని ఇది వరకు కోరడం జరిగింది. అందుకు ప్రభుత్వం ఒప్పుకొంటుందా?

శ్రీ వి. శివారెడ్డి:— కార్డ్ లాప్స్ అయితే రెన్యువల్ చేయడానికి డైరెక్టరుకు అధికారాలు ఇచ్చారని గౌరవ సభ్యులు చెప్పారు. సభ్యులు అందుకు తగిన సూచనలు ఇస్తే-ఒకవేళ కార్డ్ లాప్స్ కావడానికి తగిన కారణాలు చూపిస్తే వాటిని రెన్యువల్ చేయడానికి ప్రయత్నిస్తాము. ఇక కొత్త సెంటర్స్ కావాలన్నారు. ఇప్పటికి వున్న మొత్తం 25 ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజిలలో 23 జిల్లాలలో వున్నాయి. అదనంగా రెండు హైదరాబాదులో ఉన్నాయి. 10 సబ్-ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజిలను ఓపెన్ చేయడం జరిగింది. ప్రొఫెషనల్ గైడెన్స్‌కు సంబంధించి కూడా ఏడు జిల్లాలలో తప్ప మిగతా జిల్లాలలో ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజిలు వున్నాయి. ఇప్పటికే ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజిల సంఖ్య ఎక్కువగా వుంది. సభ్యులు ఏమైనా సూచనలు ఇస్తే వాటిని పరిశీలించి తగిన నిర్ణయం తీసుకొని ప్రయత్నం చేస్తాము.

9-30 a.m. శ్రీ పి. శ్రీరాములు (వర్ధన్నపేట) :— సింగరేణి కాలరీస్‌లో, బెల్లంపల్లి కొత్తగూడెం ప్రాంతాలలో దొంగ కార్డులను సృష్టించే గ్యాంగు ఉన్నది, అది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? దానిమీద ఏమి ఏక్షన్ తీసుకున్నారు. రెండవది-సీనియారిటీ లేకుండా హైకోర్టు డైరెక్షన్స్ తీసుకుని ఇంటర్వ్యూకు పోతున్నారు. అది కూడా ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? వస్తే, దాని గురించి

ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీలలో రూల్సు ఏమి చేసుకోతున్నారు, జవాబు చెప్పగలుగుతారా ?

శ్రీ పి. శివారెడ్డి:— కాల్‌లెటర్స్ లేని వారు ఎంతమందికి కోర్టు ద్వారా నిర్ణయం తీసుకుని ఇంటర్వ్యూ జరుపుతున్నారని అడిగారు, కోర్టు నుంచి వచ్చిన ఉత్తర్వు కాబట్టి దాన్ని తిరస్కరించడానికి సాధ్యం కాదు. కోర్టు డైరెక్షన్ చేసినపుడు అమలు చేయకపోతే అది కంటెంప్టు ఆఫ్ కోర్టు క్రిందికి వస్తుంది. బెల్లంపల్లికి సంబంధించి ఇంతకుముందే మనవి చేశాము. పూర్తి వివరాలు దానికి సంబంధించి సమాధానం తయారు చేయబడింది. ఆ ప్రశ్న పస్తే ఇస్తాను. జనరల్‌గా సీనియారిటీ గురించి, ప్రత్యేకించి ప్రశ్నించారు. దానికి ప్రత్యేకమైన ప్రశ్న ఉంది, అది వచ్చినపుడు తప్పకుండా సమాచారం ఇస్తాను.

శ్రీ పి వెంకటపతి (సత్తెనపల్లి):— అధ్యక్షా! గుంటూరు ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీ నుంచి సీనియారిటీని ఉల్లంఘించి జూనియర్లను పంపించినట్లు స్పెసిఫిక్‌గా ఏమైనా ఆరోపణలు వచ్చాయా? ఆ ఆరోపణలు ఎన్నాళ్ళ నుంచి పెండింగులో ఉన్నాయి? వాటి మీద ఏమి చర్యలు తీసుకున్నారు? స్పెసిఫిక్‌గా అడగాలని అన్నారు కనుక స్పెసిఫిక్‌గా అడిగాను.

శ్రీ పి. శివారెడ్డి:— స్పెసిఫిక్‌గా శ్రీ వెంకటపతిగారు ప్రశ్నించారు. నా దృష్టికి ఇంతవరకు రాలేదు. వివరాలు తెలుసుకుని ఇచ్చారని చెపుతున్నారు. గుంటూరు ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజిలో ఆరోపణలు రాలేదని, ఇంతవరకు ఎక్కడా డైరెక్టరుగారికి ఆరోపణలు అందలేదు.

శ్రీ పి. వెంకటపతి:— నాకు కాపీ అందింది; డైరెక్టరుకు అందలేదు అంటే అందులో కూడా గుట్టు ఉంది ఏమీ...

శ్రీ పి. శివారెడ్డి:— నా దృష్టికి తెస్తే వాస్తవానికి చర్య తీసుకోవడానికి అభ్యంతరం లేదు.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి:— ఇలా చాలా జిల్లాలలో జరుగుతున్నది. కంప్యూటర్ పెడతామన్నారు, అది ఏమయింది?

(జవాబు లేదు)

శ్రీ పి. జనార్థన్ రెడ్డి (ఖైరతాబాద్):— 1986లో ఎంప్లాయిమెంట్ ఆఫీసరును సీనియారిటీ లేకుండా పంపినందుకు ఆ అధికారిని సస్పెండు చేసినది వాస్తవమా? 1982-83లో ఎంత మంది ఎంప్లాయిమెంటు ఆఫీసుల్లో నమోదు చేసుకున్నారు?....

శ్రీ పి. శివారెడ్డి:— చాలా కేటగిరీలు ఉన్నాయి. స్కిల్డ్ అన్‌స్కిల్డ్ ..

శ్రీ పి. జనార్థన్ రెడ్డి:— నేను చెప్పింది వినండి, మొత్తం ఓవర్ ఆల్‌గా ఎంత మందిని 1982-83లో నమోదు చేసుకున్నారు? ఇప్పుడు ఎంత మంది ఉన్నారు? రాష్ట్రప్రభుత్వం తరఫున ఎంత మందికి ఉద్యోగాలు ఇచ్చారని మంత్రిగారిని అడుగుతున్నాను.

(జవాబు లేదు)

(ఇంటరప్షన్)

శ్రీ. పి. జనార్థన్‌రెడ్డి:— నాలుగు సంవత్సరాలలో ఎంప్లాయిమెంటు నుంచి ఎంతమందిని రాష్ట్ర ప్రభుత్వ ఖాళీలకు పంపించారు? ఎంత మందికి ఉద్యోగాలు వచ్చాయి? తెలుగుదేశం వచ్చిన తరువాత.

శ్రీ పి. శివారెడ్డి:— అధ్యక్షా! 1983లో 71,530 నమోదు చేయడం జరిగింది. 1984లో 46,658 చేయడం జరిగింది.

శ్రీ పి. జనార్థన్ రెడ్డి:— 1982 నుంచి 1987 వరకు ఎంత మంది ఉన్నారు? ఎంత మందికి ఉద్యోగాలు ఇచ్చారు?

శ్రీ పి. వెంకటపతి:— దానివల్ల వీరు ఎక్కువ పెంచారా? వారు ఎక్కువ పెంచారా అన్నది తెలుస్తుంది.

శ్రీ పి. శివారెడ్డి:— అధ్యక్షా! 1982కు ముందు దాదాపు 23 లక్షలు ఉంది. ఇప్పుడు 25,77,111 నిరుద్యోగులు ఉన్నారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:— ఇంద్రారెడ్డిగారు ఉన్నప్పుడు 16 లక్షలు ఉండేది, ఇప్పుడు 25 లక్షలు అయింది, అంటే 9 లక్షలు పెరిగింది.

మిస్టర్ స్పీకర్:— డీటేల్స్ టేబుల్ మీద పెట్టండి? ...

శ్రీ పి. జనార్థన రెడ్డి:—ఎప్పుడు పెడతారు సార్?....ఈ రోజు అసెంబ్లీ అయిపోతుంది. జవాబు రాకపోతే ఎలాగండి?

శ్రీ పి. శివారెడ్డి:— మీ ద్వారా జనార్థన రెడ్డి గారికి వివరాలు చదివి వినిపిస్తాను. లేదా టేబుల్ మీద పెట్టమన్నారు కాబట్టి పెడతాను.

మిస్టర్ స్పీకర్:—నాలుగు సంవత్సరాలకు సంబంధించిన డీటేల్స్ పెట్టండి?

శ్రీ పి. శివారెడ్డి:— అధ్యక్షా! 1983లో గ్రాడ్యుయేట్స్‌కు సంబంధించి 838, మెట్రిక్యులేషన్, అండర్ గ్రాడ్యుయేట్స్ 3,540. డిప్లోమా హోల్డర్స్ 792, టోటల్ చేసి చెప్పమంటె చెపుతాను. ఇవన్నీ సుమారు చెపుతున్నాము. 1983లో ఐటిఐ 854, బిఇడి, 398, సెకండరీ గ్రేడ్ అసిస్టెంట్స్ 3,165, స్టెనోస్ 131, టైపిస్టులు 551, అన్‌స్కిల్డ్ 21,823, మొత్తం 35,184. 1982 సంవత్సరంలో ఉన్నారు. 1984లో గ్రాడ్యుయేట్స్ 2,554, డిప్లోమా హోల్డర్స్ 6126, టోటల్ 33,390 ఉంది. 1986లో 20,280 ఉంది.

శ్రీ మొహమ్మద్ జానీ (గుంటూరు-I):— రెండు సప్లి మెంటరీస్ అడుగు తున్నాను. 1981 సంవత్సరాన్ని అంక్షగా పెట్టారు. దానివల్ల కొన్ని కాటగిరీస్‌లో అభ్యర్థులు లేకుండా పోయే సంఘటనలు ఎంప్లాయిమెంట్ ఎక్సేంజిలు ఎదుర్కొంటున్నాయి. 81వ సంవత్సరాన్ని అంక్షగా పెట్టడంవల్ల- అంటే ఆ తరువాత నమోదయిన అభ్యర్థులను పంపకూడదని పెట్టడంవల్ల కొన్ని కాటగిరీస్‌లో అభ్యర్థులు దొరికే పరిస్థితి పోయింది. ఈ ఆంక్షను తొలగిస్తారా: రెండవది, ఎంప్లాయిమెంట్ ఎక్సేంజీలకు తెలపకుండా కొన్ని డిపార్టుమెంట్స్ నేరుగా ప్రకటించుకొని అనేక పోస్టులను భర్తీ చేసుకొంటు న్నాయి. ఉదా:— 15 రోజుల క్రితము నాగార్జున యూనివర్శిటీ అనేక పోస్టులకు డైరెక్టుగా రిక్రూట్ చేసుకొన్నది. దీన్ని అరికడతారా: 1981 సంవత్సరం అంక్షను తొలగిస్తారా:

శ్రీ పి. శివారెడ్డి:— 1981వ సంవత్సరం అంక్ష అనేది నాకు తెలియదు. తెలుసుకొని చెబుతాను.

శ్రీ మొహమ్మద్ జానీ:— 1981వ తరువాత నమోదయిన ఏ అభ్యర్థిని కూడా ఇంటర్వ్యూకు పంపకూడదని, డైరెక్టర్, ఎంప్లాయిమెంట్ అండ్ ట్రెయినింగ్ నుండి అన్ని ఎక్సేంజీలకు ఆ ఆంక్షలు వచ్చాయి. దాన్ని తొలగిస్తారా:

శ్రీ పి. శివారెడ్డి:— ఇపుడు 1974-75 సీనియారిటీ నడుస్తున్నది. 1981 సంవత్సరం ప్రశ్న రానేరాదు.

శ్రీ మొహమ్మద్ జానీ:— దీనివల్ల కొన్ని కాటగిరీస్‌కు ఇంటర్వ్యూ అవకాశాలు రాకుండా పోతున్నాయి. రెండవది, డైరెక్టుగా నియామకం చేసుకోకుండా చూస్తారా:

శ్రీ పి. శివారెడ్డి:— నాకు తెలిసినంతవరకు అటువంటి ఆంక్ష లేదు. సభ్యులు ఇపుడు తెలిపారు కాబట్టి తెలుసుకొని చెబుతాను.

మిస్టర్ స్పీకర్:— మీరు చెప్పిన నిబంధన లేదని చెబుతున్నారు.

శ్రీ మహమ్మద్ జానీ :— నేను వాస్తవ విషయం చెబుతున్నాము. ఉదాహరణకు నాగార్జున యూనివర్శిటీ గురించి చెప్పాము.

శ్రీ పి. శివారెడ్డి:— నాగార్జున యూనివర్శిటీకి సంబంధించినంతవరకు నోటిఫికేషన్ కంపల్సరీ. రిక్రూట్‌మెంట్ కంపల్సరీ కాదు. ఈ విషయంపై కోర్టులో డిస్‌ప్యూట్ పెండింగులో వుందని మనవి చేస్తున్నాను.

శ్రీ మొహమ్మద్ జానీ:— ఎంప్లాయిమెంట్ ఎక్సేంజీల ద్వారా కాకుండా, నేరుగా నియామకం చేసుకొనే పద్ధతిని ఆపుతారా:

శ్రీ పి. శివారెడ్డి:— కోర్టు ఇంటర్‌ఫియర్ వున్నప్పుడు మేము ఏమి చేస్తాము: ఏమయినా చేస్తే కోర్టు కంటెప్టు అవుతుందని మీరే అంటారు కదా:

శ్రీ బి. జనార్థన్ (చెన్నూర్):— పెద్దపల్లి ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజీలో సీనియర్స్, జూని యర్స్ కాకుండా, సబ్ జూనియర్స్‌ను సింగరేణి కాలరీస్‌లో నియామకం జరిగింది. వేలమంది అది కేవలం వాళ్ళ స్వంత పేర్లతోకూడా కాకుండా అంజీ నాపేరు మల్లేష్ అనుకోండి-ఏ రాజయ్య అనియో రంగయ్య అనియో పుల్లయ్య అనో ఇలా మారుపేర్లతో కొన్నివేల మంది దొంగ పేర్లతో నమోదు అయ్యారు. ఇది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

శ్రీ పి. శివారెడ్డి:— సీనియారిటీని ఉల్లంఘించినట్లుగా ప్రభుత్వ దృష్టికి రాలేదు. ఒకవేళ సభ్యులు తెలియజేస్తే చర్య తీసుకొంటానని అనేకసార్లు చెప్పాను.

Maternity Benefits to Beedi Workers

54—

*7876-Q.— Sarvasri A. Narendra, Baddam Bal Reddy and R. R Indranath Reddy:— Will the Minister for Labour and Printing be pleased to state :

(a) whether it is a fact that Maternity Benefit Act, which is a part of the Beedi and Cigar Workers Act, is not implemented in the case of Beedi Workers although the rules for the implementation of the Act were framed as early as in 1968; and

(b) if so, the action taken to implement the same?

శ్రీ పి. శివారెడ్డి (కార్మిక, ముద్రణశాఖ మంత్రి) :— (ఎ) ప్రసూతి సౌకర్యాల చట్టము బీడీ కార్మికుల విషయములో అమలు చేయుని విషయం వాస్తవంకాదు. బీడీ మరియు చుట్టల కార్మికుల చట్టములో అంతర్భాగమైన ప్రసూతి సౌకర్యాల చట్టమును బీడీ మరియు చుట్టల కార్మికుల, అంశములతోపాటు ఈ చట్టము అమలు జరపబడుచున్నది.

(బి) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ ఎ. నరేంద్ర:— నీవ ప్రశ్నకు తావులేదని, మొదటి ప్రశ్నకు ఇస్తున్నామని అన్నారు. ఎలాటి ప్రసూతి సౌకర్యాలు ఇస్తున్నారో సెలవిస్తారా ? మంత్రిగారు తప్పుడు సమాచారాన్ని సభకు అందజేస్తున్నారు. ఇది నేను ఖచ్చితంగా చెప్పగలను. మంత్రిగారిని రమ్మనమనండి. మెట్‌పల్లిలో చూపిస్తాను. మెట్‌పల్లి, నిజామాబాదు ఆ ప్రాంతాల్లో ఆడ బీడీ కార్మికులు పని చేస్తున్నారు. సిటీలో 40 వేల బీడీ కార్మికులున్నారు. అయినా కూడా నిజామాబాదు, మెట్‌పల్లిలో ప్రసూతి సౌకర్యాలు పొరుకుతున్నాయని జవాబులో చెప్పారు. ఏ ఏ ప్రసూతి సౌకర్యాలు కలుగజేస్తున్నారో తెలపండి.

శ్రీ పి. శివారెడ్డి :— ప్రసవించే దానికి ఆరు వారాలు ముందుగా ప్రసవించిన తరువాత ఆరు వారాలు— వారికి ఎలిజిబిలిటీ రావాలంటే 160 రోజులు పనిచేయాలి. అటువంటి వారికి ఆ భృతి ఏర్పాటు చేస్తున్నారు. ఎక్కడయినా ఇంప్లిమెంట్ చేయలేదని స్పెసిఫిక్‌గా కంప్లయింట్, వస్తే

తనిఖీచేసి లేనిచోట ఆ సౌకర్యము కలుగచేసే ఏర్పాటు చేయించే ప్రయత్నము చేస్తున్నాము.

శ్రీ ఎ. నరేంద్ర :— ఇవ్వలేదని మా దృష్టికి వచ్చింది. మంత్రిగారు సరియైన సమాధానము చెప్పడం లేదు. సభను తప్పుదు తోవను పట్టిస్తున్నారు. ఇది వాస్తవము. ప్రసూతి సౌకర్యము అక్కడ లభించడం లేదు. మరొకసారి వెరిఫయి చేయించండి.

శ్రీ పి. శివారెడ్డి :— సభను తప్పుదు తోవను పట్టించే అవసరం లేదు.

మిస్టర్ స్పీకర్ :— అది వాస్తవమా కాదా ఎంక్వయిరీ చేయమని అడుగుతున్నారు.

శ్రీ పి. శివారెడ్డి :— అది వాస్తవము కాదని ముందే చెప్పాను. స్పెసిఫిక్‌గా చెప్పినట్లయితే, దాని మీద ఎంప్లాయీస్‌కు ఆ సౌకర్యాన్ని ఇప్పించే ఏర్పాటు చేస్తాను.

Sale of Banned Drugs

55—

*7864-Q.— Sarvasri N. Raghava Reddy, M. Ramakishan Rao (Khammam), B. Venkateswara Rao (Vinukonda), and J. Venkaiah (Allur):— Will the Minister for Health and Medical be pleased to state :

(a) whether it is a fact that banned drugs like calmpose, Sugandril, Plogin, Beralgon etc., which are being used in the Government Hospitals are sold in the private Medical Shops also; and

(b) if so, the action taken by the Government to protect the people's health ?

ఆరోగ్య, వైద్య శాఖ మంత్రి (డా॥ డి. వెంకటేశ్వరరావు) :— (ఎ) లేదండీ. కాంపోజ్, సుగాన్‌డ్రిల్, ప్లోజిన్, బరాల్‌గన్ వంటి మందులు ప్రైవేటు మందుల దుకాణాలలో విక్రయించడాన్ని నిషేధించలేదు.

(బి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి :— ప్రశ్న అది కాదు. విదేశాలలో నిషేధింపబడిన మందులను మన దేశములో కూడా అమ్ముతున్నారు. కేంద్ర ప్రభుత్వము నిషేధించిన మందులను ఇక్కడ అమ్ముతున్నారు. రాష్ట్ర ప్రభుత్వము దాని విషయంలో విచారణ జరిపిందా? విదేశాలలోగాని కేంద్రములోగాని అలాంటి నిషేధము విధించబడి వుంటే, ఆ మందులను నిషేధించడానికి ప్రయత్నము చేస్తారా? నష్ట కష్టాల గురించి ఆలోచిస్తారా ?

డా॥ డి. వెంకటేశ్వరరావు :— కేంద్ర ప్రభుత్వము నిషేధించిన మందుల వివరాలు నా దగ్గరున్నాయి. అవి 34 మందులు, కావాలంటే సభ్యులకు ఆ వివరాలు అందజేస్తాను. ఈ సందర్భములో నిషేధించిన మూడ

వాస్తవమే. గౌరవ సభ్యులు సూచన చేసిన మందులు— కాంపోజ్, సుగాండ్రిల్, బ్లోజిన్, బరాల్‌గన్ ఇవి సామాన్యమైన మందులు. కేంద్ర ప్రభుత్వమువారు నిషేధించిన మందులు 34 వున్నాయి.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి:— "ఉదయం" పేపరులో వచ్చింది. దయచేసి విచారించండి.

Laboratory Facilities at Health Centres

56—

*8485-Q.—Smt. G. Kuthuhalamma and Sri A. Dharma Rao (Duggirala) :— Will the Minister for Health and Medical be pleased to state :

(a) whether it is a fact that the Health Centres are functioning without Laboratory facilities to test blood, urine and stools ;

(b) whether it is a fact that certain Mahaila Mandals are serving the poor womenfolk in detecting the breast cancer under the Jurisdiction of D. M. H. O, Cuddapah ; and

(c) if so, whether there is any proposal to extend such service to all the districts ?

డాక్టర్ డి. వెంకటేశ్వరరావు :— (ఎ) లేదండి.

(బి) లేదండి.

(సి) ఈ ప్రశ్నకు తావు లేదు.

(ఎ) ప్రశ్నకు సమాధానములో కొంచెము వివరణ ఇవ్వాలి. రక్త, మూత్ర పరీక్షలలో లేబరేటరీలలో సౌకర్యాలు లేకుండా ఆరోగ్య కేంద్రాలు పని చేస్తున్నవా అనే విషయములో, ఇవి దాదాపు 600 కేంద్రాలలో కనీస అవసరాలైనటువంటి మైక్రోస్కోప్స్ ఏర్పాటు చేసి చేయడం జరుగుతూఉంది. అయితే మిగతా వాటిలో మాత్రం మైక్రోస్కోప్స్ లేనందువల్ల కొంత ఇబ్బంది ఉన్నది. వచ్చే బడ్జెట్‌లో ప్రొవిజన్ కలుగచేసేటందుకు అవకాశం ఉంటుందని గౌరవసభ్యులకు తమ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీమతి జి. కుతూహలమ్మ :— మొదటి ప్రశ్నకు లేదండి అన్నారు, మళ్లీ కొంత వివరణ చెప్పారు. ఇస్తూ, ఈ మైక్రోస్కోప్స్ లేనందువల్ల కుంటుపడుతోందని కూడా గౌరవనీయ మంత్రివర్యులు చెప్పారు. మైక్రోస్కోప్సే కాదు, టెక్నీషియన్స్ కొరత కూడా ఉందన్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ? ఇంకొక విషయం మహిళా మండలులే కాదు, యూత్ అసోసియేషన్స్, రిజిస్టర్, గుర్తింపు పొందిన ఆయుర్వేదిక్ డాక్టర్స్ కూడా కొంత మంది సేవ చేయడమే కాకుండా ఉదాహరణకు కడపలో డాక్టర్ సామ్యూల్ అనే ఆయుర్వేద్ డాక్టర్ గ్రామీణ ప్రాంతాలలో కేన్సర్ లక్షణాలను ప్రాథమిక దశలోనే తనుక్కొని చికిత్సకు మూలికలు చేసుకొనే దానికి 1981లో ఒక అర్జీ

పెట్టుకొన్నారు. ఆ అర్జీ మీద ప్రభుత్వము ఎటువంటి చర్య తీసుకుంది: ప్రభుత్వం ఆయుర్వేదిక్ డాక్టర్స్‌కు సహాయం ఇచ్చినారు అంటే తప్పకుండా ఆరోగ్య కేంద్రాలకు పోవడానికి వీలులేని మహిళలకు కాని, కేన్సర్ వ్యాధితో బాధపడుతున్న రోగులు ప్రాథమిక దశలోనే చికిత్స చేసుకొనే దానికి అవసరమైన, కావలసిన చర్యలు తీసుకొనే దానిని ప్రభుత్వం ఏ విధంగా డాక్టర్స్‌కు సహాయం చేస్తున్నదనే విషయం వివరించవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డాక్టర్ డి. వెంకటేశ్వరరావు :— మొదటి ప్రశ్నలో వేకెన్సీస్ గురించి గౌరవసభ్యులు సమాధానం అడిగారు. 200 వేకెన్సీస్ ఉన్న మాట వాస్తవం. మన దగ్గర తగినటువంటి అభ్యర్థులు లేనందువల్ల ఇది పూర్తిచేయలేక పోయాము. ఇప్పుడు దాదాపు 200 అభ్యర్థులు మనకు ఉన్న తొమ్మిది అనుబంధ కళాశాలలకు సంబంధించిన ఆమోదపత్రులలో ట్రెయినింగ్ చేస్తూ ఉన్నారు. దాదాపు సంవత్సరానికి 200 మందికి ఇన్‌టేక్ ఇచ్చిన సీట్స్ ఉన్నటువంటి విషయం గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. వారు జూన్ నాటికి పూర్తిచేస్తారు కాబట్టి పూర్తి అయిన వెంటనే వారిని ఉద్యోగాలలో భర్తీ చేయడానికి అవకాశం ఉంటుంది. కడప జిల్లాలో వారు అడిగిన ప్రశ్న వైద్య ఆరోగ్య అధికారి పరిధి క్రింద బ్రెస్ట్ కేన్సర్ కనుగొనడంలో మహిళా మండలుల చేస్తున్నటువంటి విషయం వాస్తవమా అని అడిగారు. అటువంటిది అక్కడ వైద్య అధికారి పరిగణనలోకి తీసుకోబడలేదనే సమాధానం అందింది కాబట్టి గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. వారు ఏవయినా వివరాలు ఉంటే ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినట్లయితే వాటిని పరిశీలించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

Leavy of Single Point Tax

57—

*7689-Q-Sarvasri P. Janardhan Reddy and R. Damodar Reddy:— Will the Minister for Commercial Taxes be pleased to state :

(a) whether it is a fact that the State Government have opted for Single point tax instead of Multipoint tax under the Entry Tax Act ; and

(b) if so, the commodities selected for the levy of the tax and the expected income per annum from it ?

వాణిజ్య పన్నుల శాఖమంత్రి (శ్రీ కె. కళా వెంకటరావు) :—

(ఎ) అవునండి.

(బి) పన్ను విధింపుకు ఈ క్రింది వస్తువులను ఎంపిక చేయడం జరిగింది :—

(1) పూర్తిగా మాలుతో కాకుండా మిల్లులలోగాని, మరమగ్గాల మీదగాని తయారయిన అన్ని వస్త్రాలు, పూర్తిగా మాలుతో కాకుండా తయారయిన హోజరీ వస్త్రాలు.

(ii) లెవీ చక్కెర తప్ప ఇతర చక్కెర,

(iii) పది పైసల నిలువకు మించనటువంటి చుట్టలు/చెరూట్, బీడీలు తప్ప అన్ని ఇతర కొగాకు ఉత్పత్తులు.

సంవత్సరానికి రూ. 10 కోట్ల ఆదాయం రాగలదని ఆశించడమయింది.

శ్రీ పి. జనార్థనరెడ్డి :— ఇప్పుడు మంత్రిగారు ఈ మల్టిపుల్ ఎంట్రీ టాక్సుకు బదులుగా సింగిల్ పాయింట్ టాక్స్ ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ ఎంట్రీ టాక్స్ వేరే రాష్ట్రాల నుంచి మన రాష్ట్రములోకి ఎంటర్ అయినప్పుడు ఏ పాయింట్‌లో టాక్స్ వసూలు చేస్తారు? మరియు, కేంద్ర ప్రభుత్వం అడిషనల్ డ్యూటీస్ ఆఫ్ ఎక్సయిజ్ అని వారి దగ్గర నుంచి టొబాకో, వస్త్రాలు, షుగర్ వారి దగ్గరనుంచి వీదయినా టాక్స్ వసూలు చేస్తున్నదా? వసూలు చేసినట్లయితే ఎంత మొత్తము వసూలు చేస్తున్నది? రాష్ట్ర ప్రభుత్వానికి వాటా ఇస్తున్నారా? మరి అటువంటిది అడిషనల్ డ్యూటీస్ ఆఫ్ ఎక్సయిజ్ టాక్స్ వసూలు చేసినట్లయితే రాష్ట్ర ప్రభుత్వం వేరే టాక్స్ ఏదీ వసూలు చేయవద్దని, ఎంట్రీటాక్స్ వసూలు చేయవద్దని వీదయినా చట్టం ఉందా? అది వసూలు చేసినట్లయితే చట్టం ప్రకారం ఈ ఎంట్రీ టాక్స్ కేన్సిల్ అవుతుందా అని మంత్రిగారిని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ పి. వెంకటపతి :— 15వ తేదీనాడు రూల్ 76 క్రింద అడ్మిట్ చేసినారు. దానికి జవాబు రాలేదు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ :— వాటికి డైరెక్టుగా జవాబులు వస్తాయి.

POINT OF INFORMATION

re : "Telugu Samacharam", a Journal published by information Department.

శ్రీ ఎం. భాగారెడ్డి :— 15వ తేదీ తెలుగు సమాచారం పత్రిక ఎడిటోరియల్ సైదులుగారు వ్రాసిన ఎడిటోరియల్. ప్రభుత్వాలు మారవచ్చు. పార్టీలు మారవచ్చు. Men may come and men may go. But

administration continues for ever అన్నట్లు ప్రభుత్వాధికారులు, అడ్మినిస్ట్రేషన్ మాత్రము ఎప్పటికి వుండవలసినది. వుంటుంది. దానిని మిస్‌యూజ్, ఎబ్యూజ్ చేసి ఈ విధంగా ఎడిటోరియల్ వ్రాయడం మంచిది కాదు. ఆయన ప్రభుత్వానికి ఆఫీసరా పార్టీకి పని చేస్తున్నారా? తెలియని పరిస్థితిలో ఈ విధంగా వ్రాసుడమంటే ఎబ్యూజ్ ఆఫ్ పవర్ అవుతుంది. గవర్నమెంటు మెషినరీని మిస్‌యూజ్ చేసే పరిస్థితి వుంది. అధికారులు ఈ విధంగా వ్రాస్తే డెమ్రకసీని దొడ్డిదారి పట్టించే పరిస్థితి యిది. దీనిని మేము ఖండిస్తున్నాము. ఈ విధంగా వ్రాసి అడ్మినిస్ట్రేషన్‌ని పాడుచేస్తే దానిని రెక్టిపై చేయడం ఎవరివల్ల కాదు. ఇది షేమ్‌ఫుల్ ఎఫైర్ అని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. నరేందర్ :— సమాచారశాఖ ప్రచురించే తెలుగు సమాచారం మీద కొన్ని లక్షల రూపాయిలను ప్రభుత్వపరంగా వెచ్చించడం జరుగుతోంది. ఈ సమాచారములో ఏ పేజీ చూచినా మన ముఖ్యమంత్రి బొమ్మ లేకుండా వార్త ఇవ్వడమే లేదు. మొదలు పెట్టినప్పటినుంచి దీనికి కమీషనర్‌గా ఒక గవర్నమెంటు ఆఫీసర్‌ను నియమించడం జరిగింది. ఆయన సైదులు. ఆయన రిటైర్ అయిన ఉద్యోగి. ఆంధ్రప్రదేశ్‌లో తాహతు వున్నవారు ఎవరూ లేరని ఆయనను కమీషనర్‌గా పెట్టారు. పత్రికపక్షాలను, మిగతా వ్యక్తులను కించపరిచే విధంగా ఆయన అధికారపూర్వకంగా వ్రాయడం జరిగింది. దానిని మేము గర్హిస్తున్నాము. ప్రభుత్వాధికారులకే అన్ని విధాల అంటగట్టినట్లుగా కన్పిస్తుంది. దీనిని మేము తీవ్రముగా ఖండిస్తున్నాము. ఈ ప్రభుత్వం సమాచార శాఖద్వారా తెలుగునాట వెలుగుబాట అను ఒక పుస్తకాన్ని ప్రింటు చేశారు. ఇరువైపుల ఎన్. టి. ఆర్. బొమ్మలు. ప్రభుత్వ సమాచారశాఖద్వారా ప్రింటుచేసి తెలుగుదేశంపార్టీ సభ్యులకే పంచుతున్నారు. వేరే పార్టీలవారెవ్వరికి యివ్వడంలేదు. మేము సభ్యులముకామా? తెలుగుదేశం పార్టీ సభ్యులకే ఎందుకు పంచుతున్నారు? అది ప్రభుత్వ బొమ్మ కాదా?

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— ఇది మన ప్రభుత్వ సమాచారశాఖ ద్వారా ప్రచురించే పత్రిక. నూటికి నూరుపాళ్ళు ప్రభుత్వ అభిప్రాయాన్ని ప్రచురించే పత్రిక. దానికి సంపాదకులు కమీషనర్ ఆఫ్ ఇన్ఫర్మేషన్. బాధ్యతగల ప్రభుత్వాధికారి. ముఖ్యమంత్రిగారి ఫోటోలు ఎక్కువ పెడుతున్నారా తక్కువ పెడుతున్నారా అనే దానిపైన చర్చ అక్కర్లేదు. సహజముగా జరుగుతుంది. ఎక్కువగా జరగవచ్చు. కొంత అతిశయోక్తి వుండవచ్చు. అది చర్చనీయాంశం కాదు. ముఖ్యమంత్రిగారిపైన బయట చేయబడిన 186 ఆరోపణలకు ముఖ్యమంత్రిగారు శాసనసభలో సమాధాన మిచ్చారు. ముఖ్యమంత్రిగారి మీద వచ్చిన ఆరోపణలలో ప్రభుత్వ సిబ్బంది, ప్రభుత్వ విధానాలు, ప్రభుత్వ జి.ఓ.లు మొదివడివున్నవి చాలతక్కువ. ముఖ్యమంత్రి సొంత విషయాలు, వాని కుటుంబ విషయాలు, సొంత ఆస్తులకు సంబంధించిన విషయాలు చాలా ప్రధానంగా వున్నాయి. ఆరోపణలు

తీవ్రముగా వున్నాయి. ప్రభుత్వపత్రిక, ప్రభుత్వ వ్యవహారాలకు సంబంధించి సమాధానమిస్తే అర్థముచేసుకొని వుండేవాణ్ణి. దానికి ప్రభుత్వ ఉద్యోగులు, పాలసీలు, జి. ఓ.లు వున్నాయని అర్థము చేసుకొంటున్నాము. ముఖ్యమంత్రి గారి కుటుంబానికి సంబంధించిన ఆస్థిపాస్తుల విషయంలో తీవ్రమైన ఆరోపణలు వున్నప్పుడు శాసనసభలో సమాధానం చెప్పుకోవడాన్ని ఎదిరించాము. ఖండించాము. ప్రభుత్వ విధానాలతో ప్రతిస్పందించవలసిన పత్రికలో ముఖ్య మంత్రి కుటుంబముపై వచ్చిన ఆరోపణలను సమర్థించుకొంటూ వ్రాయడము మన రాష్ట్రానికి, మన ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటుగాక మరేమైనా వుందా? నాకు విచారంగా వుంది. తనకు తాను సాష్టాంగ నమస్కారాలు చేస్తూంటే ముఖ్యమంత్రి ఆయినను పొగడవచ్చు. ఆయనమీద ముఖ్యమంత్రికి దయ కలుగవచ్చు. యంత్రాంగము ప్రతినిధులు మాది, సొంతము అని భావించ డానికి వీలులేదు. దీనిలో ముఖ్యమంత్రి పై వచ్చిన వ్యక్తిగత నిందలను సమర్థించే విధానము పూర్తిగా ప్రజాస్వామ్యానికి హానికరము. భంగకరమని మరొకసారి మా పార్టి తరఫున మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ప్రభుత్వ ధనముతో నిర్వహించే పత్రిక యిది. సైదులుకు ఏమి జబ్బో అర్థము కాకుండా వుంది. ప్రభుత్వం చేసే దానిని వివరించడం ఆయన ధర్మము. అదే విధంగా ప్రభుత్వం ఇస్తున్న ప్రజాహితమైనవి వ్రాయడం, ప్రజలకు తెలియచేయడం, ప్రజలను విజ్ఞాన వంతులుగా చేయడం. కాని ఆయనను పొగుడుతూ, ఇతరులను తెగడడం చేస్తూ ఎడిటోరియల్ వ్రాయడం ఇది భట్రాజు పొగడ్తలా వుంది కాని ఏ మాత్రము అధికార హోదాకు తగినట్లుగా లేదు. ఎడిటోరియల్ ఈ విధంగా వుండడాన్ని ఏ మాత్రం సమర్థించడానికి తగినట్లుగా లేదు.

శ్రీ సి. నర్సిరెడ్డి :— అధ్యక్షా! తెలుగు సమాచారం అనే పత్రికకు సైదులు సారధ్యం వహిస్తున్న సంగతి అందరకూ తెలుసు. ఇది గవర్నమెంటు పత్రిక. అంటే మా అందరి డబ్బు దీనిలో వుందని అర్థం. ఆ అధికారికి ఇచ్చే జీతం కూడా మనమే ఇస్తున్నాము కాని ఎన్.టి. రామారావుగారు స్వంత డబ్బు ఇవ్వడంలేదు. వారు ఈ రాష్ట్రంలో నాలుగు ప్రాజెక్టులు నిర్మిస్తే, విద్యాసంస్థలు ఏర్పాటు చేస్తే లక్షల మందికి భృతి కల్పిస్తే, ఇంకా ఏవైనా మంచిపనులు చేస్తే అటువంటివాటిని పత్రిక స్తే మంచిది. అంతేగాని ఆయన ఇతర అధికారులను, ఇతరులను అగౌరవ పరిచేటట్లు ప్రవర్తించడం విచారకర మైన విషయం అని నేను తెలియచేస్తున్నాను. తెలుగుదేశం పై అందరకూ సమానమైన హక్కు వుంది. రామారావుగారికి ఇష్టమైన విషయాలు పత్రికలో ప్రచురించి ప్రచారాన్ని దుర్వినియోగం చేసేహక్కు వారికి లేదని చెబుతూ దీనిని ఖండిస్తున్నానని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా! దురదృష్టం ఏమిటంటే భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండి పెట్టుబడిదారీ భూస్వామ్యవర్గాలే అధికారంలో

వుండటం. ఏ పార్టీ అధికారంలో వున్నా పౌరసంబంధ శాఖ ప్రభుత్వశాఖగా కాకుండా ఆ పార్టీశాఖగా పార్టీ ప్రచారానికి బాకాగా ఉపయోగపడటం అనవాయితీగా వస్తున్నది. తెలుగుదేశ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తరువాత ఇటువంటి దురాచారాన్ని ఆపుతారని ఆశించాము. ఇప్పటికే దేశం మొత్తంమీద వానపల్లులు కాని ప్రతిపల్లులు కాని రేడియో, టెలివిజన్ పాలకపక్ష బాకాలుగా కాక అవి స్వతంత్రంగా వుండాలని కోరుతున్న సమయం వచ్చింది. ప్రభుత్వ ధనంతో నడిపే ఈ పత్రిక ఒక పార్టీ, ఒక పార్టీ నాయకుని పత్రికగా, ఒక ప్రైవేటు పత్రికగా వుండటం సమర్థించరానిది. ఇప్పటికైనా ఈ విమర్శలను దృష్టిలో ఉంచుకొని ఇటువంటివి మానుకోవడం మంచిదని తెలుపుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— అధ్యక్షా! తెలుగుదేశంపార్టీ నాయకులు, కేంద్రంలో రేడియో, దూరదర్శన్‌లను అక్కడి ప్రభుత్వం మిస్‌యూజ్ చేస్తున్నదని విమర్శిస్తూ ఇక్కడ వారి కంటే ముందు పెడుతూ మరీ మిస్ యూజ్ చేస్తూ, ప్రభుత్వ పత్రిక అయిన తెలుగు సమాచార పత్రిక ప్రచురణను మిస్‌యూజ్ చేస్తున్న దానిని మా పార్టీ ఖండిస్తున్నది. ఈ రోజు గాజులు అమ్ముకొనేవారు తెలుగు సమాచారం పత్రికమ అమ్ముకోవానికి ఏజన్సీ ఇప్పించండి అని మా దగ్గరకు వచ్చి అడుగుతున్నారు. ఎందుకయ్యా అని అడిగితే రంగులు బాగా వుంటున్నాయి. ఆ రంగు కాగితాల్లో కట్టి ఇస్తే బాగా అమ్ముడుపోతున్నాయని అంటున్నారు. ఆ పత్రిక ఆ విధంగా బాగా ఉపయోగపడుతున్నది. అందులో నిరుద్యోగులకు సంబంధించి ఏమైనా సమాచారం వుంటున్నదా? పేదప్రజలకు పనికివచ్చే విషయాలు ఏమైనా వుంటున్నాయా, సై సై అని సైదులు పాలకపక్షం, పాలకపక్ష నాయకుని పక్షాన వాగడం తప్ప ఇంకేమైనా వున్నాయా? అధ్యక్షా, తెలుగునాట తెలుగుబాట అనే పుస్తకం ఒకటి అసెంబ్లీ ఆవరణలో పంచడం చూశాను. సమాచార శాఖ ప్రింట్ చేసిన పుస్తకం అది. ఆ పుస్తకాన్ని ఒక గదిలో వుంచి పంచుతున్నారు. అలా ఇవ్వటానికి సెక్రటరిగారిది కాని, మీదిగాని పర్మిషన్ వున్నదా అని అడుగుతున్నాను. మీ పర్మిషన్ లేకుండా ఏ కాగితంగాని ఇక్కడ పంచటానికి వీలులేదు. ఒక్కొక్క మెంబర్ దగ్గరకు వెళ్ళి ఇస్తున్నారు. ఒక సెక్షన్ కోసం పని చేస్తున్న సైదులు చర్యలను మా పార్టీ ఖండిస్తున్నది. ఈ రకమైన యాక్షన్స్ ఇకముందు జరగకుండా మీరు చూడాలి. ఎ. ఐ. ఆర్. దూరదర్శన్‌లను ఎటానమస్ బాడీగా చేయాలని కోరుతున్న మనం సైదులుగారిని కూడా ఎటానమస్ బాడీగా చేయాలని కోరుతూ ఆ పుస్తకం మా అందరకూ వచ్చేట్లు చూడండనీ, లేదా సీజ్ చేయండని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :—అందరకూ డిస్ట్రిబ్యూట్ చేయవలసిందని చెబుతాను.

Sri P. Ramachandra Reddy (Sangareddy) :— Other friends have covered– I have got three objections towards this Editorial. Sir, may I draw your attention? I request you to hear me Sir. Other

points, other friends have covered. My objections are in regard to certain lines of the Editorial. The learned Editor has used abusive language. I am taking serious objection about the abusive language. one is "ప్రజల సొమ్ము తినమరిగిన రాబందులు" అన్నారు. తరువాత పేరాలో "అవినీతి మూకలు" అన్నారు. Those who have complained against the Chief Minister, he has described in a different language. In Para 3, he said. In the next para he said చివర "ఏది గంగానదో, ఏది మురికి ఏరో, ఏది కనకమో, ఏది కంచో తేటతెల్లం కాగలదు." అన్నారు.

In the last paragraph he said that whoever has alleged anything against the Chief Minister, he described them in a language which is very abusive, deplorable and unwanted. I take serious objection and action may be taken on this Editor. Even in regard to a private editor these are the words which come under defamation and reprehensible. There are allegations on the Chief Minister. There is a House Committee, appointed by this House to look after the affairs on the Chief Minister to find out whether there is a prima facie case. We are all very much agitated by these words. There are certain allegations whether there is a prima facie case pertaining to the Chief Minister. He cannot say that whoever has alleged he should be attacked by these words. These are very serious things. Some action may be taken.

Sri K. Vidyadhara Rao (Chintalapudi) :— He is referring to prima facie against the Chief Minister No judicial court has established any prima facie case against the Chief Minister ...

(Interruptions)

Mr. Speaker :— What he said, you have not followed. You are highlighting the points which he has not mentioned at all. He has made certain allegations as far this Editorial is concerned. He has referred to the prima facie and how it has emanated. How do you make it controversial ?

Sri K. Vidyadhara Rao :—(Interruptions)

శ్రీ డి. కె. నమరసింహారెడ్డి :— అధ్యక్షా ! గౌరవసభ్యులందరు ఎక్స్‌ప్రెస్ చేసిన సెంటిమెంట్స్‌తో నేను ఏకీభవిస్తున్నాను. ఈరోజు—ఇదేమీ రామారావు గారి సమాచారం కాదు, లేకపోతే తెలుగుదేశం పార్టీ సమాచారము కాదు. ఇది ప్రభుత్వ సమాచారముగా ఒక పేరు పెట్టి నడిపిస్తున్న పత్రిక. కోట్ల రూపాయల ప్రజల సొమ్ము దీని కొరకు ఖర్చు పెడుతున్నారు. ఈ అధికారి గవర్నమెంటు సర్వీసులో కమీషనర్‌గా నియమించబడినటువంటి అధికారి, యిప్పటికీ ప్రభుత్వ సర్వీసులో వున్న అధికారి యీ విధమైనటువంటి ఎడిటోరియల్ వ్రాస్తే సభ చూస్తూ వూరుకుంటే సభా గౌరవాన్ని, తమరిని అందరిని అవమానపరిచినట్లుగా వుందని చెబుతున్నాను. దీనిలో వ్రాసిన ఒక్కొక్క పదజాలాన్ని ఎనలైజ్ చేస్తూ పోతుంటే it is directed against a particular section of the Hon. Members and particulary against

those who have made allegations against the Chief Minister. మిత్రులు ఇంద్రసేనారెడ్డిగారు చాలా చక్కగా చెప్పారు–ఎద్దీ సమాచారం యిదీ అని. అందుకని దీనిని చించిపారవేయడం తప్ప అంతకంటే దీనికి ఎక్కువ విలువ యిస్తడానికి వీలు లేదు. (గౌరవ సభ్యులు తెలుగు సమాచారం పత్రిక పేపర్సును చించివేశారు) ఎడిటోరియల్ వ్రాసిన అధికారిని–అధికార పార్టీ తరపున పని చేస్తున్న ఆ ఉద్యోగిని యీ సభ ద్వారా సెన్సూర్ చేయాలి.

This Government must immediately assure this House that they are going to take a very stringent action against the Editor of the Paper. Otherwise, you will not be doing justice to the position which you are holding.

శ్రీ యం. నర్సింలు :— సమరసింహారెడ్డిగారిని రోజు టి.వి.లో కనబడే విషయాన్ని చూడమనండి, తెలుస్తుంది.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. వెంకటపతి :— అధ్యక్ష! ఈ తెలుగు సమాచారము మీద యిదిపరకు అనేక దఫాలు యీ శాసనసభలో జరిగిన చర్చలు, విమర్శల వల్ల ఏమైనా ప్రయోజనం పుంటుందేమోనని ఆశించాము. రాను రాను ఆ విమర్శల యొక్క ప్రభావం దాని మీద ఏమీ లేకపోగా ఏమాత్రము సంచలనం గాని ఏ మాత్రము స్పందన గాని లేకుండా యీ సంపాదకీయంలో వ్రాసిన భాష–ఎవరు ఎట్లా విమర్శించినప్పటికి– ఆమోదయోగ్యమైనటువంటిది కాదు. ఈ సభలోనే కాదు, ప్రజలలో కూడ మానసిక చైతన్యం పున్నవారు ఎవరూ ఆమోదించవలసిన భాష కాదు. అందువల్ల దీనిని ఖండించడమే కాదు – నాకు ఒకటి అర్థం కాదు – టి.వి. తెరిస్తే రాజీవ్ గాంధీగారు తెలుగు సమాచారము చూస్తే రామారావు గారు కనబడుతూ వుంటే యీ రెండింటికీ తేడా ప్రజలకు ఎవరు చేస్తారనేది – అందువల్ల ఖచ్చితమైనటువంటి మార్పు రావాలి. ఈ రకమైనటువంటి భాష గురించి ఏదో ఒక రకమైనటువంటి చర్య తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ బద్దం భాల్ రెడ్డి :— అధ్యక్ష! ఈ తెలుగు సమాచారము సంపాదకుడు సైదులు చేసిన చర్య చాలా బాధగా వుంది. ముఖ్యమంత్రిగారు సభా నాయకుడు, మన అందరికి నాయకుడు, మన రాష్ట్రానికి ముఖ్యమంత్రి. అయితే అసెంబ్లీకి వచ్చేటప్పుడు గౌరవనీయ స్పీకరుగారి హుందాతనానికి భంగం రాకుండా గౌరవించవలసిన బాధ్యత పున్నప్పటికీ దీనిలో ముఖ్యమంత్రి గారి ఫోటోను పెద్దసైజులో అందరి మధ్యలో వేశాడు. ఈ రకంగా ఎందుకు చేస్తున్నారు ? సైదులు ముఖ్యమంత్రిగారి తొత్తుగా వని చేస్తున్నాడు. ఈ రకంగా అధికార దుర్వినియోగము చేస్తున్నాడని మీ ద్వారా మనవి చేస్తున్నాను. దయచేసి దీనిని చూడండి. స్పీకరుగారిని ఒక ప్రక్కన

వేశాడు. ఒకవేళ సైదులుగారికి సభాధ్యక్షుల మీద గౌరవం వుంటే సభాధ్యక్షులు గారిని మధ్యలో పెట్టి లీడర్ ఆఫ్ ది అపోజిషను సభా నాయకులను చెరి ఒక వైపు పెట్టాలి. ఈ రకంగా ఎందుకు చేయాలి? సైదులు గారి పైన చర్య తీసుకోవలసిన అవసరం వుంది.

శ్రీ కె. వెంకటేశ్వరరావు (కొల్లాపూర్) :— అధ్యక్షా! ప్రస్తుతం చర్చిస్తున్న యీ అంశానికి చాలా ప్రాముఖ్యత వుందనే సంగతి గౌరవ శాసనసభ అర్థం చేసుకున్నది. సమాచారము తెలుగుదేశ సమాచారము కావనే విషయాన్ని దృష్టిలో వుంచుకుంటే యీ ప్రజాస్వామ్య వ్యవస్థను గౌరవించిన వారము అవుతాము. అధ్యక్షా! యీ తెలుగు సమాచారము పత్రికలో Most scurrilous language, abusive language directed against opposition parties, has been employed. ఒక్కొక్క సెంటెన్స్‌లో యీ గౌరవ శాసన సభ్యులకు, ప్రతిపక్షాల ప్రాతినిధ్యం వహిస్తున్న సభ్యుల మర్యాదకు భంగం కలిగించేవిధంగా అప్రతిష్టాకరమైనపదజాలముతో ఇండైరక్ట్‌గా ఎటాక్ చేయడం జరిగింది. కేవలం శాసనసభను, సభ్యులనే గాక అధికార స్థానములో వున్న మిమ్ములను కూడ కించపరిచే పదజాలము ఇందులో కనబడుతున్నది. చదువుతాను. "అవినీతిపరులు కొరవసేన వంటి వారు. అక్రమ యుద్ధంలో అభిమన్యుడిని మట్టుబెట్టినట్లు నిష్కళంక మూర్తులను, నిజాయితీపరులను నిరాయుధులను చేయడానికి కుత్సిత వ్యూహాలను నిర్మించగలరు. ప్రజల మద్దతు అనే బ్రహ్మాయుధం చేతబూని తమ మీదికి దండెత్తి వచ్చిన యుగ కర్తలను తెగబార్చడానికి యీ చీకటి రాకాసి 'సూకలు" - అంటే ఎంతో అర్థం చేసుకోవాలి. ఈ పదజాలములో వున్న భావగర్భితమైనటువంటి మాటలను అర్థం చేసుకోవాలి. వాగాడ్భాటంతో తిమ్మిని బమ్మినీ, బమ్మిని తిమ్మినీ చేయగలరు. ఇంద్రజాల మహేంద్రజాలాలతో ఉన్నది లేనట్టూ, లేనిది ఉన్నట్టూ చూపగలరు. కంచు మోగునట్లు కనకంబు మోగునా అన్నాడు-జన జీవన సముద్రంలో నుంచి అక్షర సత్యాలు అనర్ఘ రత్నాలను వెతికి తెచ్చి సానబట్టి ఇచ్చిన మహాకవి, ప్రజాకవి వేమన. నిండుకుండ తొణకదు. పోటి కుండకు మోత ఎక్కువ. అనుభవ సత్యమైన ఈ సామెత తెలుగునాట ప్రతినోట నానుతూ ఉంటుంది. గంగ పారుచుండు కదలని గతితోడ, మురికి పారుచుండు మోత తోడ. మన ముఖ్యమంత్రి శ్రీ నందమూరి తారక రామారావుగారు జన చైతన్య యాత్రలు, ప్రజా సదస్సులు జరిపి నీచూ చుంత్రాంగాన్ని సునిశితం చేసి పాలనా వ్యవస్థలోని రాజకీయరంగంలోను గల అవినీతి కుళ్ళును ప్రక్షాళనం చేయడానికి ప్రజల సొమ్ము తినమరిగిన రాబందుల ఆట కట్టించడానికి కంకణం కట్టుకున్నారు. అవినీతిపరుల భరతం బడతానని భూనభోంతరాళాలు దద్దరిల్లేటట్లు గర్జించారు.

(ఇంటరప్షన్స్)

re : "Telugu Samacharam", a Journal published by Information Department

That is the most reprehensible, objectionable and scurrilous matter to denigrate the opposition of this August House and the charges levelled against the Hon'ble Chief Minister are a subject matter of dispute. They are being enquired into by the High Court and this comes under Contempt of Court also. He is holding out threat to the High Court, to the Judiciary, to the Opposition party members. This, we cannot tolerate. This is an intolerable humiliation and that Saidulu needs to be booked and sacked.

శ్రీ జి. ఇచ్ఛయ్యచౌదరి :— అధ్యక్షా! మీ ద్వారా ప్రతిపక్ష నాయకులకు ముందుగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఎందుకంటే వారి కామెంట్సుతో ఈ తెల తెలుగు సమాచారానికి సర్క్యులేషన్ 10 లక్షలకు చేరినా ఆశ్చర్యం లేదు. కాని ప్రభుత్వపరంగా తాము చేస్తున్న కార్యక్రమాలు నిర్వర్తించడానికి ఏ ప్రభుత్వం అయినా తమ చేతిలో ఉన్న పత్రికల ద్వారా కార్యక్రమాలు చెప్పవలసిన అవసరం ఉంది. దానికి తెలుగు సమాచారం అవసరం ఎంతైనా ఉందని ఇనది చేస్తున్నాను. ఈ వేళ కేంద్రప్రభుత్వం అయినా, రాష్ట్ర ప్రభుత్వాలు అయినా తమ కార్యక్రమాలు ప్రకటించడంకోసం అనేక పత్రికలు నడుపుతున్నాయి. ఈవేళ మన రిసెప్షన్ కౌంటరులో కేంద్ర ప్రభుత్వం తీసుకొన్నటువంటి కార్యక్రమాల గురించి శ్రీ రాజీవ్‌గాంధీగారి బొమ్మలతోసహా వివరణ పత్రాలు పంచడం జరుగుతున్నది ప్రతినిత్యం.

(ఇంటరప్షన్స్)

నేను ఈ సందర్భంగా ఆ అధికారి వ్రాసిన ఎడిటోరియల్‌లో వారు కొంత సంయమనం చూపవలసిన అవసరం ఉంటుందని చెబుతూ కొన్ని విషయాలు తెలుపుతాను.

(ఇంటరప్షన్స్)

ఈ వేళ భారతదేశ వ్యవస్థలో నెట్‌వర్క్‌గా ఇన్ఫర్మేషను ఇస్తున్న వ్యవస్థలు ఏవైతే ఉన్నాయో టివి, రేడియోలు ప్రతిపక్షాలకు ప్రాముఖ్యత ఇస్తున్నాయా అని అడుగుతున్నాను. ఏరోజున చూసిన రాజీవ్‌గాంధీగారికి లేక వారి కుక్కపిల్ల ఈనితేనో ఇచ్చే ప్రాముఖ్యత ప్ర. లయొక్క సంక్షేమ కార్యక్రమాలకు కాని ప్రతిపక్షాల వారికి కాని ఇవ్వడం లేదు.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker :— Are you justifying this ? Are you commenting on this.

శ్రీ జి. ఇచ్ఛయ్య చౌదరి :— ఆరోపణలకు సంబంధించి ప్రభుత్వ పరంగా ముఖ్యమంత్రిగారు ఈ సభలో ప్రవేశపెట్టిన వివరణ పత్రాన్ని ప్రచురించడంలో తప్పు ఏమిటి ?

Mr. Speaker :— You please go through the contents. You have not followed.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :— ఆ విషయం గురించి నేను ముందుగానే చెప్పాను. ఆ అధికారికి కొంత సంయమనం అవసరం అని చెప్పాను.

Sri N. Indrasena Reddy :— We will move a privilege motion against Saidulu. Kindly admit it Sir.

శ్రీ ఎమ్. బాగారెడ్డి :— ఈ ఎడిటోరియల్ గురించి హౌసులో చర్చించాము. హైకోర్టులో కూడా కొన్ని విషయాలు చర్చిస్తున్నారు. వాటన్నింటికీ— కబుర్లకు మంగళం అని వ్రాయడం మంచిది కాదు. అది ప్రభుత్వం యొక్క అభిప్రాయం. ఇండివిడ్యువల్ పేపరువారు కూడా ఈ విధంగా వ్రాయరు. ఇది కాంటెంప్టు ఆఫ్ ది హౌసు. ఇక్కడ మాట్లాడిన వాటికి మంగళం అని వ్రాయడం ఈ హౌసుయొక్క డిగ్నిటీకి, రెస్పెక్టుకు భంగకరంగా ఉందని మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. వి. రామజోగయ్య (నరసాపూర్) :— అధ్యక్షా! ఇటువంటి సందర్భాలు వచ్చినప్పుడు సభలో చాలామంది సభ్యులు ఉన్నామనే మాట మీరు మరచిపోవద్దని మనవిచేస్తున్నాను. ఏదో ఒక పక్షాన కొంతమంది సభ్యులు చేసిన ఆరోపణలను కాని వారు చెప్పిన విషయాలను కాని మీరు దృష్టిలో ఉంచుకొని మీరు కూడా స్వంత కామెంట్స్ చేస్తూ వారియొక్క అభిప్రాయాలను సభయొక్క అభిప్రాయంగా చేస్తే అది సరైనది కాదని మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

(ఈ సమయంలో మినిస్టరు శ్రీ డి. సత్యనారాయణ లేచి ఏదో చెప్పారు.)

(ఇంటరప్షన్స్)

Mr. Speaker :— You are a Minister. Please sit down. Are you going to comment on behalf of the Government. When you say Speaker has no right, are you representing the entire Cabinet? What is it that you are doing? You are a responsible Minister. That means, you have no confidence in me. If this type of discussion goes on, I think, it is unending. The Opposition has said, I have gone through the contents and I have expressed my opinion. I am within my rights. ఇప్పుడు ఎడిటోరియల్ వచ్చింది. పొరపాటు జరిగితే పొరపాటు అని చెబుదామా, జస్టిఫై చేద్దామా: ఆలోచించుకొంటున్నాము. దానిలో వారు చెప్పడం మీరు జస్టిఫై చేయడం ఏమిటి: Why do you want to justify?

శ్రీ సిహెచ్. వి. రామజోగయ్య :— ఆ ఎడిటోరియల్ కొంతమందికి తప్పుగా అనిపించవచ్చు, బాధ కలిగించేది కావచ్చు. ఆ ఎడిటోరియల్ చాలా బాగుందనేటటువంటి అభిప్రాయం మాలో చాలామందికి ఉండడానికి అవకాశాలు ఉన్నాయి.

(ఇంటరప్షన్స్)

(At this stage there were cries of "Shame" "Shame" from the Opposition Benches)

Sri P. Ramachandra Reddy :— I am on a point of order. Please allow me. Hon'ble Chief Minister is the concerned Minister for Information and this Department. Mr. Hari Rama Jogaiah is the Hon'ble Member of this House. No Member is supposed to answer to the charges levelled. Only the Hon'ble Minister concerned should reply.

(There was shouting from the T. D. P. Benches)

This sort of shouting is not going to serve.

(At this stage Sri G. Buchaiah Chowdary torn of the booklet of the Government of India and thrown off the pieces in the House)

Sri P. Ramachandra Reddy :— My point of order is whether any Hon'ble Member will give reply to us or the concerned Minister. I want a ruling. If you want to solve this problem, concerned Minister should give reply to us. That is my point of order.

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. వి. రామజోగయ్య :— ఈ సభ యొక్క అభిప్రాయాన్ని అందరి నుంచి తీసుకున్న మీదటే దీనిపై అభిప్రాయాన్ని బయట పోకన్ చేయవలసిన అవసరం ఉందిగానీ ఏదో కొందరి అభిప్రాయం తీసుకువెళ్లడం సరికాదని మనవి చేస్తున్నాను. అయితే ఏదో అవినీతి ఆరోపణలు చేసినంత మాత్రాన— ఈ అవినీతి ఆరోపణలు చేసినవారు ఘనులని....

(At this stage cries of "Shame" "Shame" from the Opposition Benches)

శ్రీ సిహెచ్.వి. రామజోగయ్య :— నా అభిప్రాయం నేను చెపుతున్నాను- నా అభిప్రాయం వినడానికి వోపిక లేకపోతే ఎలా? ప్రభుత్వ ఉద్యోగస్తులను....

(ఇంటరప్షన్స్)

ప్రభుత్వ సమాచారాన్ని ప్రజలకు ఇంత ఎఫెక్టివ్‌గా తీసుకువెళ్లినందుకు ప్రభుత్వాన్ని అభినందించాలిగానీ ప్రభుత్వ సమాచార పత్రికను విమర్శించడం సరిగ్గా లేదు. నాలాంటి అభిప్రాయం ఇవాళ ఈ సభలో మెజారిటీ సభ్యుల అభిప్రాయంగా మనవిచేస్తూ, మెజారిటీ సభ్యుల అభిప్రాయాన్ని పోకన్ చేయవలసిందిగా కోరుతున్నాను.

Sri P. Ramachandra Reddy :— Sir, Hon'ble Chief Minister is here. Before he starts, I would say a word through you Sir. మేము ఈ భాష చూసి చాలా బాధ పడ్డాము. ముఖ్యమంత్రిగారు కన్‌సర్న్డ్ మంత్రి కూడాను. మూడు నాలుగు చోట్ల విమర్శించిన భాష బాధగా ఉంది. ముఖ్యమంత్రిగారు సమంజసంగా సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు :— అధ్యక్షా! ఈనాడు గౌరవనీయులైన సభ్యులు అందరు ప్రభుత్వ పక్షానికి మీద చెప్పిన అభిప్రాయాలు విన్నాము. ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ప్రభుత్వం ఏది చేసినా ప్రజలకి సామాన్య మానవులకి తెల్సించెప్పడం, తెలిపడం చాలా అవసరం. వారి అభిప్రాయం సేకరించడం, ప్రజలు నమర్థించారా అని తెలుసుకోవడం ప్రభుత్వ కర్తవ్యం కాబట్టి కేవలం ప్రభుత్వం చేసిన నీతివాక్యమైన విధానాలు ప్రజలకు తెలియచెప్పడానికి చేస్తున్నాము తప్ప వేరే ఏమీ లేదు. డబ్బు ఖర్చు విషయం ఆలోచిస్తే — అధ్యక్షా! తటుకు తెలుసు, గౌరవ సభకు తెలుసు ఏ రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వం వారి సమాచారం బయట పెట్టడానికి ఎంతెంత డబ్బు వినియోగిస్తున్నది అందరు సగౌరవంగా పరిశీలించవలసిందిగా అందర్ని అర్థిస్తున్నాను. ఇది కేవలం ఒక వ్యక్తి కోసం కాదు. ప్రజలు ఎన్నుకొన్న ప్రభుత్వం తన సిద్ధాంతాల ప్రకారం చేసిన ప్రజాస్వామ్య సంక్షేమ విధానాలను ప్రజలకి ఎరుకపర్చడం కోసం మాత్రమని సవినయంగా మనవి చేస్తున్నాను. మంగళం విషయం సభ్యులు సూచించారు. తెలుగు భాషను గౌరవించే వారం అందరం ప్రతిదానికీ మంగళం, శుభం అంటాము. మంగళం అంటే మరో అర్థం తీసుకుని అన్వయించకూడదు. మంగళం మహత్ అంటాం— అది శుభంగా ముగిసింది అని అర్థం. ప్రభుత్వం చేస్తున్న కృషిని అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. దీని విషయం పూర్తిగా ప్రభుత్వం తన ధర్మంగా భావించింది. ఈనాడు ఎన్ని కోట్ల రూపాయలు దుర్వినియోగం అవుతున్నది గుర్తు చేసుకుంటే ఇక్కడ తెలుగుదేశం ప్రభుత్వం చేసింది అందులో ఆవగింజంత కూడా లేదు. పత్రిక తక్కువ ధరకు ఇస్తున్నారు అంటే వివరాలు అందరు ప్రజలు, సామాన్య మానవుడు కూడా చదువుకోడానికి అందుబాటులో ఉండాలని. ఇది దయచేసి సభ్యులు అందరూ గుర్తించాలి, సభ గుర్తించాలి, దయచేసి తమరు గుర్తించాలని మనవి చేస్తున్నాను. ఈనాడు ఇది చేస్తున్నది ఏదో సంకుచిత భావంతో కాదు. ఈనాడు మీరు ఇచ్చిన సూచనలు విన్నాము— సరిచేసుకొంటాము. గౌరవసభను తిరస్కరించాలని కాదు వారి సూచనలు వినడం బరిగింది— సరిచేసుకునే విధానాలు ఉంటే చేసుకుంటామని మనవి చేస్తున్నాను.

(When some members from the Opposition stood up)

Mr. Speaker :— I am adjourning the House for Tea.

(The House then adjourned at 11-15 a. m. for Tea)

(The House Re-assembled at 11-50 a m.)

(Mr. Deputy Speaker in the Chair)

BUSINESS OF THE HOUSE

Mr. Deputy Speaker :— Answers to Rule 304 notices and calling attention notices posted for to-day will be sent to the concerned Members.

(ఇంటరప్షన్స్)

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— ఈ రోజు వచ్చిన 304, కాలింగ్ ఎటెన్షన్స్ యీ రోజునే పూర్తి చేయవలసిన అవసరం ఉంది. వారం రోజుల నుంచి వాయిదా పడుతున్నాయి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— ఐ రిక్వెస్ట్ ది మినిస్టర్ టు మూవ్....

(ఇంటరప్షన్స్)

(తదుపరి కాంగ్రెసు సభ్యులు డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి, డా. ఎం. వి. మైసూరారెడ్డి, శ్రీ జె. సి. దివాకరరెడ్డిగారు తదితర కాంగ్రెసు సభ్యులు స్పీకర్ పోడియం దగ్గర ధర్నా చేస్తూ యీ నాడు వచ్చిన 304, కాలెటెన్షన్స్ యివ్వడీ తీసుకొని పూర్తి చేయాలని కోరడం జరిగింది.)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— మినిస్టరుగారి రిప్లయి అయిన తర్వాత మీరు అడగవచ్చును కదా?

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎ. నరేంద్ర :— ముందు అధ్యక్షా హౌస్‌ను కంట్రోల్ లో చేయండి. 12-00noon
లేదా ఎడ్జర్న్ చేయండి. ... యిది అత్యవసర సమావేశము. అయిదారు రోజుల నుంచి సమావేశాలు జరుగుతున్నాయి. మంచినీటి సమస్య యిక్కడ చాలా తీవ్రంగా ఉందని దానిమీద డిస్‌కస్ చేయాలని యిక్కడ మేము నోటీసు యిచ్చి ఉన్నాము. ఇదివరకు దీని విషయంలో 304 నిబంధన క్రింద యిచ్చాము. ఆ విషయాన్ని ఈ రోజైనా చర్చకు అనుమతిస్తే బాగుంటుంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— బాగారెడ్డిగారూ— మీరు అంతా ఒప్పుకున్న తరువాత మరల యిదేమిటి యిట్లాగ.... అదిఎలా చేయమని, యిది ఎలా చేయమని అడుగుతున్నారేమిటి?

శ్రీ వి. శ్రీరాములు :— కాంగ్రెసు వారితోనే కాంప్రమైజు అయితే ఎట్లాగండి. మాతో మీరు ఏమీ మాట్లాడలేదు.... మేము 304 గురించి అడుగుతున్నాము.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— సభ్యులంతా చెప్పిన ప్రకారం చేస్తున్నాను. కన్ఫిడరు చేసినాను. జీరో అవర్ అయిన తరువాత హౌస్ ఎడ్జర్న్ అయినది. యిది జీరో హవర్ కాదండి. హౌస్ ఎడ్జర్న్ అయి మరల మీట్ అయినది కాబట్టి నేను ఎలా చేయను.

(చాలా మంది సభ్యులు మాట్లాడడానికి లేచారు)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— నేను రాజశేఖర్‌రెడ్డి గారితో కాలింగు ఎటెన్షన్సుకు సంబంధించి, నిబంధన 304 క్రింద మంత్రిగారిచేత స్టేటుమెంటు యిప్పిస్తాను, ఒక్కొక్క దానిమీద ఒక్కొక్క క్లారిఫికేషను ఎలా చేస్తానని చెప్పాను. దాని ప్రకారం పోదాము. ఆ విధంగా నేను ఒప్పుకున్న తరువాత

పక్ష్యలంతా నాతో కోఆపరేట్ చేయవలసిన బాధ్యత సభ్యుల మీద ఉంది. ఆ విధముగా సభ్యులు నాతో కోఆపరేట్ చేయకపోతే నేను ఏమి చేయను...

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎ. నరేంద్ర :— మేము యిచ్చిన 304 నోటీసు మీద ఎలా చేస్తుండి.....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— ఎజ్డర్న్ అయిన తరువాత తిరి యిప్పుడు అడగడానికి వీలులేదు.

(ఇంటరప్షన్స్)

ఎంత మందికి అవకాశం యివ్వమంటారు. ఎజ్డర్న్ అయిన తరువాత తిరి మీట్ అయినది. నేను ఎవరినీ ఎలా చేయను. సభను 10 నిముషాల సేప వాయిదా వేస్తున్నాను.

(సభ 12-08 నిముషములకు వాయిదా పడినది.)

శ్రీ వి. శ్రీరాములు :— అధ్యక్షా....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— ఇప్పుడు 12-20 నిముషములు కావస్తున్నది ఇక గంట టైము మాత్రమే ఉంది. అందువల్ల డ్రాట్‌మీద రిప్లయి ఉండదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ వి. శ్రీరాములు :— అధ్యక్షా! మేము చెప్పేది వినండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— చెప్పండి.

శ్రీ వి. శ్రీరాములు :— అధ్యక్షా! మేము 304 క్రింద నోటీసు ఇచ్చాము. ఈ వేళటితో సెషను అయిపోతున్నది. అందువల్ల వాటి గురించి చెబుతాను బీబీనగర్ మండలంలో గూడూరు గ్రామంలో 300 తాడిచెట్ల కొమ్మలను కొట్టివేస్తే గీత కార్మికులకు పని లేకుండా చేసి పోలీసు, ఎక్సైజ్ ఇనస్పెక్టర్సు కలసి వారిని కొట్టుకొంటూ, తిట్టుకొంటూ వారందరినీ అరెస్టుచేసే ప్రయత్నం చేస్తూ ఉంటే 304 క్రింద నోటీసు ఇచ్చాము. దానిమీద ఇంతవరకు ఎటువంటి యాక్షను తీసుకోలేదు. ఆదిలాబాద్ టౌనులో కమల అనే యువతి ఈ నెల 3వ తేదీన జ్వరంవచ్చి హాస్పిటల్‌లో జాయిన్ అయితే ఆమె దగ్గర నుంచి 50 రు. లు తీసుకున్నాడు. ఈ విషయం పేపర్లలో కూడా వచ్చింది. ఎక్స్‌పయిర్ అయిన మందులు ఇవ్వడంవల్ల చివరకు ఆమె 10వ తేదీన ఆదిలాబాద్ హాస్పిటల్‌లో చనిపోయింది. ఆ సూపరింటెండెంటు మీద, డాక్టర్సుమీద ఏమి చర్య తీసుకుంటారో చెప్పాలని కోరుతున్నాను. వరంగల్‌లో రాధ అనే అమ్మాయి అంజనీదేవి హాస్పటలుకు వెళితే అక్కడ డాక్టర్ల యొక్క అశ్రద్ధవల్ల ఆమె చనిపోయింది. దీని మీద కూడా ప్రభుత్వం ఇంతవరకు యాక్షను ఏమీ తీసుకోలేదు. ఈ విషయాలన్నీ 304 క్రింద నోటీసులు ఇచ్చాము. ఆ విషయాల మీద ఏమి నిర్ణయం తీసుకున్నారు

ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకుంటుందా లేదా అనే విషయాలు మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ సి హెచ్. లింగయ్య (బూర్గంపహాడ్) :— అధ్యక్షా! భద్రాచలములో గత 25 రోజుల నుంచి గిరిజనులు ఆందోళన కార్యక్రమం చేపట్టి ఉన్నారు. భద్రాచలము ప్రధానమైనటువంటి గిరిజన కేంద్రము. దానికి అభివృద్ధి కార్యక్రమంలో కొన్ని లక్షల రూపాయలు ప్రభుత్వం కేటాయించినా గిరిజనులకు న్యాయం జరిగే విధానం లేదు. గతంలో ఇట్లానే మంచినీటి సమస్య విషయంలో కూడా భద్రాచలములో 40 లక్షల రూపాయలు మంజూరు ఇచ్చి అది ఇంప్లిమెంటు చేయలేదు. అట్లాగే వెంకటాపురం గిరిజన మండలములోని జూనియర్ కాలేజిని కూడా షిఫ్టు చేసి ఖమ్మం మార్చారు. గిరిజనులకు అన్యాయం చేస్తున్నారు. భద్రాచలములో డిగ్రీ కళాశాలకు ఎలాంటి ఎక్విప్‌మెంటు లేదు. దీనిమీద 25 రోజుల నుంచి అక్కడ ఉన్నటువంటి విద్యార్థులు ఆందోళన కార్యక్రమం చేస్తుంటే ఈ వేళ మార్నింగు అక్కడ ఉన్న సబ్ కలెక్టరు తదితర అధికారులు మెమోరాండం ఇవ్వడానికి ఒక ప్రొసెషన్ ద్వారా వస్తున్న గిరిజనులను, విద్యార్థులను దాదాపు 250 మందిని కస్టడీలోనికి తీసుకున్నట్లు కూడా ఇప్పుడే ఫోను వచ్చింది. గిరిజనుల మీద దౌర్జన్యం జరుగుతోంది. వారికి అన్యాయం జరుగుతోంది. ప్రభుత్వం కావాలని, వారికి కావలసిన వనరులు ఇవ్వడానికి బదులు చాల అన్యాయం చేస్తున్నారు. అరెస్టు చేసిన వారిని విడుదలచేసి వారి డిమాండ్లను పరిశీలించి వారికి న్యాయం చేయాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు :— అధ్యక్షా! హనుమాన్ జంక్షన్ వద్ద ఒక ఆల్కహాల్ డిస్టిల్లరీ 5 కొట్ల రూపాయలు ఎక్సైజు బకాయి ఉంది. అది అక్రమంగా సారాయి తయారుచేసి అక్రమంగా అమ్ముకుంటూ ఉంది. వారి మీద కఠిన చర్య తీసుకుంటామని ఎక్సైజు మినిస్టరు హామీ ఇచ్చారు. క్రిమినల్ కేసులు పెడతాము అని అన్నారు మంత్రిగారు. అటువంటిది పెట్టలేదు సరికదా ఆ బకాయి అంతా రద్దు చేశారు. అతను ముఖ్యమంత్రిగారి బంధువు కావడంవల్ల అసెంబ్లీలో ఇచ్చిన ఎస్యూరెన్సుకు భిన్నంగా చేశారు. సైసెన్సును కేన్సిల్ చేయకుండా మరల పునరుద్ధరించారు. ముఖ్యమంత్రి బంధువు కావడంవల్ల ఈ అక్రమాన్ని చేశారు.

శ్రీ బద్దం భాల్‌రెడ్డి :— జంటనగరాల ప్రజలను తెలుగుదేశం ప్రభుత్వం నానా ఇబ్బందులకు గురి చేస్తున్నది. నాలుగు సంవత్సరాల నుంచి కరువు కాటకాలవల్ల ప్రజలు మంచి నీళ్లులేక ఇబ్బంది పడుతున్నారు. రెండు రోజులకు ఒకసారి నీళ్లు ఇస్తున్నాము. జనవరి నుంచి నీళ్లు అందుతాయనే విశ్వాసం మాకు లేదు. మున్సిపల్ ఎడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ అర్జునరావుగారిని అడిగితే రాజకీయవాదులు అడ్డుతగులుతున్నారు, మేము ప్లాను అంతా తయారుచేసి పెట్టుకున్నాము. ఒక 300 కోట్ల రూపాయల కొరకు ఒకరిపైన ఒకరు బురద జల్లుకోవడం జరుగుతోంది అని ఆయన అన్నారు. నీళ్లు కృష్ణ

నుంచి తెస్తారా? గోదావరి నుంచి తెస్తారా? ఈ రోజు అయినా చెబితే బాగుంటుంది. నీళ్లు సరిగా ఇవ్వడంలేదు సరికదా రేటు 30 రూపాయలు ఉండేదానిని 60 రూపాయలకు, 60 ఉండే దానిని 120 రూపాయలకు 10 రూపాయలు ఉన్నదానిని 30 రూపాయలకు పెంచుతున్నారు. త్రాగడానికి నీళ్లు ఇవ్వలేనప్పుడు పెంచే అధికారం ప్రభుత్వానికి ఎక్కడిది? పెంచిన రేటును తగ్గించాలి, నీళ్లు ఎక్కడనుంచి తెస్తారో తెల్పాలి.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి :— ఆర్. టి. యు. ఫుడ్ ఫ్యాక్టరీ, గుడ్‌ఫుడ్ ఫ్యాక్టరీ, ఎం. డి. గారు, ఖత్రిగారు, ఐ. ఏ. ఎస్. ఆఫీసరు ఆయన 2 కోట్ల 12 లక్షల 50 వేల విలువచేసే ముడి పదార్థాల కొనుగోలు టెండరు లేకుండా ఆయన కొన్నాడు. ఈ విషయంలో నేను ఎన్. టి. రామారావుగారికి అవినీతికి వ్యతిరేకిని, యముడ్ని నేను అని చెప్పుకునే ఆయనకు చెప్పాను. కాల్ అటెన్షన్ ఇచ్చాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— అది కాల్ అటెన్షన్ రిప్లయిలో పస్తుంది.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ :— మేము ఎన్నో 304లు ఇచ్చినాము. అన్నీ కూడా డిస్‌ఎలౌ అయినాయి. రెండు రోజుల క్రితము స్పీకరుగారి ఛాంబరుకి పోయి అడిగితే హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్‌కి ఫండ్సు ఇవ్వడంలేదని ఇస్తే డిస్‌ఎలౌ చేశారని అడిగితే వారు ఎడ్మిట్‌చేసి 18 వస్తుందని అన్నారు. ఈ వేళ బిజినెస్‌లో అదిలేదు. మినిష్టరుగారు ఇక్కడే ఉన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదుకి ఫండ్సు ఇవ్వడంలేదు. ఇబ్బంది అయింది. రోడ్డు, డ్రయినేజి పనులు జరగడంలేదు. మున్సిపల్ కార్పొరేషన్‌లో తెలుగుదేశం పార్టి పవరులో లేనందుకు ఫండ్సు ఇవ్వడం లేదు. అలాగే మంచినీటి సమస్యను గురించి ఇచ్చాము. సెప్టెంబరుకి పోలసి డెసిషన్ ఎనౌన్సు చేస్తాము అని అప్పుడు చెప్పారు. డిసెంబరు కూడా వచ్చింది. వాటర్ లేదు. అంతా గోల గోలగా ఉంది. పోయిన అసెంబ్లీలో వాగ్దానం ఇచ్చారు. జవాబు ఇప్పించండి.

శ్రీ జె. చిత్తరంజన్‌దాస్ :— మహబూబ్‌నగర్ జిల్లా వనపర్తి పోలీసుస్టేషన్ పరిధిలోని గ్రామ సర్పంచి మురళీధరరావును బాంబులువేసి బస్సు ఆపి దారుణంగా హత్య చేశారు. గతములో కూడా మురళీధరరావు మీద దాడి జరిగింది. ఈ హత్య చేసినవారికి ప్రొటెక్షన్ ఇస్తున్నారు. వారిపైన వెంటనే చర్య తీసుకోకపోతే చాల నష్టము జరుగుతుంది. పోలీసువారు గ్రామస్తులందరిని కొడుతున్నారు. వెంటనే ఏక్షన్ తీసుకోకపోతే చాల తీవ్రమైన పరిణామాలు ఏర్పడతాయని మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. జయరాంబాబు :— ఎయిడెడ్ స్కూల్సులో పనిచేసే టీచింగు స్టాఫ్‌కి, నాన్ టీచింగు స్టాఫ్‌కి శాలరీల విషయంలో పి. ఆర్. సి. రికమెండేషన్ ప్రకారం రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టు ఇస్తామని ప్రకటనచేసి ఇవ్వలేదు. షార్టు నోటీసు క్వశ్చను ఇవ్వడం జరిగింది. దాని విషయంలో మంత్రిగారు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

12-30 p.m.

శ్రీ మహమ్మద్ జానీ:— అధ్యక్షా, కడప జిల్లాలోని రాయచోటిలో వున్న మైనారిటీల మీద జరిగిన పోలీస్ అత్యాచారాలను గురించి ముఖ్యమంత్రి గారికి, హోంమంత్రి గారికి మెమోరాండములు సమర్పించడం జరిగింది. పోలీస్‌ల మీద చర్య తీసుకోవలసిందిగా విజ్ఞప్తి చేయడం జరిగింది. కాని యిప్పటివరకు ప్రభుత్వం కదలలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం కదిలి తగుచర్య తీసుకొని ఆంధ్రప్రదేశ్‌లో యిలాంటి చర్యలు జరుగకుండా చేయాలి. దీని గురించి హోం మినిష్టర్‌గారు సమాధానం చెప్పాలి. నిన్న సభలో హోం మినిష్టర్‌గారు, నిన్న పత్రికా విలేకరుల మీద జరిగిన హత్యా ప్రయత్నం గురించి సభకు తెలియజేస్తామని ఎన్యూరెన్సు యిచ్చారు. ఈనాడు సమాధానం యిప్పించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వి. రంగారావు (బందరు):— అధ్యక్షా, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్‌కు సంబంధించి, వచ్చే రూ. 27 లక్షల ఆదాయానికి సంబంధించి, వస్త్ర వ్యాపారస్థులు కోర్టుకు వెళ్ళారు. కోర్టులో అది పెండింగులో వుండగానే గవర్నమెంట్ ఒక జీ.వో.ను పాస్ చేసింది రూ. 27 లక్షలు వ్యాపారస్థులకు యివ్వడంటూ. రూ. 3½ లక్షలు ప్రభుత్వోద్యోగులు ఇంచం తీసుకొని కార్పొరేషన్‌కు నష్టం వచ్చే విధంగా ఆర్డర్స్ జారీ చేయడం జరిగింది. కోర్టు ధిక్కారం గురించి, స్థానిక స్వపరిపాలన వ్యవహారాలలో తలదూర్చి నష్టం కలుగ చేయడం గురించి రూల్ 304 క్రింద నోటీస్ యిచ్చాము. దాన్ని పరిశీలన చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి (నెల్లూరు):— అధ్యక్షా, నేను ఒక చిన్న విషయం మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. గత నవంబరులో నెల్లూరులో వచ్చిన తుఫాను తాకిడికి అనేక లక్షల ఇండ్లు నేలమట్టం అయినాయి. పేద ప్రజలు నిరాశ్రయులయినారు. గతంలో కనీవినీ ఎరుగని విధంగా వీరు తుఫాను తాకిడికి గురి అయినారు. నెల్లూరు, ప్రకాశం జిల్లాలు అట్టుడికి పోయి ప్రజలు బాధ పడుతున్నారు. ఇలాంటి సందర్భంలో కరువు, తుఫానులను గురించి చర్చించి, పేదరైతులకు, బీద ప్రజానీకానికి సహాయం చేయడానికి హౌస్‌లో సమయం తగినంత వుంటుందేమో అని ఆశించాము. నిజానికి అందు గురించి సమన్ చేశారేమో అనుకున్నాను. తీరా చూస్తే, దాని మీద శ్రద్ధలేనే లేదు. పేదరైతులకు సహాయం అందలేదు. ఈనాటికి గుడిసెలు కోల్పోయిన పేదవారికి ప్రభుత్వం వాగ్దానాలు చేసిందే కానీ, పేమెంట్ జరుగలేదు. ఆర్డీవో ఆఫీసును చుట్టుముట్టి రోజూ అడుగుతూ వుంటే, హామీలు యివ్వడమే తప్ప పని జరుగడం లేదు. జీవో విడుదల చేసిన విధంగా సంబంధిత మంత్రి గారు సహాయం అందిస్తారా? లేదా? మేము మా కాన్‌స్టిట్యుయెన్సీలలో తిరగడానికి అవకాశం కల్పిస్తారా? ఈ విషయాలన్నీ తెలుగుదేశం శాసన సభ్యులకు కూడా తెలుసు. ఇప్పటికి నెలా పది రోజులు అయింది, పేమెంట్ సరిగా జరగడం లేదు. మీరు ఇచ్చిన హామీలు ఫెయిల్ అయినాయి. నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు తుఫాను సహాయం విషయంలో తెలుగుదేశం ప్రభుత్వం ఘోర అన్యాయం చేసింది. ప్రజలు క్షమించరు. కనుక ఇప్పటికి అయినా ఆ ప్రజలకు ఏది అత్యవసరమో గుర్తించి సహాయం చేయవలసి వున్నది.

మేము పార్టీకి కట్టుబడి వున్నాము కనుక వాకౌట్ చేయడం లేదు. నిజంగా యిది చాలా ఘోరమైన విషయం. మంత్రి మోహన్‌రెడ్డి గారు స్వయంగా చెప్పినా కూడా యింకా పేమెంట్ యివ్వలేదు. నెల్లూరు జిల్లా ప్రజలను ఆదుకుంటారా? లేదా?

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర):— అధ్యక్ష, నిన్న హౌస్‌ను వాయిదా వేసినప్పుడు నేడు కరువు మీద చర్చ వుంటుందని చెప్పారు. దీని మీద ఎలా చేశారో అర్థం కావడం లేదు. 304 క్రింద ఎలా చేశారా? ప్రతిపక్షాల వారు తలా 5 నిమిషాల టైమ్ యివ్వండని అడిగారు. అజండాలో లేని అనేక అంశాలను అడుగుతున్నారు. నా సూచన ఏమిటంటే డ్రాఫ్ట్ మీద చర్చ వుంటుందా, లేదా? తేల్చి చెప్పండి.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:— అధ్యక్షా, ఆదిలాబాద్ జిల్లాలో రూ. 100 కోట్లు వెచ్చించి, సిమెంట్ ఫ్యాక్టరీ నెలకొల్పడానికి నిర్ణయం జరిగింది. ప్రభుత్వం యొక్క, అధికారుల యొక్క అలసత్వం వల్ల యిప్పటి వరకు ల్యాండ్ ఎక్విజిషన్, మైనింగ్ లీజ్ క్లియరెన్స్ దొరకలేదు. వెనుకబడిన జిల్లా అయిన ఆదిలాబాద్‌లో త్వరగా క్లియరెన్స్ తెచ్చి, సిమెంట్ ఫాక్టరీని తెప్పించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:— అధ్యక్షా, డ్రాట్ మీద డిస్కషన్ వుందా? లేదా? రాష్ట్రంలో దుర్భిక్ష పరిస్థితులు తీవ్రంగా వున్నాయి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— డ్రాఫ్ట్ మీద డిస్కషన్ జరిగాక ప్రభుత్వం చేత సమాధానం యిప్పిద్దామనే వున్నది. అనవసరంగా గంట సేపు సమయం వృధా అయింది. సభ్యులు సహకరించకపోతే సమాధానం ఎలాయిప్పిస్తాము? సహకరించవలసిన బాధ్యత అందరి మీదా వున్నది.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:— డ్రాట్ విషయంలో సమాధానం చెప్పక పోతే ఈ రాష్ట్ర ప్రజలు క్షమించరు. చర్చ వుందా? లేదా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— ఇది అయిన తరువాత చూస్తాను.

భారీ, మధ్య తరహా నీటి పారుదల శాఖామంత్రి (శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి) :— అధ్యక్షా, 304 క్రింద 4గురు సభ్యులు నోటీస్‌లు యిచ్చారు. ఒకరి తరువాత ఒకరు మాట్లాడితే కన్‌ఫ్యూజన్ లేకుండా వుంటుంది.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:— అధ్యక్షా, ఆర్‌డియస్‌కు సంబంధించి కూడా నోటీసు యివ్వడం జరిగింది. ఆ విషయం నేను గడిచిన రోజే స్పీకర్ దృష్టికి తీసుకువచ్చాను. ఆర్‌డియస్ విషయంలో మంత్రిగారిని సమాధానం చెప్పమనండి. తరువాత సప్లిమెంటరీ ప్రశ్నలు అడుగుతాము. ఆర్‌డియస్‌లో సెకండ్ క్రాప్‌కు గాను వాటర్ సరఫరా విషయం అడిగాను.

MATTERS UNDER RULE 304

re : Water supply to the Ayacut under K. C. Canal and Mylavaram for second crop.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:— అధ్యక్షా, 120 సంవత్సరాల కడప, కర్నూల్ కాలవ చరిత్రలో వరుసగా రెండవ సంవత్సరం అక్కడి రైతులకు రబీ పంటలకు నీరు యివ్వడం లేదనే విషయం వాస్తవం. కనీసం ఈ సంవత్సరం అయినా నవంబరులో బ్రహ్మాండమైన వర్షాలు పడ్డాయి కనుక, కర్నూల్ కడప కెనాల్ క్రింద అయితే నేమి, యల్‌యల్‌సి, మైలవరం, హెచ్‌యల్‌సి, ఆర్‌డియస్ స్కీమ్స్ క్రింద రబీ క్రాప్‌కు నీరు యిస్తారని రైతులు ఆశపడ్డారు. ఈ రోజు వున్న పరిస్థితులలో, అక్కడి రైతులు అతివృష్టి అనావృష్టి మూలంగా పంటలను కోల్పోయారు. అక్కడి రైతులను ఆదుకోవాలంటే రబీ క్రాప్‌కు నీరు అందించడం ప్రభుత్వం యొక్క కనీన బాధ్యత. అంతేకాకుండా 12-40 p.m. రాయలసీమలోని ప్రజానీకం ఒక అపోహతో ఉన్నారు. కృష్ణా నీటిని నాగార్జునసాగర్ ఆయకట్టుకు డైవర్ట్‌చేసి రాయలసీమ రైతులకు అన్యాయం చేస్తున్నారన్న అపవాదు కూడా ఉంది. ఆ విషయమైకూడా ప్రభుత్వం ఖచ్చితంగా చెప్పవలసిన అవసరం ఉంది. గౌరవ మంత్రిగారు గత ఆగస్టులో జరిగిన సమావేశంలో కృష్ణా వాటర్‌ను కె.సి. కెనాల్‌కు సప్లిమెంట్ చేస్తామన్నారు, కాని అది అలానే ఉండిపోయింది. కార్యరూపం దాల్చలేదు. అంతేకాక తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ సభ్యులు మద్దూరి సుబ్బారెడ్డిగారు అక్టోబరు రెండవ తారీఖున కృష్ణా వాటర్‌ను కె. సి. కెనాల్‌కు సప్లిమెంట్ చేయలేని పక్షంలో రాజీనామా చేస్తానని చెప్పారు. కాని అది ఈరోజువరకూ కార్యరూపం దాల్చలేదు. ఆయన రాజీనామా చేస్తారన్న విషయంలోకి నేను పోవడంలేదు. ఇప్పుడు వున్న పరిస్థితులలో కె. సి. కెనాల్‌కు 10 టి.ఎం.సి.ల నీటిని ఎలాకేట్ చేశారు. కాని ఆ నీటిని తుంగభద్ర హైలెవల్ కెనాల్ ద్వారా తీసుకువెళ్ళడానికి కర్ణాటక ప్రభుత్వం అభ్యంతరం చెప్పిందన్న విషయం కూడా మనం గుర్తించాలి. మంత్రిగారు హై లెవెల్ కెనాల్ కెపాసిటీ సరిపోదు– It is highly impossible to give additional water through H. L. C. అని కూడా చెప్పడం జరిగింది. ఈ విషయాన్ని కూడా ప్రభుత్వం నిఖచ్చిగా చెప్పవలసిన అవసరం ఉంది. ముఖ్యంగా రాయలసీమ రైతులను ఆదుకొనడానికి—చాదాపు 1లక్ష 82వేల ఎకరాల ఆయకట్టుదారులను ఆదుకొనడానికి, అట్లాగే ఆర్. డి. ఎస్. క్రింద వున్న రైతులను ఆదుకొనడానికి, ఎల్.ఎల్.సి. క్రింద వున్న దాదాపు 88వేల ఎకరాల ఆయకట్టుదారులను ఆదుకొనడానికి, మైలవరం క్రింద వున్న ఆయకట్టుదారులను ఆదుకోవడానికి ప్రభుత్వం తక్షణం రెండవ పంటకు (ఖరీఫ్ పంటకు) నీరు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను. తుంగభద్ర రిజర్వాయరులో వాటర్ లెవలే తగ్గిందనవచ్చు, ఎన్నో కారణాలు చెప్పవచ్చు. అవి చెప్పవలసిన పనిలేదు. తక్షణమే కృష్ణా నీటిని కె.సి.కెనాల్‌కు సప్లిమెంట్ చేసి అక్కడి రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి:— రూల్ 304 క్రింద నోటీసు ఇచ్చారు. దినిలో నేను చెప్పదలచుకొన్నది కర్నూలు జిల్లాలో ప్రస్తుతం కె.సి. కెనాల్ క్రింద వేసుకొన్న ఖరీఫ్ పంటలో—దాదాపు 41,865 ఎకరాలలో వేసుకొన్న తరి పంటలో 20వేల ఎకరాలలో అప్పుడే హార్వెస్ట్ అయింది. ఆళ్ళగడ్డ ప్రాంతంలో 10వేల ఎకరాలలో ఈ మాసాంతంలో హార్వెస్ట్ అవుతుంది. కాగా ఇంకో వెయ్యి ఎకరాలలో షుగర్ కేన్ వుంది. అది కూడా జనవరి మొదటి వారం నాటికి హార్వెస్ట్ అవుతుంది. అయితే కడప జిల్లాలో 60,350 ఎకరాలలో ఆలస్యంగా సోయింగ్ చేసిన కారణాన ఫిబ్రవరి 15వ తేదీలోగా వాటికి నీళ్ళు ఇవ్వనట్లయితే ఎండిపోయే స్థితిలో వున్నాయి కాబట్టి తుంగభద్ర డామ్ నుంచి కె.సి. కెనాల్‌కు ఫిబ్రవరి 15 వరకు నీరు ఇచ్చి ఆ పంటలను కాపాడాలని ప్రభుత్వం నిర్ణయించింది. కృష్ణా వాటర్‌ను డైవర్ట్ చేస్తామని 1987, ఆగస్టులో మంత్రిగారు చెప్పారని రాంభూపాల్ చౌదరిగారు అన్నారు. కావాలంటే మీరు అసెంబ్లీ రికార్డ్స్ చూడవచ్చు లేక ఏ పేపర్ స్టేట్‌మెంట్స్ అయినా చూడవచ్చు- టెయిల్ క్రాప్‌కు కృష్ణా వాటర్‌ను ఇస్తామని నేను ఎప్పుడూ చెప్పలేదు. వేసుకొన్న వారు ఎండిపోతున్నాయి కాబట్టి కె. సి. కెనాల్‌లో నీళ్ళు లేకపోతే కృష్ణా నీటిని ఇవ్వడానికి మీరు అంగీకరిస్తారా అని రాంభూపాల్ చౌదరిగారు అడిగితే పరిశీలిస్తామని చెప్పడం జరిగింది కాని సెకండ్ క్రాప్‌కు నీరు ఇస్తామని ఏనాడు కూడా ఈ ప్రభుత్వం కమిట్ చేయలేదని తమద్వారా మనవిచేస్తున్నాను. పోతే నవంబరులో విపరీతమైన వర్షాలు కురిసాయి కాబట్టి నీటికి ఇబ్బందిలేదని వారు అంటున్నారు. అది వాస్తవం కాదు. ఎందుకంటే ఈరోజు టి. బి. పి. డామ్‌లో నీటిమట్టం తీసుకొంటే 1617 అడుగులు ఉంది. గత సంవత్సరం 1623 అడుగులు ఉంది. అంటే గత సంవత్సరం 81 టి.ఎం.సి.ల నీరు వుంటే ఈ సంవత్సరం కేవలం 60 టి.ఎం.సి.ల నీరు మాత్రమే ఉంది. కనుక తుంగభద్ర డామ్‌లో 212 టి.ఎం.సి.ల ఇన్‌ఫ్లో ఉంటే మన షేర్ 73 టి.ఎం.సి.లు వుంటుంది. దానిని వివిధ రకాలుగా విభజించుకొని ఎల్.ఎల్.సికి గాని, హెచ్.ఎల్.సి.కి గాని, కె.సి. కెనాల్‌కుగాని ఇచ్చి వాడుకోవడం జరుగుతుంది. కాని ఈ సంవత్సరం ఇన్‌ఫ్లో చూస్తే 141 టి.ఎం.సి.లు మాత్రమే ఉంది. అందులో మన వాటా 51 టి.ఎం.సి.లు మాత్రం వచ్చింది. అందులో 35 టి.ఎం.సి.లను ఇప్పటికే వాడుకోవడం జరిగింది. పోతే 16 టి. ఎం. సి.లు ఉంది. అందులో 8 టి.ఎం.సి.లను ఎల్.ఎల్.సి. క్రింద 50వేల ఎకరాలకు రెండవ పంటకు ఇవ్వడానికి నిర్ణయం జరిగింది. కె.సి. కెనాల్ క్రింద కడప జిల్లాలో వున్న మిగతా 60 వేల ఎకరాలను కాపాడడానికి అసిస్టెన్స్ తీసుకొని 7 టి.ఎం.సి.లు మిగిలితే ఆ 7 టి.ఎం.సి.లు కూడా ఇవ్వడం జరుగుతోంది. ఫిబ్రవరి 15వ తేదీ వరకు కడప జిల్లాకు నీరు యిస్తున్నాము. ఆర్.డి.ఎస్. గురించి చెపుతాను. వారు పశుగ్రాసం వేసుకొంటే దాదాపు 1 టి.ఎం.సి. కూడా సర్దుబాటుచేయడానికి మేము అంగీకరిస్తున్నాము. ఇక హెచ్.ఎల్.సి. క్రింద 9వేల ఎకరాలలో మా

re : Water supply to the Ayacut under K. C Canal and Mylavaram for second crop

ప్రమేయం లేకుండా అనాథరైజ్డ్‌గా కాటన్ క్రాప్‌ను ఖరీఫ్‌లోనే వేసుకోవడం జరిగింది. అయినా క్రాప్ వేసుకొన్నారు కాబట్టి ఇన్‌స్టాండింగ్ క్రాప్‌ను కాపాడడం ప్రభుత్వ ధర్మం కాబట్టి ఏ విధంగానైనా 2 టి.ఎం.సి.ల నీరు ఇచ్చి 9వేల ఎకరాలలో కాటన్ క్రాప్‌ను కాపాడతామని మనవి చేస్తున్నాను. మైలవరం క్రింద దాదాపు 3 టి.ఎం.సి.లు యుటిలైజేషన్ స్టోరేజ్ వుంది. దానికి ఇంకో 1.20 టి.ఎం.సి.లు–అంటే అది రియలైజ్ అయ్యేటప్పటికి 0.70 టి.యం.సి.లు అవుతుంది–మొత్తం 2.70 టి.ఎం.సి.లు మైలవరం క్రింద 20వేల ఎకరాలకు రెండవ పంటకు ఇవ్వాలనుకొంటున్నాము. ఇక మద్దూరి సుబ్బారెడ్డిగారు రాజీనామా ఇస్తామన్నారని వారు చెప్పడం జరిగింది. వారు ఏ సందర్భంలో అలా చెప్పారోకాని రెండవ పంటకు కృష్ణా నీటిని ఇవ్వాలని ఎప్పుడూ ఈ ప్రభుత్వం నిర్ణయించలేదని తమద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ డి. కె. సమరసింహా రెడ్డి:— అధ్యక్షా, ఆర్. డి. ఎస్. కెనాల్ విషయం మనవి చేస్తున్నాను. ఆర్.డి.ఎస్. కెనాల్ క్రింద మొత్తం ఆయకట్టు 87,500 ఎకరాలుకాగా అందులో కేవలం 50 వేల ఎకరాలకు నీరు వస్తోంది. ఫస్ట్ క్రాప్ సమయంలో కూడా సరిగా నీరు రాక పంటలు దోమ కాటుకు గురయి రైతులు మొత్తం పోగొట్టుకొని–ప్రాక్టికల్లీ దే ఆర్ ఆన్ ది స్ట్రీట్ నౌ. ఈ పరిస్థితిలో 1 టి.ఎం.సి. ఇస్తామంటే దానిలో పాపరేషన్ లాసెస్‌పోతే 5వేల ఎకరాలకైనా నీరు వస్తుందో లేదో అనుమానంగా వుంది. ఆఖరికి రెండు టి.ఎం.సి.ల నీరు అయినా ఆర్.డి.ఎస్. క్రింద ఇస్తే బాగుంటుంది. రెండు టి.ఎం.సి.ల నీరు అయినా ఇయర్‌మార్క్ చేయమనండి. రెండు టి.ఎం.సి.లు అయినా ఇస్తే ఫాడర్ రెయిజ్ చేసుకొనే అవకాశం వుంటుంది. They are on streets now. Let the Government earmark 2 TMC of water for R.D.S. Already the area is dried up. Let us prevent it from further suffering. Let the Minister give an assurance and see that 2 TMC of water is given to RDS.

డాక్టర్ యం. వి. మైసూరారెడ్డి (కమలాపురం):— తుంగభద్ర డామ్‌లో తగినంత నీటి మట్టం లేదు కాబట్టి కావలసినంత నీరు యివ్వలేము అంటున్నారు, మైలవరం డామ్‌కు సంబంధించి తుంగభద్ర డామ్ నుంచి దాదాపు 4.4 టి.ఎం.సి.లు రావాలి. పత్రికలలో ప్రకటించిన ప్రకారం–నవంబరు రెండవ తేదీ నాటికి తుంగభద్ర డామ్‌లో 1679 అడుగుల నీరు చేరిందని, గత సంవత్సరం అదే సమయంలో 1626 అడుగులు వుందని అక్కడి మండలాధికారి సి.ఎల్.వి. శాస్త్రి గారు ఒక ప్రకటనలో చెప్పారు. కాని మంత్రిగారేమో నీటి మట్టం తక్కువగా వుండంటున్నారు. మాకు తెలిసిన సమాచారం ప్రకారం ఈరోజు తుంగభద్ర డామ్‌లో కావలసినంత నీరు ఉంది. అలాంటప్పుడు మైలవరం డామ్‌కు 4.4 టి. ఎం. సి. ల అసిస్టెన్స్ రావాలి. ఆ అసిస్టెన్స్ ఇచ్చి ఆయకట్టుకు నీరు యిస్తారా లేదా? ఎందుకంటే మైలవరం డామ్‌లో ఇప్పటికే 2.2 టి.ఎం.సి.ల నీరు వుండంటున్నారు.

ఈ 4.4 టి.ఎం.సి.లు కూడా కలిపితే మొత్తం 6.6 టి.ఎం.సి.లు అవుతుంది. దాదాపు 60 వేల ఎకరాలకు నీరు రావాలి. కె.సి. కెనాల్ క్రింద ఈరోజు సోయింగ్‌చేసుకొన్నారు కాబట్టి కనీసం వారికి అయినా నీరు అందేట్టుచేస్తారా?

12-50 p.m. శ్రీ జి. ప్రతాపరెడ్డి (ఆళ్ళగడ్డ):— అధ్యక్షా, ఇక్కడ ఒక ప్రత్యేకమైన పరిస్థితి ఉంది. కె.సి. కెనాల్ గురించి ఏమిటంటే, పస్టు క్రాప్‌లో నీరు ఇవ్వలేమని ప్రభుత్వం తలపెట్టడంతో చాలావరకు రైతులు వారి మొదటి క్రాప్ వేసుకోవడంజరగలేదు. అయితే అనుకోకుండా వర్షాలు రావడంతో చాలా వరకు 3వేల ఎకరాలలో కేవలం 50 శాతం మాత్రమే ఫస్టు క్రాప్ వేశారు. ఈ ఫస్టు క్రాప్‌లో కూడా మెట్ట పైరులు వేశారు. అనుకోని వర్షాలు రావడంతో అక్కడ మాగాణి భూముల్లో మెట్టపైర్లు వేసుకున్నవారికి నాశనం కావడం జరిగింది. వేరుశనగ ఉన్నటువంటి మిగతా లక్ష 50వేల ఎకరాలలో ఈ వర్షాల వల్ల ఆశాజనకంగా ఉండి, అందులో ప్రభుత్వం కూడా అనేకసార్లు నీరు ఇస్తామని, అది కూడా శ్రీశైలం రిజర్వాయరు ద్వారా ఇస్తామని మంత్రిగారు చెప్పుతున్నారు. ఫస్టు క్రాప్‌కు మాత్రం ఇస్తామని రెండవ క్రాప్‌కు ఇస్తామని చెప్పలేదు అంటున్నారు. ఏది ఏమి అయినప్పటికీ కూడా శ్రీశైలం రిజర్వాయరు నుంచి ఇచ్చే అవకాశం ఉంది అనేటటువంటి ఒక ఆశతో మిగిలిన రైతులు కూడా నవంబరు, డిసెంబరు వరకు కూడా విత్తనాలు వేయడం జరిగింది. ముఖ్యంగా వేరుశనగ, అంటే అతి ఖరీదైన విత్తనాలు తీసుకువచ్చి వీరందరు సోయింగ్ చేయడం జరిగింది. స్టాండింగు క్రాప్స్, ఉన్నాయి. అదే విధంగా నంద్యాలలో ఉన్న, చిత్తూరు దగ్గర ఉన్న షుగర్ ఫ్యాక్టరీలు మూతపడే పరిస్థితి ఉంది, వాటికి కావలసిన షుగర్ కేన్ పెంచ్యడానికి కూడా రైతులు ముందుకు వచ్చారు. ఏదో టెక్నికల్‌గా ఖరీఫ్‌కు ఇస్తామని, రబీకి ఇస్తామని చెప్పలేదనే సాకుతో మాత్రం వాట వేయవద్దని మంత్రిగారిని కోరుతున్నాను. అదే విధంగా శ్రీశైలం రిజర్వాయర్‌లో నీరును ఇవాళ స్టాకు చేయడం జరిగింది. కారణం ఏమిటంటే, ఎలక్ట్రిసిటీ పవర్ కట్ ఈ రోజు నుంచి నిబంధన చేసి అమలువరుస్తూ నీరును రిజర్వాయరులో పెట్టడం జరిగింది, దానికి కారణం ఏమిటంటే, ఈ కార్యక్రమాలను రైతులను దృష్టిలో పెట్టుకుని మాత్రం ఈ నీరును స్టాకు చేశామున్నారు. ఇక్కడున్న ఈ ప్రాంతంవారు రాయలసీమ వారు కూడా రైతులేనని ఈ ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను, ఈ రైతులకు సవతిశల్లి ప్రేమ చూపుతున్నారు. సెకండ్ క్రాప్ చూడవద్దా? అటువంటి పరిస్థితి కొనసాగితే మాత్రం, ఈ రాష్ట్రం ఇదేవిధంగా కొనసాగితే ప్రజలు అందోళనకు పూనుకుంటారు. ఈ విషయాన్ని చాలా తీవ్రంగా తీసుకుని ఈ సమస్యను పరిష్కారం చేయాలని, తప్పనిసరిగా సెకండ్ క్రాప్‌కు నీరు ఇవ్వాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె. సి. దివాకర్ రెడ్డి (తాడిపత్రి):— సోదరులందరూ సెకండ్ క్రాప్‌కు నీరు ఇవ్వాలని అడిగారు, హెచ్ఎల్‌సి క్రింద ప్రతి సంవత్సరం

re : Water supply to the Ayacut under K. C. Canal and Mylavaram for second crop

ఆగస్టు 15 నుంచి ఫిబ్రవరి 15 వరకు నీరు ఇచ్చే ఆనవాయితీ వుంది. కానీ దురదృష్టవశాత్తూ యీ సంవత్సరం అక్టోబరు 15 నుంచి డిసెంబరు 15 వరకు నీరు ఇచ్చారు. ఈ కొంత కాలంలో పంటలు పెట్టుకోలేని టేల్ ఎండు ప్రాంతాలలో, తాడిపత్రి తాలూకాలో చాలావరకు హెచ్ఎల్సి క్రిందనాట్లు వడలేదు. ఇప్పుడు ఏదో పూర్తి నీరు రావడానికి అవకాశం లేదు, శనగ వేసుకోవచ్చునని ధాన్యం వేసుకోలేమనే అభిప్రాయంతో అలాగే పెట్టారు. ఇవాళ పోయింగ్ జరిగింది. కాని, డిసెంబరు 15కు ఆపు చేశామంటున్నారు మంత్రిగారు. ఇప్పుడు ఒక 9వేల ఎకరాలకు మాత్రం నీరు ఇస్తామంటున్నారు. ఇది ఎక్కడి న్యాయం? ఒక పంట కూడా పెట్టుకోలేదు. కేవలం 1,2 తడులు ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. మేము ధాన్యం పెట్టము, కేవలం శనగకు రెండు తడులు పారితే పంటరావడానికి అవకాశం ఉంది. అటువంటి దానికి కూడా మీరు ఇవ్వండి అంటే ఇవ్వకపోవడం మంచిది కాదు. తాడిపత్రి, టేల్ ఎండులో వున్న పొలాలకు ఒక చుక్క కూడా నీరు ఇవ్వనటువంటి ప్రాంతానికి, రెండవ పంట సేద్యం చేయడానికి మీరు నీరు ఇవ్వాలని కోరుతున్నాను. శుద్ధీకరణ ప్రాంతాలలో చెరువులు నింపాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు మా జిల్లాకు ఎప్పుడు వచ్చినా, మంత్రి పుంగవులు వచ్చినా ఒక్కటే చెప్పుతున్నారు– అనంతపురం జిల్లాకు 10 టి.ఎం.సి.ల నీరు ఇస్తామని. కె సి కెనాల్‌లో సేవ్ అయ్యే 10 టి.ఎం.సి.ల నీరు ఇస్తామంటున్నారు. మాకు తెలుసు, హెచ్ఎల్సి 10 టిఎంసిల నీటిని క్యారీ చేయడానికి అవకాశం లేదు. అయితే, మీకు నీరు ఇవ్వడానికి వీలు లేదని కర్నాటక ప్రభుత్వం అభ్యంతరం పెడుతుందని చెప్పారు. దాన్ని బట్టి ఇవాళ మంత్రిగారు చెప్పవలసి కొంత ఉంది. ఒకవేళ అభ్యంతరం పెడితే హెచ్ఎల్సి కొద్దిగా ఇంప్రూవ్ చేయడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. దయచేసి మీద్వారా ఒకటి అడుగుతున్నాను. హెచ్ఎల్సిలో ఉన్న చాలా ప్రాంతానికి నీరు ఇవ్వలేదు, నీరు ఇవ్వాలని కోరుతున్నాను. దాటవేయకుండా సరైన సమాధానం మంత్రిగారు చెప్పాలని, రైతుల ఆదరాభిమానాలను సంపాదించుకుంటే బాగుంటుందని హితవు చెపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి:— అధ్యక్షా, ఈ ఆర్డిఎస్ సిస్టమ్, కె.సి. కెనాల్ సిస్టమ్‌తో ముడివడి ఉంది. కె.సి. కెనాల్‌కు నీరు కావాలన్నా, ఆర్డిఎస్‌కు డామ్ ఎసిస్టెన్సు కావాలన్నా, కె.సి. కెనాల్ సూపరింటెండెంటు ఇంజనీరు రిక్విజిషన్ ఇవ్వాలి. వాటా ఏ విధంగా తీసుకుంటారో అదే నిష్పత్తిలో ఆర్డిఎస్‌కు పంచడం జరుగుతుంది. ఆర్డిఎస్‌కు వంచాల్సిన వాటా ఎంత? ఈ సంవత్సరం 60 టిఎంసిల వాటర్ ఉంది అంటున్నారు. ఇంతవరకు రిక్విజిషన్ చేసినా వాటర్ ఆర్డిఎస్‌కు 7.5 టిఎంసి వాడడం జరిగింది. ఇంకా 3.75 టిఎంసిలు ఆర్డిఎస్‌కు వాటర్ ఇంకా డామ్‌లో ఉంది. అందుకుగాను, మంత్రిగారు ఏమంటున్నారంటే. 1 టిఎంసి మాత్రమే ఇవ్వగలమంటున్నారు.

re : Water supply to the Ayacut under K. C. Canal and Mylavaram for second crop

కరిఫ్ సీజన్‌లో మంత్రిగారికి తెలుసు, మొదలు వర్షాలు లేక లేటు సోయింగు జరిగింది, తరువాత తుఫాను వచ్చి పంటలు నాశనం అయిపోయాయి, సన్‌ఫ్లవర్, గ్రౌండ్‌నట్ పోయింది. రైతుల సదస్సులు నిర్వహించే నాటికి అక్కడ పంట వేసుకున్నారు. ఇప్పుడు స్టాడింగు క్రాప్ అయిపోయింది. ఆ లెక్క ప్రకారం, ఫిబ్రవరి ఎండింగు వరకు వాటర్ ఇస్తామని కాని ఈ సెకండు క్రాప్‌కు ఇవ్వబడదు అన్నారు. మరి సదస్సులో కూడా ఎంతో మంది లారీలలో వచ్చి ఎంతో పెద్ద ఎత్తున జనం వచ్చి విజ్ఞప్తి చేయడం జరిగింది. కనీసం ఫిబ్రవరి చివరి వరకూ అయినా 3.75 టిఎంసిల వాటా ఉందో, అందులో 2 టిఎంసిల వాటర్ ఆర్‌డిఎస్‌కు వచ్చేట్లుగా ఏర్పాటు చేయండి. గడ్డి మేత పెంచుకోవడానికి వాటర్ ఇస్తామని చెప్పడం సబబు కాదు. తరువాత, ఏది అయితే ఉన్నదో దాన్ని శాశ్వతంగా పరిష్కారం చేయడానికి పద్ధతులు అవలంభించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. లిఫ్టు ఇరిగేషన్ గురించి ఎన్నోసార్లు చెప్పడం జరిగింది. హెడ్రాలాజికల్ క్లియరెన్సు ఇచ్చారు. దానిపై ఏచర్య తీసుకోవడం లేదు. డామ్ మీద వర్షం లేదు. కాని క్రింది ప్రాంతంలో వర్షం ఉంది. నదిలో నీరు ఉంది. లిఫ్టు ద్వారా నీరు పారించుకోవడానికి అవకాశం వుండేది. ఇంతవరకు ఇంకా ఎంది స్థాపన్నలో లిఫ్టు ఇరిగేషన్ తీసుకోవాలనా అని ఉంటే, ఇంకా ఏ పరిస్థితి ఉంటుందో మీరే ఆలోచించండి? 6 లిఫ్టు ఇరిగేషన్స్ క్లియరెన్సు అయ్యాయి, వాటిని వెంటనే చేపట్టాలి. వాటిని ఐడిసి, లేదా డిపార్టుమెంటు తీసుకోవాలా అని ఆలోచించకుండా చేయాలి. నాగార్జునసాగర్ డామ్ డిపార్టుమెంటు తీసుకుని 89 లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్స్ పూర్తి చేసింది. అదే విధంగా, ఆర్‌డిఎస్ మీద కృష్ణానది మీద లేక తుంగభద్ర మీద లిఫ్టు తీసుకుని యీ 87,500 ఎకరాలను లోకలైజ్డ్ ఏరియా ఉందో నీరు యివ్వడానికి అవకాశం ఉంది. నదిలో నీరుంది. ఆ విధంగా చేస్తే మనం ఈ బేల్ ఎండుకు 30వేల ఎకరాలకు, ఏబీ క్రాప్‌కు నీరు యివ్వడానికి అవకాశం ఉంది. ఆ విధంగా ఫిబ్రవరి చివరి వరకు నీరు ఇవ్వడానికి ప్రయత్నం చేయండని మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి:— అధ్యక్ష, గౌరవ సభ్యులు మైసూరారెడ్డి గారు మాట్లాడుతూ వాటర్ లెవెల్ పోజిషన్ బట్టి చాలా నీరు తుంగభద్ర డామ్‌లో చేరిందని చెప్పడం జరిగింది. ప్రతి రోజు మాకు వివరాలు వస్తున్నాయి, నిన్నటి వివరాలను బట్టి 1617.53 ఫీట్లు నీరు ఉంది, దీన్ని బట్టి చూస్తే, కేవలం 15 టిఎంసిలు లేదని నిజం చెప్పవచ్చు. మైలవరంలో ఇదే విధంగా 4 టిఎంసిల నీరు ఇవ్వాలని వారు చెప్పుతున్నారు. ఈ సంవత్సరం 4 టిఎంసిల అనేది హెచ్‌ఎల్‌సికి దాని డ్యూషేర్ వస్తున్నది తప్ప 4 టిఎంసిల నీరు మైలవరంకు షేర్ ఇవ్వడం లేదు. హెచ్‌ఎల్‌సికి తగ్గించాము కాబట్టి, ఆ రేషియో ప్రకారం, మైలవరానికి తగ్గించవలసి ఉంటుంది. అది వారికి కూడా బాగా తెలుసు. ప్రభుత్వం వీలైనంతవరకు ప్రయత్నం చేసి 2 టిఎంసిల నీరు

ఇవ్వడానికే అంగీకరిస్తున్నది. తరువాత, గౌరవ సభ్యులు, ఆళ్ళగడ్డ శాసన సభ్యులు చెప్పారు-ఫస్టు క్రాప్ కె.సి. కెనాల్ క్రింద వేసుకోలేదని, వర్షం వచ్చి వేసుకున్నారని చెప్పారు. కాబట్టి వాటి అన్నిటిని కూడా కాపాడాలని కోరారు. మొదట చెప్పాను.స్టాండింగు క్రాప్ ఉన్న వారికి తప్పనిసరిగా ఇవాళ ప్రభుత్వం వాటిని కాపాడుతుంది. మొదటి పంట వేసుకోకుండా, ఖరీఫ్ సీజన్‌లో యిప్పుడు 10.00 p.m. వేసుకున్నారు. వాటిని కాపాడడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది. రైతుకు ఏదో ఒక పంట యివ్వడానికి ఈ ప్రభుత్వం అంగీకరిస్తున్న మాట వాస్తవం. దివాకర్‌రెడ్డిగారు ఒక విషయం చెప్పారు, హెచ్‌ఎల్‌సి విషయంలో అనుకోకుండా ఈసారి ముందుగానే కట్ట వేయడం జరిగింది. పర్మిషన్ లేకుండా 9 వేల ఎకరాల పంట వేయడం జరిగింది. హెచ్‌ఎల్‌సిలో కూడా ఓ పియంసి వాటర్ యిస్తూ, కాపాడడం జరుగుతూ వుంది. ట్యాంక్స్‌కు అదేవిధంగా చేయడం జరిగింది. అదేవిధంగా కొన్ని ట్యాంక్స్‌కు వాటర్ ఫీడ్ చేయడానికి యిన్‌స్ట్రక్షన్స్ యివ్వడం జరిగింది. హెచ్‌ఎల్‌సిలో, తుంగభద్ర, కావేరీ డైవర్షన్ గురించి ముఖ్యమంత్రి ప్రామిస్ చేయడం జరిగింది. దానికి కర్నాటక ప్రభుత్వం అభ్యంతరం చెప్పింది. హెచ్‌ఎల్‌సి క్యారియింగ్ కెపాసిటీ గురించే టెక్నికల్‌గా తెలుసుకున్న తరువాత గానీ డెసిషన్ యివ్వలేమని చెప్పారు. కొంతవరకు టాక్స్ జరిగాయి. మా అధికారులను యింకొకసారి అక్కడకు పంపించి క్షుణంగా పరిశీలించి అనుకూలంగా చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదని తెలియజేస్తున్నాను. ఆర్‌డియస్ క్రింద నీరు యివ్వాలసిందిగా సమరసింహారెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి గార్లు అడిగారు. వాటర్ వుంటే యివ్వకుండా ఎందుకు ఆపుతాము? వాటర్ లేదు కనుక సెకండ్ క్రాప్‌కు నీరు యివ్వలేమని జీవో పాస్ చేశాక కూడా రైతుల ఆందోళనను ప్రజా సదస్సుల ద్వారా గ్రహించిన తరువాత పశు గ్రాసం కోసం 1 టిఎంసి వాటర్ యివ్వాలసిందిగా కోరగా, అధికారులతో నీరు యివ్వడానికి ఒప్పందం చేశాము. 1 టిఎంసి నీరు యివ్వడానికి సిద్ధంగా వున్నాము. టెయిల్ ఎండ్స్ విషయంలో హైడ్రాలాజికల్ క్లియరెన్స్ కోసం 5 స్కీమ్స్ శాంక్షన్ చేయడం జరిగింది. 3 నెలలో ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటాము.

శ్రీ జె. సి. దివాకర్ రెడ్డి:— అధ్యక్ష, నేను మంత్రి గారిని క్లియర్‌గా అడిగాను. ప్రత్తి పంట, ధనియాల పంట విషయంలో ఒక్క తడికి నీరు యిస్తే పంట రావడానికి అవకాశం వుంది. ఈనాటి వరకు వేలాది ఎకరాల భూములకు నీరు యివ్వలేదు. ఆ విషయం చెప్పకుండా దాటు వేయడం మంచిది కాదు. వాటర్ టాక్స్ గురించి అడిగాను. చెప్పలేదు, మీరు నీరు యిస్తారు? ప్రజలు టాక్స్ ఎక్కడ నుండి తెచ్చి కడతారు? స్పెసిఫిక్‌గా మంత్రి గారితో సమాధానం చెప్పించండి అధ్యక్ష. కాటన్‌తో పాటు ధనియాలకు కూడా నీరు యిస్తారా? వాటర్ ట్యాక్స్ మాఫీ విషయం ఏమిటి?

డాక్టర్ వై. యస్. రాజశేఖర రెడ్డి:— అధ్యక్షా, కడప జిల్లాలో 65 వేల ఎకరాలలో పంట వుంది. దానికి తప్పక నీరు యిస్తామని అన్నారు. కర్నూల్ జిల్లాలో ఫస్టు క్రాప్ వేయకుండా, సెకండ్ క్రాప్ వేశారు. వీలైనంతవరకు సెకండ్ క్రాప్‌కు కూడా ఊరి పైన పైరు వుంటే, క్రాప్‌ను కాపాడడానికి నీరు యిస్తామని మంత్రిగారు అన్నారు. అవసరమైనంత నీరు వుందా? కె.సి. కెనాల్ సిస్టంలో నీరు లేకపోతే శ్రీశైలం నుండి డైవర్ట్ చేయడానికి, ఆగష్టు సెప్టెంబరు నాటికి డైవర్ట్ చేస్తామని మంత్రిగారు, ప్రభుత్వం చెప్పడం జరిగింది. ఇప్పటికయినా సెకండ్ క్రాప్‌కు నీరు యిస్తే మంచిది. కె.సి. కెనాల్ సిస్టంలో నీరు లేకపోతే శ్రీశైలం నుంచి డైవర్ట్ చేయడానికి ఏమి కార్యక్రమం తీసుకుంటారు?

ఒక గౌరవ సభ్యుడు:— కడప జిల్లాలోని కె.సి. కెనాల్ క్రింద వున్న టెయిల్ ఎండ్ వారికి అందరికీ నీరు పారిన తరువాతనే పంట వేసుకోవడానికి నీరు లభిస్తోంది.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:— టెయిల్ ఎండ్ వారు కూడా మాట్లాడారు కదా?

గౌరవసభ్యుడు:— మేము పంటలు చాలా ఆలశ్యంగా వేశాము. ఇప్పుడు 60 వేల ఎకరాల వరకు స్టాండింగ్ క్రాప్ వుంది. పైతట్టు వారయిన కర్నూల్ జిల్లా వారికి రబీ క్రాప్‌కు కూడానీరు యిస్తున్నారు. కనీసం ఫస్ట్ క్రాప్‌కయినా మాకు నీరు యిస్తారా? కర్నూల్ జిల్లా వారికి రబీ క్రాప్‌కు నీరు యిస్తే మా మొదటి పంట దెబ్బ తినడానికి అవకాశం వుంది. 60 వేల ఎకరాలలోని పంటలను కాపాడడానికి మంత్రి గారు ఏమి చర్యలు తీసుకుంటారు? కర్నూల్ వైపు నుంచి ఒక్క చుక్క నీరు రానీయడం లేదు. మాకు నీరు రావడానికి ఏమి చర్యలు తీసుకుంటారు?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి:— అధ్యక్షా, దివాకర రెడ్డి గారు అడిగిన ఒక్కతడి పంటకు యిచ్చే విషయం ప్రభుత్వం పరిశీలిస్తుంది. రాజశేఖరరెడ్డి గారు అడిగిన విషయంలో కర్నూల్ జిల్లాలో మొదటి పంట వేసిన భూమి 6 వేల ఎకరాల కంటే ఎక్కువ వుండదని నా వుద్దేశ్యం. తప్పనిసరిగా నీరు యిస్తామని మనవి చేశాను. కమిషన్ గురించి అడిగారు. రెవిన్యూ డిపార్ట్‌మెంట్ వారికి రిఫర్ చేస్తాను. రెవిన్యూ డిపార్ట్‌మెంట్ వారు ఆ విధంగా చేసే ప్రిసిడెంట్స్ ఏమయినా వుంటే తప్పకుండా యివ్వడం జరుగుతుంది. శ్రీశైలం నీటి డైవర్షన్ విషయంలో నేను యింతకు ముందే మనవి చేశాను. రబీ పంటకు ఎప్పుడూ పర్మిట్ చేయలేదు.

డాక్టర్ వై. యస్. రాజశేఖర రెడ్డి:— అధ్యక్షా, క్రాప్ ప్రొటెక్ట్ చేయడం కోసం అవసరమైన మేరకు శ్రీశైలం నుండి డైవర్ట్ చేయడానికి అవకాశం వుందా?

re : Water supply to the Ayacut under K. C. Canal and Mylavaram for second crop

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :— అధ్యక్షా, కడప, కర్నూల్ జిల్లాల్లో కరీఫ్ క్రాప్‌కు, సెకండ్ క్రాప్‌కు పంటను సేవ్ చేయడం కోసం ప్రభుత్వం యోచనలు చేస్తోంది. పంటను కాపాడే బాధ్యతను స్వీకరిస్తుంది. కడపలో 60 వేల ఎకరాలకు నీరు యివ్వాలని 7 టి ఎం సి ల నీరు నిల్వ వుంచాము. ఫిబ్రవరి 15 వరకు నీరు యిస్తామని మనవి చేస్తున్నాను.

ఒక గౌరవ సభ్యుడు :— అధ్యక్షా, కర్నూలు జిల్లాలో అందరూ రబీ క్రాప్ వేశారు. ముందుగా వారు వాడుకొని కడప వారికి యివ్వడానికి అవకాశం వుంది మాకు నీరు ముందు యివ్వడానికి అవకాశం కల్పిస్తారా ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— అధ్యక్షా, మేము పోలీస్, రెవిన్యూ, మరియు యిరిగేషన్ డిపార్టుమెంటు వారికి, ఆఫీసర్స్‌కు అనాధరైజ్డ్ క్రాప్స్‌ను చెక్ చేయవలసిందిగా యిన్‌స్ట్రక్షన్స్ యిచ్చాము. పర్మిషన్ లేకుండా పంట వేసిన వారిని రిస్ట్రిక్ట్ చేయవలసిందిగా యిన్‌స్ట్రక్షన్స్ యివ్వడం జరిగింది. కడపలో యిప్పుడున్న స్టాండింగ్ క్రాప్స్‌ను సేవ్ చేయడానికి ఈ విధంగా యిన్‌స్ట్రక్షన్స్ యివ్వడం జరిగింది.

శ్రీ బద్దం భాల్‌రెడ్డి :— మహబూబ్‌నగర్ జిల్లాలో వున్న కరువు కాటకాల పరిస్థితులవల్ల ఏ రకంగా ప్రజలు వలసపోయి బ్రతుకుతున్నారో మంత్రిగారికి తెలుసు. కనీసం పశువులకు గడ్డి, గ్రాసం లేదు. 1 టి. ఎం. సి. వాటర్ ఇస్తాము అంటున్నారు. ఒక విషయం వారి దృష్టికి తీసుకువస్తున్నాను. సుంకేసుల ఆనకట్ట నుంచి ఆర్. డి. ఎన్. కెనాల్ క్రింద వున్నటువంటి, ఎడమ కాలువ క్రింద వున్న పంటలకు కనీసం నీరు ఇవ్వడానికి ఏమయినా ఏర్పాట్లు చేస్తున్నారా? ఎందు గురించి అంటే 87 వేల ఎకరాల భూమికి నీరు ఇస్తాము అన్నారు కాని కేవలం ప్రస్తుతం ప్రభుత్వం 50 వేల ఎకరాలకే ఇస్తున్నది. మరి మిగిలిన నీటిని ఆర్. డి. ఎన్. కెనాల్ ఎడమ భాగములో కాలువ క్రింద వున్న భూములకు నీరు ఇవ్వడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదా అని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— ఇంతకుముందు చాలాసార్లు వారు అడిగారు చెప్పాను. దీని క్రింద 1 టి. ఎం. సి. ఇస్తామని చెప్పాను.

శ్రీ బద్దం భాల్‌రెడ్డి :— 1 టి. ఎం. సి. ఆర్. డి. ఎన్. కెనాల్‌కి ఇస్తున్నారు. నేను అడిగింది సుంకేసుల క్రింద, ఎడమ కాలువ క్రిందవున్న భూములకు.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— అదీ, దానికి దీనికి సంబంధము వుంది.

re : Blackmarketing of Palmoline oil and other commodities by Fair Price Shop Dealer, Mylavaram,Krishna District.

పౌరసరఫరాలశాఖ మంత్రి (శ్రీ ఎం. గోపాలకృష్ణ) :— కృష్ణాజిల్లాలో గల సీతారామపురంలోని శ్రీ శ్రీనివాస ఆయిల్ స్టోర్స్‌పట్ల ప్రజలు 6 పీపాల పామోలిన్ ఆయిల్‌ను పట్టుకున్నారని సమాచారం అందినవెంటనే, విజయవాడ నిఘా విభాగం పోలీసు ఇన్‌స్పెక్టర్ 23-11-1987 తేదీన హుటాహుటిన వెళ్ళి 6 పీపాలలో 1171 కిలోల 300 గ్రాముల పామోలిన్ ఆయిల్ వున్నట్లు కనుగొన్నారు. 22-11-1987 తేదీన ఎపిక్యూ 9829 నెంబరు లారీలో తన సామానులను మైలవరం నుండి మచిలీపట్నంకు తరలించాననీ డీజల్ ఆయిల్ వుందని చెప్పి 6 పీపాల పామోలిన్ ఆయిల్‌ను రాంబాబు అనే వ్యక్తి మైలవరంలో అదే లారీలోకి లోడుచేశారని ఖర్మ పాతెం నివాసి శ్రీ షేక్ అబ్దుల్ రహమాన్ తెలియజేశారు. ఈ పీపాలను సీతారామపురంలోని శ్రీ శ్రీనివాస ఆయిల్ స్టోర్స్ వద్ద దించి వేశారు. ఆ స్టోర్సు యజమాని అయిన సోమిశెట్టి సుబ్రమణ్యం సోదరుని కుమారుడైన సోమిశెట్టి శంకర్ ఆ స్టోర్స్ నడుపుతున్నాడు. 22-11-1987 తేదీ సాయంత్రం రాంబాబు ఏపిక్యూ 9829 నెంబరు లారీలో 6 పీపాల పామోలిన్ ఆయిల్‌ను మైలవరం నుంచి తెచ్చి ఆ స్టోర్స్ ఆవరణలో దించినట్లు సోమిశెట్టిశంకరు ముఠాకూలి అయిన కంది బంగారయ్య అంగీకరించారు. పోలీసు ఇన్‌స్పెక్టర్ మధ్యవర్తుల సమక్షంలో షాపు ఆవరణ నుండి 6 పీపాలలోను 1171 కిలోల 300 గ్రాముల పామోలిన్ ఆయిల్‌ను 4 పీపాలలోని వేరుశనగ నూనెను, ఖాళీ పీపాలను స్వాధీన పర్చుకున్నారు. సోమిశెట్టి శంకరును అరెస్టు చేశారు. స్వాధీనపర్చుకున్న నిల్వలను భద్ర పరచడంకోసం సీతారామపురంలోని చౌకధరల దుకాణం డీలరు జి.బసవయ్యకు అప్పగించడం జరిగింది.

శ్రీ శ్రీనివాస ఆయిల్ స్టోర్స్‌లో ముఠా కూలీలుగా పని చేస్తున్న బడ్డుపల్లి సూర్యనారాయణ, బడ్డుపల్లి వెంకటేశ్వరరావులను 23-11-1987తేదీన విచారించగా మైలవరం ప్రాథమిక వ్యవసాయ పరపతి సొసైటీ నుండి నూనెను కొనుగోలుచేసి స్టోర్స్ యజమాని అయిన సోమిశెట్టి సుబ్రమణ్యానికి రాంబాబు పామోలిన్ ఆయిల్‌ను సరఫరా చేశాడని తెలియవచ్చింది. ఈ సొసైటీ మైలవరం, జి. కోడూరు, ఇబ్రహింపట్నం మండలాలకు పామోలిన్ ఆయిల్‌ను చక్కెర, బియ్యంలకు మండలస్థాయి స్టాకిస్టు పాయింటుగా పని చేస్తున్నది. 24-11-1987 తేదీన కొంతమంది మధ్యవర్తులు, సిబ్బందితో కలిసి పోలీసు డెప్యూటీ సూపరింటెండెంటు మైలవరం ప్రాథమిక వ్యవసాయపరపతి సొసైటీని తనిఖీ చేశారు, కృష్ణాజిల్లా, సహకార కేంద్ర బ్యాంకులో సూపర్‌వైజరుగా పని చేస్తున్న మల్లీడు వీకాంబరం (పిచ్చయ్యగారి కుమారుడు) ఆ సమయంలో సొసైటీ కార్యాలయంలో వున్నారు. గోదాము కీపరుగా పని చేస్తున్న ఎం. తాతారావు, అసిస్టెంటు గోదాము కీపరుగా పని చేస్తున్న జె. వి. కృష్ణమూర్తి 23-11-1987 తేదీన నుండి గైరుహాజరు అయినారని, శ్రీ ఎం. తాతారావు తన సొంత సోదరుడని ఆయన నిఘా విభాగం అధికారులకు తెలియజేశారు. నిఘా విభాగం అధికారులు కోరిన మీదట వీకాంబరం గోదామును

తెరిచారు. నిఘా విభాగం అధికారులు రికార్డులను, నిల్వలను పరిశీలించి వాటిలో ఈ క్రింద వ్యత్యాసాలను గమనించారు:

1.	పామోలిన్ ఆయిల్	.... 145 కిలోల 600 గ్రాములు (అధికంగా వుంది)
2.	చక్కెర	.. 7 కిలోల 500 గ్రాములు (తక్కువగా వుంది)
3.	బియ్యం	.... 14 టన్నుల, 402 కిలోల 889 గ్రాములు (అధికంగా వుంది)

కల్లూరి రాంబాబును ప్రశ్నించగా, 22-11-1987 తేదీకి 12 రోజుల ముందు తాను మధ్యవర్తిద్వారా అంటే ఆ సొసైటీ గోదాములో ముఠాకూలీగా పని చేస్తున్న వెంకట్యద్వారా గోదాము కీపరైన తాతారావు నుండి కిలో ఒక్కింటికి రూ. 17 ల చొప్పున 980 కిలోల పామోలిన్ ఆయిల్‌ను కొనుగోలు చేశానని, దానిని కిలో ఒక్కింటికి రూ.19 ల చొప్పున సోమిశెట్టి సుబ్రమణ్యంకు అమ్మినట్లు చెప్పాడు. 22-11-1987 తేదీన అదే మధ్యవర్తి ద్వారా తాతారావు నుండి 6 పీపాల పామోలిన్ ఆయిల్ కొనుగోలు చేసి సుబ్రమణ్యానికి అమ్మి వేసినట్లు ఆయన తెలియజేశాడు. ఆయన పీపాలను లారీ నెం. ఎపిక్యూ 9929లో మైలవరం నుండి సీతారాంపురానికి రవాణా చేశారు. ముఠా కూలీగా పని చేస్తున్న రామయ్యగారి కుమారుడు కొప్పులేటి వెంకయ్యను ప్రశ్నించినపుడు ఆయన రాంబాబు ఇచ్చిన వాంఙ్మూలంతో ఏకీభవిస్తూ తాను, సీతయ్య, జమాలయ్య అనే ముఠాకూలీలు, ఎపిక్యూ నెం. 9929 లారీ క్లీనరు అయిన శ్రీరామమూర్తిల సహాయంతో 6 పీపాలను లారీలోకి ఎక్కించినట్లు ఆయన ధృవీకరించారు. రాంబాబు వాంఙ్మూలంతో ముఠా కూలీలు, లారీ క్లీనరు ఏకీభవించారు. లారీ నెం. ఎపిక్యూ 9929 డ్రైవరు బొమ్ములూరు వెంకటేశ్వర్లు కూడా రాంబాబు, ముఠా కూలీలు ఇచ్చిన వాంఙ్మూలంతో ఏకీభవించారు. నిఘా విభాగం అధికారులు రికార్డులతో సహా గోదాములో లభ్యంగా వున్న పామోలిన్ ఆయిల్, చక్కెర, బియ్యాన్ని స్వాధీనపరచుకొన్నారు. వారు లారీ నెం. ఎపిక్యూ 9929ని కూడా స్వాధీనం చేసుకొని దానిని భద్రపరచడానికి గాను మైలవరం స్టేషను హౌస్ అధికారికి అప్పగించారు. శ్రీ బొమ్ములూరి వెంకటేశ్వర్లు ఉరఫ్ అబ్బాయి, కల్లూరి రాంబాబు, కొప్పులేటి వెంకయ్యలను అరెస్టుచేసి రిమాండుకు పంపడానికిగాను మైలవరం పోలీసులకు అప్పగించారు.

మైలవరంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సొసైటీ అధ్యక్షుడు అయిన శ్రీ సుంకర సత్యనారాయణ, వేతన కార్యదర్శి అయిన

శ్రీ మందల రమేష్ పరారీలో వున్నారు. వారిని అరెస్టు చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. గోడౌను కీపరు అయిన శ్రీ మల్లీడు తాతారావు పరారయి, దరిమిలా 1-12-1987 తేదీన కోర్టుకు తనకు తానుగా లొంగి పోయారు. ఆయనను 15-12-1987 తేదీవరకు జ్యుడీషియల్ కస్టడీలో రిమాండు చేశారు.

నిత్యావసర వస్తువుల చట్టంలోని 6-ఎ విభాగం క్రింద, కృష్ణాజిల్లా కలెక్టరు కోర్టులో ఒక కేసును దాఖలు చేయడం జరిగింది.

నిత్యావసరం వస్తువులను పెద్దఎత్తున మళ్ళిస్తున్నారని పేర్కొనడం నిజం కాదు. అట్టి కేసులను కనుగొన్నపుడెల్లా, వాటిపై కఠినమైన చర్య తీసుకోవడం జరుగుతున్నది.

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా! ఏదో కొత్త విషయం ప్రభుత్వానికి చిక్కింది. 6 పీపాల పామోలిన్ ఆయిల్, ఏదో ఇంకా. కాని అసలు సమస్య ఏమిటంటే, ఎస్. సత్యనారాయణగారు అట్లాగే సొసైటీ సూపర్‌వైజర్‌గా పని చేస్తున్న మల్లీడు ఏకాంబరం, అదే విధంగా పెయిడ్ సెక్రటరీ వీరంతా కలిసి పామోలిన్ ఆయిల్, బియ్యం, పంచదార వంటి జీవితావసర వస్తువులు కంట్రోలులో అమ్మవలసిన వాటిని చాలా పెద్ద ఎత్తున బ్లాక్ మార్కెటింగ్ చేస్తున్నారు. ఇప్పటివరకు ఈ పనులను అన్నిటిని ఒక పొలిటికల్ షెల్టర్ క్రింద వారు చేస్తున్నారు. వారు అధికారములో వుండే వారి అండన చేరడం, బ్లాక్ మార్కెటింగ్ చేయడం అన్నది వారికి పుట్టినప్పటి నుంచి వచ్చినవిద్య. అందుకోసం వారు ఎప్పటికప్పుడు పొలిటికల్ షెల్టర్స్ క్రింద చేసుకుంటూ వస్తున్నారు. ఆశ్చర్యం ఏమిటంటే, ఇంతకాలం జరుగుతున్నటువంటి ఈ అక్రమాన్ని చివరకు ఈ దొంగతనాన్ని ప్రజలే పట్టుకొని బయటపెట్టి, ఇది మొత్తం ఆ జిల్లాలో శాసనసభ్యులు జిల్లా పరిషత్తులోను, వత్తిరికలలోను దీనిని బాగా ఎక్స్‌పోజ్ చేశాక ప్రభుత్వం కళ్లు తెరిపించే స్థితికి వచ్చింది. ఇప్పటికయినా ఆ మాదిరిగా చర్య తీసుకుంటున్నాము అన్నారు. సంతోషం. దీని మీద ఒక వైపున వాస్తవాల మీద ఆధారపడి తీసుకోవలసిన క్రిమినల్ ఏక్షన్ ఏదో చాలా కఠినముగా తీసుకోవాలి. నొమ్ములు ఏవైతే ఉన్నాయి వాటిని రాబట్టడానికి కూడా ప్రయత్నం చేయాలి. మొత్తం ఈ కుంభకోణములో ఉన్నవారు ఒక్కొక్కరు లక్షలాది రూపాయలు, ఇళ్ళస్థలాలు ఎలా సంపాదించారు? బిల్డింగులు కట్టుకోవడం, కొత్తగా గృహప్రవేశాలు ఎలా చేసుకోగలుగుతున్నారు? దీనికి ఎవరి సాక్ష్యాలు అక్కరలేదు. వారి సాంఘిక పరిస్థితి ఏమిటి? ఈనాడు వారి పేరుమీద ఎన్ని ఆస్థులు ఉన్నాయి అన్నది చూస్తే దీనికి మరొకరు సాక్ష్యం చెప్పవలసిన పనిలేదు. దయచేసి వాటిని జప్తు చేసుకొనే దానికి చర్యలు తీసుకోవాలి. దీనిమీద ఎంక్వయిరీ జరిపి కఠినమైన

చర్యలను తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అలా సిద్ధపడతారా అని అడుగుతున్నాను.

శ్రీ సిహెచ్. వెంకటరావు (మైలవరం) :— మంత్రిగారు చెపుతూ ఇద్దరు పరారీలో ఉన్నారు అన్నారు. సొసైటీ ప్రెసిడెంట్, ఇంకొకాయన పరారీలో ఉండి ఒకాయన సరెండర్ అయ్యారని చెపుతున్నారు. Society President is very much in Mylavaram. ఆయన పబ్లిక్‌గా స్టేట్‌మెంట్ ఇస్తున్నారు. నేను శాసనసభ్యుడిగా జిల్లా పరిషత్తులో క్వశ్చన్ చేస్తే ఆయన నన్ను ఛాలెంజ్ చేస్తున్నారు. ప్రూవ్ చేయాలని. నేను ప్రూవ్ చేయాలట. నేను కాదు ప్రూవ్ చేయవలసింది. They have to prove offence are else resign. ఇదెంతో దారుణంగా ఓంకార్‌గారు చెప్పినట్లుగా వుంది. విచ్చలవిడిగా చేస్తున్నారు. ఈ విషయం అధికారులు పట్టుకొన్న తరువాత, ప్రెస్‌లో వచ్చిన తరువాత జిల్లా పరిషత్‌లో నేను క్వశ్చన్‌వేస్తే, దానిమీద ఖాహాటంగా స్టేట్‌మెంట్ ఇచ్చి, సొసైటీ మెంబర్స్‌తో సంతకాలు పెట్టించుకున్నానన్నారు. మిగిలిన మెంబర్లు ఇది అభూతకల్పన వాస్తవంకాదు, ప్రచారం చేస్తున్నారు. అంటే యాంటీడేట్ వేసి ఆ ముగ్గురిని తీసి పేశారు. మైలవరం సొసైటీ మూడు మండలాలకు హోల్‌సేల్ డిస్ట్రిబ్యూషన్‌గా చేసేట్లుగా వుంది. ఆ మూడు మండలాలలోని వారిని అమాయకులని చేశారు. ఉదాహరణకు చెబుతాను. ఒక డీలర్ తనకు 50 కిలోలు తక్కువ వస్తే ఎందుకని అడిగినందుకు అతడిని కొట్టారు. మైలవరం పోలీస్ స్టేషన్‌లో రిపోర్టుకూడా ఇవ్వడమైంది. సొసైటీ సీజ్ చేయడానికి వెడితే పని చేసే వారెవరూ అక్కడలేరు. గోడవున్ కీపర్, ఏకాంబరం ఉన్నారు. ఏకాంబరమే దీనికంతా కథానాయకుడు. అతడు సహకార సంఘంలో సూపర్‌వైజర్. నాలుగు సంవత్సరాలుగా వుంటున్నాడు. నేను కూడా తీసివేయాలని అన్నా తీసివేయక చేసిన దానికి ఫలితం ఇది. తక్షణం ఎంక్వయిరీ చేయాలి. వెంటనే ఏకాంబరాన్ని సస్పెండ్ చేయాలని, సొసైటీ ప్రెసిడెంటుని సస్పెండ్ చేయాలి. సివిల్ సప్లయిస్ విజిలెన్స్‌వారు సీజ్ చేయడానికి వెళ్ళినప్పుడు దానితోపాటు 8 టన్నుల స్టీల్‌కూడా అక్కడ అనాథరైజ్డ్‌గా ఉంది. అదికూడా ఏకాంబరం, సొసైటీ ప్రెసిడెంట్ ఇల్లు కట్టుకోడానికి తెచ్చినదే. దానిని వదిలేయరాదు. ఎం. ఆర్. ఒ. కంట్రోల్‌లో వుంది. కనుక దానిని కూడా సీజ్ చేయాలి. సొసైటీ ప్రెసిడెంట్‌ని, మిగిలిన వారిని సంబంధిత వ్యక్తులను అరెస్టు చేయాలి. కలెక్టరుతో సమగ్ర దర్యాప్తు చేయించాలి. ఈ ఫ్రాడ్ చాలా నెలల నుంచి జరుగుతోంది. కనుక కఠినమైన చర్య తీసుకోవాలి. నిందితులను అరెస్టు చేయాలి. రికార్డ్స్ టాంపర్ అయ్యే అవకాశం ఉంది. అట్లా కాకుండా తీవ్రమైన చర్య తీసుకోవాలి.

శ్రీ కె. విద్యాధరరావు :— అధ్యక్షా! మంత్రిగారు చెప్పారు. దాదాపు 20 రోజులయింది ఇంతవరకు సంఘ-ధ్యక్షుడిమీద చర్య తీసుకోలేదు. ఇంత పెద్ద నేరం చేసి, 20 రోజులయినా పట్టుకోలేని అంటే ఇది ప్రభుత్వ లోపమా? స్థానికంగాగల పోలీసు అధికారులలోపమా? ఏకాంబరం అనే వ్యక్తిప్రధానంగా వున్నాడు. అతడి తమ్ముడు అబెండరని, మరొక బంధువు-మేనమామ గోకాన్ కీపర్ అని అన్నారు. వాస్తవంగా ఏకాంబరానికి సంబంధం లేనట్లుగా మంత్రి గారు చెప్పిన సమాధానం బట్టి తెలుస్తున్నది. కాని ప్రధాన వ్యక్తి, మూల కారకుడు ఏకాంబరమే. కేవలం బెక్కి కాలిటిస్‌మీద దానిని ప్రక్కకుపెట్టి అతడిని అరెస్టు చేయకుండా, అబెండరుని అరెస్టు చేశాము. గోడవున ఇన్‌చార్జిని అరెస్టు చేశాము అని చెప్పడం ఏం పద్ధతి? లక్షల డోపిడీ జరిగింది. ఓంకార్‌గారు చెప్పినట్లు ఎంక్వయిరీవేసి, వెంటనే చర్య తీసుకోవాలి. ఏకాంబరం అనే వ్యక్తి అతని బంధువులకు ఉద్యోగాలు ఇప్పించి వారి పేరుతో బ్లాక్ మార్కెటింగ్ చేస్తున్నారు. చర్యతీసుకోవాలి. 20 రోజుల నుంచి ఎందుకు చర్య తీసుకోలేదు? రెండుసార్లు ఈ సూపర్‌వైజర్ ఏకాంబరాన్ని ట్రాన్స్‌ఫర్ చేశారు. అయినా తిరిగి వెనక్కి రాగలిగాడు. దీని వెనకాలగల చరిత్ర ఏమిటో మంత్రి గారు అర్థం చేసుకోవాలి. వెంటనే తగిన చర్య తీసుకోవాలి. వెంటనే ఏకాంబరాన్ని, సొసైటీ ప్రెసిడెంట్‌ని అరెస్టు చేయాలి.

శ్రీ సి. నర్సిరెడ్డి :— అధ్యక్షా! గ్రామాలలో నడిచే ఈ చౌకధర దుకాణాల డీలర్స్ చాలా మంది రాజకీయ పార్టీల ఆశ్రయంతో బ్లాక్‌మార్కెట్ చేస్తున్నారు. ప్రభుత్వం గమనించాలి. ఈ మధ్య ఏ పార్టీలో చేరితే ఈ డీలర్‌షిప్ వస్తుందో చూసుకొని, ఎక్కువగా అధికార పార్టీ అయిన టి. డి. పి. అయితే వస్తుందని భావించి, వారి పార్టీలో చేరుతున్నారు.

(ఇంటరప్షన్స్)

నా ఉద్దేశం టి. డి. పి. వారు బ్లాక్‌మార్కెట్ చేయమని చెపుతారని కాదు. నేను వారిని హెచ్చరిస్తున్నాను. అటువంటి వారిని తమ పార్టీలో చేర్చుకోవద్దని సూచిస్తున్నాను. గ్రామాలలో ఈ డీలర్స్ వారిపైన అజమాయిషీ చేసే రెవెన్యూ మండలాఫీసర్లని, డెప్యూటీ కలెక్టర్లని వారిపై కంప్లయింట్ చేస్తే, టి. డి. పి. వారు చేసిన కంప్లయింట్‌కు విలువ ఉంటుందని సస్పెండ్ చేయిస్తామని చెప్పి, అట్లా చేసిన సందర్భాలున్నాయి. భయపడి వారు ఆ డీలర్ని పదిలేస్తారు. అజమాయిషీ అనేది లేదు. విజిలెన్స్ వారు సరిగ్గా తనిఖీలకు వెళ్ళరు. ఎవ్వడో ఏ 10 సార్లో ఫిర్యాదులు ఇస్తే తప్ప చేయరు. కనుక ప్రతినెలలో ఒక టార్గెట్ పెట్టి, వారు తనిఖీలు ఖచ్చితంగా చేసేలా చేయాలి. అప్పుడే చక్కబడే అవకాశం ఉంటుంది. లేకపోతే అరికట్టడం చాలా కష్టం.

చౌకధరలకు వినియోగదారులకు ఇచ్చే బియ్యం, మాదిరి మంటివి ఇవ్వడంలో అన్యాయం జరుగుతుంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— సీత్యావసర వస్తువులు ఎక్కువ భాగం గోల్‌మాల్ జరుగుతున్నాయి. కొన్ని మాత్రమే మన దృష్టికో, అధికారుల దృష్టికో, ప్రజలు పట్టుకోవడమో ఒరిగిన సందర్భాలు కేవలం 5 లేక 10 శాతం ఉంటాయి. అవి కూడా వారి వారి పలుకుబడిని బట్టి రాజకీయపు ఒత్తిడితో లేదా అధికారుల మెప్పుపొందో బయటపడే మార్గాలు వెదుకుతాయి. కనుక అధికారులు, మంత్రిగారు కూడా ఈ విషయాలలో సరైన శ్రద్ధ తీసుకోవాలి. లేకపోతే సుద్దూపద్దూ ఉండదు. ప్రధాన పాత్ర వహించిన వారిని సస్పెండ్ చేయకుండా, అరెస్టు చేయకుండా, చిన్నచిన్న వారిని అరెస్టుచేసి, చేశామని చెప్పడం భావ్యం కాదు. కనుక కలెక్టరుతోనో, సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ అయినా చేయించాలి. అంతకంటే తక్కువ స్థాయిలో కాదు. మిగతా అధికారులపై అక్కడ ప్రజలకు నమ్మకం లేదు. ప్రధాన నిందితుడు ఏకాంబరాన్ని ప్రెసిడెంటుని వెంటనే సస్పెండ్‌చేసి అరెస్టుచేసి, కలెక్టరు లేదా సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ చేయించాలి.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— గౌరవ సభ్యులతో నేను ఏకీభవిస్తున్నాను. ఏకాంబరం, సూపర్‌వైజరు మరియు ప్రెసిడెంట్ ప్రధానంగా బాధ్యులు. కనుక ఎట్టి పరిస్థితులలో వారిని వదలరాదు. అధ్యక్షుడు ఎన్ను కోబడినవాడే కనుక కో ఆపరేటివ్ చట్టంప్రకారం సస్పెండ్‌చేయాలి. క్రిమినల్ యాక్షన్ తీసుకోవాలి. ఉన్నతాధికారులతో ఎంక్వయిరీ చేయించాలి. సివిల్ సప్లయిస్‌కి సంబంధించి కలెక్టరుగారితో ఎంక్వయిరీ చేయించాలి.

శ్రీ ఎం. గోపాలకృష్ణ :— అధ్యక్షా! ఈ ప్రభుత్వం పేదవారికి 1-30p. m.
కేటాయించిన నిత్యావసర వస్తువుల సంరక్షణములో అధికారులుకాని ఇతరులు కాని దుర్వినియోగము చేస్తే వారిని రక్షించే పరిస్థితిలో ఈ ప్రభుత్వం లేదు. ఓంకార్‌గారు, వెంకట్రావుగార, నర్సిరెడ్డి గారు, ఇంద్రసేనారెడ్డిగారు, రాజేశ్వరరావుగారు మొదలైనవారు ఈ నిత్యావసర వస్తువుల పంపిణీలో జరుగుతున్న కొన్ని సంఘటనల గురించి వ్యక్తం చేసిన ఆందోళనకు నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. వారి అభిప్రాయంతో నేను కూడా ఏకీభవిస్తున్నాను. ఏకాంబరాన్ని మేము ఏ పరిస్థితుల్లోనూ విడిచి పెట్టే ఉద్దేశం లేదనీ, అతనికి పొలిటికల్ రక్షణ ఇవ్వడంలేదనీ, వీలయితే ఈ సాయంత్రంలోగా అతనిని అరెస్టుచేయమని అధికారులను కోరుతాను. అక్కడ నిజానికి ఫెయిర్ ప్రైస్ షాప్ అంటూలేదు. అక్కడ మూడు మండలాలకు కలిపి డిస్ట్రిబ్యూట్ చేసే ఓ ధాసం వుంది. డైరెక్టుగా ఫెయిర్ ప్రైస్ షాప్ నడపడం లేదు. దుర్వినియోగం ఒరిగింది కనుక దానితో సంబంధంలేని

ఎస్. పి.ని కానీ, విజిలెన్స్ ఆఫీసర్‌ను కాని పంపించి ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ సంబంధంవున్న వ్యక్తులను శిక్షిస్తామని మనవి. ఏకాంబరాన్ని సస్పెండు చేయడానికి మా డిపార్టుమెంటుకు సంబంధించిన వ్యక్తికాదు కనుక కో-ఆపరేటివ్ డిపార్టుమెంటుకు సంబంధించిన వ్యక్తి కనుక, ఆ డిపార్టుమెంటుకు రికమెండు చేసి అధికార పూర్వకంగా రికార్డ్సు దొరికితే దానిమీద డిపార్టుమెంటల్ చర్యలు తీసుకొనే విధంగా మేము కోరుతామని మనవి చేస్తున్నాను. ఈనాడే అతనిని అరెస్టు చేయడానికి ఆర్డర్సు జారీ చేస్తాము.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— ఇంతటితో ఈ సభను ఈ రోజు 4.00 గంటలవరకూ వాయిదా వేస్తున్నాను.

(The House then adjourned at 1-35 P.M. to meet again at 4.00 p.m.

(The House re-assembled at 4-00 P.M.)

(Mr. Deputy Speaker in the Chair.)

GOVERNMENT BILLS

The Andhra Pradesh Mandala Praja Parishads, Zilla Praja Parishads and Zilla Abhivrudhi Sameeksha Mandals (Fifth Amendment) Bill, 1987.

Sri H. B. Narse Gowd (Deputising the Minister for Panchayat Raj) :— Sir, I beg to move :

"That leave be granted to introduce the Andhra Pradesh Mandala Praja Parishads, Zilla Praja Parishads and Zilla Abhivrudhi Sameeksha Mandals (Fifth Amendment) Bill, 1987".

Mr. Deputy Speaker :— Motion moved.

(Pause)

Now the question is :

"That leave be granted to introduce the Andhra Pradesh Mandala Praja Parishads, Zilla Praja Parishads and Zilla Abhivrudhi Sameeksha Mandals (Fifth Amendment) Bill, 1987."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

The Andhra Pradesh Co-operative Societies (Second Amendment) Bill, 1987.

Sri H. B. Narse Gowd (Deputising the Minister for Co-operation) :— Sir, I beg to move :

"That leave be granted to introduce the Andhra Pradesh Co-operative Societies (Second Amendment) Bill, 1987."

The Andhra Pradesh Rashtra Karsh ka Parishad and Allied Bodies (Amendment) Bill, 1987

Mr. Deputy Speaker :— Motion moved.

(Pause)

Now the question is :

"That leave be granted to introduce the Andhra Pradesh Co-operative Societies (Second Amendment) Bill, 1987."

The motion was adopted and the Bill was introduced.

The Andhra Pradesh Civil Courts (Amendment) Bill, 1987."

Sri H. B. Narse Gowd :— Sir, I beg to move :

"That leave be granted to introduce the Andhra Pradesh Civil Courts (Amendment) Bill, 1987."

Mr. Deputy Speaker :— Motion moved.

(Pause)

Now the question is :

"That leave be granted to introduce the Andhra Pradesh Civil Courts (Amendment) Bill, 1987."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

The Andhra Pradesh Religious buildings and Places Bill, 1987.

Sri S. Sathyanarayana Rao :— Sir, I beg to move :

"That leave be granted to introduce the Andhra Pradesh Religious Buildings and places Bill, 1987."

Mr. Deputy Speaker :— Motion moved.

(Pause)

Now the question is :

"That leave be granted to introduce the Andhra Pradesh Religious Buildings and place Bill, 1987."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

శ్రీ సి హెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్) :— నేను ఒక ప్రివిలేజ్ మోషన్ ఇచ్చాను. దాన్ని ప్రివిలేజ్ కమిటీకి రెఫర్ చేయాలి.

(No reply)

The Andhra Pradesh Rashtra Karshaka Parishad and Allied Bodies (Amendment) Bill, 1987. (L. A. Bill No. 60 of 1987)

వ్యవసాయ, శాసనసభా వ్యవహారాల మంత్రి (శ్రీ వసంత నాగేశ్వరావు) :— అధ్యక్షా, గత శాసనసభలో పాస్ చేసిన కర్షక పరిషత్తు

బిల్లుకు ఈనాడు చిన్న ఎమెండ్‌మెంట్ తీసుకురాదలచాము. ముఖ్యంగా మేము తీసుకురాదలచాము. ముఖ్యంగా మేము తీసుకురాదలచిన ఎమెండ్‌మెంట్ ఏమంటే, కర్షక పరిషత్తులో ప్రస్తుతం వున్నటుపంటి అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీలు కూడా వీటిలో విలీనం అయిపోతాయి. 1-11-1987 నుంచి మన రాష్ట్రంలో కర్షక పరిషత్తులు అమలులోకి రావడం జరిగింది. అయితే కర్షక పరిషత్తులలో భాగమైన మార్కెట్ కమిటీలకు యిప్పటికే అధ్యక్షులు వేరుగా వుండడం వల్ల కర్షక పరిషత్తుల అధ్యక్షులే మార్కెట్ కమిటీల అధ్యక్షులుగా వుండడం వలన, కర్షక పరిషత్తులు అమలులోకి రావడం వలన యిప్పటికే వున్న మార్కెట్ కమిటీల ఛైర్మన్‌లు తమ పదవులను కోల్పోతారు. తిరిగి కర్షక పరిషత్తులకు ఛైర్మన్లు ఎన్నిక అయ్యే పరకు, వారు అధికారంలోకి వచ్చేవరకు, వున్న మార్కెట్ కమిటీల ఛైర్మన్లు రద్దు కాపడమే కాకుండా, ఈ ఎమెండ్‌మెంట్ ద్వారా ఈ మధ్య కాలంలో మార్కెట్ కమిటీల పనిని చూడడం కోసం, పర్సన్ యిన్‌ఛార్జ్‌ను నియమించే దానికి అవకాశం కలుగజేయడం జరుగుతుంది. అందుకొరకు ఈ ఎమెండ్‌మెంట్ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. దీన్ని అంగీకరించవలసిందిగా, మీ ద్వారా శాసనసభ్యులను కోరుతున్నాను.

శ్రీ యం. బాగారెడ్డి :—అధ్యక్షా! ఒక చిన్న క్లారిఫికేషన్, 'పర్సన్ ఇన్‌ఛార్జి' అని గౌరవ మంత్రిగారు అన్నారు. పర్సన్ యిన్‌ఛార్జి అంటే డిపార్టుమెంటల్ ఆఫీసర్సా, లేక నాన్ అఫీషియల్స్‌ను వేస్తున్నారా? ప్రభుత్వం యొక్క అభిప్రాయం ఏమిటి?

శ్రీ వసంత నాగేశ్వరరావు :—అధ్యక్షా! నాన్ అఫీషియల్స్‌ను వేయాలనే ఆలోచనలేదు. ప్రస్తుతం వున్నటుపంటివి రద్దు అయిన తరువాత, అక్కడ వున్న డెప్యూటీ డైరెక్టరు ఆఫ్ మార్కెటింగును పర్సన్ యిన్‌ఛార్జిగా నియమించాము. ఆది ఎమెండ్‌మెంట్ ద్వారా తీసుకువచ్చాము. దాన్ని బిల్లు ద్వారా మీ ముందుకు తీసుకువస్తున్నాము. దీనికి పెద్దగా చర్చ కూడా అవసరం లేదు.

శ్రీ మహమ్మద్ జానీ :—అధ్యక్షా! వ్యవసాయ మంత్రిగారు చర్చ లేకుండానే బిల్లును ఆమోదించాలని అంటున్నారు. వారిది ఏ వుద్దేశమో అర్థం కావడంలేదు. దురుద్దేశమా? మంచి వుద్దేశమా?

శ్రీ వసంత నాగేశ్వరరావు :—అధ్యక్షా! నేను దురుద్దేశంతో వుండనని జానీగారికి తెలుసు.

శ్రీ మహమ్మద్ జానీ :— అధ్యక్షా! ఈ చట్టం తీసుకు రావడంలోనే ప్రభుత్వం యొక్క దురుద్దేశం కనబడుతోంది.

శ్రీ వసంత నాగేశ్వరరావు :—అధ్యక్షా! రైతుల ప్రయోజనం కొరకు,ఇంత ప్రబ్మాండమైన బిల్లును భారత దేశంలో ఏ రాష్ట్రంలోనూ తీసుకురాని విధంగా తీసుకు వస్తే, మా సదుద్దేశాన్ని అర్థం చేసుకోకపోవడంలో జానీగారిలో వున్న దురుద్దేశం ఏమిటి ?

శ్రీ మహమ్మద్ జానీ :—అధ్యక్షా! రైతుల సంక్షేమం కొరకు ప్రభుత్వం దీన్ని యింప్లిమెంట్ చేస్తే, రైతులకు మేలు జరుగదు. మార్కెటింగ్ సంస్థలకు సంబంధించిన చట్టాలు చేయడంలో, పబ్లిక్ ద్వారా ఎన్నుకోబడిన వారు వున్నారు కనుక వారందరినీ తీసివేసి, తమ స్వంత మనుషులను, కోరిన మనుషులను పర్సన్ యిన్‌చార్జీగా వేయడం అనేది ప్రభుత్వ దురుద్దేశమని మనవి చేస్తున్నాను. ఆర్డినెన్స్ తీసుకురావడం గానీ, చట్టం తీసుకురావడం కానీ అందుకోసమే. కాదని మంత్రిగారిని చెప్పమనండి. చర్చ లేకుండానే బిల్లుమ పాస్ చేస్తాము.

శ్రీ వసంత నాగేశ్వరరావు :—అధ్యక్షా, అందుకు కాదని చెబుతున్నాను.

శ్రీ మహమ్మద్ జానీ :—అధ్యక్షా, ఆ గ్యారంటీ పొందుపరచమనండి. మంత్రిగారు దురుద్దేశం లేదని చెప్పారు. మరొకవైపు—

శ్రీ యం.ఓంకార్:—గౌరవసభ్యులు జానీగారి ఉపన్యాసం నేను కాదనడం లేదు. స్టాట్యుటరీ రిజల్యూషన్ మూవ్ చేసిన వారికి మొదట అవకాశం యివ్వాలి. ఆ అవకాశం అయినా వచ్చేలా చూడండి అధ్యక్షా.

శ్రీ మహమ్మద్ జానీ :—అధ్యక్షా! ప్రభుత్వం దురుద్దేశంతో మార్కెట్ కమిటీ చైర్మన్‌లను, వైస్ చైర్మన్లను, తొలగించాలనే దురుద్దేశంతోనే ఈ బిల్లును తీసుకువచ్చింది. తమకు సంబంధించిన మనుషులను నియమించాలనే వుద్దేశంతో తీసుకువచ్చిందని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆరోపణ కూడా చేస్తున్నాను. రాజకీయ దురుద్దేశంతో తీసుకురాబడిన బిల్లు అని మనవి చేస్తున్నాను. తమ పార్టీకి చెందిన వ్యక్తులకు మార్కెట్ కమిటీలను స్వాధీనం చేయడం కోసం, తద్వారా ప్రభుత్వం మార్కెటింగ్ కమిటీల మీద పెత్తనం చెలాయించడం కోసం ఈ బిల్లును తీసుకువచ్చారని మనవి చేస్తున్నాము. గత రెండు వంవత్సరాల నుంచి ఈ మార్కెట్ కమిటీల విషయంలో అనేక మంది సభ్యులు అనేక సూచనలను ప్రభుత్వానికి చేయడం జరిగింది. ఈ మార్కెట్ కమిటీలకు సంబంధించిన కోట్ల రూపాయల డబ్బు మూలుగుతూ వుంది. వినియోగంలోనికి రాకుండా పోతోంది. గుంటూరులో రైతుల ఉపయోగం కోసం గోడౌన్స్ లేవని, మిర్చి గోడౌన్స్ లేవనీ నివ్వ, మొన్నటి చర్చల సందర్భంలో కూడా చెప్పడం జరిగింది. రైతులు తమ పంటలను మార్కెట్ కమిటీలకు తీసుకువస్తే, స్టోర్ చేసుకోవడానికి అవకాశం లేని పరిస్థితిలో మార్కెట్ కమిటీలు వున్నాయి. గుంటూరులోని మార్కెట్

యార్డు అధ్వాన్న పరిస్థితిలో వుంది. మార్కెటింగ్ కమిటీ దగ్గర రూ. 4½ కోట్ల డబ్బు మూలుగుతూ వుంది. అక్కడ ప్లాట్‌ఫారం నిర్మించవలసిందిగాను, గోడౌన్స్ నిర్మించవలసిందిగాను కోరినా, ఏ కోశానా ఈ ప్రభుత్వం పట్టించుకోలేని పరిస్థితిలో వుంది. పై పెచ్చు ఒక శాతం వున్న సెస్‌ను 2 శాతానికి పెంచి వసూలు చేస్తున్నారు. రూపాయలు నాలుగున్నర కోట్లు మీరు ఖర్చు చేయండి. కనీసం ప్లాట్‌ఫారం కోసం బండలు వేయండి. ఇప్పటికయినా ప్రభుత్వం రైతుల దగ్గర వసూలు చేసిన డబ్బును రైతుల సౌకర్యం కోసం ఉపయోగించడానికి చర్య తీసుకోవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను. 2 శాతం సెస్ వసూలు చేసి, రైతుల మీద అదనపు భారం వేస్తున్నారు. రైతులకు గిట్టుబాటు ధర యిప్పించకపోగా, అదనపు పన్ను మాత్రం వేస్తున్నారు. 2 శాతం పన్ను ఆంధ్రప్రదేశ్‌లో తప్ప మరెక్కడా లేదు. దాన్ని ఒకటి శాతం చేయవలసిందిగా మనవి చేయడం జరిగింది. దాన్ని ఖాతరు చేయలేదు. ఉన్న డబ్బు రైతులకు ఉపయోగపడే విధంగా మార్కెట్ యార్డులను తీర్చిదిద్దవలసిన అవసరం వున్నది. ప్రభుత్వం శ్రద్ధ వహించవలసిందిగా కోరుతున్నాను. ఈ బిల్లు మా పార్టీ దృష్టిల్లో రాజకీయ దురుద్దేశంతో తీసుకురాబడిందని మనవి చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం. ఓంకార్:—అధ్యక్ష, నవంబర్ 14వ తారీకు నాడు ఆర్డినెన్స్ తెచ్చారు. అనాడు ఆర్డినెన్స్ జారీ చేయవలసిన అవసరం ఏమి వచ్చినట్లు? ఏమి కొంప మునిగిందీ? అవసరం లేని సందర్భాలలో ఆర్డినెన్స్ తీసుకు వచ్చి చేయరాని తప్పులను మాటిమాటికీ చేస్తూ వుండడం మంచిది కాదని హెచ్చరించవలసిన అవసరం వున్నది. అసమ్మతి సూచకంగా స్టాట్యుటరీ రిజల్యూషన్‌ను మూవ్ చేయడం జరిగింది. వారు బిల్లులో తెలిపినట్లుగా 238 అగ్రికల్చరల్ మార్కెటింగ్ కమిటీలు ఈనాడు రాష్ట్రంలో వున్నాయి. అందులో 175 మార్కెటింగ్ కమిటీలు డిపార్టుమెంటల్ ఆఫీసర్స్ ద్వారా నిర్వహించబడుతున్నాయి. 58 కమిటీలు నామినేటెడ్ బాడి ద్వారా నిర్వహించబడుతున్నాయి. ఆర్డినెన్స్ ద్వారా, లేదా బిల్లు ద్వారా మిగిలిన వాటికి సున్న చుట్టడం జరుగుతూ వుంది. ఏమి కొంప మునిగిందీ? సున్న చుట్టవలసిన అవసరం ఏమి వచ్చిందీ? ఇది చాలా అప్రజాస్వామిక చర్య. మీరు ఎలక్షన్స్ ఎప్పుడు జరుపుతారు? కర్షక పరిషత్ యాక్టు ప్రకారమా, లేక మార్కెట్ కమిటీలను ఎప్పుడు కాన్‌స్టిట్యూట్ చేస్తారు? ఇదంతా మీ యిష్టాయిష్టాల మీద ఆధారపడి వుంది. ఇంతవరకూ పరిపాలిస్తున్నవారంతా పెట్టుబడిదారీ భూస్వామ్య వర్గాలకు సంబంధించిన ప్రభుత్వాల వారు కనుక ఎత్తుకు పై ఎత్తు వేయడం వారికి వెన్నతో పెట్టిన విద్య. తమకు బలంలేని సంస్థలను రద్దు చేసి నామినేటెడ్ బాడి వేయడమో లేక పర్సన్ ఇన్‌ఛార్జిని వేయటమో చేసి తమకు మెజారిటీ వస్తుందన్న నమ్మకం కలిగిన తరువాత

ఎన్నికలు జరుపుతామనడం కుట్ర తప్ప మరొకటి కాదు. నిజానికి ఈ బిల్లు అవసరం లేదు. కర్షక పరిషత్ ఎన్నికలు ఎప్పుడు జరుపుతారు? బిజినెస్ ఎడ్వైజరీ కమిటీలో ముఖ్యమంత్రిగారు లోక్‌సభ స్పీకర్ బలరామజక్కర్‌చే ప్రారంభోత్సవం జరిపిస్తాము. వారు తమ వీలు తెల్పిన వెంటనే జరుపుతాము అని తెలిపారు. అది త్వరగా జరుగుతుండగనే నమ్మకం వున్నప్పుడు వందకు పైగా కమిటీలను రద్దు చేయవలసిన అవసరం ఏమి వచ్చింది? తర్వగా జరపాలని ముఖ్యమంత్రిగారు బిజినెస్ ఎడ్వైజరీ కమిటీలో చెప్పిన మాట నిజమే అయితే ఈ బిల్లును ఉపసంహరించుకోండి. వున్నదానిని యథాతథంగా కొనసాగనిప్పండి. ఇంకా ఆలస్యం జరిగితే పాత యాక్టు ప్రకారం మార్కెటింగ్ కమిటీలను పునరుద్ధరించండి. అంతేగాని ఎన్నికలు జరపవలసిన సంస్థలకు నామినేటెడ్ బాడి పెట్టటం మంచిది కాదు. భాగారెడ్డి గారు పర్సన్ ఇన్‌ఛార్జిని ఎవరిని వేస్తారు అని అడిగిన దానికి మంత్రిగారు నాన్ అఫీషియల్స్‌ను వేసే ఉద్దేశ్యం లేనట్లుగా తెల్పారు. కాని నాన్ అఫీషియల్స్‌ను పెట్టకూడదనే నిబంధన బిల్లులోలేదు. క్లాజ్ 3 సబ్ క్లాజు 3లో "The Government may fix the remuneration payable to the person or persons so appointed. The amount of such remuneration and other costs having incurred in the management of market committee shall be payable out of the market committee funds" అని వుంది. ఉద్యోగస్థుని పెడితే రెమ్యునరేషన్, ఎలవెన్స్ సమస్య ఎందుకు వస్తుంది? నాన్ అఫీషియల్స్‌ను పర్సన్ ఇన్‌ఛార్జిగా చేసే అవకాశం చట్టం ద్వారా కల్పించాలనుకుంటే అంతకంటే అన్‌డెమోక్రాటిక్ చర్య మరొకటి వుండదు. కనుక ఈ బిల్లును ఉపసంహరించుకోవాలనీ, లేకపోతే సభ్యులు త్రోసిపుచ్చాలనీ అభ్యర్థిస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—అధ్యక్ష, కర్షక పరిషత్ బిల్లును పాస్ చేసి అయిదారు మాసాలు అయినట్లు వుంది. ఆ బిల్లును పాస్ చేసేటప్పుడు మండల్స్ కంటే ముందు చేయాలని ఎంతో తొందర చూపారు. తక్షణం అమలు చేయాలన్నట్లుగా ఆనాడు పాస్ చేశారు. మండల్స్ వచ్చాయి కాని కర్షక పరిషత్ మాత్రం అమలులోకి రాలేదు. ఏది అడిగినా అన్నిటికీ ఒకే పరిష్కార మార్గం ధరలను కర్షక పరిషత్ పరిష్కరిస్తుంది. మొత్తం రైతు పంటను కాని గిట్టుబాటు ధరను ఇప్పిస్తుంది అని చెప్పారు. కాని అది జరగలేదు. ఇదివరకు ఎన్నికల పద్ధతి వుంటే అది కాదని సభ్యులను నామినేట్ చేస్తే ఆ సభ్యులు అధ్యక్షుని ఎన్నుకొంటారంటున్నారు. 1984 లో నామినేషన్ పద్ధతి పెట్టారు. మూడు సంవత్సరాలు ముగిసేసరికి కొన్ని కమిటీలు రద్దు అయ్యాయి. పర్సన్స్ ఇన్‌ఛార్జిగా అధికారులు వున్నారు. కొద్దివాటికి నామినేట్ చేసినవారు వున్నారు. కర్షక పరిషత్ అమలు చేసేటప్పుడు ఎవరిని నామినేట్ చేశామో వారే పర్సన్ ఇన్‌ఛార్జ్‌గా చేస్తామని చెప్పారు. ఆ నామినేషన్ తీసేసి ఈ నామినేషన్ పెట్టటం వల్ల లాభం ఏమిటని అడుగు

తున్నాను. ఇప్పుడు ప్రతిపక్షనాయకులు ఆడిగితే మేము నాన్ అఫీషియల్స్‌ను పెట్టము, అధికారులనే పెడతామనే అభిప్రాయం కలిగేటట్లుగా మంత్రిగారు చెప్పారు. అదే నిజమైతే అధికారులు పర్సన్ ఇన్‌ఛార్జిగా వున్నవాటిని ఎందుకు రద్దు చేయవలసి వచ్చింది? నామినేట్ చేస్తే కొత్తవారు వస్తారనే చేస్తున్నారా అని అడుగుతున్నాను. కర్షక పరిషత్‌కు సంబంధించి ఇంతవరకూ ఓటర్స్ లిస్టు తయారుకాలేదు. పంటలవారీ ఓటర్స్ లిస్టు తయారుచేశారా? నాకు తెలిసినంతవరకూ ఓటర్స్ లిస్టు తయారుకాలేదు. చాటుగా తయారు చేశారేమో నాకు తెలియదు. నాకు తెలిసినంతవరకూ లిస్టు తయారుకాలేదు. మండల్స్‌ద్వారా తయారు చేయిస్తామంటున్నారు. కాని మండల్స్‌కు ఇంత వరకూ ఈ విషయం తెలియదు. ఎప్పుడు లిస్టు తయారు చేసి, ఎప్పుడు ఫైనలైజ్ చేసి, ఎప్పుడు పబ్లిష్ చేసి, ఎప్పుడు ఎన్నికలు జరిపి ఎప్పుడు అమలు చేస్తారు? దీనికి ఎంతకాలం పడుతుంది? ఇదంతా పూర్తి అయ్యేసరికి తిరిగి జనరల్ ఎన్నికలు వస్తాయి, ఎన్నికల ముందు ఏమి చేస్తారు? ఇంత తొందరగా ఆర్డినెన్స్ తెచ్చి చేయవలసిన ఖర్మ ఎందుకు వచ్చిందని అడుగుతున్నాను. ప్రజాస్వామ్యమైన సంస్థలకు అప్పగిస్తే ఉపయోగంగా వుంటుంది కనుక దీనిని ఉపసంహరించుకోండని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

4-30 p.m. శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి):—అధ్యక్షా, ఇప్పుడు యీ బిల్లును ఏ విధంగా అయినా వాపసు తీసుకోవడం మంచిదని మా పార్టీ తరపున సూచిస్తున్నాను. ఎందుకంటే యిది పేరు మార్పిడి కొరకు వుపయోగపడే చట్టం. రైతాంగం బాధపడుతుంటే, రైతులకు గిట్టుబాటు ధర లేక నానా కష్టాలు పడుతున్న సందర్భంలో—పంటలు వచ్చిన సందర్భములో ధాన్యాన్ని పెట్టుబడిదారులు తక్కువ ధర యిచ్చి కొంటారని, గోదాములు పెట్టి నిలువ చేసి—సరైన ధర పలికినప్పుడు అమ్ముకునే అవకాశం కల్పిస్తామని గిట్టుబాటు ధరలు యిప్పిస్తామనే వుద్దేశంతో మార్కెటు కమిటీలను రద్దు చేసి కర్షక పరిషత్తును పెట్టడం జరిగింది. అది పెట్టి దాదాపు నాలుగైదు మాసాలు కావస్తున్నది. రాఘవరెడ్డిగారు చెప్పినట్లుగా యీ అయిదు మాసాలలో పరిషత్తుకు కావలసిన ఎలాంటి కార్యక్రమము చేపట్టలేదు, దానికి కావలసిన ఓటర్ల లిస్టులేదు, ఎన్నికల కార్యక్రమంలేదు. రైతాంగానికి వుపయోగపడే విధంగా ఆర్థిక వసతి కల్పించలేదు. పైగా యిప్పుడేమో దాని బాగోగుల కొరకు అని ఎన్నికలు జరపడానికి అని వున్న కమిటీస్‌ను రద్దు చేసి ఆఫీసు మీ యిష్టం వచ్చిన వారిని పెట్టుకోడానికి అధికారము కావాలంటున్నారు. ఇదంతా కూడ మోసము. ఎవరిని పెడతారు. ఎట్లా పెడతారు? రైతాంగానికి వుపయోగపడే విధంగా చేస్తారా? వారు చెప్పినట్లుగా నిగూఢంగా పెట్టి, బిల్లు తెచ్చి మీకు అవసరమైన విధంగా వాడుకోడానికి యిది వుపయోగపడుతుంది తప్ప మరొకటి కాదు. పీదో పేరు మార్పిడితో వున్న కమిటీలను రద్దు చేసి అవి పని చేయకుండా చేసి యింకా మంచిగా చేస్తున్నాము, స్వర్గం

తెస్తున్నామని చెప్పి తీరు బాగాలేదు. ఈ విధమైనటువంటి బిల్లు తెచ్చి ఎన్నికలు వాయిదా వేసే పద్ధతి జరుగుతుంది. రాఘవరెడ్డిగారు చెప్పినట్లు, ఎన్నికలు వచ్చినవి, ఇప్పుడు జరుపలేము వీటిని అని చెప్పి రెండు మూడు ఏండ్లు కాలదోషం పట్టడానికి ఉపయోగపడుతుంది. ఇప్పుడు గ్రామ పంచాయతీల ఎన్నికల పరిస్థితి చూస్తున్నాము. ఆనాడే అవి జరిగి వుంటే యీనాడు యీ పరిస్థితి వుండేది కాదు. మీరు ఎన్నికలు జరిపేవరకు ప్రత్యేకంగా అధికారులను ఏర్పాటు చేయడమంటే రైతాంగానికి న్యాయం జరుగదు. ఆంధ్ర రాష్ట్ర రైతుల యొక్క శోకము మనకు మన ప్రభుత్వానికి తగులుతుంది, యీ ప్రభుత్వానికి తప్పకుండా తగులుతుంది. రైతులు కరువు కాటకాలతో కొట్టుమిట్టాడుతున్నారు. ఒకవైపు వర్షాలు పడని పరిస్థితి వుంటే మరొక వైపు ధాన్యం చెడిపోయిన పరిస్థితి వుంది. గిట్టుబాటు ధర లేక రైతులు ఏడుస్తున్నారు, వారిని వుద్ధరించాలని చెబుతూ మీరు మూడు అడుగులు ముందుకు వేస్తూ నాలుగు అడుగులు వెనక్కు వేస్తున్నారు–ప్రజాస్వామ్య పద్ధతిలో పోకుండా–అట్లా మీరు చేస్తూ వుంటే మేము చూస్తూ వుంటే ప్రజలు మన్నించరు. అందుకని ఏ పరిస్థితులలోను యీ బిల్లును వాపసు తీసుకోవడం మంచిదని చెబుతున్నాను.

శ్రీ ఆర్. శ్రీనివాస్‌రెడ్డి :— అధ్యక్షా, ఇది ఆలు లేదు చూలు లేదు కొడుకు పేరు గోవిందు అన్నట్లు వుంది. కర్షక పరిషత్తును పోయిన అసెంబ్లీ సెషనులో పాసు చేసుకున్నాము. కర్షక పరిషత్తు బిల్లును ప్రవేశపెట్టినప్పుడు అప్పుడున్న వ్యవసాయశాఖ మంత్రి యిది రైతులకు ఇంప్రభవనము అందించవలసిన బిల్లు, దేశములోనే కాదు ప్రపంచములోనే అదర్శ ప్రాయమైన బిల్లు అని ఊటంకించడం జరిగింది. అప్పుడు మేము సంతోషపడ్డాము. కాని యిప్పటి వరకు ఆ పరిషత్తు ఏమిటి, దాని విధానము ఏమిటి, దానిలో వున్న ఓట్లర్ల వరిస్థితి ఏమిటి అనేది స్పష్టంగా బయటకు రాలేదు. దానికితోడు విచిత్రమైనటువంటి విషయం. మండల స్థాయిలో వున్న అగ్రికల్చర్ ఆఫీసర్సును–వారు అదివరకున్న పరిధినుండి విత్‌డ్రా చేసి–కర్షక పరిషత్తుకు అప్పజెప్పారు. జవాబుదారీ కర్షక పరిషత్తు. కాని కర్షక పరిషత్తు ఎక్కడ వుంది, ఏమైంది అనేది ప్రభుత్వానికే తెలియదు. దానికి తోడు యీ చిన్న సవరణ అంటున్నారు నాగేశ్వరరావుగారు. వాస్తవంగా చిన్నదే. కాని ఎంత చిన్నదైనా తీసుకురావలసిన అవసరంలేదు. 173 మార్కెట్లు పోతే కేవలం 60 కమిటీలవారిని తీసివేసి అచోట వారు అనుకున్న వారిని వేసుకొని ఏదో విధంగా రేపు జరగబోయే కర్షక పరిషత్తు ఎన్నికలకు—మొన్న సింగిల్ విండో సిస్టం అని పెట్టి భోగస్ మెంబర్సును తీసుకొని ఎన్నికలు జరిపిన విధంగా–భోగస్ మెంబర్సును ఎన్‌రోల్ చేయించుకొని వాటిని అదుపులో వుంచుకొని అన్నింటిని కైవసం చేసుకోవాలనే దురుద్దేశము తెలుగు దేశము ప్రభుత్వానికి వుందని ఖచ్చితంగా నేను భావిస్తున్నాను.

శ్రీ వసంత నాగేశ్వరరావు :—అది అన్యాయము.

శ్రీ ఆర్. శ్రీనివాస్‌రెడ్డి (రానూచుఱపేట) :— న్యాయంగా చెబుతున్నాను. ఆనాడు బిల్లు ప్రవేశపెట్టినప్పుడు యిది రైతుల పట్ల కల్ప పృక్షము అని ఆశలు కల్పించారు, రైతులే ధరలు నిర్ణయించుకో వచ్చునే విధంగా చెప్పడం జరిగింది. కాని యీ అమెండుమెంటు ద్వారా తనకు అనుకూలమైన వ్యక్తులను వేసి వాటి అన్నింటిని కైవసం చేసుకోవాలనే దురుద్దేశముతో యీ ప్రభుత్వం వుందని మనవి చేస్తున్నాను. చాలా మంది పెద్దలు చెప్పడం జరిగింది. ఇప్పటికైనా మించిపోయిందిలేదు. దీనివల్ల ఒరిగేదిలేదు, తరిగేదిలేదు, సభా సమయమును వృధా చేయకుండా—వసంత నాగేశ్వరరావుగారికి వ్యవసాయదారులపట్ల వున్న అవగాహన అభిరుచి దృష్ట్యా దీనిని విత్‌డ్రా చేసుకోవాలని మా పార్టీ తరఫున విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. బాగారెడ్డి :— అధ్యక్షా, నేను ఓంకారుగారి వాదనను సంపూర్ణంగా బలపరుస్తున్నాను. ప్రభుత్వానికి ఎందుకో ఏమోగాని బ్రహ్మాండమైనటువంటి ఎగ్జాక్టిక్ ఐడియాస్ వస్తున్నవి. థియరిటికల్‌గా చూస్తే బ్రహ్మాండంగా కన్పిస్తాయి. కాని ప్రాక్టికల్‌గా పోవడానికి యాంటి థీసిస్ వస్తున్నాయి. రైతన్న తన ధాన్యము ధరను తానే నిర్ణయించు కుంటాడని చెప్పడం వినడానికి చెవులకు యింపుగా వుంటుంది. కాని ప్రాక్టికల్‌గా ఎట్లా వుందనేది చూస్తే సప్లయి అండ్ డిమాండ్ మీద ఆధారపడి ధర ఫిక్స్ అవుతుంది. ఈ మార్కెటు కమిటీలు ఎందుకు వున్నవి అంటే అవి రైతుల శ్రేయస్సు కొరకు కాదు. వాటి వల్ల ప్రభుత్వానికి ఒక సోర్స్ ఆఫ్ యిన్కం వుంది—కమీషను కలక్టు చేసుకోడానికి—కమీషను ఎవరి నుండి కలక్టు అవుతుంది? గోదాయర్స్ నుండి రైతుల నుండి కలక్టు అవుతుంది. పర్చేజర్స్ నుండి కాదు. మేము పర్చేజర్సునుండి తీసుకుంటున్నాము కొన్ని చోట్ల అని చెప్పవచ్చు. కాని పైనల్‌గా అది రైతు ఖాతాకే పోతుంది. ఈ మార్కెటు కమిటీల ద్వారా ఏమైనా జరుగుతుందా అంటే—ఆ అధికారుల వల్ల—ప్రభుత్వం పాసు చేసినవి అమలు జరగడం లేదు. కమిడెడ్ పర్సన్స్ వుండాలి. ప్రభుత్వం పాసు చేసేది ఒకటి అయితే యింప్లిమెంట్ చేసేది మరొకటి అవుతుంది. ఇది మొదటిసారి కాదు, మేము ఎన్నోసార్లు చెప్పాము. వెజిటబుల్స్ మీద, ఫ్రూట్స్ మీద 4 పర్సంటు కమిషన్ చార్జు చేయమని క్లియర్‌గా వుంది. కాని బహిరంగంగానే 12 పర్సంటు చేస్తున్నారు. చాట, మట్టి, వారి యిండ్లల్లో పెళ్ళిళ్లకు అన్నింటికీ రైతుల డబ్బు నుండే వస్తుంది. వారికి చందాలు యివ్వాలి అన్నా యిందులో నుండే కలక్టు చేసి ఖర్చు పెట్టడం జరుగుతుంది. 12 పర్సంటు అనేది దొంగతనంగా కలక్టు చేసేది కాదు. బిల్లులు రికార్డు చేసి చేస్తున్నారు. శాసనసభలో అటువంటి

బిల్లులను తెచ్చి చూపించాము. 10, 12 కోట్లు రైతుల నుండి కలక్టు చేయడానికి మార్కెటు కమిటీలు వున్నవి. ఓంకారుగారు, రాఘవరెడ్డిగారు అన్నట్లుగా రద్దు అయిన తరువాత ఎవరో ఒక ఆఫీసరు యిన్‌చార్జీగా వున్నాడు కనసర్డు ఆఫీసరు ఉన్నాడు దానికి ఒక బిల్లును తెచ్చి యింకొకరిని ఎపాయింటు చేయవలసిన అవసరం ఎందుకు వచ్చింది ? మినిస్టరుగారు క్రిస్టల్ క్లియర్‌గా చెప్పారు. అది రికార్డులోకి పోయింది. మేము నాన్ ఆఫీషియల్స్‌ను చేయము అఫీషియల్స్ ఉంటారని చెప్పారు. అఫీషియల్స్ అంటే నామినేట్ చేస్తామనడం కన్‌విన్సింగుగాలేదు. ఆయనకు జీతం, డి.ఎ., టి.ఎ. మొదలైనవి అన్నీ ఇవ్వబడతాయని బిల్లులో చూపిస్తున్నారు. ఒక పోస్టులో ఉన్నప్పుడు జీతం, డి.ఎ., టి.ఎ మొదలైనవన్నీ డ్రా చేయడం గురించి గవర్నమెంటు రూల్సులో ఉన్నాయి. దానికి ఆర్డినెన్సు, బిల్లు ఇవన్నీ తీసుకొని రావలసిన అవసరం ఏ మాత్రం లేదు. కనుక ఇందులో ఎక్కువ టైము తీసుకోకుండా మినిస్టరుగారు సహృదయంతో ఈ బిల్లును విత్ డ్రా చేసుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి :— అధ్యక్ష, ఈ బిల్లు ఆర్డినెన్సు జారీ చేసిన తరువాత దానిని చట్టంగా మార్చే ఉద్దేశంతో ఈ సభముందు ప్రవేశపెట్టారు. మనకందరికీ జ్ఞాపకం ఉంది. ముఖ్యమంత్రిగారు ఇంతకుముందు ఇటువంటి ఆర్డినెన్సులు 15, 20 జారీ చేసినప్పుడు సభవారంతా అభ్యంతరం చెబితే ఇక ముందు నేను ఎప్పుడూ ఆర్డినెన్సు జారీ చేయను అని వాగ్దానం చేసారు. దానిని ఎందుకు నిలబెట్టుకోలేక పోయారో మాకు అర్థం కావడం లేదని ప్రభుత్వానికి విజ్ఞప్తికి తీసుకొని వస్తున్నాను. ఈ కర్షక పరిషత్ బిల్లు మనం పాస్ చేసిన తరువాత ఈ బిల్లు అమలులోకి రాకముందే దీనికి అమెండుమెంటు తీసుకొని వస్తున్నాము. అసలు దానిని అమలు చేసిన తరువాత దానిలో ఉండేటటువంటి ఇబ్బందులేమిటో తెలుసుకున్న తరువాత దానికి సవరణ తీసుకొని వస్తే కొంచెము అర్థం ఉండేది. ఈ ప్రభుత్వం యొక్క అనుభవం లేనితనాన్ని ఈ బిల్లు నిరూపిస్తున్నది. నిన్న ఒక బిల్లుమీద నేను చెప్పాను. ప్రభుత్వం ఇటువంటి బిల్లులు చేస్తూ ఎందుకు తొందరపడుతున్నది ? ఈ ప్రభుత్వానికి ఏమి అవసరం వచ్చింది ? ఏమి మునిగిపోయింది ? దానిమీద మంత్రులు ఏమైనా చెబుతారా అంటే ఏమి చెప్పలేరు. మంత్రులు ఏమీ చెప్పలేరు అంటే ఒకేసారి అందరూ కొట్లాటకు వస్తారు. నిజమైన విషయాలు చెప్పినప్పుడు ఓపికతో విని, వాటిని మనసులో ఉంచుకొని భవిష్యత్తులో వాటన్నింటినీ ఉపయోగించుకొనడానికి ప్రయత్నం చేస్తే సక్రమంగా పరిపాలన సాగడానికి అవకాశం ఉంటుంది. కాని ఈ విధంగా అనుభవం లేనితనంతో బిల్లు పాస్‌చేసి యాక్టు చేసిన తరువాత అమలులోకి రాకముందే సవరణ తీసుకొని వస్తున్నారు. ఇది చాలా బాధాకరమైన విషయం. ఈ శాసనసభకు కూడా అగౌరవంగా ఉందని చెబితే అందులో

తప్పు ఏమీ లేదని మనవిచేస్తున్నాను. ఇటువంటి పొరపాట్లు, తప్పులు చేయకుండా ఉంటే చాలా బాగుంటుంది. తెలుగుదేశం ప్రభుత్వానికి ఎప్పుడూ ఒక నూతన విధానం, ఒక నూతన పద్ధతి, ఒక కొత్త పని చేయాలని ఉంటుంది. అది మంచిదే. అందులో మాకు అభ్యంతరం లేదు. మేము దానికి సహకరించడానికి సిద్ధంగా ఉన్నాము. కాని ఏ కొత్త పని అయినా కాని, నూతన విధానం అయినా కాని చేయదలచుకున్నప్పుడు అనుభవజ్ఞులతో బాగా ఆలోచన జరిపి అర్థం చేసుకొని రేపు మాట రాకుండా ఉండేలాగ విధాన నిర్ణయం చేస్తే చాలా బాగుంటుంది. అది లేకుండా ఈనాడు ఎందుకు ఈ ఆర్డినెన్సు తీసుకొని రావలసి వచ్చింది ? ఏమి అవసరం ఏర్పడింది ? అది అమలులోకి వచ్చిన తరువాత మార్కెట్ కమిటీల రూపం మారుతుందని చెప్పారు. తెలంగాణా ప్రాంతంలో ఇప్పుడు పని చేస్తున్నటువంటి మార్కెట్ కమిటీలు అవసరమైన ధరలు కాకపోయినా మామూలుగా కాంపిటీషను ఏర్పాటు చేసి ధర ఇప్పించడానికి ప్రయత్నం చేస్తున్నాయి. ఆ మార్కెట్లో జరిగే తూనికలలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా, ఇబ్బంది లేకుండా రైతును రక్షించడానికి ఈ మార్కెట్ కమిటీలు పని చేస్తున్నాయి అని చెప్పడంలో అతిశయోక్తి ఏమీ లేదు. అవి కూడా తీసివేసి రైతులకు మనం సహాయం చేస్తున్నామా, లాభం చేకూరుస్తున్నామా ? అక్కడున్నటువంటి బ్రోకర్లకు సహాయం చేస్తున్నామా అనేటటువంటి అనుమానం ఈ యాక్టు ద్వారా కలుగుతున్నది. ఎందుకు ఈ పని చేపట్టడం జరిగింది ? ఈ కర్షక పరిషత్ అమలులోకి వచ్చేవరకు ఇప్పుడు మార్కెట్ కమిటీలకు ఉన్నటువంటి ఛైర్మనులు, వైస్ ఛైర్మనులను కొనసాగిస్తే కొంప మునిగిపోయేది ఏమీలేదు. ఆర్డినెన్సు తీసుకొని వచ్చి వారిని తీసివేయవలసిన అవసరం ఏమి వచ్చింది ? ఎందుకు చేసారు ? మీకు దురుద్దేశం లేదా అని అడుగుతున్నాను. ఇటువంటి తప్పులు అనేకం చేస్తున్నారు. కార్పొరేషన్సు అన్నీ రద్దు చేస్తామని చెప్పారు. ఉన్న కార్పొరేషన్సు అన్నీ అలాగే ఉంచారు. ఆ కార్పొరేషన్సు యొక్క ఛైర్మన్‌లకు కాంగ్రెస్‌వారు చేసినదానికన్నా పెద్ద హోదా కలుగజేసి ఎక్కువ జీతాలు ఏర్పాటు చేసారు. ఈ రోజున కార్పొరేషన్సు అన్నీ పనికి మాలిన కార్పొరేషన్సుగా పనిచేస్తున్నాయని మనవి చేస్తున్నాను. ఇటువంటి తప్పుడు పనులు చేయవద్దు, కొంచెము ఆలోచించండి. ఈ రోజున చేసినటువంటి పని చాలా తప్పిదమైన పని, పరైన పని కాదు. అందువల్ల దీనిని విత్ డ్రా చేసుకోండి. ఈ కర్షక పరిషత్ రైతులకు ఎంత వరకు లాభంగా ఉంటుంది. రైతులు తాము పండించిన పంటకు తామే ధర నిర్ణయించుకోవాలని ముఖ్యమంత్రిగారు చెప్పారు. చెప్పడానికి చాలా బాగుంది. ఇది సాధ్యమయ్యే పనా ? ఇది అమలు జరిగే పనా ? రైతు ధర నిర్ణయించుకుంటే మార్కెట్‌లో కొనేవాడు కావాలికదా ? రైతులు నిర్ణయించిన ధరకు కొనేవాడు సిద్ధంగా లేకపోతే వారు ధర నిర్ణయించుకోవడంలో అర్థం ఏమి ఉంది ? ఈ

విషయాలన్నీ దృష్టిలో ఉంచుకోకుండా కేవలం మాటలతో ప్రజలను సంతోష పెడదామనే ఉద్దేశం మీకుంటే మీరు ఎక్కువ కాలం జీవించలేరనే విషయం గమనించాలని హెచ్చరిస్తున్నాను. ఈ బిల్లు సమంజసమైనది కాదు, దీనిని విత్ డ్రా చేసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు :— అధ్యక్షా! కర్షక పరిషత్ బాడీ కానిస్టిట్యూట్ చేసిన తరువాత ఈ మార్కెట్ కమిటీలను రద్దు చేస్తే బాగుండేది. కర్షక పరిషత్ ఇంత వరకు కానిస్టిట్యూట్ కాలేదు. కానిస్టిట్యూట్ కాకుండా యాక్టును అమలులో పెట్టారు. గుర్రాన్ని వెనుకకు పెట్టి బండిని ముందు పెట్టడం ఈ ప్రభుత్వానికి అలవాటై పోయింది. ప్రతీ రంగంలో కూడా అలాగే అయిపోయింది. ఇంత కక్కుర్తి ఎందుకు వచ్చిందో అర్థం కాదు. దీనిని ఆర్డినెన్సు ద్వారా తీసుకొని వచ్చారు. ముఖ్యమంత్రిగారు గత సంవత్సరం 6 ఆర్డినెన్సు తీసుకొని వచ్చినందుకు ఈ సభ తీవ్రంగా విమర్శిస్తే దానికి స్పందించి ఇకముందు ఆర్డినెన్సు తీసుకొని రాము ఎప్పుడో ప్రళయం వచ్చినప్పుడు తప్ప అని చెప్పారు. ఈ సంవత్సరంలో ఇంతవరకు 11 ఆర్డినెన్సులు తీసుకొని వచ్చారు. రాబోయే 10 రోజులలో పన్నెండవది కూడా పూర్తి చేస్తారనుకుంటాను. ఇంత విచ్చలవిడిగా ఆర్డినెన్సు తీసుకొని రావడమంటే ఈ ప్రభుత్వానికి ప్రజాస్వామ్యం మీద నమ్మకం లేదని అర్థం అవుతున్నది. వారి పరిపాలనలో వారు ఏమి చేస్తున్నారో వారికి తెలియకుండా అయోమయ పరిస్థితులలో ప్రయాణం చేస్తున్నారని అర్థం అవుతున్నది. ఈనాడు ఈ ఆర్డినెన్సు ద్వారా ఉన్నటువంటి మార్కెట్ కమిటీలను రద్దుచేసారు. గత 20 సంవత్సరాలనుంచి ప్రయత్నం చేస్తూ ఉంటే ఆ కమిటీలు ఉపయోగకరమైన పరిస్థితికి వచ్చాయి. ఆ స్థితికి తీసుకొని రావడానికి 20 సంవత్సరాలు పట్టింది. అటువంటి దానిని ముందుకు తీసుకొనిపోకుండా రద్దుచేసి ఇంకొక కొత్త ప్రయత్నం మొదలు పెడుతున్నారు. పరిషత్ కానిస్టిట్యూట్ చేసిన తరువాత వాటిని రద్దుచేస్తే బాగుండేది. కొత్తవి స్పెషల్ ఆఫీసర్సుతో ప్రారంభిస్తారట. స్పెషల్ ఆఫీసరును నామినేట్ చేస్తారని ఉంది. నామినేషను అంటే పార్టీవారిని నామినేట్ చేస్తారనే అర్థం వస్తుంది. ఇప్పుడు కార్పొరేషన్సును ఎలాగ పార్టీ సొత్తుగా చేసుకున్నారో దీనిని కూడా అలాగ చేసుకోవడానికి వీలౌంతుదని వారి అభిప్రాయం కావచ్చు. దానికి స్వస్తి చెప్పి అఫీషియల్సును మాత్రమే వర్సస్ ఇన్‌ఛార్జిగా వేస్తారని ఆశిస్తున్నాను. గత 4, 5 సంవత్సరాలనుండి మార్కెట్ కమిటీలను కానిస్టిట్యూట్ చేయకపోవడంవల్ల, కొద్ది కమిటీలనే కానిస్టిట్యూట్ చేయడంవల్ల, వాటికి ఫండ్సు ఖర్చు చేయడానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడంవల్ల వీటి ఫండ్సు చాలా నిల్వ ఉండిపోయాయి. సుమారు 350 కోట్ల రూపాయలు మార్కెట్ కమిటీల దగ్గర నిల్వ ఉన్నాయి. గవర్నమెంటు మాత్రం కన్వీనియంటుగా వేస్ అండ్ మీన్సు క్రింద యీ డబ్బును వాడుకొంటున్నది. మార్కెట్ కమిటీలు రైతులకు అపరమైన

పనతులు ఏమీ ఏర్పాటు చేయకుండా ఆ డబ్బు బెజారీలో పెట్టి ఊరుకొంటున్నారు. దానివల్ల రైతులకు ఎక్కువ నష్టం జరిగింది. 2, 3 సంవత్సరాలనుంచి ఖర్చు చేయకుండా రైతులకు సదుపాయాలు కలుగజేయకుండా ప్రభుత్వం అందుకు అనుమతి ఇవ్వకుండా ఆ డబ్బును తాత్కాలికంగా వాడుకొనడం జరిగింది. అది చాలా అన్యాయమైన విషయమని మనవి చేస్తున్నాను. మార్కెట్ కమిటీలో మొట్టమొదట రెండింటికి ఎలక్షన్లు ఉండేవి. రైతులనుంచి ఎలక్టు అయ్యే ప్రతినిధులు, ట్రేడర్సు నుంచి ఎలక్టు అయ్యే ప్రతినిధులు ఉండేవారు. అటుపంటిది గత ప్రభుత్వ కాలంలో రైతుల నుంచి వచ్చే వారికి ఎలక్షను పెట్టడం కష్టంగా ఉందని వారిని నామినేట్ చేసే పద్ధతి చేసేసరికి హైకోర్టువారు ఒక కేటగిరికి నామినేషను మరొక కేటగిరీకి ఎలక్షను వుండరాదని తీర్పు చెప్పారు. ఈ ప్రభుత్వంవారు రెండు కేటగిరీల వారికి ఎలక్షను పెడతారని మేము అనుకున్నాము. కాని ఈ ప్రభుత్వంవారు ఈ రెండు కేటగిరీల నుంచి నామినేట్ చేసే పద్ధతిని అవలంభించారు. ఆ నామినేట్ చేసే వద్ధతి అయినా కంటిన్యూ చేయకుండా కమిటీలను అస్తవ్యస్థంగా అట్టిపెట్టడంవల్ల గత 3, 4 సంవత్సరాలనుంచి పని చేయలేకపోయాయి. వాటి డబ్బు ప్రభుత్వం దగ్గర ఉండిపోయింది, రైతులు మాత్రము అవస్థ పడుతున్నారు. రైతులు పనతులు లేకుండా అవస్థలు పడుతుంటే – గుప్రం గుడ్డిదైనా దాణాకు కొదవ లేదన్నట్లుగా – మార్కెట్ సెస్సును 1 శాతం ఉన్నదానిని 2 శాతం చేశారు. యీ పెరుగుదలను రైతు నుంచి వర్తకుడు వసూలు చేస్తున్నాడు – ఇది చాలా దారుణం. ఆ పెంచింది రద్దు చేయాలి. మార్కెట్ కమిటీకి సంబంధించిన ఎరియర్స్, మార్కెట్ కమిటీలు అజాపజా లేకుండా చేయడంవల్ల, కొంత మంది ట్రేడర్స్ చెల్లించకుండా పోతున్నారు. దుగ్గిరాల మార్కెట్ కమిటీకి అయిదారుగురు వర్తకులు రు. 20 లక్షలు బకాయి వున్నారు. కృష్ణకుమార్ కంపెని ఒక్కటే రు. 10 లక్షలు మార్కెట్ కమిటీకి బకాయి ఉంది. ఆ బకాయి వసూలు చేసే ఉద్దేశం ఆ కమిటీకి లేదు. ఎందుకంటే వారు అధికారపార్టీ ప్రముఖులు కాబట్టి. ఈ రకంగా వర్తకులు చేస్తుంటే ఉదాసీన వైఖరితో ఉండడం మంచిది కాదు. రైతుల దగ్గిర వసూలు చేసిన డబ్బు వర్తకులు తమ దగ్గిర ఉంచుకోకుండా కమిటీకి జమ చేసేట్లు చూడాలి. మార్కెట్ కమిటీ లేక కర్షక పరిషత్ మునిసిపాలిటీలలో మాదిరి స్థలం చూపెడతారు. సేల్ చేసుకోడానికి – కాని ధర రాబట్టుకోవడానికి కృషి చేయడం ఏమీ లేదు. అమ్ముకునే చోటు చూపించడం ఒక్కటే చాలదు. ఇది కర్షకులకు నష్టం. కొన్ని ఉత్పత్తులు మార్కెట్ యార్డుకు తీసుకువెళ్ళి అమ్ముకుంటే కాస్త ధర రాకపోగా నష్టము వస్తుంది. వాటిని అనవసరంగా నోటిఫై చేసి అట్టివాటి మీద టేక్స్ కూడా వసూలు చేస్తున్నారు. అలా కృష్ణాజిల్లాలోను మా జిల్లా లోను ధాన్యం లాంటి కొన్నిటికి టేక్స్ వసూలు చేస్తున్నారు. రైతులకు

సేవ చేయాలనే ఉద్దేశం మంత్రిగారికి ఉంది కాబట్టి వారు ఇవన్నీ సరి చేస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— అధ్యక్షా: గౌరవ సభ్యులు చాలా మంది చర్చించారు. ఈ కర్షక పరిషత్తు బిల్లు వచ్చినప్పుడు దీని ఉపయోగాల గురించి చర్చించడం జరిగింది. మళ్ళీ ఇప్పుడే ఏదో కర్షక పరిషత్తు బిల్లు పెట్టినట్లు కాదు. వాస్తవంగా ఒక చిన్న ఎమెండ్‌మెంట్ పెట్టాము - అంతే. ఈ గౌరవ శాసనసభ పాస్ చేసిన కర్షక పరిషత్తు చట్టాన్ని ఈ రాష్ట్రంలో 1-11-87 నుంచి అమలు చేయాలని చెప్పడం జరిగింది. ఈ చట్టం అమలులోకి వస్తే - ఈ కర్షక పరిషత్తులోనే మార్కెట్ యార్డులు కూడా ఉండాలి కనుక వాటికి ఛైర్మన్‌లుగా ఉండేవారు రద్దయ్యారు, తప్పితే మరేమీ లేదు. అయితే ఎన్నికైన సంఘాలను రద్దు చేశారు అంటే - ఆ హక్కు ఈ ప్రభుత్వానికి ఉంది. మార్కెట్ కమిటీలో కూడా నామినేషన్ ఉంది. ఎన్నికలు కాదు. మార్కెట్ కమిటీలకు నామినేషన్లు జరుగుతూ ఉండేవి. కేవలం 58 సంఘాలకు మాత్రం నామినేటెడ్ ఆఫీసర్సు అధ్యక్షులుగా ఉన్నారు. ఒక వేళ వారి టైము అయిపోతే వారు ఉండరు. 1-11-87 నుంచి చట్టం అమలులోకి వచ్చింది కనుక మార్కెట్ కమిటీలకు వేరే ఛైర్మన్ ఉండవలసిన అవసరం లేదు కనుక ఈ ఎమెండ్‌మెంట్ తెచ్చాము. ఒక డైరక్టరు, ఒక డెప్యూటీ డైరెక్టరు, ఒక అసిస్టెంటు డైరెక్టరు, ఒక సెక్రటరీ దీనికి నియమితులైతే వారు హైదరాబాదులో ఏదన్నా సమావేశం జరిగితే, లేదా బయట ఎక్కడన్నా సమావేశం జరిగితే, వారు వాటికి హాజరైతే, వారు ఉద్యోగస్తులుగా వని చేస్తుంటారు కాబట్టి, వారికి టి. ఏ., డి. ఏ.లు పొందే అవకాశం కల్పించడం కోసం ఈ బిల్లు తెచ్చాము. వారు అధికారులుగా ఇంకొక చోటికి సమావేశాలకు వెళ్ళితే, వారికి టి. ఏ., డి. ఏ.లు పొందే అవకాశం కల్పించాలని ఇది చేస్తున్నాము. మా వారిని వేసుకోవడానికి కాదు. వీన్టిఆర్ వచ్చాక మార్కెట్ కమిటీలకు ఎవరినీ వేయడం లేదు అని కాదు. 1974లో నేను ఆనాడు శాసన సభ్యుడిగా నందిగామ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఉన్నాను - మహేంద్ర నాథ్‌గారు నామినేట్ చేశారు.

(ఇంటరప్షన్సు)

కనుక మార్కెట్ కమిటీలలో గ్రోయర్స్ సభ్యులను ప్రభుత్వమే నామినేట్ చేసేది. స్థానిక ట్రేడర్స్‌లో నుంచి ఎన్నికలు జరిగాయి. హైకోర్టు తీర్పు తరువాత నామినేషన్ చేయాలని ప్రభుత్వం నిర్ణయం చేయడం జరిగింది. ఇవన్నీ నోటిఫైడ్ మార్కెట్స్ కేంద్ర చట్టానికి అనుగుణంగా చేస్తున్నాము. ఇది కేవలం మనం పాస్ చేసిన బిల్లు వచ్చిన తరువాత ఆ చట్టంలో ఉన్న ప్రొవిజన్ ప్రకారం వేరే వారు ఉండడానికి వీలులేదు కనుక, ఆ రోజు శాసన సభ లేదు కనుక ఆర్డినెన్సు తెచ్చాము. మీరు ఈ బిల్లును ఇదివరకే

అంగీకరించి పాస్ చేశారు, చట్టం అయింది, ఇప్పుడు ప్రవేశపెట్టింది ఒక చిన్న ఎమెండ్‌మెంట్ మాత్రమే. రాఘవరెడ్డిగారు ఎన్నికలు జరపకుండానే చేస్తారా అని అంటున్నారు. ఎన్నికలు జరపాలని ఉంది – అందుకే ఈనాడు ఈ సవరణను తెచ్చాము. దయచేసి సభ్యులందర్నీ కోరుతున్నాను – మీ విలువైన కాలాన్ని దృష్టిలో పెట్టుకుని, ఈ బిల్లును ఆమోదించమని. ఆ బిల్లు నుంచి వచ్చిన ఎమెండ్‌మెంట్ కాబట్టి ఆమోదించాలని కోరుతున్నాను. అలాగే ఓంకార్‌గారిని స్టాట్యుటరీ రిజల్యూషన్ ఉపసంహరించుకోమని, ఈ ఎమెండ్‌మెంట్‌ను ఆమోదించమని కోరుతున్నాను.

5-00 p.m.

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా! మంత్రిగారు గంభీరోపన్యాసం చేసినారు. బాగానే ఉంది. అనలు విషయం 175 మార్కెటింగ్ కమిటీలను డిపార్టుమెంటు ఆఫీసర్స్ ద్వారా యిదివరకే పెట్టుకున్నారు. 1983లో మీరిచ్చిన వాగ్దానం యేమిటంటే ఒహుశ జూన్‌లోనే యేమో మార్కెటింగ్ కమిటీకి ఎన్నికలు జరుపుతామని చెప్పినారు. ఆలస్యం అవుతుందని 1984లో నామినేషన్‌లు మొదలు పెట్టినారు. కొన్ని మార్కెటింగ్ కమిటీలకు నామినేషన్ ఆయ్యేప్పటికి 1984 ఆగష్టులో సంక్షోభం వచ్చింది. ఆ తర్వాత పరిస్థితులు మారినాయి. మొత్తం రాష్ట్రంలో నామినేటెడ్ బాడీలు 54 కమిటీలకు ఉన్నాయి. వర్సన్ యిన్‌చార్జ్ కొన్ని నామినేటెడ్ కమిటీ మేరకే కదా. ఆ విధంగా చేసినప్పటికీ మీరు ఎన్నికలు జరపరు. అన్ని నామినేటెడ్ కమిటీలను ఊడతీస్తూ ఉన్నారు. ఇదివరకే 175 మార్కెటింగ్ కమిటీలకు యీ వర్సన్ యిన్‌చార్జీలు చండనే ఉన్నారు. ఎందుకు యీ తొందరపాటు చర్య తీసుకోవలసి వస్తోంది. మీ లెక్క ప్రకారము దీనికి ఎన్నికలు జరిపిస్తామని అన్నారు. ఉదయం ముఖ్యమంత్రిగారిని ఓటర్ లిస్టు 'తయారయిందా' అని అడిగినప్పుడు వారు వెనక్కు ముందు తిరిగి ప్రక్కనఉన్న ఆఫీసర్స్‌ను అడిగినారు. వ్యవసాయ శాఖా మంత్రిగారు బి. ఏ. సి లో కూర్చుని ఉన్నారు. ఓటర్ లిస్టు తయారు కాలేదు. ఇది తయారయ్యేదానికి ఒక టైమ్ లిమిట్ లేదు. కాని లోక్‌సభ స్పీకర్‌గారి ముహూర్తం కోసం దీని ప్రారంభోత్సవాన్ని ఆపుకున్నామని మాట యిచ్చినారు. దీనినిబట్టి చూస్తే యిది తొందరగా అయ్యే పరిస్థితి లేదు. ఈ మధ్యన మీ రంగారెడ్డి జిల్లా మార్కెటింగ్ కమిటీ మాధవరెడ్డిగారికి మీకు తగాదా రావడమో లేక యింకెక్కడనో తగాదా రావడమో యిటువంటి 2, 3 తగాదాలు వచ్చి ఆ ఉన్న కొద్దిపాటి ప్రజాస్వామ్యాన్ని మిగలకుండా చేసుకొనే పద్ధతి మంచిది కాదు. ఉన్న విషయాన్ని ఉన్నట్లుగా ఉంచండి. వీలైనంత తొందరలో ఎన్నికలు జరపండి. ఈ బిల్లును వ్యతిరేకించాలని యీ హవుస్‌కు మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— మంత్రిగారిని కొన్ని ప్రశ్నలు అడిగినాము. ఇంతకు ముందు నామినేటెడ్ దాని స్థానంలో వచ్చి గడువు ముగిసే నాటికి

పర్సన్ యిన్‌చార్జ్ ఉన్నారు. మీరు ఆదరాబాదరాగా ఆర్డినెన్స్ తెచ్చి మరల యింకొకసారి పర్సన్ యిన్‌చార్జ్‌ని పెట్టవలసిన అవసరం యేమిటి? దాని కంటె యిది యెట్లా మెరుగు? ఆ పర్సన్ యిన్‌చార్జ్ కన్నా యీ పర్సన్ యిన్‌చార్జ్ యేమి ప్రత్యేకత చేస్తాడు? ఏ రాయి అయినా తల పగలకొట్టుకోవడానికి ఒకటే. అది పర్సన్ యిన్‌చార్జ్, యిది పర్సన్ యిన్‌చార్జే. ఆ ఆఫీసరుకు యీ ఆఫీసరుకు తేడా ఏమి ఉంది? హఠాత్తుగా ఆర్డినెన్స్ యిష్యూ చేసుకొని దీనిని దొడ్డిదారిన ప్రవేశపెట్టవలసిన అగత్యం యేమి వచ్చింది?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— కర్షక పరిషత్తు రాష్ట్రంలో అమలులోకి వచ్చిన తరువాత అది వచ్చింది అనుకుంటే దీనిలో భాగం అయినటువంటి మార్కెటింగు కమిటీలకు వేరే అధ్యక్షులు ఉండడానికి వీలులేదు. మనం పాస్ చేసుకున్నటువంటి యాక్ట్ ప్రకారంగా. కనుక 1-11-1987 నుంచి కర్షక పరిషత్తు రాష్ట్రంలో అమలులోకి వస్తుంది కనుక మార్కెటింగు కమిటీలకు ఉన్న చైర్మన్‌లు ఉండడానికి వీలులేదు. వారు ఆ పదవిలో ఉండడానికి అర్హత లేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— కర్షక పరిషత్తు ఎన్నికలు జరిగిన తర్వాత వస్తుంది అన్నప్పుడు, యిప్పుడది యెందుకు వచ్చింది? ఆ వచ్చింది కూడా ఎన్నికలు రాకుండా యెందుకు వచ్చింది? దీనికి అధ్యక్షులు లేకుండా యెందుకు వచ్చింది? మరల నామినేషన్ రూపంలో యెందుకు వచ్చింది?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— చట్టం అయిన తర్వాత దానికి ఎగ్జిస్టెన్సి వచ్చేసింది.

శ్రీ ఎన్. సాంబయ్య (చిలకలూరిపేట) :— ఇప్పుడు కర్షక పరిషత్తు వెలుగు చూడకుండా యీ బిల్లుకు అమెండ్‌మెంట్స్ వచ్చినాయి. ఇది తెలుగుదేశం ప్రభుత్వానికి ఆనవాయితీగా వస్తోంది. కనుక యీ కర్షక పరిషత్తు బిల్లు ప్రవేశపెట్టి దీనిని అంతా రైతులకు అరచేతిలో వైకుంఠం చూపించినారు.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— అది రాకుండానే, దీని మంచి చెడ్డలు చూడకుండానే యిది అరచేతిలో వైకుంఠం యెట్లా అవుతుంది?

శ్రీ ఎన్. సాంబయ్య :— అసలు అది వస్తే కదా?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— రైతుకు పిప్పుల్లా, ఆరు కాయలా అంతా న్యాయం చేకూర్చాలని దీనిని యీ గౌరవ సభ ఆమోదించింది.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎస్. సాంబయ్య :— ఇది ప్రాక్టికల్‌లోకి వచ్చేప్పటికి యిది పూర్తిగా నిరుపయోగం అని దీనిని చట్టాలు చేయడం, మరల సవరించుకోవడం ఆ విధంగా కాలం అంతా వృధా చేసుకోవడం తప్పితే రైతులకు లాభం లేదు. కర్షక పరిషత్తులో మనం యేమి నిర్దేశించినామని మంత్రిగారు ఒకసారి వెనక్కు తిరిగి చూస్తే లోగడ కంటే యిప్పుడిది యే విషయంలోను బెటర్ కాదని చెప్పాలి. మరి వేలం పాట పద్ధతి ఉంది. అక్కడ మోనాపలి జరుగుతుంది. అక్కడ కూడా వేలం పాట పద్ధతి లేదని, దానిని రిమూవ్ చేయాలంటే దానిని రిమూవ్ చేయలేదు. ఫెయిర్ ప్రైస్, రెమ్యూనరేటివ్ ప్రైస్‌కు కాని కృషి చేయడానికి బదులుగా, రైతుకు ముఖ్యమైనది రిమ్యూనరేటివ్ లైఫ్ అది. అటువంటప్పుడు మార్కెటింగు అనేది అంత లైఫ్ అయినప్పుడు రైతు విషయంలో అది వారికి చూపించకుండా దానికి పర్సన్ యిన్‌చార్జ్, యింకొక ఎమెండ్‌మెంట్, యెందుకు? కూరగాయలకు ఒకటి, జొన్నకు ఒకటి, పత్తికి ఒకటి కర్షక పరిషత్తు కావాలంటే దీనివల్ల కావాలనే రెమ్యూనరేటివ్ ప్రైస్ రాదు. రైతుకు రెమ్యూనరేటివ్ ప్రైస్ రావాలంటే దీనిని ఉన్నటువంటి యిన్‌ఫ్రాస్ట్రక్చర్ సరిపోతుంది. కాని కర్షక పరిషత్తుకు కనీసం రూ. 100 కోట్లు యివ్వండి. అంతేకాని అది చేస్తాము, యిది చేస్తాము అని అంటే నమ్మడానికి లేకుండా ఉంది. కాబట్టి యీ అమెండుమెంటును మానుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. భాగారెడ్డి :— మంత్రిగారు దీనిని అపార్థం చేసుకోకూడదు. ఇది వీక్ కేసును బ్రీఫ్‌లెస్ బారిస్టర్ ఆర్గ్యూ చేసినట్లుగా ఉంది. అది యే ఉద్దేశ్యంతో అంటే ప్రిసైడింగు ఆఫీసర్స్ తన వారు ఉన్నారు, జడ్జిమెంటు యెట్లాగూ తన ఫేవర్‌నే వస్తుందనే నమ్మకంతో, మాకు ఎట్లాగూ మెజారిటీ ఉంది, మేము కన్‌విన్స్ చేసినా, చేసుకపోయినా, బిల్లు పాస్ అవుతుందనే నమ్మకంతో యీ కేసు ఆర్గ్యూ చేసినట్లుగా కనపడుతోంది. వీరు నామినేట్ చేసినటువంటి మార్కెటింగు కమిటీలను తీసివేయాలని యెవరు అన్నారు? కర్షక పరిషత్తు అమలులోకి వచ్చిన తర్వాత ఎలక్షన్ జరిగిన తర్వాత అది పోతే పోతుంది. పొలిటికల్ ఎండ్‌ను ఎచీవ్ చేసేందుకే యీ మార్కెట్‌లో ఏ ఒక్కరి కొరకో మొత్తం రాష్ట్రంలో ఉన్నటువంటి మిగిలిన మార్కెటింగ్ కమిటీలన్నీ తుర్‌బాదీకా బకరా బనాదియా ఆప్ లోగ్ అన్నట్లు అన్నిటినీ కూడా ఆ విధంగా చేసిన మిగతా విషయాలలో పోయినా కూడా యిప్పుడు నాన్ అఫీషియల్స్‌కు తీసివేసే సమస్య లేదని అన్నారు. అది తేలిపోయింది. ఈ ఆఫీసర్స్‌ను వేసినప్పుడు యివన్నీ చేయవలసిన అవసరం ఉంటుందా? దీనికి ఒక ఆర్డినెన్స్ యిస్యూ చేయడం, ఒక యాక్ట్ తీసుకొని రావడం యివన్నీ అనవసరం. ఇప్పుడు అడ్మినిస్ట్రేటివ్ ఆర్డర్స్ నుంచి చేయగల్గినటువంటి విషయాలను గజిట్‌లో పెట్టి, మరల యాక్ట్ తెచ్చి

యీ అసెంబ్లీ సమయం వేస్ట్ చేసే బదులు యిప్పుడయినా దీనిని విత్‌డ్రా చేసుకుంటే బాగుంటుంది.

శ్రీ వి. శ్రీరాములు :— అధ్యక్ష, వ్యవసాయ శాఖామాత్యులు ఈ బిల్లును ఇప్పుడు ఇచ్చట తేవడం పరిస్థితి చూస్తూంటే "వనిలేని మంగలి పిల్ల తల గొరిగినట్లుగా" ఉంది. అసలే యిది షార్ట్ సెషను. ఉదయం తమరు రెండు సార్లు ఎడ్జర్న్ చేశారు. ఆ విధముగా ఉదయం ఒక గంట టైము వేస్టు చేశారు. దీని కొరకు మంత్రిగారు ఒక ఆర్డినెన్సు తీసుకుని వచ్చి పెట్టారు. ఒకవైపు కరువు మీద మాట్లాడాలని అనుకుంటే ఉంటే— ఆ ఇస్యూను వదలి పెట్టి ఈ బిల్లును తీసుకుని వచ్చారు. ప్రజాప్రాముఖ్యత గల ఇస్యూస్ ప్రక్కకు పెట్టి వనికిరాని విషయాలు తీసుకుని సభా సమయం వృధాగా చేయడమే తమ విధానాలుగా ఉన్నాయా లేదా అని ప్రభుత్వాన్ని తమ ద్వారా అడుగుతున్నాను. ఆదోనిలోని మార్కెట్ కమిటీ ఛైర్మను మీకు ఏదో తలనొప్పిగా పరిణమిస్తే దానిని రాజకీయంగా చేసి ఈ బిల్లును మీరు యిక్కడ తీసుకుని వచ్చారని నేను అనుకుంటున్నాను. అది వాస్తవం కాదా అనే విషయం మంత్రిగారు చెబుతారా? ఎన్నికలు తరువాత పెడతామంటున్నారు. మీరు కూడా కాంగ్రెసు ప్రభుత్వం మాదిరి ఆర్డినెన్సుల రాజ్యము చేస్తున్నారు. మీరు ప్రతిదానికి ఆర్డినెన్సు తెచ్చి కాంగ్రెసు ప్రభుత్వాన్ని మించిపోయేటట్లు ఉన్నారు. మీరు గొంతెత్తి అరుస్తూ ఉంటారు. ప్రజాసామ్యం విలువలు పరిరక్షించుట కొరకు ఉన్నాము, రైతుల సంక్షేమం కొరకు ఉంటున్నాము అని మీరు చెబుతూ ఉంటారు. మీరు రైతుల సంక్షేమం కొరకైతే ఈ బిల్లును ఉపసంహరించుకోండి.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— అధ్యక్ష, దీని మీద చర్చ అనవసరం. బిల్లు 11-8-1987వ తేదీన ఈ శాసనసభ పాసు చేయడం జరిగింది. ఆ బిల్లుకు యిది ఎమెండుమెంటు మాత్రమే. మార్కెట్ కమిటీల గురించి ఎమెండుమెంటు తీసుకుని రావడం జరిగింది. ఇదివరలో కర్షక పరిషత్తు బిల్లు మీద సుదీర్ఘంగా చర్చ జరిగింది. దీని వలన రైతులకు ప్రయోజనాలు జరుగుతాయి. కర్షక పరిషత్తు చట్టములోని అంశాలను అమలు పరచడం జరుగుతుంది. మార్కెట్ కమిటీలకు వర్సన్ ఇన్‌చార్జిలను వేయడానికి ఈ ఎమెండుమెంటు తీసుకుని రావడం జరిగింది కాబట్టి ఈ బిల్లును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

Mr. Deputy Speaker :— The Question is :

"That this House disapproves the Andhra Pradesh Rashtra Karshaka Parishad and Allied Bodies (Amendment) Ordinance, 1987 (Andhra Pradesh Ordinance No. 11 of 1987) promulgated by the Governor on the 14th November, 1987."

The Resolution was negatived.

(Sri M. Omkar pressed for division and the House then divided thus.)

Ayes— 24 Noes— 54 Abstained—2

The Resolution was negatived.

Mr. Deputy Speaker:— The question is:

"The Andhra Pradesh Rashtra Karshaka Parishad and Allied Bodies (Amendment) Bill, 1987 be taken into consideration."

The Motion was adopted and the Bill was considered.

శ్రీ యం. ఓంకార్:— అధ్యక్షా! మంత్రిగారు ఈ స్టేజ్‌లోనైనా ఎన్నికలు ఎప్పుడు జరుపుతారో యిప్పుడైనా వాని మీద మంత్రిగారు హామీ యిస్తారా?

శ్రీ వసంత నాగేశ్వరరావు:— అతి త్వరలో....

శ్రీ యం. ఓంకార్:— రెండు నెలలా, మూడు నెలలా, అయిదు నెలలా, ఏడు నెలలా....

శ్రీ వసంత నాగేశ్వరరావు:— సాధ్యమైనంత త్వరలో....

శ్రీ యన్. రాఘవరెడ్డి:— ఈ ఎన్నికలు ఆ ఎన్నికలు ఒకేసారి జరుగుతాయో ఏమో....

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:— అధ్యక్షా! ప్రభుత్వము వారు ఏట్టు దలగా ముందుకు పోతున్న సంగతి మనకు తెలిసినదే. ఇటీవల కాలములో ప్రభుత్వము వారు అధికార పార్టీవారు ప్రతిపక్షాలు ఏది చెప్పినా, కుదార్థ పరిస్థితులు వెలిబుచ్చినా కూడా వారు చేసేది వారు చేసుకుంటూ పోతున్నారు. ప్రతిపక్ష నాయకులు బిల్లు వనికి రాదని, అంటే— పిచ్చి కుదిరింది, తలకు రోకలి చుట్టండి అన్నట్లుగా ప్రభుత్వము వారి ధోరణి ఉంటున్నది. అనవసరమైన, అర్థరహితమైన, వ్యక్తిగతమైన విషయాలు దృష్టిలో పెట్టుకుని బిల్లుకు సవరణ తేవడం జరిగింది. దీని గురించి యింత భారీ ప్రయత్నం ఏదో కోపము వచ్చి ఒక వ్యక్తి కొరకు మీరు ఈ బిల్లు తీసుకుని రావడం మంచిది కాదు. మీ పోకడ ప్రజాస్వామ్య పద్ధతి కాదు. ప్రతిరోజు వ్యవసాయ శాఖా మాత్యులు శ్రీ వసంత నాగేశ్వర్‌రావు గారు అంటూ ఉంటారు— మీ అమూల్యమైన, విలువ అయిన సూచనలు యివ్వండి అని. ప్రతిపక్షాలు చేసే సూచనలు మీరు అంగీకరించే పద్ధతిలో పోవడం లేదు. ప్రభుత్వము చేస్తున్న ఈ విధానాలు చూస్తే యివి నిరంకుశత్వ పోకడలు తప్ప, ప్రజాస్వామ్య పద్ధతులు కాదని మనవి చేస్తున్నాను. మీ ప్రభుత్వము

అనుసరిస్తున్న విధానాల పట్ల ఘోషిస్తూ, నిరసిస్తూ, మీరు మేము ఎన్ని సలహాలు, సూచనలు యిచ్చినా ఏ మాత్రము మారడం లేదని మనవి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

Sri Vasantha Nageswara Rao :— Sir, I beg to move :

"In Clause 2, for Section 5" substitute,
"Section 5, or as the case may be, Section 32-A."

Mr. Deputy Speaker :— Amendment moved.

(Pause)

The question is :

"In Clause 2, for Section 5" substitute
"Section 5, or as the case may be, Section 32-A."

The Amendment was carried.

Mr. Deputy Speaker :— The question is :

"That Clause 2, as amended, do stand part of the Bill".

The Motion was adopted and Clause 2, as amended, was added to the Bill.

Clause—3

Mr. Deputy Speaker :— The question is :

"That Clause-3 do stand part of the Bill."

The Motion was adopted and Clause-3 was added to the Bill.

Clause -1, Enacting Formula and Long Title :

Mr. Deputy Speaker :— The question is :

"That Clause-1, Enacting Formula and Long Title do stand part of the Bill."

The Motion was adopted and Clause - 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri Vasantha Nageswara Rao :—Sir, I beg to move :

"That the Andhra Pradesh Rashtra Karshaka Parishad and Allied Bodies (Amendment) Bill, 1987" be passed."

Mr. Deputy Speaker :— Motion moved :

(Pause)

The question is:

"That the Andhra Pradesh Rashtra Karshaka Parishad and Allied Bodies (Amendment) Bill, 1987 be passed."

The motion was adopted and the Bill was passed.

The Andhra Pradesh Land Grabbing (Prohibition) (Amendment) Bill, 1987

Sri P. Mahendranath:— Sir, I beg to move:

"The Andhra Pradesh Land Grabbing (Prohibition) (Amendment) Bill, 1987 be taken in to consideration."

Mr. Deputy Speaker:— Motion moved.

శ్రీ పి. మహేంద్రనాథ్:— అధ్యక్షా! ఇది వరలో ఈ శాసన సభ ఆమోదించిన భూ ఆక్రమణ చట్టానికి ఇదొక అనివార్యమైన సవరణ. ఆ చట్టాన్ని ఆచరణ సాధ్యము చేయిడంలో ఇది వరలో ఈ చట్టములో గౌరవసభ ఆమోదించిన మేరకు, స్పెషల్ కోర్టు అధ్యక్షులుగా సుప్రీం కోర్టు జడ్జి వుండాలని మెంబర్లుగా ఇద్దరిని హైకోర్టు జడ్జీలను, అట్లాగే రెవిన్యూ మెంబర్లుగా సెక్రటరీ స్థాయిలో ఇద్దరు సివిల్ ఉద్యోగులుండాలని ఉద్దేశించబడినది. కానీ వీరెవరూ ముందుకు రానందున, ప్రత్యేకంగా సుప్రీం కోర్టులో జడ్జీగా పనిచేస్తున్న వారు గాని, లేదా రిటైరయిన వారు గాని— ఎంత ప్రభుత్వ పరంగా ప్రార్థించినా వారు ముందుకు రానందు వల్ల సుప్రీం కోర్టు జడ్జీకి బదులుగా హైకోర్టులో ఒక జడ్జీని స్పెషల్ కోర్టు అధ్యక్షులుగా వుండాలని, అట్లానే హైకోర్టు జడ్జీలకు బదులుగా, ఇద్దరు కలెక్టరు స్థాయిలో సివిల్ ఉద్యోగులు, ఇద్దరు రెవిన్యూ మెంబర్సుగా వుండాలని, అదే ప్రకారం ఇద్దరు జిల్లా జడ్జీలు జుడీషియల్ మెంబర్సుగా వుండాలని, ప్రతిపాదించడం జరిగింది. ఇందులో అసలు యాక్టు యొక్క ఉద్దేశాన్ని గాని, దాని ఆశయానికి భిన్నంగా గానీ, ఏ మాటా లేదు. ఇది అనివార్యమైన సవరణ. గౌరవ సభ్యులు దీనిని ఆమోదించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— మంత్రిగారు బిల్లు తెచ్చారు, బాగానే వుంది. జడ్జీలు దొరకలేదు, రిటైర్ అయిన వారిని ఇక్కడున్న వాళ్ళను పెడతామని అన్నారు. ఎవరినైనా పెట్టండి, గాని నాకు అర్థం కానిది ఒకటుంది. ఇది పాసయి 8 నెలలయింది. ఇంతవరకు ఈ చట్టము క్రింద పలాని వారిని గుర్తించి వారిపైన ఈ చట్టాన్ని అప్లయి చేశారా? ముందు చట్టము చేసి, తరువాత జడ్జీని చూస్తున్నారా? లేక ఎవరయిన కేసు పెడితే ఇది అడ్డము వచ్చిందా? ఈ యిబ్బంది ఎందుకు వచ్చింది? వూరికే చట్టాలు పాస్‌చేసి అక్కడ పెట్టడమేనా? ఇంతవరకు ఆచరణలో పెట్టిన తీరేమి? మీ అనుభవం ఏమి? అసలు మేము ఈ చట్టాలను పాస్ చేయడం, తిరిగి అమెండ్ మెంటుకు రావడం ఇదేనా మా పని? అసలు అమలు చేసేది ఏమైనా వుందా? ఈ చట్టంలో మీ అనుభవాలు జుడీషియల్‌కు పోయేవరకు అవసరం వచ్చిందా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఇప్పుడే మనవిచేశాను. ఆచరణ సాధ్యము చేయడానికే స్పెషల్ కోర్టు నియమించవలసిన అవసరం వుంది. స్పెషల్ కోర్టు అధ్యక్షులుగా సుప్రీంకోర్టు జడ్జి వుండాలి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— స్పెషల్ కోర్టు శిక్షలు వేయడానికి కాదు కదా ? శిక్షలు అమలు చేయడానికి స్పెషల్ కోర్టు కావాలా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— దానిలో ఈ అంశాలను పొందువరచడానికి ఏదయితే వుందో దాని ప్రకారము చేస్తున్నాము. స్పెషల్ కోర్టు లేకుండా విచారణ జరపడం, శిక్షించడం సాధ్యము కాదు.

శ్రీ బద్దం భాల్‌రెడ్డి :— అధ్యక్షా ! భూ ఆక్రమణ విషయంలో ఈ ప్రభుత్వము కొద్దిపాటు అమెండ్‌మెంటుతో ఈ బిల్లుని తీసుకుని రావడంలో మేము పూర్తిగా సహకరిస్తున్నాము. మా పార్టీ తరపున అభినందిస్తున్నాం కూడా. ప్రస్తుత రోజుల్లో ఇలాంటి బిల్లు రావడం ఎంతయినా అవసరం. కాని తెలుగు దేశం ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుందా అని అడుగుతున్నాను :

(ఇంటరప్షన్స్)

దీన్ని 1982లో కాంగ్రెస్ ప్రభుత్వము ప్రవేశపెట్టింది. రాష్ట్రపతి ఆమోదించినా ఎందుకు ఇది ఇప్పటివరకు ఆచరణలో పెట్టలేదు ? నాకు చాలా అనుమానంగా వుంది. ముఖ్యమంత్రిగారు 1983 లో తారకరామారావుగారు మొదటిసారిగా వచ్చినప్పుడు, చిరాన్‌పాలెస్, జైబాబా పాలెస్‌ను ఎక్వయిర్ చేస్తామని ఘంటాపథంగా చెప్పారు. అయితే చిరాన్‌పాలెస్ ఎక్కడుందో ఏ గొంగళిలో వుందో నాకు తెలియదు. కాని నా నియోజకవర్గంలో జైబాబా ప్యాలెస్ 10 ఎకరాల భూ విస్తీర్ణములో వుంది. ఆ పాలెస్‌ను భూ ఆక్రమణదారులు అక్రమంగా ఇండ్లు కడుతూ కోట్ల రూపాయలు సంపాదిస్తూ వుంటే, నేను ఎం. ఎల్. ఎ. గా వదిసారులు ముఖ్యమంత్రిగారికి విజ్ఞాపన పత్రాలు పంపాను. దానిపై ఇప్పటివరకు ఎలాంటి చర్య లేదు. అందువల్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుందా అని అడుగుతున్నాను :

గోల్కొండ చారిత్రాత్మకమైన ప్రదేశము. అక్కడ ఆర్కియాలాజికల్ డిపార్టుమెంటుంది. అక్కడ 100 ఎకరాల భూమిని అక్రమంగా ఆక్రమించుకొని వున్నారు. నేను ప్రతి రోజూ హోం మినిష్టరు గారికి, రెవిన్యూ మినిష్టర్ గారికి, కలెక్టరుకు, కమీషనర్ ఆఫ్ పోలీసుకు, ముఖ్యమంత్రిగారికి రిపర్ జెంట్ చేశాను. భూ ఆక్రమణ చట్టము ఏమైంది ? స్థానిక పోలీసులు అక్కడి భూ ఆక్రమణదారులతో ఇతర అధికారులతో కుమ్మక్కయినారు. నా ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని తిరుగుతున్నాను. రక్షణ ఎక్కడుంది ? ప్రభుత్వము కిమ్మనకుండా వూరుకుంది. నానియోజకవర్గములోనే కాదు. హైదరాబాదు, సికింద్రాబాదులలో పేద ప్రజానీకం ఏ భూములనయితే కొన్నారో, అలాంటి వ్యక్తుల యొక్క భూములను ఆక్రమించుకోవడం

జరిగింది. దాన్ని ఈ ప్రభుత్వము సమర్థిస్తుందాయని అడుగుతున్నాను. ఉదా:— సంఘ విద్రోహులు 67 ఎకరాలను అక్కడ ఆక్రమించుకున్నారు. పుస్తెలు అమ్మి, చిన్న రైతులు, పేదలు ఇండ్ల స్థలాలు కొన్నారు. అయితే బినామీ పేర్లతో దొంగ డాక్యుమెంట్స్‌ను సృష్టించి, మాజీ ఎం. ఎల్. ఎ. వెంగల్‌రావు అతని అల్లుడయిన కొండయ్య చౌదరి 67 ఎకరాల భూమిని ఆక్రమిస్తే, అది ఆయన ఎవరి బలముతో చేశారు? వంద మంది పోలీసులను పెట్టి ఇప్పటికీ ఆక్రమించుకొంటున్నారు, సిటీలో సంఘ విద్రోహులు దౌర్జన్యము చేసి భూములను ఆక్రమిస్తున్నారు. మాజీ ఎం. ఎల్. ఎ. వెంగల్‌రావు మట్టిలో పోలీసు దుస్తులు పెట్టుకొని, అక్కడి సామాన్య ప్రజలను హింసిస్తున్నారు.

(ఇంటరప్షన్స్)

యూసుఫ్‌గూడాలో 100 ఎకరాలను ఆక్రమించుకొంటే ప్రభుత్వ దృష్టికి వచ్చింది. ఏమీ చేయలేదు. అందుపల్ల చిత్తశుద్ధి వుందా అని అడుగుతున్నాను? మూడు సంవత్సరాల నుండి ఎన్నో విజ్ఞప్తులు చేస్తున్నా చర్యలు లేవు. చారిత్రాత్మకమైన ప్రదేశాన్ని కూడా భూ ఆక్రమణదారులు
5.30 p.m. ఆక్రమించుకుంటూ ఉంటే అట్లాగే విడిచిపెట్టగల కాలనీలో హిందూ స్మశాన భూమిని ఆక్రమించుకుంటూ వుంటే అలాంటి వ్యక్తులపైన ఎలాంటి చర్యలూ తీసుకోవడం లేదు. భూ ఆక్రమణదారుల విషయాలను రెవిన్యూ మంత్రి గారికి, మునిసిపల్ మినిష్టరుగారికి...చీఫ్ మినిష్టరుగారికి, హోం మినిష్టరుగారికి ఇంత మందికి రిప్రజెంటు చేసినా ఏమి కాలేదు. నిజంగా ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉన్నట్లయితే భూమి ఆక్రమణదారులమీద మేము యిచ్చిన మెమోరాండం పరిశీలించి వారిని అరెస్టు చేయాలని కోరుచున్నాను.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి:— అధ్యక్షా! భూ ఆక్రమణ నిరోధక చట్టం 1982లో పాస్ చేశారు. దానికి 84 లో కూడా సవరణ తెచ్చినట్టు జ్ఞాపకం వున్నది. ఇప్పుడు మళ్ళీ సవరణ తెచ్చారు, మరి ఈ సవరణ తీసుకురావ డానికి ఇంత పెద్ద జాప్యము ఎందుకు చేశారు? 82 నుంచి 87 వరకు ఏమి చేశారు? పెద్ద పెద్ద భూ ఆక్రమణదారులు 50 ఎకరాలు, 60 ఎకరాలు, 70 ఎకరాలు ఆక్రమించుకొని విక్రయించుకొని వాటిలో భవనాలు కూడా కట్టారు. ఐదు సంవత్సరాలు గాప్ ఇచ్చారు. దానివల్ల ఇప్పుడు పెద్ద పెద్ద భూ ఆక్రమణదారులు మీకు లభించరు. ఇప్పుడు స్పెషల్ కోర్టు వేస్తున్నారు, మేము బలపరుస్తాము. కాని దీనిని వేయడానికి చాల జాప్యము చేశారు. ఇప్పుడు ఎవరైతే పేదవారు గుడిసెలు వేసుకున్నారో వారిని లేవగొట్టి దానిని ఆక్రమించే విధంగా ఇది ఉన్నది. ఎందుకంటే కడపలో ఈ మధ్యలో 1800 గుడిసెలు తీసివేశారు, గుంటూరులో వినుకొండలో బ్రిదర్‌పేట కాలనీని తొలగించివేశారు. చివరకు ఎన్. టి. ఆర్. పేరు పెట్టు తున్న పేదల కాలనీని కూడా నెల్లూరునగర్‌లో తీసివేశారు. కాబట్టి మీరు

స్పెషల్ కోర్టు వేయడంలో మాకు అనుమానం వస్తున్నది. ఆ స్పెషల్ కోర్టుల ద్వారా పేదవారి గుడిసెలు తీసేస్తారని అనుమానం వస్తున్నది.

మిష్టర్ డిప్యూటీ స్పీకర్ :— ఇది గ్రామీణ ప్రాంతానికి వర్తించదు. మున్సిపల్ ఏరియాకు మాత్రమే వర్తిస్తుంది.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి :— భూ ఆక్రమణదారులు ఎక్కడ ఉన్నా ఈ చట్టము భూ ఆక్రమణదారులకు వ్యతిరేకంగా తెచ్చినది. హరిజనులకు పేద వారికి ఇచ్చిన భూములను ఎంతోమంది ఆక్రమించారు. అటువంటివారిని తొలగించి వారి భూములు వారికి ఇప్పించినట్లయితే మీరు సాంఘికన్యాయం కలిగించినట్లు తలుస్తాము. పేదవారిని తొలగించారు. ఇది స్పష్టంగా లేదు. పేదవారిని మేము తొలగించము అని అనలేదు. మాకు సందేహము కలుగుతున్నది. ఆ సందేహాన్ని మీరు నివృత్తి చేయాల్సిన అవసరం వున్నది. స్పెషల్ కోర్టుని మేము బలపరుస్తున్నాము. దీనిని మీరు పకడ్‌బందీగా అమలు చేయాలి. కాని మీ నుంచి అది కాదు. మీరు స్పెషల్ కోర్టు వేసినా ఏ కోర్టు వేసినా మీకు ఇది సాధ్యమయ్యేది కాదు అని చెబుతూ ముగిస్తున్నాను.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు (అమలాపురం) :—అధ్యక్షా ! ప్రభుత్వం తీసుకువస్తున్నటువంటి ఈ సవరణకు మాకు అభ్యంతరం లేదు. కాని చారిటీ షుడ్ బిగిన్ ఎట్ హోమ్ అన్నట్లు ముందు మీ వైపు ఉన్న భూ బకాసురులను రూలింగు పార్టీలో ఉన్న భూ బకాసురులను పట్టుకుని ఎదుటి వారిని తప్పు పడితే బాగుంటుంది. మీరు ముందు అమలు జరిపి మిగతా వాటి మీద తరువాత చేయండి.

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా ! యీ ఆంధ్రప్రదేశ్ భూ దురాక్రమణ (నిషేధ) చట్టము, 1982 బిల్లులో ఉన్న అంశాలను వ్యతిరేకించవలసిన అవసరం లేదు. కాని యీ బిల్లుకు సంబంధించి మొట్టమొదట చట్టము చేసినపుడే యిందులో కాంప్లికేషన్స్ ఉంటాయని అనుకోలేదా ? ఆచరణసాధ్యం కాని ఊహాగానాలతో చట్టాలు చేయడం తప్పులు చేయడం యిదంతా నిత్యకృత్యము అయిపోతోంది. ఏదైనా బిల్లును తీసుకువచ్చినప్పుడే నలుగురితో ఆలోచించి ప్రభుత్వం మైండ్ అప్లయి చేసి వాస్తవంగా ఉండేట్లు చూడవలసిందిగా కోరుతున్నాను. ఈ బిల్లును ప్రభుత్వం పాస్ చేసుకునేందుకు నాకు అభ్యంతరం లేదు. ముందు బిల్లుకు సంబంధించిన విషయాలు మాట్లాడిన తరువాత దాని పరిధుల గురించి తరువాత మాట్లాడతాను. ఇప్పుడు ఈ బిల్లులో క్లాజు 2 లో ప్రొవిజో ఒకటి ఉంది. "Provided that the appointment of a person who was a Judge of a High Court as the Chairman of the Special Court shall be made after consultation with the Chief Justice of the High Court concerned.

Provided further that where a sitting Judge of a High Court is to be appointed as Chairman, such appointment shall be made after nomination by the Chief Justice of the High Court concerned, with the concurrence of the Chief Justice of India." ఇదివరకు మనము చేసినది ఏమిటంటే సుప్రీమ్ కోర్టు జడ్జిని వేస్తే ఇబ్బంది వస్తుందని కాబట్టి అది చేయకూడదని హైకోర్టు జడ్జిని వేయాలని అనుకున్నాము. ఇప్పుడు భారతదేశంలోవున్న ఏ హైకోర్టు జడ్జిని అయినా పెట్టుకోవడానికి యిందులో ప్రొవిజన్ కల్పించుకున్నారు. కాని ఇతర రాష్ట్రాల జడ్జిలను వేసుకోవాలంటే యీ కోర్టులను కాన్‌స్టిట్యూట్ చేయలేము. లేకపోతే కేవలం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జిలను వేసుకుంటామంటే విత్ ది కాంకరెన్స్ ఆఫ్ చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా అనే పదానికి అర్థం ఏమిటి ? అందుకోసం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జిని మాత్రమే పెట్టుకుంటామనే ప్రొవిజన్ పెట్టండి. అప్పుడు సుప్రీమ్ కోర్టు చీఫ్ జస్టిస్ కాంకరెన్సు అవసరం రాదు. ఒక్కొసారి మంత్రిలకు ఆవేశం ఎక్కువ అయిపోయి పొంగులు పారుతుంది. ఆదర్శాలు పొంగులు పారుతాయి. అటుపంటప్పుడు యిటుపంటి ప్రొవిజన్స్ పెడుతూ ఉంటారు. మంచి జడ్జిని వేసుకోవడం అనేది అవసరమే. ఎందుకంటే కాని ఇందులో ఇన్‌వెస్టిగేషన్ చేసే ఏజెన్సీస్, ప్రాసిక్యూటింగు చేసే పని యివన్నీ కూడా చైర్‌మెన్‌గా ఉన్నవారే చేస్తాడు అనేది అనుకోవడానికి వీలు ఉండదు. ఆచరణలో అది సాధ్యం కాదు. ఈ భూముల విషయంలో ఇన్‌వెస్టిగేషన్ చేయడం ఒక భాగం, చేసిన ఇన్‌వెస్టిగేషన్‌ను కోర్టులో రుజువు పరచుకోవడం అవసరమైన ఏజెన్సీని బలవత్తరమైంది నిర్మించుకోవడం ఒక భాగం. అందువల్ల ఇన్‌వెస్టుగేషన్ ప్రాసిక్యూషన్ ఏజెన్సీలు వేరు వేరు భాగాలుగా ఉండాలి. అప్పుడు మాత్రమే చైర్‌మెన్‌గా ఉన్నవారు దీనికి న్యాయం చేయగలుగుతారు. తరువాత మునిసిపాలిటీలలో ఉన్న భూముల విషయంలో సర్వే సెటిల్‌మెంటు వారిమీద ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు హైదరాబాదులోనూ, వరంగల్ మొదలైన పట్టణాలలో ప్రభుత్వ భూమి ఉంటున్నప్పుడు అది సర్వే సెటిల్‌మెంటు రికార్డుల ప్రకారం పట్టా భూమి అవుతుంది. ఈ విధంగా సర్వే డిపార్టుమెంటు గవర్నమెంటును కూడా మోసము చేస్తున్నది. కేవలం లంచము కోసము గవర్నమెంటు భూమిని సర్వే అండ్ లాండు సెటిల్‌మెంటు డిపార్టుమెంటు ప్రయివేటు వారికి భూములను ధారాదత్తం చేస్తున్నారు. లిటిగేషన్ అంతా వీరితోనే ఉంది. రెవిన్యూ డిపార్టుమెంటు ఒక సావరిన్ బాడీగా ఉండి ఒక ఎస్టేటు అయిపోయింది. ఇది సరిచేయకపోతే ఇక గవర్నమెంటు భూమి అనేది ఉండదు. ఇప్పుడు మిత్రులు ప్రభాకరరావుగారు చెప్పినట్లు యీ భూ బకాసురులు ధనికులు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుంటున్నప్పుడు శక్తి ఉన్నవారికి భూమిని పంచడానికి వీలువడదు. ఇప్పుడు ఈ చట్టం ఎవరికోసం చేస్తున్నట్లు ? ప్రభుత్వం చేసిన చట్టం ప్రకారం ఎంతమంది భూబకాసురులను పట్టుకున్నారు? వారిని పట్టుకోవడం ఈ ప్రభుత్వానికి చేతకాదు. ఇట్లా చేతకాదు అని ఎందుకు

అంటున్నానంటే రాజకీయంగా అల్లీబిల్లీ రామన్నా అంతా ఒకటే భీమన్నా అన్నట్లు మనలో ధనికులు భూస్వాములు వారికి తెలుగుదేశం పార్టీ ఆశ్రయం కల్పించింది. ఇదివరకు కాంగ్రెసు పార్టీ వారే ఇప్పుడు తెలుగుదేశం పార్టీలో ఉన్నారు. వారు తాము చేసిన అక్రమాలు కాపాడుకోవడానికి మీ తెలుగుదేశం ముసుగు వేసుకున్నా ఒక కాలు మాత్రం కాంగ్రెసు పడవమీదనే ఉంటుంది. ఎందుకంటే తెలుగుదేశం కూలిపోతే కాంగ్రెసు వారే అనిపించుకోవాలి అట్లా కాకుంటే తెలుగుదేశం అనిపించుకుంటారు. ఇప్పుడు విఠల్‌రెడ్డిగారు చెప్పినట్లు దాడులు ఎవరిమీద జరుగుతున్నాయంటే కేవలం బీదవారిమీదనే జరుగుతున్నాయి. అందుకు ఉదాహరణగా ఒకటి చెబుతున్నాను. పరోజిని పుల్లారెడ్డి కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉండగా బీదవారికి, హరిజనులకు వారు ఆక్రమించుకున్న భూమిని ప్రభుత్వం తీసుకున్నప్పుడు ప్రత్యామ్నాయం ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. లేకపోతే వారిని భూమినుంచి తొలగించమని అన్నారు. కాని హైదరాబాదు నగరంలో శంకర్‌మఠ్ దగ్గర పద్మారావునగర్‌లో నివసించే 20 మంది హరిజన కుటుంబాల వారికి మాధవరావుగారు మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషన్ సెక్రటరీగా ఉండగా వారిని భేదభలు చేయకూడదని ఆర్డరు యిస్తే ఆ స్టే ఆర్డరు అట్లాగే ఉండగా అది వెకేట్ కాకుండానే ఆ స్థలం చుట్టూ మేడలలో ఉన్నవారు యీ హరిజనులు ప్రక్కన గుడిసెలలో ఉండకూడదని అనుకున్నారు. అందుకే మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషన్ అధికారులు మొన్న 21 వ తేదీనాడు గుడిసెలలో ఉన్నవారిని బుల్‌డోజర్లు పెట్టి ఎక్కడికక్కడ కూలకొట్టారు. అందుమూలంగా ఆడవారు, మగవారు, పిల్లలు చలిలో పడి ఇళ్లులేక గడగడ వణికిపోవడం జరిగింది. ఆ స్థలం మేడలలో నివసించేవారి పిల్లలు ఆడుకునేందుకుగాను పార్కు కట్టడానికి మునిసిపాలిటీ వారు తీసుకుంటున్నారు. అక్కడ ప్రజలకు ఉపయోగపడే బిల్డిఙ్ఞకానీ, రోడ్డు కాని వేయడం లేదు. గుడిసెలలోని హరిజనులు మొత్తుకోగా అధికారుల చుట్టూ తిరగగా హవిస్‌గూడాలో వారికి స్థలం యిస్తున్నారు. టౌనులో ఎక్కడా భూమిలేదా ? ఎక్కడో దూరంలో స్థలం ఇస్తే వారు కూలీనాలి చేసుకొని ఎట్లాగు బ్రతక గలుగుతారు ? అంతేకాకుండా ఇప్పుడు మల్లేశంగారు చెప్పినట్లు కొంపులకృష్ణస్వామి అనే హరిజనుడు 20 ఎకరాల భూమిని భూస్వాములు ఆక్రమించుకోగా హరిజనుడు కోర్టుకు పోతే అతనికి అనుకూలంగా కోర్టు తీర్పు వచ్చింది. అయినా భూస్వాములచేత భూమిని వెకేట్ చేయించ లేకపోయారు. హరిజనులకోపం ఉన్నామని కంకణం కట్టుకున్న కాంగ్రెసు వారు ఏమీ చేయలేకపోయారు. కాని ఇప్పుడు ఈ ప్రభుత్వం ఏమి చేయగలుగుతున్నది ? ఉపన్యాసాలేనా మీ న్యాయం. బెల్లంపల్లి టౌనులో జరిగితే అక్కడ కలెక్టరు లేరా ? పోలీసులు లేరా ? డిపార్టుమెంటు కళ్ళు మూసుకొని నిద్రిపోతోందా ? హరిజనుల భూమి ఆక్రమించుకొని బిల్డింగ్స్ కడుతుంటే రక్షణ ఎందుకు ఇవ్వలేరు ? ఎవరైనా ధనికుడి భూమి మీదికిపోతే పోలీసులు ఊరుకొంటారా ? మీ ఆదర్శాలు, ఉపన్యాసాలు మా చెవులకు ఇంపుగానే 5-50p. m.

ఉంటాయి, వాని ఆచరణలో మీ క్రింది ఆఫీసర్లు, మీ క్రిందవున్న పార్టీ చూనిట్లు వారి చేష్టలు ఖచ్చితంగా హరిజనులకు వ్యతిరేకంగా పోతున్నవి. అట్లా అయితే మీరు ఇలాంటి బిల్లులు ఎన్ని పెట్టుకొంటే మాత్రం ఏమిటి లాభం ? ధనికుల భూములు ముట్టుకోరు, పేదవారి గుడిసెలు ఊడబీకుతున్నారు. వారికి ప్రత్యామ్నాయం చూపరు. అందుపెల్ల మంత్రిగారికి కొన్ని విషయాలు విజ్ఞప్తి చేస్తున్నాను. మొదట విషయం ఏమిటంటే మన రాష్ట్రి హైకోర్టు జడ్జీ ఉండాలి, ఇంకో రాష్ట్రి హైకోర్టు జడ్జి ఉండకూడదు. రెండవది మన హైకోర్టు చీఫ్ జడ్జి ఇచ్చినవారిని పెట్టుకోవలసిందేకాని దీనికి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఆమోదం అక్కరలేదు. మూడవది ఏమిటంటే జడ్జిలు అన్ని పనులూ చేయరు. దానికితోడుగా సమర్థవంతమైన ఒక ఇన్వెస్టిగేటింగ్ ఏజెన్సీని, ప్రాసిక్యూటింగ్ ఏజెన్సీని ఉంచుకోవాలి. వీటన్నింటినీ మించి సర్వే అండ్ సెటిల్‌మెంటుకు సంబంధించి రిపోర్టుమెంటును ప్రక్షాళనం చేయాలి. నీతి నిజాయితీ, అనుభవం కలిగినవారితో ఈ పనులు చేయించడానికి ఒక ప్రత్యేకమైన విభాగం ఏర్పాటుచేయాలేగాని రాష్ట్రి వ్యాపితంగా వున్న పనులను చేసేవారికి అన్ని పనులతో నహా దీనిని కూడా ఒక పనిగా అప్పజెప్ప కూడదు. ఈ ఆక్టుప్రకారం పనిచేయడానికి సర్వే మరియు సెటిల్‌మెంటుకు సంబంధించిన ప్రత్యేక సిబ్బంది ఏర్పాటుచేయాలి. ఇప్పటికైనా పేదవారు ఆక్రమించుకొన్న భూములనుంచి వారిని బేదఖలు చేయకుండా - ఒకవేళ ఆ భూములు పబ్లిక్ పర్పస్‌కు అవసరమైతే వారికి ప్రత్యామ్నాయం చూపించాకే అక్కడి నుంచి తొలగించండి. ఎండలో, చలిలో వారు చచ్చిపోయేట్టు చేయకండి అని ఆఖరి మాటగా చెపుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— అధ్యక్షా! మూడు రోజులుగా కరువుపై చర్చ వాయిదా పడుతోంది. చర్చ జరగకుండా పోతుందేమోనన్న అనుమానం వస్తుంది. కరువుమీద, సైక్లోన్ మీద ప్రభుత్వానికి వున్న శ్రద్ధ ఎంత దీనిని బట్టి కనపడుతున్నది. బిల్లు మీది, కరువు మాది. మీ బిల్లు మొదటపాస్ చేసుకొని కరువును ఏమైనా చేసుకోండి అంటున్నారు, అంతే కదా.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— డ్రాఫ్ట్ విషయంలో నేను రిక్వెస్ట్ చేస్తూనే ఉన్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఎవరమైనా పద్దన్నామా ? ఉదయం నాన్-అఫీషియల్ బిజినెస్ మానుకొమ్మంటే అదీపోయె. కరువేమో ప్రైవేట్ బిజినెస్ అయింది, బిల్లేమో ప్రభుత్వ బిజినెస్ అయింది. పచ్చిన చిక్కు అదే.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— బిల్లుపై మాట్లాడవలసిన వారు ఇంకా ఇద్దరే వున్నారు.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— రాఘవరెడ్డిగారికి మనవి చేస్తున్నాను, మూడు రోజులనుంచి కరువు విషయంలో వివరాలు తమ దృష్టికి

తీసుకురావాలనే ప్రయత్నం చేస్తున్నాం. సమయం దొరకనందువల్ల ఇంత దూరం వచ్చాము, ప్రభుత్వ దోషం ఏమిలేదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— మూడు రోజులనుంచి మాకు వివరించడానికి ప్రయత్నం చేస్తున్నామని మంత్రిగారు అంటున్నారు. మీరు కేటాయించింది ఎంత అని మంత్రిగారిని అడిగాము, బి. ఏ. సి. లో కూడా అడిగాము, అలాగే వివరాలు ఇస్తామన్నారు. కాని ఇప్పటికి ఆ వివరాలు అందించలేదు. కాని వారట మాకు వివరాలు చెపుదామని కాచుకుకూర్చున్నారట. నోట్ కూడా ఇస్తామన్నారు, అది కూడా దిక్కులేదు.

డా. యం. వి. మైసూరారెడ్డి :— కరువుపై డిస్కషన్ ఉందా ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— ఉంది.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి :— అధ్యక్షా ! మహేంద్రనాథ్‌గారు ప్రవేశ పెట్టిన ఈ బిల్లును మా పార్టీ తరఫున సమర్థిస్తున్నాను. కాని దీనిని ఎఫెక్టివ్‌గా అమలు చేయడానికి చిత్తశుద్ధితో ప్రయత్నించవలసిన అవసరం ఉంది. అలా అంటే మా సిన్సియారిటీని మీరు శంకిస్తున్నారని అంటారు. గత సమావేశాలలో నేనూ, బద్దం బాల్ రెడ్డిగారు కొన్ని విషయాలు చెప్పాము. రాజధాని నగరమైన హైదరాబాదులోని బాగ్ లింగంపల్లిలో హౌసింగ్ బోర్డువారు నిర్మించిన క్వార్టర్స్‌ను దేవేందర్ అనే వ్యక్తి కబ్జా చేసాడని చెప్పాము. కొందరు వ్యక్తుల నుంచి 10 వేలు, 20 వేల చొప్పున వసూలుచేసి వారికి ఇళ్లు ఇవ్వడం జరిగింది. వారు ఇంకా కబ్జాలోనే వున్నారు. సంసాగాలు చేస్తున్నారు. అంతేకాక ఆ దేవేందర్ అనే వ్యక్తి నా నియోజకవర్గంలో ఉన్న యూనివర్సిటీ కేంపస్‌లో ఒక్కక్కరినుంచి 10 వేల రూపాయల చొప్పున వసూలుచేసి వారికి ల్యాండ్ గ్రాబ్ చేసి ఇస్తున్నాడు. అతనిపై కేసులు పెట్టి శిక్షించండి. అలాంటి వారిని శిక్షించండి కాని ఏవో ఎమెండ్‌మెంట్స్ తెచ్చి స్పెషల్ మెజిస్ట్రేట్‌ను పెట్టినా, ఇంకెవరిని పెట్టినా వారు శిక్షించలేరు. ప్రభుత్వం సిన్సియర్‌గా ప్రయత్నం చేయకపోతే మెజిస్ట్రేట్‌లు శిక్షించలేరు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక ల్యాండ్ గ్రాబర్స్ తగ్గిపోయారని మేము ఒప్పుకొంటాం, కాని ఈ మధ్యన మళ్లీ పెరిగిపోతున్నారు. వాళ్ళంతా ఇటు వచ్చేస్తున్నారు. తిరంగి జెండా క్రింద వున్న వాళ్ళంతా వచ్చి చొక్కాలు తొడుక్కున్నారు. వచ్చి చొక్కా వారు తప్పుచేసినా వాళ్ళను శిక్షించకూడదనే ఉద్దేశంతో ఉంది ప్రభుత్వం. మీరు బిల్స్ తేవడం కాదు. ల్యాండ్ గ్రాబర్స్‌ను శిక్షించడానికి చిత్తశుద్ధితో ప్రయత్నించాలి. బద్దం బాల్ రెడ్డిగారు చెప్పినట్లు హైదరాబాదులో ఎంతో మంది ల్యాండ్‌గ్రాబర్స్ కోటీశ్వరులయ్యారు. 10 సంవత్సరాల కిత్రం ఏమిలేని వారు కోటీశ్వరులయ్యారు. అలాంటి వాళ్ళ వివరాలు పేర్లతో సహా ఇస్తాము. వాళ్ళమీద చర్యతీసుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— అధ్యక్షా ! చిన్న ఎమెండ్‌మెంట్. ఇప్పుడు చేస్తున్న రూల్స్‌నుంచి పచ్చ చొక్కాలవారికి ఎగ్జెంప్షన్ ఉందని పెడితే ఇంకా బాగుంటుంది.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :— నాయిని నర్సింహారెడ్డిగారు కూడా పచ్చ చొక్కా వేసుకొన్నారు.

(నవ్వులు)

శ్రీ ఆర్. శ్రీనివాస రెడ్డి :— అధ్యక్షా ! ఇప్పుడు చట్టానికి సవరణలు ప్రతిపాదించడం జరిగింది. ఈ సవరణలు రాక ముందు ఎంత మంది ల్యాండ్ గ్రాబర్స్‌ను శిక్షించారు ? ఎంతమందిపై కేసులు బుక్ చేసారు ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— పరిణుల సలహా తీసుకొని ఈ సవరణ తేపడం జరిగింది. ఇంతకు ముందు ఎందుకు చర్య తీసుకోలేదు అంటే అది సాధ్యం కాలేదు.

శ్రీ ఆర్. శ్రీనివాసరెడ్డి :— ఇంతకు ముందు ఎన్ని కేసులు పెట్టారని అడుగుతున్నాను. ఎన్నో చోట్ల ల్యాండ్ గ్రాబింగు జరుగుతోంది. ఉదాహరణకు మెదక్ పట్టణంలో 1347 ఫసలీలో వందలాది ఎకరాల మునిసిపాలిటీ భూములు ఉండినవి. ఈనాడు మూరు 2 1/2 కోట్ల రూపాయల విలువైన భూములను ల్యాండ్ గ్రాబర్స్ గ్రాబ్ చేస్తోంటే దానిపై ఒక ఎంక్వయిరీ కమీషన్‌ను కూడా వేయడం జరిగింది. ఆ భూములు మునిసిపాలిటీ భూములే అని ఆ కమీషన్‌వారు నిర్ధారించారు. కాని తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత మరొక కమీషన్‌ను ఏర్పాటు చేసింది. అంటే కోర్టు ద్వారా నియమింపబడిన ఒక కమీషన్‌వారు ఆభూములు మునిసిపాలిటీవే ననీ, వాటిని అక్రమంగా ఆక్రమించడం జరుగుతోందని నిర్ధారించిన తరువాత కూడా ఈ ప్రభుత్వము మరొక కమీషన్‌ను నియమించడమంటే దానిని త్రొక్కిపెట్టడానికే ప్రయత్నం చేస్తున్నది. అసలు చిత్త శుద్ధి పుండాలి. ఆ చిత్త శుద్ధి లేక ఇవెన్ని సవరణలు తెచ్చినా, శాసన సభ సమయాన్ని వృధా చేసుకోవడం తప్ప దాని వల్ల ఫలితం ఉండదని మనవి చేస్తున్నాను. మీరు చిత్తశుద్ధితో పని చేయాలి. కమీషనరు నిర్ణయించిన ల్యాండు గ్రాబర్స్‌ను స్పష్టంగా పేర్కొన్నప్పటికీ ఏమీ చర్య తీసుకోవడం లేదు. ఇంకా కోర్టుల ద్వారా ఏమి చర్య తీసుకుంటారని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి :— అధ్యక్షా ! మంత్రిగారికి రెండు మాటలు చెపుతాను. అసలు ఈ చట్టం తెచ్చి ఎంత కాలమయింది ? ఇప్పటికీ ఫలానా, ఫలానావారు నిర్ధారించడం జరిగినా శిక్ష వేయడానికి ట్రిబ్యునల్ లేక మరియా ఎమెండుమెంటు తెస్తున్నామని అన్నారు. 45 ఏండ్లకు ఒకసారి సవరణ చేస్తాము. బిల్లు ఉన్నది. అట్లాంటి వారిని శిక్షించడానికి

గవర్న్మెంటు చట్టం ఉందని చెప్పడానికి పెట్టుకోవడం, జ్ఞాపకం చేస్తుంటామంటారు. అంటే అభ్యంతరం లేదు. మళ్ళీ ఒకసారి అప్పుడప్పుడు జ్ఞాపకం చేస్తుండేటట్లు శాసన సభలో ఏక్టు చేస్తారు. లాండు గ్రాబ్ చేసిన వారికి, గ్రాబ్ చేయించే వారిని అరెస్టు చేయండి అని లబో దిబోమని మొత్తుకున్నా చేయరు. ఇదే శాసనసభలో కాంగ్రెసు వారికి పేర్లతో సహా చూపించాము. ఇప్పుడు కూడా ఎన్నో పేర్లు చూపించాము. 3, 4 ఏళ్లు ఈ బిల్లులో గతించి పోయింది. అందుకు దయచేసి ఇప్పటికైనా వారిని అరెస్టు చేస్తే చేయండి ; చేయలేకపోతే, ఎక్కడనుంచో బ్రతకడానికి వస్తే, మురుగు కాలువ ప్రక్కన గుడిసె వేసుకున్న వాని మీద ప్రయోగించడం కాదు. అటువంటి పని మాత్రం కాకుండా పేదవాని మీద ఉపయోగించ కూడదు. పేద వారికి ఆల్టర్‌నేటివ్ చూడకుండా నిలువ నీడ లేకుండా చేసుకుండా, కాస్త పెద్దవారిని పెద్దవారి పేరు మీద బ్రతికే వారిని, మంచి వసతులు ఉండి, ఈ పని లాండు గ్రాబింగు చేస్తున్న వారిని శిక్షించాలి. ఇప్పటికైనా దీన్ని తక్షణం అమలు వరచడానికి పూనుకోవాలని మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

శ్రీ పి. మహేంద్రనాథ్ :—అధ్యక్షా ! గౌరవసభ్యులు అందరూ కలసి ప్రధానంగా చెప్పినవి మూడు విషయాలు ఉన్నాయి. ఒకటి-పెద్ద దురాక్రమణ దారులపై కఠినంగా చర్య తీసుకోవాలి. 2. బీదవారు ఎక్కడైనా వుంటే, వారి ఎంక్రోచ్‌మెంటు వుంటే దాన్ని క్రమబద్ధం చేయాలి. కొందరు గౌరవ సభ్యులు అసలు ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉందా అని అడిగారు. నేను చెప్పదలచుకున్నది ఏమిటంటే, గవర్న్మెంటుకు చిత్తశుద్ధి ఉంచని చెప్పడానికి ఈ శాసనమే సాక్ష్యం. దురాక్రమణ దారులు అంతా హైదరాబాదు పట్టణంలోగాని ఇతర మునిసిపల్ పట్టణాలలో గాని ఈ దురాక్రమణలు జరుగుతున్నటువంటి సంఘటనలు చెప్పారు. అది ఇప్పటి నుంచి కాదు, 30, 40 సంవత్సరాల నుంచి ఇలాంటి దురాక్రమణలు కొనసాగుతూ వచ్చాయి. కాని, శాశ్వతంగా ఈ దుర్మార్గాన్ని, దురాక్రమణను అరికట్టడానికి గతంలో ఎవరూ, పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వము వచ్చిన తరువాత దీనిని శాశ్వతంగా అంతమొందించాలనే సదాశయంతో యీ శాసనాన్ని తీసుకురావడం జరిగింది. అయితే పెద్దలు రాఘవరెడ్డిగారు, మరికొందరు ఏమంటున్నారంటే అపలు స్పెషల్ కోర్టు అపసరం ఏమి వచ్చించని, మీరు ఎందుకు ఆచరణ సాధ్యం చేయలేదని వారు అడిగారు. ఈ విషయంలో శాసనపరంగా కొందరు నిపుణులతో సలహా తీసుకోవడం జరిగింది. వారు చెప్పింది ఏమిటంటే, మనరి యీ స్పెషల్ కోర్టు నియమించిన తరువాతనే యీ శాసనాన్ని ఆచరణలో పెట్టడం మంచిదని వారు అంతా చెప్పడం, ఆ మేరకు ఈ సవరణ తీసుకురావడం జరిగింది. ఇక పోతే, పెద్ద దురాక్రమణ చేసినవారు ఎవరు అయినాగాని, ఏ ప్రాంతంలో అయినా గాని, చిన్నవారు అయినా గాని వారిని బలవరచాలనిగాని లేకుండా యీ శాసనాన్ని, వారి పేరు చెప్పితే, మభ్య పెట్టాలనిగాని ఈ ప్రభుత్వానికి ఆలోచన లేదు. అంటే ఈ

ప్రభుత్వానికి నూటికి నూరు పాళ్లు దురాక్రమణదారులు పెద్దవారు, ఎవరున్నా సరే క్షమించడం గాని పదిలిపెట్టడంగాని జరగదు. బీదవారు తమ స్వంత ఇళ్లు అంటూ లేనివారు, హౌస్ సైట్ లేనివారు, హరిజనులు గాని ఇతరులు గాని ఎక్కడైనా ఆక్రమించి ఉంటే, గుడిసెలు వేసుకున్నట్లయితే వారిని గురించి ఇదివరకే రెవిన్యూ డిపార్టుమెంటు నుంచి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అటువంటి ఎంక్రోచ్‌మెంటును క్రమబద్ధీకరణం చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది, ఆ ఆదేశాల ప్రకారంగా ఎక్కడైనా అధికారులు ఆచరించలేదు. ఎంక్రోచ్‌మెంటును క్రమబద్ధం చేయలేదంటే అటువంటి విషయాలను ప్రభుత్వ దృష్టికి తెస్తే, అర్హులైనవారు, ఆక్రమించుకున్న భూ భాగాన్ని న్యాయంగా వారికి ఇచ్చి క్రమబద్ధం చేసుకోడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని మనవి చేస్తున్నాను. అయితే ఇతర రకాల ఎంక్రోచ్‌మెంటును పెకలించడానికి ఏక్టును అమలు పరచడం జరుగుతుంది. దాని గురించి యీ పెద్ద దురాక్రమణదారులు ఎవరు అయితే ఉన్నారో అడుగడుగునా కోర్టు స్టేయిలో రక్షణ పొందడం, ఇప్పుడు యీ ఎంక్రోచ్‌మెంటు ఏక్టు క్రింద అవసరమైన అధికారాలు అందుబాటులో లేకపోవడం ఇవన్నీ ఆలశ్యానికి, దురాక్రమణదారులకు దారి కల్గించడానికి వీలు కలిగింది. ఈనాడు ఈ శాసనం ద్వారా కోర్టులను అడ్డం పెట్టుకొని దుర్వినియోగం చేయడానికి సాహసిస్తున్నారో వారికి సరైన మార్గం చెప్పడానికే యీ శాసనాన్ని ప్రభుత్వపరంగా తీసుకురావడం జరిగింది. అయితే, అమలు పరిచే విషయంలో గౌరవ సభ్యులు మరికొన్ని విషయాలు చెప్పారు. వాటిని దృష్టిలో పెట్టుకోవడం జరుగుతుంది. ఓంకార్‌గారు, రాఘవరెడ్డిగారు ఒక మాట చెప్పారు. ఎంక్వయిరీ అథారిటీ వేరుగా వుంటే న్యాయం జరుగుతుందని వారు చెప్పారు. రెవిన్యూ డిపార్టుమెంటు రికార్డు రెవిన్యూ డిపార్టుమెంటు దగ్గర ఉంటుంది. సర్వే రికార్డు సరిగా ఉన్నది. సర్వే డిపార్టుమెంటుకు చెందిన వారు యీ దర్యాప్తులో భాగస్వాములు కావాలని శ్రీ ఓంకారుగారు కోరారు. ఇప్పుడు రెవిన్యూ డిపార్టుమెంటు జరిపే దర్యాప్తులో సర్వే డిపార్టుమెంటులో సర్వేయరు ఒక ఉద్యోగి. అయితే, ఇన్‌వెస్టిగేషన్ అథారిటీకి, ఎంక్వయిరీ అథారిటీకి సంబంధం ఏమీ లేదు. రెండు వేరు వేరుగా ఉన్నాయి. కనుక వారు కోరినట్లుగానే న్యాయం చేయడానికి ఇన్‌వెస్టిగేటింగు అథారిటీ, దర్యాప్తు చేసే అధికారి, విచారణ చేసే అధికారులు వేరు వేరుగా ఉంటారని గుర్తు చేస్తూ, గౌరవ సభ్యులు ఇచ్చిన సలహాలను పూర్తిగా ప్రభుత్వ దృష్టిలో ఉంచుకొని ఈ సదాశయాన్ని అమలుపరచడానికి పూనుకొంటుందని మనవి చేస్తూ, గౌరవ సభ్యులు ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:— ఈ భూ ఆక్రమణ నిరోధ చట్టం ఏది అయితే ఉందో దాని ప్రకారంగా ప్రయివేటు లాండును కబ్జా చేసిన వారికి బై ఫోర్స్ ల్యాండును ఆక్రమించిన వారికి యిది వర్తిస్తుందా? తరువాత

యింతవరకూ యీ చట్టము క్రింద ప్రభుత్వమును యిబ్బంది పెట్టిన వారిని ఎవరినైనా అరెస్టు చేసారా ? ఎన్ని కేసులు బుక్ చేసారు ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఇదే ప్రశ్న రాఘవరెడ్డిగారు కూడా అడిగారు. ఈ శాసనము ఆచరణ యోగ్యముగా చేయడానికి ముందుగా యీ స్పెషల్ కోర్టుల నియామకం పూర్తి కావాలని అందువల్లనే యీ చట్టం అమలు జరగలేదు. ఇప్పుడు ఆ నియామకం కొరకే యీ బిల్లును తీసుకు రావడం జరిగింది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— ప్రయివేటు లాండ్సులో మిలటరీలో పనిచేసిన వారికి పట్టాలు యిచ్చిన వారికి యిక్కడ లాండ్సు ఉన్నప్పుడు వాటిని కబ్జాదారులు ఆక్యుపై చేస్తున్నప్పుడు అటువంటివారికి యీ చట్టం వర్తింప చేస్తారా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— నాకు తెలిసినంతవరకూ యిది ప్రయివేట్ ల్యాండ్సుకు వర్తించదు. ప్రభుత్వ భూములకు మాత్రమే వర్తిస్తుంది. ప్రభుత్వం యీ చట్టాన్ని అమలు చేయడానికి వక్ఫ్ బోర్డులు లాండు, ధర్మదాయ సంస్థల భూముల విషయంలో కూడా సేకరణ చేయడానికి నోటిఫికేషన్ యివ్వాలి. ప్రయివేటువారు ఆక్రమిస్తే వేరే సివిలు కోర్టులు ఉన్నాయి. ఎవరైనా దురాక్రమణ జరిపితే కోర్టులకు వెళ్ళవల్సి ఉంటుంది. క్రిమినల్ యాక్టు ప్రకారం పోలీసు డిపార్టు మెంటు చేయవచ్చును. అందువల్ల ప్రయివేటు లాండు విషయంలో వారికి వర్తింప చేయవలసిన అవసరం యీ శాసన పరంగా లేదని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— సిటీలో ఉన్న కబ్జాదారులు రిటైర్ అయిన వారి భూములను అక్రమించుకుంటున్నారు. 50, 60 సంవత్సరాల వృద్ధులు రిటైరు అయిన వారు యీ దురాక్రమణ దారులను లాండ్సునుంచి కాళీ చేయించలేక పోతున్నారు. అటువంటి వారి వంటల అప్లికేషన్స్ ప్రభుత్వానికి వచ్చాయి. కాబట్టి వారు యీ చట్టం పరిధిలోనికి తెస్తారా ?

శ్రీ పి.మహేంద్రనాథ్ :—రాజ్యాంగపరంగా అటువంటివి వీలైతే చూస్తాము.

శ్రీ ఎం. ఓంకార్:— ఈ చట్టంలో సవరణకు సంబంధించి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన జడ్జీలు కమిషన్‌లో వేస్తున్నారా లేక ఇతర రాష్ట్రములకు సంబంధించిన జడ్జీలను వేస్తున్నారా అని అడిగాను. నేను మంత్రిగారితో ఇప్పుడు మాట్లాడిన తరువాత, దీనికి సంబంధించిన అధికారులతో సంప్రదించిన తరువాత ఇతర రాష్ట్రముల హైకోర్టు జడ్జీలనుకూడా తీసుకోవడం గురించే యీ బిల్లులో పొందుపరచినట్లు చెప్పారు. కాని ఇతర రాష్ట్రముల జడ్జీలను యిక్కడకు తీసుకురావలసిన అవసరం లేదు. మన రాష్ట్ర హైకోర్టు జడ్జీలనే యీ కమిషన్‌లో నియమిస్తే సరిపోతుంది. కాబట్టి మొదటి బ్రీవిజోలో

కన్‌సెంట్ అనే పదాన్ని తీసివేస్తే సరిపోతుంది. అట్లాగే రెండవ ప్రొవిజోలో యీ కన్‌సెంట్ అనేది తీసివేయాలి. లేకపోతే చీఫ్ జస్టిస్ కన్‌సెంట్ అన్నప్పుడు అది ఎడ్మినిస్ట్రేషన్ రీత్యా హైకోర్టువారే ఆయనక్రింద వుంటారు కాబట్టి ఫార్మల్ కన్‌సెంట్ తీసుకోవచ్చును. అందువల్ల కన్‌సరన్ హైకోర్టు కన్‌సెంట్ అనేది అక్కర లేదు. దానిని హైకోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌గా మారుస్తారా? రెండవది ఇన్‌వెస్టిగేషన్ ఏజెన్సీ, ప్రాసిక్యూషన్ ఏజెన్సీ, సర్వే, లాండు రికార్డులకు సంబంధించినవి యీ మూడు సమర్థవంతంగా పనిచేయాలంటే ఎఫీషియంట్ మెషనరీ వుంటేనే కమీషన్ సరిగా పనిచేయగల్లుతుంది. అవి సమర్థవంతంగా లేకపోతే ఎంత ఎఫీషియంట్ హాండును చైర్‌మన్‌గా కమీషన్‌కు పెట్టినా ఆయన పనిచేయలేరు. అపుడు ప్రత్యేకకమీషన్ వేసి లాభం లేదు. కాబట్టి యీ విషయాలమీద మంత్రిగారు క్లారిఫికేషన్ యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ పి. మహేంద్రనాథ్:— ఈ బిల్లులో కమీషన్ నియామకంలో చాలా విస్తృతమైన అవకాశాలు కల్పించాము అంతమాత్రం చేత వేరే రాష్ట్ర జడ్జీలను వేసి తీరాలని లేదు. మన రాష్ట్ర హైకోర్టునుంచే యిక్కడ తీసుకోవడానికి వీలు వుంది. మన రాష్ట్ర హైకోర్టు జడ్జి పదవికి అంగీకరించకపోతే మనం శాసనాన్ని అమలు చేయడానికి అటంకం లేకుండా బయట వారినికూడా తీసుకోవడానికి శాసనంలో అవకాశం కల్పించాము కాబట్టి యీ అవకాశాన్ని ఆహ్వానించవలసిందే. అందువల్ల యీ విషయంలో ఓంకార్‌గారు పట్టుపట్టకూడదని మనవిచేస్తున్నాను. ఇంక ఓంకార్‌గారు చెప్పిన రెండవ విషయం ఇన్‌వెస్టిగేషన్ అథారిటీగాని, ప్రాసిక్యూషన్ రెంటికీ వేరుగా మెషనరీస్ ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలన్నారు. ఆ విషయంలో పరిశీలన చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ సి హెచ్. విఠల్‌రెడ్డి:— ఇప్పుడు గ్రామీణ ప్రాంతాలలో గాని, మునిసిపాలిటీలలో గాని ఆక్రమించుకొన్న స్థలాలలో భవనాలు కట్టబడినాయి. అటువంటి కేసులు యీ స్పెషల్ కోర్టుక్రింద తీసుకొని విచారణ చేస్తారా?

శ్రీ పి. మహేంద్రనాథ్:— ప్రభుత్వభూములలో ఎవరైనా ఆక్రమించుకొని భవనాలు కడితే, లేక అక్రమంగా ఆ భూములను అమ్మినా లేక యింకొక విధంగా ఆక్రమించుకొన్నా అటువంటివి తప్పనిసరిగా యీ శాసనం పరిధిలోనికి వస్తాయని మనవి చేస్తున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:— ఇప్పుడు ఈ స్పెషల్ కోర్టులు వున్నా, జడ్జీలు న్యాయంగా చేస్తున్నా వక్ఫ్ భూములు, దేవాలయభూములు, శ్మశానములకు కేటాయించిన భూముల విషయంలో దురాక్రమణలు జరుగుతున్నవి. స్థానికంగా వున్న ఎం.ఆర్.ఓ. గాని, పోలీసువారుగాని, రెవెన్యూడిపార్టుమెంటువారు గాని, సిటీకి సంబంధించి కార్పొరేషన్‌వారు గాని సమన్వయం చేసి అటువంటి కేసులను కోర్టు ముందుకు తీసుకురాపడం లేదు. వారు ఏమీ

పట్టించుకోవడం లేదు. కాబట్టి ఈ డిపార్టుమెంటులను సమన్వయము చేసి భూ ఆక్రమణలదారులపై కోర్టులలో చర్యలు తీసుకోవడానికి అవి సమర్థవంతంగా పనిచేయడానికి వీలుగా ఏమైనా గైడెన్స్ యిచ్చి చర్యలు తీసుకుంటారా? లేకపోతే యీభూముల దురాక్రమణదారులు వాటిని అనుభవించి కోటీశ్వరులు అయిపోతారు.

శ్రీ పి. మహేంద్రనాథ్:— ప్రయివేటు లాండ్స్‌ను ఎవరైనా ఆక్రమించితే ఇప్పుడు వున్న క్రిమినల్ లాస్‌ను వారు అతిక్రమించినట్లు అవుతుంది. దానిమీద పోలీసువారు చర్యలు తీసుకోవాలి. అది పోలీసుడిపార్టుమెంట్‌వారు విచారించవలసిన నేరం. పోలీసువారు తమ ధర్మాన్ని నిర్వహించడంలో విఫలం అయితే వారి మీద ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. అందువల్ల ప్రయివేటు లాండ్స్ దురాక్రమణ చేసినప్పుడు కూడా యీ స్పెషల్ కోర్టును వర్తింపచేయాలనడం అర్థంలేదు. ఇక దేవాలయ, ధర్మాదాయ భూములు ఇతర సంస్థలకు సంబంధించి ఆక్రమణలు జరిపితే దానికి వర్తింపచేయడంలో ప్రభుత్వం పరిశీలన చేస్తుందని మనవి చేస్తున్నాను.

Mr. Deputy Speaker:— The question is : 6-20p.m.

"That the Andhra Pradesh Land Grabbing (Prohibition) (Amendment) Bill, 1987 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

Clauses 2, 3, 1, Enacting Formula and Long Title

Mr. Deputy Speaker:—There are no amendments to clauses 2, 3 and clause 1, Enacting Formula and Long Title.

The Question is:

"That Clauses 2, 3 and Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2, 3 and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri P. Mahendranadh:— Sir, I beg to move :
"That the Andhra Pradesh Land Grabbing (Prohibition) (Amendment) Bill, 1987 be passed"

(Pause)

The question is :

"That the Andhra Pradesh Land Grabbing (Prohibition) (Amendment) Bill, 1987 be passed."

(Pause)

The motion was adopted the Bill was passed.

SHORT DISCUSSION

re : Cyclone and Drought situation in the State.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:— అధ్యక్షా ! మనము చేసుకున్న దురదృష్టమో, కాక పరిస్థితుల ప్రాబల్యమో, మించి ప్రకృతి పై పరిత్యాల అట్టహాస పర్యవసాన పరిణామ ప్రమాద ఫలితమో తెలియదుకాని గత నాలుగు సంవత్సరాలుగా మన రాష్ట్రంలో కరువు రక్కసి తిష్ట వేసుకొని తన కరాళ కబంధ హస్తాలమధ్య నలిపివేస్తూ వున్న ఈ రైతాంగము నశించి, కృశించి నిర్జీవ ప్రతిమలై వుంటారనే విషయం ఈ కరువు రక్కసి కరాళ కబంధ హస్తాలకు తప్పనిసరిగా శాశ్వతకరువు నివారణ కార్యక్రమాలను చేపట్టి రాష్ట్రపొలిమేరలు దాటేదాక తరిమి తరిమి కొట్టాలని ఎంతోమంది అఖిల రాజకీయ పక్షాలకు సంబంధించిన పెద్దలు తమ అమూల్యమైన సలహాలను, సందేహాలను ఇచ్చిన సందర్భంలో అనునిత్యము ఈకరువు రక్కసి కార్యక్రమాలవల్ల అకాలములో పచ్చే వర్షం, అనవసర వర్షం, తద్వారా జీవన వ్యవస్థ స్తంభించిపోతుందన్న విషయాన్ని నేను ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. తమకు తెలుసు, ఒకవైపు అర్ధంతరంగా విజృంభించిన భారీ వర్షాలు, వరదలు, తుఫాను ఏర్పడటం, అందులో మన రాష్ట్రం ఎప్పుడూ కనీవినీ ఎరుగని రీతిలో నుమారు 125 మైళ్ళ వేగముతో పెను తుఫాను రావడం, ఒక స్థలంలో కుంభవృష్టి కురిసి 225 మిల్లీమీటర్ల వర్షం రావడంతో గత్యంతరంలేని నిస్సహాయ, దీన హీన హైన్య దౌర్భాగ్య పరిస్థితులలో ఈ రాష్ట్రంలో వున్నటు వంటి అశేషమైన ఈ ప్రజానీకం దేశానికి విన్నెముకగా, నిత్యాన్నదాతగా, కార్మికుడై, కర్షకుడై అనునిత్యం నిర్విరామ నిరాటంక నిరభ్యంతర అనంత అవిశ్రాంత కృషి చేస్తూ వున్న రైతు ఈ రోజు దిక్కు తెలియని పరిస్థితిలో సందిగ్ధములో, గందరగోళములో వుంటూ వున్న సందర్భంలో, మహాశయా....

(ఇంటరప్షన్స్)

శ్రీ వి. శ్రీరాములు:— ఇది కరువు కవిత్వమా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:— అనేక రాజకీయ పార్టీలకు సంబంధించిన మేధావులు ఇచ్చిన సలహాలను మనము తప్పనిసరిగా గౌరవించవలసిన బాధ్యత వుంది. ముఖ్యముగా, రాష్ట్ర వ్యాప్తముగా ఈ కరువు వల్ల, వరదల వల్ల సర్వవ్యాప్తమైన ఆర్థిక అవంగళాన్ని సర్వే సర్వత్రా సమాజంపై కట్టుకున్న ఈ విషాద ఛాయలను పటాపంచలు చేయడం కోసం ఈ ఆంధ్రావనిని పారిశ్రామికంగా, వ్యవసాయకంగా, అన్ని రంగాలలో కూడా శ్రేయోభ్యుదావనిగా మార్చాలని అనుకున్న మహాశిల్పి మా ముఖ్యమంత్రి గారి కృషి ఈ సందర్భంగా ప్రశంశనీయం.

(అధికారపక్ష సభ్యులు బెంచీలపై ఆనందముతో చరిచారు)

కరువు సందర్భములో చాలామంది ప్రతిపక్ష నాయకులు ఈ ప్రభుత్వం ఏమి చేసిందని, ఏమి చేస్తున్నదని, ఎలా చేస్తుందని, చేశారని, కొందరు చేయలేదని విమర్శించారు. కాని ఒక విషయం మాత్రం చెప్పకతప్పదు.

ఇక్కడ వున్న ప్రతిపక్ష నాయకులు ఇచ్చిన సలహాలను మేము తప్పనిసరిగా గౌరవించాలి. కాని సోదరులు కాంగ్రెస్ నాయకులు చేసిన విషయం పట్ల మాత్రము నేను విచారం వ్యక్తం చేస్తున్నాను. కారణం ప్రకృతి భీభత్సానికి ఈ ప్రజలను ఆదుకోవడం కోసం తమ అధిష్టాన వర్గంతో చర్చించలేదు సరికదా నోరు మెదపలేదు. "కృషితో నాస్తి దుర్భిక్షం" అన్నారు. కృషి చేయడానికి బదులు రాష్ట్రములో ఏర్పడ్డ రాజకీయ తుఫానుకు, తరువాత సుడిగుండాలకు మాత్రము పరోక్షంగా, ప్రత్యక్షంగా అంగబలం, ఆర్థికబలం సమకూర్చుకోగలిగిన ఈ కాంగ్రెస్ నాయకులు నిజంగా మమ్ములను విమర్శించగలరా అని ఒక్క ప్రశ్న. తమకు తెలియంది కాదు....

(ఇంటరప్షన్స్)

మిత్రులు దివాకరరెడ్డిగారు కాని మైసూరారెడ్డిగారు కాని శ్రీపాదరావుగారు కాని రాష్ట్రములో రాజకీయ సుడిగుండాలను, తుఫాను, పరోక్షంగా సృష్టించి వున్నారు. దానికి అవసరమైన ఆర్థిక, అంగబలం సమీకరిస్తూ సమర్థిస్తున్నారు. కాని ప్రజల స్థితిగతులను గూర్చి కనీసం ఆలోచించే మనస్తత్వం, మానవతా దృక్పథం లేనందుకు నేను బాధపడుతున్నాను. ఏది ఏమైనా ఈ కష్టాల సుడిగుండములో వున్నటువంటి అశేష ఆంధ్ర ప్రజానీకాన్ని ముఖ్యముగా ఈ వరద బాధితులను ఆదుకోవడం కోసం ఆకలిగొన్న బిడ్డను చూసినదే తడవుగా పాలుకూర్చు మాతృమూర్తిగా కల్పవృక్షముగా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు అన్ని సౌకర్యాలను కల్పించిన విషయం మీకు తెలియకపోలేదు. ఉదాహరణకు చనిపోయినటువంటివారికి ముఖ్యముగా వరద సందర్భములో వైద్య సహాయంకోసం 316 బృందాలను ఏర్పాటు చేయడం, చనిపోయినవారి కుటుంబాలవారికి రూ. 5 వేలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం, దెబ్బతిన్న గృహాలకు రూ. 500 ఇవ్వడం....

శ్రీ ఎ. నరేంద్ర:— ప్రభుత్వం చేసినది వారు చెప్పనక్కరలేదు. వారు ఏమి చెబుతారో చెప్పమనండి. వారు బయటు చెప్పవలసిన అవసరం లేదు.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి:— నరేంద్రగారు ప్రశ్నిస్తున్నారు. బాధ్యత కలిగిన ప్రభుత్వముగా మానవతా దృక్పథముతో వెంటనే తగిన సత్వర, సకాల చర్యలు తీసుకోవడం దీనిలో భాగం అని మీ ద్వారా వారికి మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర:— వారు కరువు మంత్రా?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి:— అదేవిధంగా గుడ్డలకు వంటసామానులకు కూడా మనం ఇవ్వడం జరిగింది. తమకు తెలియని విషయం కాదు. ఆగష్టు 8వ తేదీన ప్రధానమంత్రిగారికి మెమొరాండమ్ ఇవ్వడం, పరిశీలనా బృందం సెప్టెంబరు 23, 24 తేదీలలో దెబ్బతిన్న ప్రాంతాలను సందర్శించడం

జరిగింది. ఆగస్టు, సెప్టెంబరు ప్రాంతాలలో ముఖ్యమంత్రిగారు విస్తృతంగా పర్యటించి ప్రధాన మంత్రిగారు ఇచ్చినటువంటి నిధులను....

శ్రీ జి. మల్లేష్:— ఇది తెలుగా, సంస్కృతమా?

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి:— ఈ ప్రతిపక్షనాయకులు తెలుగుదేశం పార్టీ సకాలములో చేయలేనందుకు అన్నదానికి గాను ఈ ప్రభుత్వం చేసిన చర్యలను గూర్చి చెప్పవలసిన బాధ్యతగా మాత్రం నేను చెపుతున్నాను. కాని మరొక విషయాన్ని తమ దృష్టికి తీసుకురావాలి. కరువు ఏర్పడిన సందర్భములో కూడా, మహబూబ్‌నగర్, అనంతపురం పగైరా జిల్లాలు శాశ్వతముగా కరువుకు నిలయమై, కేంద్రమై అలవాలమై వున్నాయన్న విషయం బహుశా వారికి తెలుసు. ఇన్‌వెల్ బోర్స్ ఇచ్చాము, ఐడిసి బోర్స్ ఇచ్చాము, కేటిల్ కాంప్స్ పెట్టాము. ఇవి కాకుండా ఫాడర్ సప్లయి చేశాము. గ్రాస్ పెంచడం కోసం సప్లయి ఇచ్చాము. అనేకరకాలుగా చేస్తూ ప్రజలను ఆదుకోవడం జరుగుతోంది. కాని మనము జరిగిన నష్టాన్ని పూర్తి చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం కూడా తనకు వున్న ఆర్థిక పరిధులను ఆలోచించుతుందన్న
6-30 p.m. విషయం మనందరకు తెలిసినదే. ఈ సందర్భంగా ఒక విషయం. రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేసిందన్న ప్రతిపక్షాలకు ఒక ప్రశ్న.

శ్రీ సి. నర్సిరెడ్డి:— అధ్యక్షా! పాయింట్ ఆఫ్ ఆర్డర్. గౌరవ రామచంద్రారెడ్డిగారు చెబుతున్నది జవాబా? లేక పోతే రాష్ట్రంలో నెలకొని ఉన్న కరువు పరిస్థితుల గురించా? మీరు రూలింగ్ ఇవ్వాలి. మీరు భయపడే అవసరం లేదు. కరువు గురించి తప్ప మాట్లాడవద్దని చెప్పండి. రాష్ట్రంలో కరువు ఉంది. దానిని ఎట్లా దూరం చేయాలో చెపితే అర్థం ఉంటుంది. సమాధానం మంత్రిగారు చెబుతారు. విందాము. వారు బహుశా మరచిపోయి ఇంకా మంత్రిననే అనుకుంటున్నట్లున్నారు.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి:— మనకు వరదలు సంభవించినప్పుడు అడ్వాన్స్ ప్లాన్ అసిస్టెన్స్‌గా అధికారులు రావడం, అంచనాలు వేయడం, ఆ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి అందించే గురుతరమైన బాధ్యత కేంద్రం మీద ఉంది. కానీ రాజకీయాలను చిత్రీకరించుకొని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదుకోవడానికి వెంటనే తగిన చర్యలు తీసుకోవడం లేదు. ఆర్థిక సహాయం కోసం రు. 270 కోట్లు జపాన్ నుంచి, రు. 200 కోట్లు ప్రపంచ బ్యాంక్ నుంచి...

శ్రీ పి. మహేంద్రనాథ్:— తుఫాను పరిస్థితిని పరిశీలించడానికి కేంద్రం నుంచి అధ్యయన బృందం నిన్న వచ్చింది.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి:— అధ్యక్షా! జపాన్ నుంచి రు. 270 కోట్లు, ప్రపంచ బ్యాంకు నుంచి రు. 200 కోట్లు మొత్తం రు. 470 కోట్లు సహాయం

చేసేందుకు తీసుకొన్నారు. ప్రణాళిక రిజర్వ్‌గా రు. 1,000 కోట్లు కేంద్రం వద్ద ఉంటుంది అంటే మొత్తం రు. 1470 కోట్లు. అన్ని రాష్ట్రాలకు కలిపి రు. 7,300 కోట్లు ఈ సందర్భంగా రిలీజ్ చేయాల్సి ఉంటే ఇప్పటికి కేంద్రం రు. 800 కోట్లు మాత్రం అన్ని రాష్ట్రాలకు కలిపి ఇచ్చింది. దానిని బట్టి ఊహించుకోవచ్చు, కేంద్ర ఆర్థిక పరిస్థితి ఏ రకంగా ఉందనేది. రు. 670 కోట్లు వారి వద్ద ఉన్నా, పరిస్థితులను మేధావులు అంచనా వేసినా ఎందుకు రిలీజ్ చేయడం లేదు? కేంద్రం రిలీజ్ చేసిన డబ్బునే కదా ఖర్చు పెడుతున్నారని అన్నారు. గతంలో కూడా రాష్ట్ర ప్రభుత్వాలు ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో కేంద్రం నుంచి నిధులను రిలీజ్ చేయకముందే నీటిపారుదల కోసం నెల్లూరుకు రు. 2 కోట్లు, ప్రకాశంకు రు. 75 లక్షలు మంజూరు చేశాము. గతంలో కూడా నెల్లూరులో మైనర్ ఇరిగేషన్ ట్యాంకులకు విపరీతమైన నష్టం వస్తే రు. 1100 కోట్లు మన రాష్ట్రానికి సాంకేతిక నిపుణులుకానీ, కేంద్ర నిపుణులుకానీ అంచనా వేస్తే ఇచ్చింది రు. 2 కోట్లు మాత్రమే. మిగతాది రాకపోయినా ప్లాన్ ఫండ్స్ నుంచి డైవర్ట్‌చేసి ఖర్చు చేస్తూ, ఆ నష్టాన్ని భరించడం జరుగుతోంది. గత సంవత్సరం కూడా ప్లాన్ ఫండ్స్ నుంచి డైవర్ట్ చేసి నెల్లూరుకు రు. 1 కోటి, కరీంనగర్‌కు రు. 4 కోట్లు, ఆదిలాబాద్‌కి రు. 4 కోట్లు, మొత్తం రు. 9 కోట్లు ఖర్చు చేశారు. ప్రకృతి విపత్కర పరిస్థితులలో రాష్ట్ర ప్రజలను ఆదుకొనేందుకు కేంద్రం సహాయపడితేనే సాధ్యపడుతుంది. ఇటువంటి సందర్భాలలో మన ఆర్థిక వ్యవస్థకు స్వస్థత చేకూర్చరాదనే కేంద్రం అనేక విధాలుగా దెబ్బ తీస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వాలకు ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఓడేశాల నుంచి రుణాలు వచ్చిన సందర్భంలో 70 శాతం ఇస్తూ మిగతా 30 శాతం తాను మిగుల్చుకుంటున్నది. ఎందుకు ఈ దళారీ పద్ధతి? అప్పు ఇచ్చేది వారు. తీసుకునేది మనం. తీర్చేది మనం. విదేశాల నుంచి వచ్చే డబ్బుకి వడ్డీ తక్కువ. కానీ కేంద్రం దానికి సర్వీస్ చార్జి అని, ఎస్టాబ్లిష్‌మెంట్ చార్జి అని అదనంగా వసూలు చేస్తుంది. 50 వేల రూపాయల ఆదాయం పై బడిన వారికి టాక్స్‌పై సర్‌చార్జి కేంద్రం విధించింది. దానిని ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు వాడాలి. రు. 140 కోట్ల వరకూ వసూలు చేసిన ఆ డబ్బు ఏ రాష్ట్ర ప్రభుత్వానికి ఇంతవరకూ ఇచ్చిన పాపాన పోలేదు. ఇది రాష్ట్ర ప్రభుత్వాల పట్ల కేంద్రం అనుసరించే వైఖరికి తార్కాణం. ఇన్స్యూరెన్స్ కాన్సెప్ట్‌లో 6 వ ఫైనాన్స్ కమిటీ వారు వ్యతిరేకించిన దానిని తిరిగి ప్రవేశపెట్టాలని అన్న కేంద్ర వైఖరిలో మార్పు వస్తేనే, ఎవరి సానుభూతి సహాయంలేకున్నా స్వశక్తితో యుద్ధప్రాతిపదిక మీద అటువంటి సందర్భాలలో ప్రజలను ఆదుకొనే వీలుంటుంది. నవంబరు 25 వ తేదీ, 1987న మనం నివేదికను రు. 136-48 కోట్లకు ఇస్తే, ఇంతవరకూ డబ్బు ఇవ్వలేదు. సెంట్రల్ ఎక్స్పెండిచర్ ద్వారా ప్లానింగ్ కమీషన్‌కు సిఫార్సు చేశాము. మా వాటా ఎంత? కేంద్ర వాటా ఎంత? అని అడిగినా ఎన్ని సంవత్సరాలయినా తెలుపకపోవడంతో మనకు రావలసిన వాటాలో నష్టం వస్తున్నది. చాలా మంది ముఖ్యమంత్రులు చెప్పారు.

పి. ఎ. సి. లో ప్రతిపక్ష సభ్యుడు చైర్మన్‌గా ఉన్నట్లు ఈ పైనాన్స్ కమిటీకి ఇద్దరు మేధావులను కానీ ప్రతిపక్షాల వారిని కాని వేస్తే రాష్ట్రానికు కేంద్రం నుండి రావలసిన వాటా విషయం క్షుణ్ణంగా చర్చించుకోవచ్చు. అనేక రకాలుగా కేంద్రం చేస్తున్న అనాలోచిత కార్యక్రమాలవల్ల రావలసిన వాటాలు, సదుపాయాలు రాకపోవడంవల్ల, మన హక్కులను మనం పొందలేక ప్లాన్ అసిస్టెన్స్ తీసుకుంటున్నాము. 18 జిల్లాలలో కరువు ఏర్పడింది. ఈ రకంగా ఏమైనా ప్రమాదాలు వస్తే ఆదుకోవడానికి కేంద్రాన్ని కోరడమూ వారు మేధావులని పంపడమూ, ఏ నెలకో, రెండు నెలలకో వచ్చి, నిధులు వచ్చినా న్యాయం జరగదు. కనుక నిపుణులు, కరువులకుగాను ఒక కమిటీని నియమించుకొంటే బాగుంటుంది. అప్పుడు వెంటనే వారు వచ్చి, పరిశీలించడము, కేంద్రానికి తెలియచేయడము, తగిన నిధులు రావడానికి అవకాశం ఉంటుంది. పర్మినెంట్‌గా కమిటీ వేయడంవల్ల వెంటనే వారు వచ్చి జరిగిన ఆస్తి, పంట నష్టాలను అంచనా వేసేందుకుగాను ఆ పని చేయాలి.

6-40 p.m. మైనర్ ఇరిగేషన్ ట్యాంక్స్-అనంతపురం, మహబూబ్‌నగర్, వైరా అనేక జిల్లాలలో కూడా పర్‌క్యులేషన్ ట్యాంక్స్, మైనర్ ఇరిగేషన్ ట్యాంక్స్ కానీ కట్టిన సందర్భంలో యూనిట్ కాస్ట్ అని కొన్ని గైడ్‌లైన్స్ పెట్టుకొన్నారు. ఈ యూనిట్ కాస్ట్ కానీ గైడ్ లైన్స్‌కానీ పెట్టడంవల్ల న్యాయం జరగదు. వీటిని రిలాక్స్ చేయాలి. గ్రౌండ్ వాటర్‌ని మనం చేరుకోవాలనుకొన్నప్పుడు అలాంటి వాటి విషయంలో రిలాక్స్ చేయాలి. ఇవి కాకుండా 100 ఎకరాలకు లోబడి ఉన్నవాటికి మైనర్ ఇరిగేషన్ ట్యాంక్స్‌ను కంపల్సరీగా పర్కులేషన్ ట్యాంక్సుగా కన్వర్ట్ చేయడానికి కూడా చట్టం తీసుకురావడం ద్వారా మాత్రమే కరువు జిల్లాలను కాపాడడానికి వీలవుతుంది. కమ్యూనిటీ ఇరిగేషన్ వెల్స్‌లో ఎస్. ఎస్. ఆర్ రేట్స్ అండర్ డ్రాట్ అసిస్టెన్స్ రెడ్యూస్ టు 78 పర్సంట్. ఈ కరువు పరిస్థితులలో కమ్యూనిటీ వెల్స్ కోసం 87 శాతం మనం ఎస్. ఎస్. ఆర్ రేట్స్‌లో రెడ్యూస్ చేస్తే ఆ బాపుల నిర్మాణ కార్యక్రమం జంగదు కాబట్టి రిడక్షన్ అనేది లేకుండా షెడ్యూల్ ఆఫ్ రేట్స్ ప్రకారం శాంక్షన్ చేసి ఎస్టిమేట్స్ వేయడానికి సజెషన్స్ ఇవ్వడానికి కూడా ఈ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవలసినదిగా కోరుతున్నాను. కొన్ని జిల్లాలలో ఏ సందర్భంలోనూ కనీస వర్షపాతంలేదు. అకాల వర్షాలు, అసాధారణ వర్షాలు, అనవసర వర్షాలు రావడంవల్ల పరిస్థితి దినదినానికి దిగజారిపోతుంది. అలాంటి జిల్లాలను ఆదుకోవడం కోసం ఒకేఒక్క ప్రత్యామ్నాయం శాశ్వత పరిష్కారం కోసం పరిశ్రమలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వడం. బీదర్, ఆనం వగైరా జిల్లాలు నో ఇండస్ట్రీగా డిక్లేర్ చేసినవి ఉన్నాయి. మన వద్ద డిస్ట్రిక్ట్ మైజ్‌లేబర్ ఉంది. ల్యాండ్ ఉంది. ఈ కారణాల దృష్ట్యా ప్రక్క రాష్ట్రాల నుంచి కావలసినంతమంది పారిశ్రామిక వేత్తలు ఇక్కడకు వచ్చి పరిశ్రమలను స్థాపించడం కోసం సిద్ధంగా ఉన్నారు. నిరుద్యోగ సమస్య నిర్మూలించబడుతుంది. రెండు, మూడు సంవత్సరాల్లో సేల్స్‌టాక్స్ ద్వారా ప్రభుత్వానికి తగినంత ఆదాయం

వచ్చే అవకాశం ఉంది. తప్పనిసరిగా పరిశ్రమలకు ప్రాధాన్యం ఇవ్వాలి. అనే విధంగా అనంతపురానికి పెన్నా అహోబిలం బ్యాలన్సింగ్ రిజర్వాయరు నిర్మాణ కార్యక్రమం చాలా సంవత్సరాలుగా నిర్మాణకార్యక్రమాన్ని కొన్ని అడ్మినిస్ట్రేటివ్ డిఫికల్టీస్ వల్ల స్థంభించిపోయిఉంది.దానిని ఎక్స్‌పిడైట్‌చేయండి. అది పూర్తి అయితే మాత్రమే అనంతపురంను కాపాడేదానికి అవకాశం ఉంది. తద్వారా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రవేశపెట్టండి. కనీసం మంచినీళ్ళకోసం అనంతపురంలో ఈ కార్యక్రమం చేయండి. మీకు తెలుసు హెచ్. ఎస్. సి. సెకండ్ ఫేజ్ ఎన్నో సంవత్సరాలుగా హై లెవెల్ కెనాల్‌కు కావలసిన నిధులు లేకపోవడంవల్ల పనులు స్థంభించిపోయాయి. స్వయం సమృద్ధిగా నిధులు కేటాయించినప్పుడే, కరువు పరిస్థితుల్లో పని కల్పించడమే కాక భావిపురోభివృద్ధికి అది మూలం అవుతుందనే విషయం కూడా నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. తక్షణమే కావలసిన నిధులు హెచ్. ఎస్. సి సెకండ్ ఫేజ్‌కు కేటాయించాలని కోరుతున్నాను.

అధ్యక్ష! మన రాష్ట్రం ప్రతిపాదించిన కొన్ని ప్రాజెక్టులు కేంద్రం వద్ద క్లియరెన్స్ కోసం పెండింగు ఉన్నాయి. కేంద్రం వారు అంటున్నారు ఇన్వెస్టిగేషన్ కావాలని, ఇరిగేషన్‌శాఖవారు అంటున్నారు ఇన్వెస్టిగేషన్ ఇచ్చామని. ఈ అనుమానాలకు, అపోహలకు, సందిగ్ధాలకు, అభిప్రాయ భేధాలకు తావులేకుండా సపరేట్‌గా టెక్నోక్రాట్స్‌తో ఒక కమిటీని కాన్‌స్టిట్యూట్ చేస్తే, వాళ్ళకు రిలయబుల్ ఇన్వెస్టిగేషన్ ఇస్తే వెంటనే క్లియరెన్స్ తీసుకోవడానికి వీలుంటుంది. ఇరిగేషన్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ వారు డీల్ చేస్తున్న సర్ఫేజ్ ప్రొవిజన్స్ చూపించలేని స్థితిలో ఉన్నాము. ఒక బోర్‌వెల్ డీల్ చేయడానికి మ్యాటర్ ఆఫ్ టూ డేస్. ఒక బోర్ సక్సెస్ అయితే 20, 30 ఎకరాలకు నీటిపారుదల సౌకర్యం లభ్యం అవుతుంది. దాని ద్వారా కొంతమందికి employment లభ్యం అవుతుంది. కాబట్టి ఐ. డి. సి బోర్స్‌ను కూడా కరువుతో ఇన్‌క్లూడ్ చేయాలి. లేబర్ కాంపొనెంట్ ఉన్నారు. కరువులో ఎన్. ఆర్. ఇ. పి, ఆర్. ఎల్., ఇ. జి. పి వగైరా కార్యక్రమాలు కేవలం లేబర్ కాంపొనెంటు ఉన్న పనులు మాత్రమే టేకప్ చేయాలని ఆదేశాలున్నాయి. ఉదాహరణకు చెరువులు కట్టాలంటే కేవలం shovels తో కాదు. ట్రాక్టర్స్, బుల్డోజర్స్ కావాలి. ఆ తరువాత కూలీలు కావాలి. ట్రాన్స్‌పోర్టు చేయడానికి ఈ సౌకర్యాలు ఉన్నప్పుడు అలాంటి వాటిని ఇన్‌క్లూడ్ చేయాలి. రోడ్ల కార్యక్రమం కూడా ఈ డ్రాట్ క్రింద చేర్చాలి. ఐ. డి. సి. బోర్స్‌ను కూడా ఇందులో చేర్చాలని కోరుతున్నాను. కరువు గానీ, వరదలు కానీ తటస్థించినప్పుడు రాష్ట్ర నిధులు వినియోగించడమే కాక, కేంద్రం నుంచి నిధులు తెచ్చే విషయంలో సమిష్టిగా మనం అందరమూ కృషి చేయాలి. ముఖ్యంగా తుఫాను సందర్భంలో కొన్ని లక్షల మంది పడ్డ నష్టాలను తొలగించడానికి ఉద్యోగులు, రాష్ట్ర ప్రభుత్వం చేసిన కృషిని అభినందిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు :— అధ్యక్షా! కరువు సమస్య పైన చిట్ట చివరకు ముగింపు రోజున చాలీచాలని సమయంలో చర్చ చేయడానికి ఇప్పటి కయినా అవకాశం దొరికినందుకు సంతోషిస్తున్నాను. ముఖ్యంగా ఈ సమస్య పట్ల ప్రభుత్వం కానీ, ప్రతిపక్షాలు కానీ, ముఖ్యంగా ప్రభుత్వ పక్షం వైపు నుంచీ తగిన ఆసక్తి లేదనే దానికి నిదర్శనంగా ఏవో చిన్న చిన్న బిల్లులు ఎమెండుమెంట్సు తెచ్చి వాటికి ప్రాధాన్యత ఇచ్చి చివరి క్షణంవరకూ వాయిదా వేసిన ఈ ప్రభుత్వ వైఖరికి నా తీవ్ర అసమ్మతిని తెలియజేస్తున్నాను. ప్రకృతి వైపరీత్యాల వల్ల సంభవించే కరువు కాటకాలు గత నాలుగు సంవత్సరాలుగా రాష్ట్రం బలి అయింది. ఇవాళ దేశంలో మరి కొన్ని రాష్ట్రాలు కూడా బలయిన మాట వాస్తవం. కరువు సమస్యలు, తుఫాను వచ్చినప్పుడల్లా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే వైఖరి కొంప తగలబడుతుంటే బావి త్రవ్వించి చల్లి బరుద్దామనే పరిస్థితి తప్ప, ఏ విధమయిన ప్రాధమిక చర్యలు తీసుకోవడానికి పూనుకోవడం లేదు. ఇది వాస్తవం. ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ బాధ్యతనుంచీ తప్పుకోలేవు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం వైఖరి చాలా అస్తవ్యస్థంగా ఉంది. దానికి తార్కాణం నెల్లూరులో కనీ వినీ ఎరుగని వర్షం ఒకే జిల్లాలో ఒక్క రోజున 550 మిల్లీ మీటర్లకు పైగా కురిసిందని ప్రభుత్వం ఇచ్చిన నోట్‌లో చెప్పారు. దానినీ అంచనా వేయడానికి బృందం నిన్న వచ్చిందని ఆర్థిక శాఖామాత్యులు చాలా గొప్పగా చెప్పారు. ఇదంతా చూస్తే పోస్టుమార్టం రిపోర్టుగా వచ్చిందని నేను అనుకొంటున్నాను. ఈ విధమయిన శ్రద్ధ కనబరుస్తోంది కేంద్రప్రభుత్వం. కనీసము ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు ప్రాధమిక చర్యలు తీసుకోవడంలో విఫలం కావడం అంటే రాష్ట్రాల పట్ల సవతి తల్లి ప్రేమ, బాధ్యతారహితమయిన వైఖరి అవలంబిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం డబ్బు కేటాయించే దానిలో మన ప్లాన్‌లో వున్నది గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వ అంచనాల ప్రకారం రు. 2500 కోట్ల పంట నష్టం జరిగింది.గత సంవత్సరము తుఫాను వల్ల, కరువువల్ల ఈ సంవత్సరము 18 జిల్లాల్లో వచ్చిన కరువు వల్ల, తుఫానువల్ల దాదాపు రు. 2,500 కోట్లు నష్టం జరిగింది. మొత్తం కేటాయించింది రు. 1800 కోట్లు. డబ్బులు లెక్క చెప్పలేదు కాబట్టి మేము డబ్బు కేటాయించం అని చెప్పడంలో కేంద్రం బాధ్యతారహితమయిన వైఖరి అవలంభిస్తున్నది. ఈ ధోరణి బాధ్యతనుంచీ తప్పించుకోజూడడమే. కేంద్రం రాష్ట్ర ప్రభుత్వంయొక్క ఆర్థిక వనరులను దెబ్బతీసే విధంగా ఎక్సయిజు వస్తువులు కొన్ని రాష్ట్రానికి వచ్చే వాటాలను కూడా హరించి వేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాళికా పద్దుల నుంచీ ఖర్చు పెట్టుకోవడం కాకుండా అవసరంగా నిధులు కేటాయించ వలసిన బాధ్యత వుంది.

ముఖ్యంగా గత 8వ ఫైనాన్స్ కమీషన్ రాష్ట్రానికి రు. 100 కోట్లు ఇవ్వాలంటే ఇవ్వకుండా ఎగకొట్టిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే. అది ఒక భాగం. ఏ రాష్ట్రానికి పోయినా, ముఖ్యంగా కాంగ్రెసేతర ప్రభుత్వాల పట్ల

ఈ కేంద్ర ప్రభుత్వం బాధ్యతా రహితమయిన, ఏ మాత్రం బాధ్యతలేని ప్రజాసామ్య రహితమయిన వైఖరి అవలంభిస్తున్నది. వెస్ట్ బెంగాల్‌కు నేను రు. 1000 కోట్లు ఇచ్చాను, లెక్కచెప్పలేదు అంటారు. అదే కాంగ్రెసు ప్రభుత్వాలు వున్నటువంటి చోట ఆ మాట అనరు. ఎంతవరకూ ఇస్తున్నా రన్నది వేరే. ధరల విషయంలో పంటలు పోయినప్పుడు కూడా ధరం నిర్ణయం చేసే విషయంలో కేంద్ర ప్రభుత్వం కూడా చాలా బాధ్యతా రహిత మయిన వైఖరి అవలంభిస్తున్నది. ఇవన్నీ ప్రజా వ్యతిరేకమయిన చర్యలు. నిన్న గౌరవ బాపిరాజు గారు చెప్పారు. తడిసిపోయిన ధాన్యం కొనడానికి ఈ ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చింది అన్నారు. దానికి ఎంతో కాలం పట్టింది. ఏమిటి ఇచ్చింది ? అది కూడా కొనడం లేదు. కేంద్ర ప్రభుత్వం ఇక్కడ అనేక గిడ్డంగులను కట్టించింది. రు. 100 కోట్లు ఖర్చు పెట్టారు. ఎఫ్. సి. ఐ శాఖలు వున్నాయి. బాధ్యతారహితమయిన ధోరణి కాకపోతే ఎఫ్. సి.ఐ వచ్చి రైతులను ఎందుకు ఆదుకోదు అని అడుగుతున్నాను. అంతేకాదు, ఈ 6-50 p.m.
ప్రభుత్వము, రైస్‌ఫెడ్‌ను ఏర్పాటు చేసిందని చాలా గొప్పగా వ్యవసాయ మంత్రిగారు చెబుతున్నారు. నేనొకటి రాష్ట్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. తడిసిపోయిన ధాన్యము కొనుగోలు విషయంలో నిన్ననే ఒక టెలిగ్రాము వచ్చింది. రైస్ ఫెడ్ ఎట్లా కొన్నారంటే, — శాసన సభలో జరిగే చర్చలు చూచి జరిగిన పరిస్థితి. 75 కె. జీ. ల బస్తా 70-80 రూపాయలు ఇష్టమయితే కొను లేకపోతే లేదు, వరిస్థితి ఇంత బాధ్యతారాహిత్యంగా వుంది. అయితే ప్రయివేటు మిల్లర్సు వీరి కంటే రు. 10-11 లు అధనంగా పెట్టి కొంటు న్నారు. రైస్‌ఫెడ్ కొంటామని చెప్పి వట్టి ఆత్మ సంతృప్తి కొరకు ఈ బాధ్యతారాహిత్య వైఖరి అవలంభించడం వల్ల, ఈ రాష్ట్ర ప్రభుత్వ వాటా కూడా వుండని మనవి చేస్తున్నాను. చెరకు ధర విషయంలో కూడా అదే వైఖరి వుంది. వాణిజ్య విషయంలో కేంద్ర ప్రభుత్వానిదే బాధ్యత. చెరకు లేవి విషయంలో ధర టన్నుకు రు. 11 లు పెంచడానికి మిల్లర్సుకు అవకాశ మిచ్చింది. ఎడమచేయి తీసి పురచేయి పెట్టమనట్టుంది. టన్నుకు రు. 18 లు మాత్రమే నిర్ణయించింది. రు. 300 లు నిర్ణయించాలి. ఎందుకు కేంద్ర ప్రభుత్వం బాధ్యతారాహిత్య వైఖరి అవలంభించింది. ఈ దేశములో వున్న గుత్తా పెట్టుబడిదార్లకు ఏజెంట్లుగా వ్యవహరించే వైఖరి కేంద్ర ప్రభుత్వము అవలంభిస్తున్నది. ధాన్యము ధర బజారులో కె. జి. రు. 6 లు వుంది. ఒక బస్తా ధాన్యాన్ని రు. 200 అమ్ముతున్నాడు. ఇది పెరిగిన ధర ఆనాడు. రు. 100-120ల కంటే ఎక్కువ అమ్మడం లేదు. కేంద్ర ప్రభుత్వము నిర్ణయించిన రేటుకు ఎఫ్. సి. ఐ. కొనలేదు. స్టేట్ గవర్నమెంట్ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ కూడా కొనడం లేదు. ఏ రకంగా లెక్క వేసినా రు. 200 బస్తా. కే. జీ. రు. 3-50 — రు. 4-00 అమ్మినా లాభము లేదు. కే. జి. రు. 6 రేటు ఈ రోజు బజారులో వుంది. ఇది ఎవరికి ఉపయోగ కరం ? బ్లాక్ మార్కెటీర్లకు, పెట్టుబడిదార్లకు ఉపయోగపడే ఈ విధానము

వల్ల — అస్తవ్యస్త విధానము అవలంభించి, దేశాన్ని దివాలా తీయిస్తున్నది. పంచదార రేటు ఈవాళ కేంద్ర ప్రభుత్వము రు. 11 లు వాళ్ళకు పెంచారు. సగం ఫ్రీ మార్కెటులో అమ్ముకోవచ్చు. కాని రైతుకు దమ్ము దలచి యిచ్చి ట్లు రు. 185 లు చేసారు. రు. 300 లు నిర్ణయిస్తే తప్ప రైతుకు లాభము లేదు. ఒక వైపు రైతు కరువు కాటకాలకు గురవుతున్నాడు. రెండవ వైపు పంటలకు చాలీచాలని ధరలు నిర్ణయిస్తున్నారు. ఈనాడు గ్రామీణ ప్రాంతములో 80 శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడి నివసిస్తున్నారు. ఆ రకంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధర విషయంలో గాని, మార్కెట్ కొనడం విషయంలో గాని, చాలా తప్పుడు వైఖరి అవలంభిస్తున్నది. మొత్తం కేంద్ర ప్రభుత్వము మీదనే రాష్ట్ర ప్రభుత్వము బాధ్యతను పెట్టి, తన బాధ్యతనుండి తప్పుకొంటున్నది. ముఖ్యమంత్రిగారు అన్ని జిల్లాలకు వెళ్ళారు. ఎక్కడ ఎన్ని కోట్లు కావాలో చెప్పారు. 80 కోట్ల రూపాయలకు గాను వారిచ్చిన వివరాల్లో ఎంత ఖర్చు చేశారో చానిలోలేదు. 671 మండలాలలో తీవ్రమైన వర్షాభావ .....

శ్రీ పి. మహేంద్రినాథ్ :— ఇప్పటికి 20 కోట్లు రూపాయలు ఖర్చు చేశాము.

శ్రీ బి. వెంకటేశ్వరరావు :— తీవ్ర వర్షాభావ పరిస్థితి ఏర్పడిన దశలో, ప్రభుత్వము మరొక మాట చెప్పింది. పంట పోయిన రైతులకు అది మాగాణి అయితే ఎకరాకు రు. 500 లు, మెరకు అయితే ఎకరాకు రు. 220 లు తిరిగి వ్యవసాయం చేసుకోడానికి ఇస్తామని కాబొగారికల్‌గా తిరుపతిలో చెప్పారు. ఈ పథకము క్రింద ఎంత మంది రైతులకు యిచ్చారు నష్టపరిహారము : మంత్రి గారు సమాధానము చెప్పాలి. కొంపగోడు తాకట్టు పెట్టి వేసుకొన్నారు. వాళ్ళను లెక్కపెట్టిన దిక్కులేదు. దీని క్రింద కొన్ని చోట్ల ఏమి జరుగుచున్నదో చూడాలి. మా దగ్గర ఒక మండలానికి 20 వేలు మాత్రమే కేటాయించారు.

(ఇంటరప్షన్)

ఆర్థిక మంత్రిగారు వినడం లేదు. మొత్తం మండలాలు, మండలాలు కరువుకు గురయ్యాయి. మండలాధ్యక్షులు ఏమి చేశారంటే — మండలంలో 24 గ్రామాలు వున్నాయి, 20 వేలను ఏ నిష్పత్తిలో పంచాలో లెక్కవేస్తున్నామని మండలాధ్యక్షులు చెప్పారు. ఎకరాకు రు. 250 లు యివ్వడము ఎక్కడికి పోయిందిఃరేషియోలో పంచడం ఏరకంగా న్యాయం : ఈవద్ధతిలో సహాయం చేయడం చాలా భారుణం. ఆర్థికంగా అవసరమైన సహాయం అంద జేయాలని మనవి చేస్తున్నాను. మీరు చెప్పిన మాటకు నిలబడండని మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

మంచినీరు సమస్య అనేక గ్రామాలలో చాలా తీవ్రంగా వుంది. ఇటీ పల వర్షాలు వచ్చినా, రాష్ట్రములో మంచినీటి సమస్య పరిష్కారముగాని

గ్రామాలున్నాయి. ఉదా :— ఖమ్మం జిల్లాలో అనేక గ్రామాలు మంచి నీటికి కటకటగా వుంది పరిస్థితి. డబ్బు లేదు. మొదటిసారిగా వ్యవసాయ దారులకు పని ఇస్తామని అన్నారు. సింగిల్ విండో క్రింద ప్రతివాడికి ఇస్తామని అన్నారు. వ్యవసాయ కూలీలకు పనిలేదు. ఒక వూరిలో వరి కోత వచ్చిందంటే పది గ్రామాల నుండి వచ్చి పని చేస్తున్నారు. మొన్న మొన్ననే ఒక ఆర్డరు వచ్చింది. ఏమనంటే, మైనర్ ఇరిగేషన్ పనులుతప్ప, యింకో పని ముట్టుకోడానికి వీలు లేదని అన్నారు. వెంటనే ఉపయోకర మైనది క్రిష్ణా ఇరిగేషన్. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల యొక్క ఆదేశిక సూత్రాల ప్రకారం ముందు మైనర్ ఇరిగేషన్‌కు యివ్వండి. మా జిల్లాకు 25 లక్షలు వస్తే దాన్ని అవసరమైన చోట్ల యిస్తే, చాలా లేదు. ఏ రకంగా వ్యవసాయ కార్మికులను ఆదుకొంటారు ? ఎస్. ఆర్. ఇ. పి ; ఆర్. ఎల్. జి. పి. క్రింద లోను ఇస్తామని అంటున్నారు. ఏ బ్యాంకులూ అప్పులు యివ్వడానికి సిద్ధంగా లేవు. పర్సనల్ హామీ మీద అప్పులు యివ్వలేదు.

సహకార పరిస్థితి చూస్తే, రబీ పంట సీజన్ వుంది. ఇపుడు చాలా మంది రైతులకు అప్పులు దొరకడం లేదు. కారణం, ఓవర్‌డ్యూ అయినా వాయిదా వేస్తే ఇస్తామని అన్నారు. ఈవాళ సెకండ్ క్రాపుకు వర్షమున్న చోట నీరున్నచోట ఏమి పెట్టి వేసుకోవాలి పంట ? వరవతి పంగతి ఏమి ? తిరిగి అప్పు తీసుకోడానికి సహకార బ్యాంకులు సిద్ధంగా లేవు. ఎకరానికి రు. 250 లు ఇచ్చే పరిస్థితి లేదు. మాగాణికి ఎకరాకు రు. 500 లు ఇవ్వడం, అది కూడా లేదు. పరిస్థితి అంతా అస్తవ్యస్తంగా వుంది. కేంద్రము తాను రాష్ట్రానికి యివ్వవలసిన వాటా యివ్వకుండా, పక్షపాత వైఖరి అవలంభిస్తున్న మాట వాస్తవం. తప్పనిసరిగా దీన్ని ప్రతిఘటించాలి.

మంచి నీటి సమస్య వుంది. వనులు కల్పించవలసిన అవసరముంది. రైతులకు వరవతి సౌకర్యాలు కల్పించాలి. ఈ వ్యవహారంలో మీ బాధ్యతను తప్పించుకోవద్దు. కొన్నిటిని కరువు ప్రాంతాలుగా ప్రకటించారు. పిల్ల పోయినా పురిటి కంపు పోదన్నట్లుగా, బ్రిటీషు వారి కాలంనాటి పాత నిబంధనలను పట్టుకొని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రేలాడుతున్నాయి. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి లెక్క ఒకటి వుంది. నాలుగు అణాల పంట, ఆరు అణాల పంట. దీన్ని బట్టి పండిన పంటను నిర్ణయిస్తారు. ఇపుడు విలేజి అసిస్టెంట్స్ లేరు. కరువు మండలంగా ప్రకటించాలంటే గ్రామాన్ని ప్రాతిపదికగా తీసుకోవాలని గతంలో చెప్పారు. ఇపుడు మండలాన్ని ప్రాతిపదికగా తీసుకొంటామని అన్నారు. మండలాన్ని తీసుకుంటే, ఒక ఊరిలో వర్షం వుంటే, యింకో వూరిలో లేకపోతే, ఇదంతా లెక్క వేస్తే ఫామిన్ నిబంధనలు వర్తించవు కాబట్టి కరువు ప్రాంతంగా ప్రకటించడానికి వీలులేదని అంటారు.

7-00 p.m.

మా జిల్లాలో మొదట 12 మండలాలను ఆగస్టుకు పూర్వము ప్రకటించారు. ఆగస్టులో వర్షాలు పడలేదని ఏకగ్రీవముగా తీర్మానం చేశాము. రాష్ట్రప్రభుత్వానికి దానిని పంపిస్తే వారు ఆమోదిస్తే, ఇది కేంద్రప్రభుత్వానికి పోతే వారు ఆమోదముద్ర వేస్తే గాని రాదు అన్నారు. తాతలనాటి నిబంధనలు ఈ రకంగా రైతులను ఆటంక పరుస్తున్నాయి. కేంద్రమునుంచి భారీ ప్రాజక్టులకు అనుమతి సంపాదించుటలో నిధులను రాబట్టడంలో ప్రతిపక్షాల వారం సహకరిస్తామని గత శాసన సభా కాలంలో బాగారెడ్డిగారు చెప్పడం జరిగింది. మేమంతా సంతోషించాము. అంగీకరించాము. ముఖ్యమంత్రిగారిని ఒప్పించాము. ఆయన ఒప్పుకున్నారు. మీటింగు పెట్టారు. మెమోరాండం తయారు చేశారు. కేంద్రప్రభుత్వం ఏ పరిస్థితులలో వుందో తెలియనిది కాదు. ప్రతిపక్ష నాయకులు అందరూ ప్రధానమంత్రితో ఇంటర్వ్యూ అడిగితే యివ్వరా ? ప్రతిపక్ష నాయకులు సమావేశానికి రాక పోయారా ? రాష్ట్రప్రభుత్వానికి దీనిలో బాధ్యత వుందా లేదా ? రాష్ట్రము కాంగ్రెసు గుత్త సొమ్ము కాదు. తెలుగుదేశం సొమ్ము కాదు. ఈ రాష్ట్ర ప్రజలందరి సొత్తు. కేంద్రప్రభుత్వం అనుసరించే పక్షపాత వైఖరికి విరుద్ధముగా కదలి పని చేద్దాము, ప్రతిపక్షాల సహకారముతో కేంద్రప్రభుత్వం మీద వత్తిడి తీసుకురావడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు విఫలమైనది? ఈ ప్రతిష్ట ప్రతిపక్షాలకు పోతుందనా ? ప్రతిపక్షాలను తీసుకొని కేంద్ర ప్రభుత్వాన్ని అడగడంలో ఎందుకు వెనుకాడారు ? ఈ ఘనత అంతా తెలుగుదేశం పార్టీకే దక్కాలనా ? రాష్ట్రప్రభుత్వానికి బాధ్యత వుండివుంటే ప్రతిపక్షాలముందు చెప్పండి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి యిలా వుంది, ఇంత యిబ్బంది వచ్చిందని చెప్పండి. ఈ రకముగా వత్తిడి తెచ్చి మన హక్కులను సాధిద్దాము. కరువు పరిస్థితి గురించి మాజీ మంత్రి శ్రీ రామచంద్రా రెడ్డిగారు తమ అనర్గళమైన తెలుగు భాషా పటిమతో సభను ప్రక్కదారిన పట్టించే పద్ధతి అవలంబించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 3 సంవత్సరాల నుంచి వరుసగా కరువు వస్తున్నది, గంజి కేంద్రాలు నడుస్తున్నాయని చెప్పాము. అనాడు రెవెన్యూ మంత్రిగా వున్న శ్రీనివాసుల్‌రెడ్డిగారు ఇవన్నీ గిమ్మిక్స్, చౌకబారు విన్యాసాలు అన్నారు. ఈనాడు ఇక్కడ కూర్చొన్నారు వారు. ఆంధ్రప్రదేశ్‌లో పలుకుబడి గల జాతీయ దినపత్రికలన్నీ వ్రాశాయి. ప్రతిపక్షాలు చౌకబారు గిమ్మిక్స్ చేస్తున్నారు, కేంద్రాలు నడుపుతున్నారా అని అపహేళన చేశారు. ప్రభుత్వం చేసిన వాగ్దానమును నిలబెట్టు కోవాలి. కేంద్రం అనుసరించే పాక్షిక వైఖరికి వ్యతిరేకముగా ప్రజలను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోవాలి. వారి బాధ్యతనుంచి వారు తప్పుకొనలేరు. వ్యవసాయమంత్రిగారు కర్షక ప్రజా పరిషత్తు బిల్లును ప్రతిపాదించినపుడు నిధులున్నాయి. మిర్చికి ధర నిలబెడతాము అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఏజన్సీలుగా ఎన్. టి. సి. వుంది సివిల్ సప్లయిస్ కార్పొరేషన్‌వుంది. మార్క్‌ఫెడ్ వుంది. వాటిద్వారా ధరలు పడిపోకుండా ఏమి చేశారు? మిర్చి

గత సంవత్సరం 350 నుంచి 550 కి మించి పోలేదు. రైతు ఎకరానికి 5 వేలు ఖర్చు పెట్టాడు. రైతు ఎంతో ఖర్చు పెట్టి పండిస్తే ఖర్చులు రాలేదు. అక్టోబరులో కావలసినంత ధర వచ్చింది. కేంద్ర ప్రభుత్వానికి ఆదాయము వస్తుంది. ఎక్సైజు పన్ను, ఆదాయపు పన్ను వస్తుంది. మార్కెటులోకి వచ్చి రైతులను ఎందుకు ఆదుకొనలేదు ? కొన్ని కాంక్రీట్ ప్రతిపాదనలు పెడుతున్నాను. ప్రభుత్వం సహృదయంతో ఆలోచించాలి. కేంద్రప్రభుత్వానికి వ్యతిరేకముగా పోరాడి రాష్ట్రప్రభుత్వ నిధులతో ఆదుకోవాలి. వరపతి సదుపాయాలు కల్పించాలి. పంట పోయినవారికి కాంపెన్సేషన్ యివ్వాలి. రైస్ ఫెడ్ ద్వారా తడిసిన ధాన్యాన్ని ఉప్పుడు బియ్యంగా చేసి ఎక్స్‌పోర్ట్ చేయాలి. తేమ వుండని పై రేటు వారికన్న అన్యాయంగా పోవడం ధర్మం కాదు. మంచి నీటి సమస్యను పరిష్కరించాలి. సహకార సంఘాలు రైతులకు అప్పులు యిప్పించడానికి, గ్రామాలలో వ్యవసాయ కార్మికులను ఆదుకొనడానికి చర్యలు తీసుకోవాలి. పనులు కల్పించాలి. వ్యక్తిగత హామీ మీద అప్పులు యిప్పించాలి. వారిచ్చిన వాగ్దానాలను నిలబెట్టు కొనడానికి ప్రయత్నం చేయాలి. మన రాష్ట్రానికి రావలసిన మేజర్ ప్రాజక్టుల క్లియరెన్స్ కోసం గట్టిగా ఆందోళన చేయాలి. మైనర్ యిరిగేషన్‌కు ప్రాధాన్యమిచ్చి తాత్కాలిక చర్యగా ఆదుకొనడానికి ప్రయత్నం చేయాలి.

డా॥ ఐ. ఎస్. రాజు (కొత్తపేట) :— గత 100 సంవత్సరాలలో కనీ వినీ ఎరుగని ప్రకృతి వైపరీత్యము గత 4, 5 సంవత్సరాలుగా ఆంధ్ర ప్రదేశ్‌లో ఏర్పడింది. కరువు గాని, వరదలు గాని, తుఫాను కాని విలయ తాండవం చేస్తూ మన రాష్ట్రమును అల్లకల్లోలం చేస్తున్నవి. వీటి మూల కారణాలను రాష్ట్రప్రభుత్వం కాని, కేంద్రప్రభుత్వం కాని ఆలోచించినపుడు శాస్త్రీయంగా పరిశీలన చేయవలసి వుంటుంది. వరదల వల్ల గత సంవత్సరం 1,600 కోట్లు నష్టము, వచ్చింది. కరువు వల్ల 600 కోట్లు నష్టం వచ్చింది. తుఫానువల్ల 136 కోట్లు నష్టం వచ్చింది. సుమారు 2,000 కోట్లు ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు నష్టపోయినపుడు ఈ కష్టాన్ని ఎట్లా పూడ్చాలి? అనేది ఆలోచించడం మానివేసి కేంద్ర ప్రభుత్వం ఈ ప్రజల కష్టాలను తమ రాజకీయ స్వప్రయోజనాలకోసం ఉపయోగించుకొనడం కోసం ప్రయత్నంచేస్తున్నారు. ఈ రోజు రెండువేల కోట్ల రూపాయల నష్టం వచ్చినప్పుడు కేంద్రప్రభుత్వం తనవంతు కర్తవ్యాన్ని నిర్వర్తించకుండా కేంద్రంలో అధికారంలోవున్న పార్టీ వేరు, రాష్ట్రంలో అధికారంలోవున్న పార్టీ వేరు అన్న ధోరణిలో ఆలోచిస్తున్నది. మన ముఖ్యమంత్రిగారు ముందు మనమందరం భారతీయులం, ఆ తరువాతనే ఆంధ్రులం అనిచెబుతూవుంటారు. కేంద్రంకూడా ఇలాగే ఆలోచిస్తే తుఫానురాజకీయాలు, వరద రాజకీయాలు, కరువు రాజకీయాలు వుండేవి కావు. కేంద్రం వివక్షణ చూపిస్తూ మనకు 2 వేల కోట్ల రూపాయల నష్టం కలిగినా తనకు వున్న వనరులతో కాంపెన్సేట్ చేసే పరిస్థితిలో లేదు. వనరు

లన్నింటిని తన గుప్పిట్లో పెట్టుకొని 5 పర్సంట్ సర్చార్జి అని 250 కోట్లు కేంద్రం వసూలు చేస్తూ తన చేతుల్లో పెట్టుకొంటున్నది. ఇతర దేశాల నుండి ఏ ఎయిడెడ్ వచ్చినా తన గుప్పిట్లో పెట్టుకొంటున్నది. వున్న వనరులన్నీ తన చేతుల్లో పెట్టుకుని కేంద్ర తుఫాను రాజకీయాలు, వరద రాజకీయాలు సృష్టించడం మంచిది కాదని మనవిచేస్తున్నాను. గత సంవత్సరంకూడా వరదలు వచ్చి తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఖమ్మం జిల్లాలలో సుమారుగా 1,600 కోట్ల రూపాయల నష్టం కలిగింది. ఈ సంవత్సరం తుఫాను వచ్చింది. అందువల్ల ఈ రాష్ట్రంలో మొత్తంమీద ఎకొలోజికల్ బ్యాలెన్స్ దెబ్బతిన్నది. ఫారెస్టులు లేకపోవడం వల్ల తుఫానులు వస్తున్నాయి. ప్రకృతి వైపరీత్యాల సంఖ్య పెరిగింది. అడవులు కొట్టివేయడంవల్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరివల్ల, గత 35 సంవత్సరాల నుండి అడవులపట్ల శ్రద్ధ చూపక పోవడంవల్ల మనఎకొలోజికల్ బ్యాలెన్స్ దెబ్బతిన్నది. ప్రకృతి వైపరీత్యాలు సంవత్సర సంవత్సరానికి పెరుగుతున్నాయి. అడవులు పెంచడం కేవలం రాష్ట్రప్రభుత్వ చేతుల్లో లేదు. ఇందుకు అన్ని రాష్ట్రాలను కలుపుకొని కేంద్రం చర్యలు తీసుకోవాలి.

ఇక, నదుల విషయం చూస్తే నీటి వంపకం విషయం చూస్తే గత 40 సంవత్సరాల నుండి ఒక రాష్ట్రానికి, దాని పక్క రాష్ట్రానికి తగువులు పెంచే ప్రయత్నం కేంద్రప్రభుత్వం చేస్తున్నది. కేంద్రం మధ్యవర్తిగా వుండి రాష్ట్రాలమధ్య వున్న వాటర్ డిస్‌ప్యూట్‌ను పరిష్కరించటానికి పూనుకోవాలి. ఇంతవరకూ కేంద్రం ఒక్క వాటర్ డిస్‌ప్యూట్‌ను అయినా పరిష్కరించిందా అని అడుగుతున్నాను. గత సంవత్సరం వరదలు వచ్చాయి. తూర్పుగోదావరి జిల్లా పూర్తిగా సర్వనాశనం అయింది. ప్రధానమంత్రిగారు వచ్చి చూశారు. చాలా సంతోషం. నేను ప్రధానమంత్రిగారిని చూశాను. నా నియోజకవర్గానికి వచ్చారు. వారు వచ్చారు మేము ఆనందించాము. వారే జీప్ నడుపుకుంటూ 70 మైళ్ళ స్పీడులో వెళ్లారు. ఆ స్పీడ్‌లో వారు ఏమి చూశారో నాకు తెలియదు.

డా॥ ఎ. నరేంద్ర:— ముఖ్యమంత్రిగారు హెలికాప్టర్‌లో చూశారు. వారు ఏమి చూశారు?

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:— వారు మీ నియోజకవర్గంలో బ్రీచెస్ చూశారు. అరగంటసేపు చూశారు.

డా॥ ఐ. ఎస్. రాజు:— కేంద్రం నుండి బృందాలు వస్తున్నాయి. వరదలు, తుఫాను వచ్చిన నెలా, రెండు నెలల తరువాత వస్తున్నాయి. నా నియోజకవర్గంలో బృందం పర్యటించినప్పుడు ఎగ్రికల్చరల్ డైరెక్టరు రమాకాంతరావుగారు కూడా వున్నారు. కేంద్ర బృందం వరదలువచ్చి పంటలు నష్టం అయిన రెండు నెలల తరువాత వస్తే అప్పటికి నావ వచ్చింది. మా ప్రాంతంలో నావ అంటారు. అంటే మొలకవచ్చిందన్నమాట. బృందం వారు

చూసి బాగానేవుండే, పంట పచ్చగానే వుండే అన్నారు. రెండు నెలల తరువాత చూస్తే పచ్చగానే వుంటుందన్న సంగతి వారికి తెలియదు. కేంద్రం నిధులు ఇచ్చేటప్పుడు శాస్త్రీయ పద్ధతులలో కాకుండా రాజకీయ పలుకుబడిగల వారికి ప్రాధాన్యత ఇస్తున్నది. అలా కాక శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించి, పరిశీలించి నిధులు సమకూర్చవలసిన కర్తవ్యం కేంద్రప్రభుత్వం మీద వున్నది. ఒక గ్రామంలో వర్షంకురిస్తే ప్రక్క గ్రామంలో కురవదు. ఒక జిల్లాలో వానలు వుంటే ప్రక్క జిల్లాలో వుండవు. కేంద్రప్రభుత్వ విధానం ప్రకారం సంవత్సరానికి సగటు వర్షపాతం తీసుకుంటున్నది. దానివల్లకూడా నష్టం జరుగుతున్నది. జూన్, జులై, ఆగష్టు నెలల్లో వర్షం కురవకుండా అక్టోబరు, నవంబరు నెలల్లో విపరీతంగా వర్షం కురిసినా సగటున వర్షపాతం సరిపోతుంది. కాని నాట్లు వేసే సమయంలో వర్షాలు కురవకపోవడం పల్లె నష్టం కలుగుతున్నది. కోస్తా డెల్టా ప్రాంతాలలో నాట్లు నవంబరులో కురిసిన వర్షాలవల్ల పూర్తిగా పోయాయి. కనుక సగటు వర్షపాతం లెక్కలోకి తీసుకోకుండా ఎరాటిక్ మాన్‌సూన్ పరిగణనలోకి తీసుకోవాలి. మనకు మూడు తుఫానులు వచ్చాయి. 119 మంది చనిపోయారు. లక్షల ఇండ్లు పోయాయి. 4.4 లక్షల హెక్టార్ల క్రాప్ పోయింది. అయినా కేంద్రం సహాయం చేయలేదు. ఇప్పుడే కేంద్రబృందం వచ్చిందని ఆర్థిక మంత్రిగారు చెప్పారు. వారు ఎప్పుడు చూస్తారో, ఎప్పుడు రికమండ్ చేస్తారో, ఎప్పుడు మనకుసహాయం అందుతుందో ఆ భగవంతునికే తెలియాలి. వరదలను అరికట్టాలంటే ఏటి కట్టలు పెంచాలి. కేంద్రం గంగానది విషయంలో పూర్తిగా ఖర్చును భరిస్తూ గోదావరి విషయం వచ్చేటప్పటికి 5 కోట్లు మాత్రమే మెయింటెనెన్స్ కొరకు ఇస్తున్నది. గోదావరి వరదలకు శాశ్వత పరిష్కారం పోలవరం బ్యారేజ్ నిర్మాణం ఒక్కటే అని నేను మనవి చేస్తున్నాను. దానిని కేంద్రం నేషనల్ ప్రాజెక్టుగా డిక్లేర్ చేసి కేంద్రమే టేకప్ చేయవలసి వుంది. దానివల్ల 7 వేల హెక్టార్ల భూమిని సాగులోకి తీసుకురావడమే గాక 80 టి.ఎమ్.సి. నీటిని కృష్ణకు మళ్ళించడానికి అవకాశం వుంది కనుక పోలవరం బ్యారేజ్‌ని నేషనల్ ప్రాజెక్టుగా తప్పక తీసుకోవాలని మనవి చేస్తున్నాను. కేంద్రం రాష్ట్రాలకు చేసే ఎలకేషన్ రోజు రోజుకు తగ్గిపోతున్నది. 1978-79 వ సంవత్సరంలో మన ప్లానులో 498 కోట్లు వుంటే కేంద్రం 252 కోట్లు సహాయం చేసింది. 1986-87వ సంవత్సరం చూస్తే మనది 1280 కోట్లు అయితే కేంద్రం 358 కోట్లు మాత్రమే సహాయం చేస్తున్నది. ఇలా చేయడం కేవలం పక్షపాత వైఖరిని చూపినట్లు అవుతుంది. కనుక కేంద్రం మనకు కావలసిన పూర్తి సహాయం అందచేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

డా॥ యం. వి. మైసూరారెడ్డి:— అధ్యక్షా ! మామగారింటికి అల్లుడు వెళ్ళినంత ఫ్రీక్వెంటుగా రాయలసీమ, తెలంగాణ ప్రాంతాలకు కరువు, ఆంధ్ర ప్రాంతానికి తుఫాను వస్తూ వుంటాయి. పాపం నిజంగా కరువు వుండి ప్రజలు అలమటించేటప్పుడు, వర్షాలు లేక పంట నష్టపోయి వైతాంగము యిబ్బంది

వడుతున్నప్పుడు, రైతు కూలీలకు కూలి లేక తిండి గింజలకు యిబ్బంది పడుతున్నప్పుడు-ఆ రోజులలో-నెత్తిన నోరు పెట్టుకొని చెప్పాము కరువు గురించి చర్చించి సహాయక చర్యలు చేపట్టాలని యీ ప్రభుత్వానికి-కాని ఆ రోజున ఎన్ని చెప్పినా అర్ధరాత్రి విందు ఆరగించి చర్చించారే తప్ప పట్టించుకోలేదు. ఈ రోజు ప్రభుత్వానికి కరువు గురించి తుఫాను గురించి జ్ఞప్తికి వచ్చిందంటే, కేవలము తెలుగు దేశము పార్టీ రాజకీయ సంక్షోభములో యిరుక్కుని కరువు, తుఫాను గురించి జ్ఞప్తికి వచ్చిందేమో తెలియదు. ఉదయము నుండి చూస్తున్నాను. ఏ మంత్రి అయినా తన బిల్లును పెట్టి పాను చేయించుకోవాలని చూడడమే జరిగింది, యీ రోజు కూడా కరువును అర్ధ రాత్రికి త్రోసి వేశారు. కరువు నిజంగా వుందో లేదో అర్థంకావడం లేదు ప్రభుత్వానికి. ఎందుకంటే యీ చర్చ జరుపుతున్న తీరు చూస్తే కేవలము కేంద్ర ప్రభుత్వం మీద నింద వేయడానికి, యిక్కడ కూర్చున్న మమ్ములను కేంద్ర ప్రభుత్వము నుండి రావలసినదానిని రాబట్టడానికి కేంద్ర ప్రభుత్వ ఏజంట్ల మాదిరి జమ కడుతున్నారే గాని నిజంగా వీరు ప్రజల చేత ఎన్ను కోబడిన ప్రజా ప్రతి నిధులు యీ రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించడానికి పంపబడిన ప్రతినిధులు అనేది మరిచిపోయినట్లు వున్నారు. ఈ శాసన సభ కేవలము కేంద్ర ప్రభుత్వమును విమర్శించే వేదిక కాదు. తెలుగు దేశము పార్టీ తరఫున మీ యం.పి.లను అక్కడికి పంపించారు. అక్కడ వుండే కేంద్ర ప్రభుత్వాన్ని వారు విమర్శించి యీ రాష్ట్రము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుకుంటే బాగుంటుంది. కరువు గురించి, తుఫాను గురించి యీ రాష్ట్రములో చేపట్టవలసిన సహాయక చర్యల గురించి మాట్లాడి వుంటే, చర్చించి వుంటే నిజంగా కరువు మీద తుఫాను మీద ఈ ప్రభుత్వానికి వుత్సాహం వుంది అనుకునే వాడిని. రాజ్యాంగం ప్రకారము కరువు, తుఫాను సహాయక చర్యలు చేపట్టడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత. కేంద్ర రాష్ట్ర సంబంధాల గురించి చర్చించారు గాబట్టి చెబుతున్నాను. ప్రధాన మంత్రిగారు ముఖ్యమంత్రుల సమావేశములో చెప్పారు. మన ముఖ్యమంత్రిగారు కూడ హాజరు అయినారు. "The primary responsibility for the drought management rests with the State Government." కరువు సహాయక చర్యలు చేపట్టవలసింది, తుఫాను సహాయక చర్యలు చేపట్టవలసింది ప్రైమరీ రెస్పాన్సిబులిటీ రాష్ట్రాలది.

(ఇంటరప్షన్స్)

రాష్ట్రాలు సమర్పించిన నివేదికలను, రాష్ట్రాలు పంపుకున్న కోరికలను పరిశీలించేది కేంద్రానిది బాధ్యత. పోతే రాష్ట్రం నిజంగా వివక్షత చూపించడం లేదా అని అడుగుతున్నాను. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏ విధానాలను పాటిస్తున్నది: ప్లాన్డ్ ఎసిస్టెన్స్ క్రింద వచ్చిన నిధులను సక్రమంగా, ఏ ప్రాంతాలలో ఖర్చు పెట్టవలసి వుంటే ఆ ప్రాంతాలలో ఖర్చు పెట్టిందా అని అడుగుతున్నాను. ఎందుకు చెబుతున్నానంటే-వర్షపాతం గురించి రాష్ట్ర ప్రభుత్వము ప్రకటించిన దానిలో పేర్కొనబడిన విషయము చెబుతున్నాను.

కోస్టల్ ఆంధ్రలో జూన్ నెలలో నార్మల్ వర్షపాతం పడవలసింది 6.1 మి.మి. మిల్లి మీటర్లో, సెంటిమీటర్లో యిందులో చెప్పలేదు-86జూన్‌లో 5.9, 87జూన్‌లో 5.3, 86 జులై లో 9.8 పడవలసి వుంటే 7.4 పడింది. జులై 87లో 6.2 వుంది. రాయలసీమ ప్రాంతానికి నార్మల్ వర్షపాతం 4.1. 86 జూన్‌లో 4.7, 87జూన్‌లో 4.2-యీ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది చెబుతున్నాను-జులై లో నార్మల్ వర్షపాతం 5.9 వుండవలసి వుంటే 86వ సంపత్సరంలో 3.4, 87వ సంపత్సరములో 1.3 వుంది. తెలంగాణ ప్రాంతములో నార్మల్ వర్షపాతం 7.4 వుండవలసి వుంటే 86 జూన్‌లో 7.6 వుంది, 87 జూన్‌లో 6.8 వుంది. జులై 86లో 8.3, 87 జులై లో 7.7 వుంది. దీనినిబట్టి చూస్తే ఏ ప్రాంతములో వర్షపాతం తక్కువ వుందో, ఏ ప్రాంతములో కరువు పీడిత ప్రాంతాలు ఎక్కువగా వున్నాయో ఆ ప్రాంతాలకు నిజంగా నిధులు దక్కాయా? ఈ రోజు ప్రకటించిన జాబితాలో నాగార్జునసాగర్ డెల్టా అయకట్టు క్రింద వున్న మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించారు. వాటిని కూడా ప్రకటించ వద్దు అని చెప్పడం లేదు, అక్కడ సహాయక చర్యలు చేపట్టకూడదని చెప్పడం లేదు. కాని నిజంగా ఎవరైతే బాధితులు వున్నారో, కరువు పీడితులుగా వున్నారో వారికి దక్కకుండా - మంది ఎక్కువ అయితే మజ్జిగ వలుచన చేసినట్లుగా-చేశారు. వస్తున్న నిధులను సక్రమంగా కరువు పీడిత ప్రజలకు దక్కకుండా చేసింది యీ ప్రభుత్వం. ఈ రాష్ట్ర ప్రభుత్వం వివక్షత చూపింది. వచ్చిన నిధులను సక్రమంగా పంచి పెట్టడం లేదు. కరువు పీడితులను ఆదుకో వలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి వుంది. ఎందుకు యీ మాదిరిగా మీరు ఆలోచిస్తున్నారో అర్థం కావడం లేదు. ఏమైనా అంటే బ్రిటిష్ కాలము నాటి నుండి వస్తున్న విధానం వుంది, కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు రావడం లేదంటారు. కేంద్ర ప్రభుత్వము-మీరు వ్రాసినప్పుడు అది ఏ ప్రాంతము గురించి వ్రాశారనేది కూడ చూడడం లేదు-మీరు వ్రాసిందే-వారు-మంజూరు చేసి పంపిస్తున్నారు. కండ్లు మూసుకొని పంపిస్తున్నారు. అందుకు ఉదాహరణ చెబుతాను. వారు సబ్మిట్ చేసిన మెమొరాండంలో గుంటూరు జిల్లాలో-నాగార్జునసాగర్ డెల్టా అయకట్టు క్రింద-37 మండలాలను కరువు పీడిత ప్రాంతాలుగా ప్రకటించారు. అది వివక్షత కాదా? తుఫాను సహాయక చర్యలు చేశారు కోస్టల్ ఆంధ్రలో-యిక్కడ కరువు కార్యక్రమం ఏమిటి? అంటే వరి పంట వేసుకొని కేవలం మొక్క పోయింది అనడం, కాలవ క్రింద నీళ్ళు రాలేదవడం-మరి అలాంటప్పుడు మెట్ట పైరులు వేసుకొని పూర్తిగా పంటలు పోయినవారి గురించి ఆలోచిస్తున్నారా? తుఫాను గురించి చేయకండి కోస్టల్ ఆంధ్రలో అనడం లేదు. తుఫాను బాధితులకు సహాయం చేయండి, అంతేగాని నప్పు, బెల్లం పంచినట్లుగా వచ్చింది అందరికీ పంచుతాము అనడం ఏమిటి? ఇక కేంద్ర బృందం గురించి విమర్శ చేశారు. కేంద్ర బృందాలు వస్తున్నవి. వారు ఏ ప్రాంతాలను చూడమంటే అవే చూస్తున్నారు. కరువు అత్యధికంగా వుంది యీ ప్రాంతాన్ని చూడడండి, ఎంత దారుణంగా యీ రాష్ట్రములో పరిస్థితి వుందో చూడండి అని చెప్పి ఎంత మేరకు నిధులుకావాలో ఒప్పించుకునే

7-30 p.m. బాధ్యత రాష్ట్రప్రభుత్వానికివుంది. అంతేగాని కేంద్రంనుంచి వచ్చే బృందాలు అక్కడ చూస్తాము, ఇక్కడ చూస్తాము, కారులలో వరుగెడుతామని చెప్పరు. వారిని కారులలో తీసుకొని పోయి ఆయా ప్రాంతాలలో ఉన్నటువంటి కరువు తీవ్రతను చూపించి వారిని ఒప్పించి వారిద్వారా నిధులు సంపాదించుకోవలసిన బాధ్యత ప్రభుత్వానిది కాని ఇక్కడ కూర్చున్న కాంగ్రెస్ మెంబర్సుది కాదు ప్రతిపక్షాల మెంబర్సుది కాదని మనవిచేస్తున్నాను. తప్పు రాష్ట్రప్రభుత్వానిది, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగానిది. వారు కేసు మేకవుటు చేసుకోలేక ఫెయిల్యూర్ అయి ఎవరి నెత్తిమీదో రుద్దాలని చూస్తున్నారు. దీనికి ఎవరు బాధ్యులు? అఖిలపక్ష నాయకులు ఢిల్లీ పోవాలనుకుంటే ప్రధానమంత్రి ఇంటర్వ్యూ ఇవ్వలేదని ఒక నింద వేస్తున్నారు. మేము 24వ తేదీన 4గంటలకు వస్తున్నామయ్యా, మీరు ద్వారాలు తెరుచుకొని ఉండమని ప్రధానమంత్రి గారిని అనడం న్యాయమా? కాదు. నిజంగా వారికి కరువు పల్ల తుఫానువల్ల ఇబ్బందిపడ్డ ప్రజలను అదుకోవాలని ఉంటే ఈ 2, 3 రోజులలో ఏదైనా సమయయం ఇంటర్వ్యూ కోసం కేటాయించండని అడగాలి. రేపు ఈయన ప్రధానమంత్రి కావాలని కోరుకుంటున్నారు. ప్రధానమంత్రి, ఈయన ఇంటర్వ్యూల్లు ఇస్తారా? ఈనాడు గండిపేటలో వుండి శాసనసభ్యులకు ఇంటర్వ్యూ ఇవ్వలేని ముఖ్యమంత్రిగారు ఒక దేశానికి ప్రధానమంత్రి అయినప్పుడు ఆ విధంగా అడిగితే ఇంటర్వ్యూ ఇస్తారా? 24వ తేదీ సాయంత్రం 4 గంటలకు వస్తాము అని వాసి ఇంటర్వ్యూ ఇవ్వకపోతే ఇవ్వలేదని అనడంలో ఏమైనా న్యాయం ఉందా? కాంగ్రెస్ పార్టీవారు ఈ మీటింగులో పాల్గొనలేదని అన్నారట. కేవలం రాష్ట్రానికి రావలసిన నిధులు రాబట్టేదానిలో మేము కూడా పాత్రధారులుగా ఉంటామని అన్నాము. ఇక్కడ ఖర్చు పెట్టే విషయంలో కూడా మమ్ములను పాత్రధారులుగా చేయమని అన్నాము. మమ్ములను కరువు మంత్రులు చేయమని మేము అడగలేదు. సిపిఎమ్, సిపిఐ, జనతా, బిజెపి, కాంగ్రెస్ వారిని కూడా అఖిలపక్ష కమిటీలో వేసి ఖర్చు పెట్టేట్లు ఉంటే మేము పాల్గొంటామని చెప్పాము. కాని ఈ రాష్ట్రాభివృద్ధి, కరువు ప్రాంతాల అభివృద్ధి, తుఫాను ప్రాంతాల అభివృద్ధి విషయంలో మేము వెనుకకు పోయామనేది సమస్య కాదు.

(ఇంటరప్షన్స్)

అయినా కాని రాష్ట్రానికి రావలసిన నిధుల గురించి మేము ఎప్పుడూ వెనుకకు పోము, వారి వెనుకనే ఉంటామని మా లీడరుగారు చెప్పారు. తెలుగు దేశం పార్టీ శాసనసభ్యులు మాట్లాడితే మా ముఖ్యమంత్రిగారు అంటారు, నేను అలాగ మా ప్రధానమంత్రిగారు అని అనడలచుకోలేదు. మన అంటాను మన ప్రధానమంత్రిగారు ముఖ్యమంత్రుల సమావేశంలో ఒక మాట చెప్పారు.

"The primary responsibility for the drought managements rests with the States-of course a drought of such exceptionally severe in nature calls for special efforts by the Centre also. But with regard resource mobilisation and effective administration, both the Centre

and the State—State and Central Governments have to rise to the occasion. There must be close and continuous co-operation between them. ఈ మాటలు ప్రధానమంత్రిగారు ముఖ్యమంత్రుల సమావేశంలో చెప్పారు. అటువంటి క్లోజ్ కో ఆర్డినేషను పెట్టుకోకుండా ఉభయం నుంచీ తిడుతున్నారు. The need for funds—of course, it will place a heavy burden both on Centre and States. వీళ్ళ మాదిరి చెప్పలేదు. He recognised the responsibilities of the State and Centre. We must do whatever we can do effectively use the resources which we already have. ఇంకొక ఆయన చెప్పారు-ఎక్కడినుంచో వెయ్యి కోట్లు తెచ్చి ఎక్కడో దాచి పెట్టుకున్నారని. ఈ రోజున వచ్చి వుండవచ్చు కాని నేను ఆనాటినుంచి చెబుతున్నాను. The full picture of resources needed has not yet been available, as the memorandum has not been received from the State. It is clear, however, that the existing provisions of Rs. 600 crores for drought and flood relief for the current year in Central Budget will fall far short of what is now needed. Additional resources of substantial order will have to be provided by the Central Government in the course of the current year. The Central Government has already taken steps to identify re-deploy the resources. డబ్బులు 'ఇవ్వము అని ఎప్పుడూ చెప్పలేదు, ఇస్తామని అన్నారు. మన రాష్ట్రానికి ముఖ్యమంత్రిగారు అడిగింది 50 కోట్లు. ఆయన 50 కోట్లు ఎందుకు అడిగారో తెలియదు. అది చాలా దౌర్భాగ్యం. పాపం 50 కోట్లు... ....

శ్రీ పి. మహేంద్రనాథ్ :— 50 కోట్లు కాదు, కరువు క్రింద 546 కోట్లు అడిగారు. తుఫాను క్రింద 138 కోట్లు అడిగారు.

డాక్టర్ ఎమ్. వి. మైసూరారెడ్డి :— ఇది ప్రధానమంత్రిగారికి ఇచ్చిన మెమోరాండంయొక్క ఫోటోస్టాట్ కాపీ. దానిలోనుంచి చెబుతున్నాను.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— తక్షణం 50 కోట్లు కావాలని కోరారు.

డాక్టరు ఎమ్. వి. మైసూరారెడ్డి :— తక్షణ సహాయం 50 కోట్లుకావాలని కోరారు. తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు మా ముఖ్యమంత్రిగారు అని చెప్పుకొంటున్నారు. మన ముఖ్యమంత్రిగారు అని ఎప్పుడూ చెప్పలేదు. మా కందరికి ముఖ్యమంత్రి అయినట్లు కాదన్నమాట. 50 కోట్లు తక్షణం రిలీజు చేస్తూ ఆర్. ఎల్. ఇ. జి. పి. క్రింద 11 కోట్లు, ఎన్. ఆర్. ఇ. పి. క్రింద 11 కోట్లు రిలీజు చేస్తూ మీరు ఈ డబ్బు అక్టోబరు 31వ తేదీకి ఖర్చు చేస్తే ఇంకొక 30 కోట్లు ఇస్తామని అన్నారు.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— అక్టోబరు 31 కాదు, 31 మార్చి 1987.

డాక్టరు ఎమ్. వి. మైసూరారెడ్డి :— ఈనాటికి 80 కోట్లు ఖర్చుచేశారా? 20 కోట్లు ఖర్చు పెట్టామని ఇంతకుముందు మంత్రిగారు సెలవిచ్చారు. ఇచ్చిన 80 కోట్లు ఖర్చు చేయలేదు. ఖర్చు అయిన దానికి ఇంతవరకు పద్దులు మాకు

కూడా చూపించలేదు. ఆ వద్దులు చెప్పకుండానే ఇప్పుడు డబ్బులు కావాలని అడుగుతున్నారు.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— కేంద్ర ప్రభుత్వంవారు ఇచ్చిన మొత్తాలు ఖర్చు చేయాలని ఆయా జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయబడ్డాయి. ఈ సెంట్రల్ అసిస్టెన్సు విడుదల చేయబడింది. సెంట్రల్ అసిస్టెన్సు ఎవరూ ఆపుకోలేదు. కొంతమంది గౌరవసభ్యులు ఈనాటికి ఎంత ఖర్చు అయిందని అడిగితే 20 కోట్లు అని చెప్పాము కాని మిగిలిన డబ్బు రాష్ట్ర ప్రభుత్వం తన దగ్గర పెట్టుకోలేదు.

డాక్టరు ఎమ్. వి. మైసూరారెడ్డి :— ఉదాహరణకు రు. 100 లు ఇచ్చి ఖర్చు పెట్టమని చెప్పారు. ఖర్చు పెట్టింది మాత్రం ఈ ప్రభుత్వం చూడడం లేదు. అంటే ప్రభుత్వ అజమాయిషీ లేదన్నమాట. ఈ 80 కోట్లు ఖర్చు చేయకుండా ఇంకా ఎక్కువ డబ్బులు కావాలని అంటున్నారు. మీరు యుటిలైజేషను సర్టిఫికేట్సు పంపించి, మేము 80 కోట్లు ఖర్చు పెట్టాము. అది మాకు సహాయక చర్యలకు చాలడం లేదని చెప్పి ఇంకా కావాలని అడిగితే మేము సంతోషించేవారం. 80 కోట్లు గురించి చెప్పకుండా ఇంకా కావాలని చెప్పడం భాప్యంగాలేదు, కరువు మంత్రులను వేసుకున్నా కూడా డబ్బు ఖర్చు కావడం లేదు. కేంద్ర ప్రభుత్వంనుంచి నిధులు సంపాదించుకొని ఇక్కడ కరువు మంత్రులను వేసుకుంటారా? పేద ప్రజలను ఆదుకోవడానికి ఆ డబ్బు కాని ఆరుగురు కరువుమంత్రులను వేసుకొనడానికా? ఆరుగురిని కరువు మంత్రులుగా వేయవలసిన అవసరం ఏమిటి? ఆరుగురిని కరువు మంత్రులుగా వేసినా ఈనాటికి ఎంత ఖర్చు అయిందో ఈ ప్రభుత్వం చెప్పలేకపోతున్నది. కేంద్ర ప్రభుత్వం సవతితల్లి ప్రేమ చూపిస్తున్నదని అంటున్నారు. మన దేశం అభివృద్ధి చెందుతుందని చెప్పి ప్రణాళికలు మొదలుపెట్టారు. ఈ సంవత్సరం 500 కోట్లు కావాలని అంటే 500 కోట్లు తీసుకొని సరిగా ఖర్చు పెట్టుకోకపోతే ఆ రాష్ట్రాభివృద్ధి కుంటువడే విధంగా జరుగవచ్చును, ప్రణాళికా బద్ధమైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా వుండని మనవి చేస్తున్నాను. సెంట్రల్ అసిస్టెన్సులో సీలింగు పెడతారు. మూడు సంవత్సరాలకు అప్పుడు కొంత, అప్పుడు కొంత కట్ చేస్తారు. ఇది ఇంతకుముందు వున్న వ్యవస్థ. ఈనాడు వారుకూడా ప్రపంచ బ్యాంకునుంచి లోన్సు తెచ్చుకొంటున్నారు. రేపు గ్రాంటు ఇన్-ఎయిడ్‌గా చేయగలుగుతారేమో, ఆ చేయించుకోగలిగే పరిస్థితి వీరు ఆలోచించుకోవాలి కాని మేము చెప్పేది కాదు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్లాన్ అసిస్టెన్స్ క్రింద సీలింగ్ క్రింద ఇచ్చిన నిధులు దుర్వినియోగం చేస్తున్నారు. ప్లానింగ్ కమీషన్ నుంచి ఒక సర్క్యులర్ వచ్చింది—కరువు పీడిత ప్రాంతాలలో మైనర్ ఇరిగేషన్, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు వుంటే కొంతవరకు ఖర్చు పెట్టుకోండని చెప్పారు. అంటే కరువు పీడిత ప్రాంతాలలో ఖర్చు పెడితే మరుసటి సంవత్సరం కరువురాదు అని ఆ విధంగా ఖర్చు పెట్టమని చెప్పారు. అందుకు రు. 14 కోట్లు కేటాయించారు.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ప్లానింగ్ కమీషన్ ఇరిగేషన్ క్రింద ఇచ్చింది రు. 14 కోట్లు కాదు—రు. 11 కోట్లే.

Dr. M. V Mysoora Reddy :—The Government has been considering for some time how to utilise the drought relief assistance to complete or expedite certain irrigation projects in drought prone areas.....

శ్రీ పి. మహేంద్రనాథ్ :—వారు కొత్తగా ప్రాజక్టులు తీసుకోమని చెప్పలేదు—ఇన్‌కంప్లీట్ ప్రాజక్టులు తీసుకోమని చెప్పారు.

Dr. M.V. Mysoora Reddy :—It is in this context that a decision has been taken to extend to the States the financial supports to the identified irrigation projects to the drought prone areas. డ్రాట్ ప్రోన్ ఏరియాస్‌లోని ప్రాజక్టులు తీసుకోమంటే ఎక్కడెక్కడ తీసుకున్నారు—వెల్లూరు, నల్లగొండ, ఆదిలాబాదు, వైజాగులలో తీసుకున్నారు. సోమశిల ప్రాజక్టు డ్రాట్ ప్రోన్ ఏరియాలో లేదు. కానీ దానికి ఎడిషనల్‌గా రెండు కోట్ల రూపాయలు ఇచ్చారు. Nagarjunasagar Project Additional out-lay Rs. 3 crores-Medium Irrigation Project in Pulivendala-of-course it is in drought prone area. Swarna in Adilabad district, of-course it is not in drought prone area. Rayawada (Rs. 1 Crore) in Visakhapatnam District—it is not in drought prone are . Not drought affected areas but drought prone areas—and I m speaking about drought prone areas i.e., D.P.A P. areas. I verified that it is not D.P.A P. area. Junjawathi in Vizianagaram—it is not in D.P.A.P. it was given Rs. 1.75 crores. Muddavalasa Rs. 1.75 Crores was given which is in Vizianagaram District and it is not in D.P.A P. area. Vengalarayasagaram Rs. 1.75 crores were given which is not in D.P A P. area. ఇంత డబ్బు డి.పి.ఏ.పి. ఏరియాలో ఖర్చు పెట్టమంటే, వీరికి ప్లాన్ డబ్బు కరువు వుందేమో డబ్బు డైవర్ట్ చేసుకొంటున్నారు. These projects have been identified as it is felt that with some additional assistance, they can be completed within a period of two years. Time bound completion is one of the conditions for this additional assistance. According to their condition, these addition l assistance would be forthcoming after atle st 80% of the plan provision for these projects has been utilised. The State would also be required to make the commitment to plan details as approved by the Planning Commission, th t these schemes would be fully budgetted for and spent and that there would not be no reduction in the out-lay. కేంద్రప్రభుత్వం కూడా గుడ్డిగా పంతకం పెట్టింది—వీరు ఏది పంపించినా, డ్రాట్ ప్రోన్ ఏరియాలో లేని ప్రాజక్టులు పంపించినా వారు గుడ్డిగా పంతకం పెట్టి పంపించారు. రు. 77 కోట్లలో రు. 22 కోట్లు ఈ విధంగా చేశారు. వీరు కరువుకు ఇచ్చిన నిధులు కనీసం మంచినీటికి కూడా ఖర్చు పెట్టలేని పరిస్థితిలో ఉన్నారు. రిగ్గులు ఈ రాష్ట్రంలో చాలా వున్నాయి. ఇతర రాష్ట్రాలకు కూడా తీసుకుపోతున్నారు. మినిమమ్ తీసుకుని చేస్తున్నారు. స్కేనర్స్ కూడా ఉన్నాయి. కానీ ఏ జిల్లాలోను రిగ్గులు పనిచేసినట్లు కనిపించడం లేదు. పంచాయతీ రాజ్ నుంచి రు. 43 లక్షలు పెట్టి రిగ్గులు కొంటున్నారు. ఏదో

వచ్చింది, ఎక్కడో ఒకచోట ఖర్చుపెట్టాలని ఇలా చేస్తున్నారు. ఇటువంటి పరిస్థితిలో నిధులు తరలించుకుంటున్నారు. వాటర్ ఫెడ్ ఏరియా క్రింద రు. 15 కోట్లు కావాలని అడిగారు–రాష్ట్ర ప్రభుత్వం పంపిన నివేదికలో. ఈరోజు వాటర్ ఫెడ్ గురించి రిజెన్ అన్సర్డ్ టు క్వశ్చన్స్‌లో కూడా వచ్చింది—క్వశ్చన్ నెంబర్–4008 లో. వుంది ఇది. 31-3-87 నాటికి ఖర్చు పెట్టింది రు. 140 లక్షలు. ఈ సంవత్సరం 31-3-88 నాటివరకు రు. 35 లక్షలు ఖర్చు పెరతామన్నారు. For the current year, an amount of Rs. 35 lakhs is provided besides the provisions available with other schemes.

(Interruptions)

అంటే ఈ సంవత్సరానికి ప్లాన్ నిధులు రు. 35 లక్షలు అయితే, కరువు క్రింద రు. 15 కోట్లు వాటర్ ఫెడ్స్‌కు కావాలంటున్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా దివాళాతీసి కేంద్రప్రభుత్వాన్ని నిందించడానికి చేస్తున్నారు ఇలాంటి గొంతెమ్మ కోరికలు.. సవతితల్లి ప్రేమ చూపిస్తున్నది కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం మీద అని అంటున్నారు.

(ఇంటరప్షన్స్)

నేను నిజాలు చెబుతున్నాను. కేవలం కేంద్ర ప్రభుత్వాన్ని దూషించేందుకు వేదికగామార్చి మాట్లాడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం సవతితల్లి ప్రేమ చూపిస్తోందనడం అలవాటైపోయింది వాస్తవాలు గమనించకుండా. కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసింది రావాల్సిందే, ఎవరూ కాదనడం లేదు. ఇంతకు ముందు జనతా ప్రభుత్వం వున్నప్పుడు, 1977లో బైడల్ వేవ్ వచ్చినప్పుడు, అప్పుడు వెంగళరావుగారు వున్నారు—వారు రూలింగ్ కాంగ్రెసులో ఉన్నారనుకోండి—అప్పుడు కేంద్రం నుంచి వచ్చినంత తీసుకుని—అవి రాకముందే వారి ప్రభుత్వం రాష్ట్ర నిధులనుంచి ఖర్చు పెడుతూ ముందుకు దూకింది చర్యలు తీసుకోడానికి. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి 1984-85లో రూ. 54 కోట్ల 42 లక్షలు యిచ్చినారు. 1985-86లో రూ. 63.9 కోట్లు యిచ్చినారు. 1986-87 లో రూ. 69.24 కోట్లు యిచ్చినారు. అంటే దాదాపు రూ. 180 కోట్లు యిచ్చినారు. అంటే 1984-85, 1985-86, 1986-87కు దాదాపు రూ. 180 కోట్లు యిచ్చినారు. కేంద్రప్రభుత్వం దేశం మొత్తంమీద సహాయం చేసింది రూ. 609 కోట్లు. ఆంధ్రప్రదేశ్, అస్సాం, గుజరాత్, హరియానా, హిమాచలప్రదేశ్, కర్ణాటక, జమ్మూ అండ్ కాశ్మీర్, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, మణిపూర్, మేఘాలయ, పంజాబ్, ఉత్తర ప్రదేశ్, తమిళనాడు, త్రిపుర అండ్ పాండిచేరి మరియు మిజోరాం యిన్ని రాష్ట్రాలకు కలిపి కేంద్ర ప్రభుత్వం రూ. 618 కోట్లు యిస్తే యీ రాష్ట్ర ప్రభుత్వానికి రూ. 180 కోట్లు యిచ్చినారు. కనుక యీ ప్రభుత్వం మీద వివక్షత చూపించలేదు. కర్ణాటకకు ఒకసారి రూ. 32 కోట్లు, ఇంకొకసారి రూ. 62 కోట్లు, ఇంకొకసారి రూ. 59 కోట్లు యిచ్చినారు. మధ్యప్రదేశ్‌కు కూడా మనతోపాటు సమానమైన రాష్ట్రానికి రూ. 11 కోట్లు, రూ. 50 కోట్లు, రూ. 22 కోట్లు కాంగ్రెసు ప్రభుత్వానికి యిచ్చినారు.

రాజస్థాన్‌కు అయితే ఒకసారి రూ. 5 కోట్లు, ఒకసారి రూ. 88 కోట్లు, యింకొక సారి యీ రూ. 88 కోట్లు కలిపి రూ. 142 కోట్లు యిచ్చినారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం పెద్దది అనుకుంటే దీనికి ఒకసారి రూ. 8 కోట్లు, ఒకసారి రూ. 8 కోట్లు, ఒకసారి 57 కోట్లు, యింకొకసారి రూ. 10 కోట్లు మాత్రమే యిచ్చినారు. అంటే కేంద్రం సవతితల్లి ప్రేమ చూపిస్తోందా ? గత మూడు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం రూ. 180 కోట్లు ప్లాన్ అసిస్టెన్స్ తీసుకొని యింతవరకూ ఒక గ్రామమునకు కూడా మంచినీటి సరఫరా చేయలేకపోయింది. ఈనాడు ఎన్నో వర్షాలు పడివాయి. పంటలు కాస్తో కూస్తో పండి వుండవచ్చును. త్రాగడానికి నీరు కటకటగా వుంది. ఈ వర్షాలవల్ల యే ప్రాంతంలోనూ నీటిమట్టం పెరుగుదల కాలేదు. త్రాగీడానికి యిబ్బందిగా వుంది. దీనికి ఎంతో డబ్బు కేటాయించినారు. రూ. 180 కోట్లు 3 సంవత్సరముల నుంచి తీసుకున్నారు. ప్లాన్ అసిస్టెన్స్ క్రింద రూ. 50 కోట్లు తీసుకున్నారు. ఇదంతా ప్రజల డబ్బు. కేంద్రం, రాష్ట్రం డబ్బుకాదు. రాష్ట్రంలో వున్న కరువు ప్రాంతాల అభివృద్ధికి, తుఫాను ప్రాంతాలు అభివృద్ధికి సహాయక చర్యలకు తీసుకున్న దానికి సక్రమంగా వినియోగించాలి. అటువంటిది యెక్కువ యీ రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగించిందా ? మొత్తం తీసుకున్నది రూ. 180 కోట్లు, రూ. 50 కోట్లు దాదాపు రూ. 200 కోట్లు చిల్లర యీ రాష్ట్రం 6 కోట్లమంది ప్రజలకు యేమి చేసిందో చెప్పాలి. ఈ డబ్బును దుర్వినియోగంచేసి యింకా డబ్బు యివ్వాలని అడుకోవాలని చెబుతున్నారు. శాశ్వత నివారణ క్రింద నిధులు యెన్ని ప్రాజక్టులలో ఖర్చు పెట్టకుండా మిగిల్చినారో చదివి వినిపిస్తాను.

శ్రీ ఎ. నరేంద్ర :— అధ్యక్ష ! కాంగ్రెసు వారేమో యిన్ని కోట్లుయిస్తే యీ ప్రభుత్వం ఖర్చుపెట్టలేదని అంటున్నారు. "మేము అంతా ఖర్చు పెడుతున్నాము. మేము చేసిన సేవ యెవరూ చేయలేదు" అని యీ ప్రభుత్వం వారు అంటున్నారు. ప్రజల డబ్బు ఖర్చుపెడుతున్నారంటే అసలు అది యెవరికి అందుతోంది ? సామాన్యులకు అందుతున్నదా, అన్నది అర్థం కాకుండా ఉంది. ఆ డబ్బు యెక్కడికి పోయిందనేది అర్థం కాకుండా వుంది. ప్రజలు సొమ్ము ఖర్చుపెడుతున్నామని ఎవరూ అనడం లేదు. మీరు ఖర్చు పెడుతున్నది ప్రజల సొమ్ము.

డా. ఎమ్. వి. మైసూరారెడ్డి :— నాగార్జునసాగర్‌కు రూ. 2 కోట్లు అడిషినల్ ఔట్‌లే పెట్టుకున్నారు. పోమశిలకు రూ. 2 కోట్లు పెట్టుకున్నారు. కాని యీనాటికి యీ రాష్ట్ర ప్రభుత్వం శాశ్వత నివారణ చర్యలకు ఖర్చు పెట్టిందా ? ఇరిగేషన్ ప్రాజక్టులలో పెచ్చిస్తున్నామని చెప్పి యీ నాటికి మిగులు నిధులు నిలబడినాయని, అది ఒక్కొక్క ప్రాజక్టు గురించి చెబుతాను. నాగార్జునసాగర్‌కు రూ. 20 కోట్లు కేటాయింపు అయితే దానికి అయిన వ్యయం రూ. 11 కోట్లు 80 లక్షలు, ఆ విధంగా వ్యత్యాసం అయితే మరల రూ. 2 కోట్లు కరువు నిధులు క్రింద పెట్టుకున్నారు. అది యెందుకు పెట్టుకున్నారో తెలియదు. ఎవరు పెట్టుకుంటున్నారో తెలియదు. ఈ రాష్ట్రానికి

యేమి చేయాలని పెట్టుకుంటున్నారో తెలియదు. శ్రీ రామసాగర్‌కు రూ. 40 కోట్లలో ఖర్చు ఒకటిన్నర కోట్లు 70 లక్షలు. ఇది అక్టోబరు నాటి కథ చెబుతున్నాను. 31 పర్సంటు మాత్రమే ఖర్చు పెట్టినారు. వంశధార మొదటిదశకు రూ. 2 కోట్ల 50 లక్షలు అయితే రూ. 80 లక్షలు మాత్రమే ఖర్చు పెట్టినారు. వంశధార రెండవ దశకు రూ. 58 కోట్లు అయితే రూ. 10 లక్షలు మాత్రమే ఖర్చు పెట్టినారు. ఆశ్చర్యంగా వుంది. తుంగభద్ర ఎగువ కాలువకు రూ. 10 కోట్లు యిస్తే రూ. 2 కోట్ల 50 లక్షలు మాత్రమే ఖర్చు పెట్టినారు. తెలుగుగంగకు రూ. 85 కోట్లు అయితే దీనికి రూ. 26 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టినారు. సోమశిల ప్రాజక్టుకు రూ. 15 కోట్లు అయితే రూ. 7 కోట్లు ఖర్చు పెట్టి మరల రూ. 2 కోట్లు అడిగినారు. ఏలేరు రిజర్వాయర్‌కు రూ. 76 కోట్లు అయితే రూ. 18 కోట్లు ఖర్చు పెట్టినారు. సోమశిల కుడికాల్వకు రూ. 14 కోట్లు దిగువ ప్రాంతంలో వున్న ప్రాజక్టుకు రూ. 3 కోట్లు ఖర్చు పెట్టినారు. ఇప్పుడు క్లియరెన్స్ రాలేదని అంటున్నారు. అప్పుడు నాగార్జునసాగర్ ప్రాజక్టు, కృష్ణా బేరేజ్, గోదావరి బేరేజ్ శ్రీశైలం ప్రాజక్టు కట్టేప్పుడు క్లియరెన్స్ వచ్చిందా? కాంగ్రెసు ప్రభుత్వం ఆ ప్రాజక్టులకు క్లియరెన్స్ లేకుండా నిర్మించినప్పుడు వీరికి వచ్చిన యిబ్బంది యేమిటి? శాశ్వత కరువు నివారణ చర్యలు చేపట్టలేదు. ఏవీ చేపట్టలేదు. ఊరికే ఒకరిని నిందించి యీ ప్రజలను మభ్య పెట్టేదానికి యీ రాజకీయ తుఫాను గురించి కాకపోతే దేనిని గురించి మాట్లాడుతున్నారు? నిజంగా యీ రాష్ట్ర ప్రజలను ఆదుకోవాలంటే యేమి సహాయక చర్యలు తీసుకోవాలో అది లేకుండా ఊరికే మాట్లాడడం మంచిది కాదు.

శ్రీ ఎం. బి. చౌహాన్ (దేవరకొండ):—ఇది యిష్టాగోష్టా లేక చర్చా అని అడుగుతున్నాను.

శ్రీమతి వరద సరోజ (పెద్దాపురం):— ఐయిటు తుఫానుకంటే మన రాష్ట్రంలో వచ్చిన తుఫాను వివరీతంగా వుంది. మన ఆంధ్రప్రదేశ్ 4 సంవత్సరాలుగా యీ దుర్భిక్షంతో మరొకపైపు వరదలు, తుఫానులతో యెంతో నష్టపడుతూ వచ్చింది. ఈ విషయం రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. ఈ 1986-87 యిటువంటి దుర్భిక్షానికి గురి అయింది. ముఖ్యంగా 18 జిల్లాల్లో 660 మండలాల్లో యీ కరువు చాలా తీవ్రమైన పరిస్థితులలో వుండడం మన రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి దీనికి వెంటనే సహాయం చేయాలని సంకల్పించింది. దీని ఉద్దేశ్యంగానే మన ముఖ్యమంత్రిగారు ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో విస్తృతంగా కరువు మండలాలు చూసి వెంటనే రూ. 20 కోట్లు యీ కరువు పనులకు విడుదల చేయడం జరిగింది. ఆ తర్వాత 15 రోజులలో ఆ రిపోర్టు పంపిస్తే ప్రధానమంత్రిగారు కొన్ని జిల్లాలు చూడడం జరిగింది. తర్వాత వారు దీనికి రూ. 80 కోట్లు ఇవ్వడం జరిగింది. దాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం రూ. 180 కోట్లు అడిగితే వారు కేవలం రూ. 80 కోట్లు మాత్రమే ఇవ్వడం జరిగింది. ముందే రూ. 20 కోట్లు యీ ప్రభుత్వం ఖర్చు పెట్టింది. ఇక్కడ వచ్చిన కరువు గురించి చూస్తే యిటువంటి కరువు మా పెద్దలు కూడా చూడలేదని

చెప్పడం జరిగింది. వర్షాలు వచ్చినా నదులలో త్రాగడానికి నీరు లేదు. ప్రజలు అల్లాడిపోతున్నారు. ఆ సమయంలో మన ముఖ్యమంత్రిగారు అక్కడ పరిస్థితినిచూసి వెంటనే 100 యిరిగేషన్ బావులు త్రవ్వించాలని ఆదేశించినారు. అంతేకాకుండా అక్కడ మూతబడిన యాస్టుకోస్టు సాల్ట్ ఫ్యాక్టరీని తెరిపిస్తే ఉపయోగంగా వుంటుందని దానినికూడ తెరిపించినారు. మైనర్ యిరిగేషన్ ప్రాజక్టులను వారి స్వహస్తాలతో ప్రారంభించడం జరిగింది. ఇటువంటి పనులు జరుగుతూ వున్నప్పుడు కరువు పనులు మొదలు పెట్టడం జరిగినప్పుడు, గోదావరి, నెల్లూరు జిల్లాల్లో తుఫాను ప్రారంభం అయి మా శ్రీకాకుళం జిల్లాకు కూడా వర్షాలు రావడంవల్ల యీ ప్రాంతం దుర్భిక్షానికి గురి అయింది. అందు వల్ల వెంటనే రైతును ఆదుకోవలసిన పరిస్థితి ఏర్పడి వారికి ఎరువులు, విత్తనాలు సబ్సిడీ మీద యివ్వడం జరిగింది. ఇటువంటి పరిస్థితిలో కేంద్ర ప్రభుత్వం యెంతో సహాయం చేయవలసి వుంది. ఇటువంటి నష్టాలు వచ్చి నప్పుడు కేంద్ర ప్రభుత్వం ఆదుకోవలసిన అవసరం యెంతైనా వుంది. కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రిగారు అనేకమార్లు విజ్ఞాపన పత్రాలు 8-00 p.m.
యిచ్చారు. ఒకసారి 586 కోట్ల రూపాయలు కావాలని, మరొకసారి 125 కోట్ల రూపాయలు కావాలని తుఫాను వలన నష్టము వచ్చిందని ఆర్థిక సహాయం చేయమని మన ముఖ్యమంత్రిగారు కోరగా- దీని గురించి ప్రత్యేకమైన సహాయం గురించి కోరగా ఈ దుర్భిక్షానికి 80 కోట్ల రూపాయలు యివ్వడం జరిగింది. ఆ సొమ్ము అయినా మన ప్లాను ఎలోకేషను నుంచి యివ్వడం జరిగింది. దుర్భిక్ష ప్రాంతాలలో సహాయక కార్యక్రమాలు అందించడానికి కేంద్ర ప్రభుత్వము ప్రత్యేకమైన సహాయం చేయడంలేదు. ఇటువంటి పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక సహాయం చేయాలి. ఇటువంటి అనావృష్టి పరిస్థితులు వచ్చినప్పుడు కేంద్రములో ఒక కమిటీ విచారణ చేసి పరిశీలిస్తుంది. ఆ కమిటీలో మన రాష్ట్రము నుంచి ప్రభుత్వముయొక్క అధికారులు కాని, అనధికారులు కాని ఆ కమిటీలో సభ్యులుగా లేరు. మన రాష్ట్రము నుంచి కూడా ఎవరినైనా ఆ కమిటీలోకి సభ్యులుగా తీసుకుని ఉంటే మన రాష్ట్రములోని పరిస్థితులు వారికి వివరించి చెప్పడానికి వీలుగా ఉంటుంది. వారు కనుక సభ్యులుగా ఉంటే మన రాష్ట్రం యొక్క పరిస్థితులు కేంద్రానికి తెలియజేస్తూ ఉంటారు. దురదృష్టవశాత్తూ అటువంటి పరిస్థితి కేంద్ర ప్రభుత్వము కల్పించడం లేదు. కేంద్రములోని కమిటీలో రాష్ట్ర ప్రభుత్వము నుంచి ఎవరూ కమిటీ సభ్యులుగా ఉండడము లేదు. శ్రీకాకుళం జిల్లాలో చాలా నీటివనర్లు ఉన్నాయి. దానికి తగిన ప్రాజెక్టుల నిర్మాణము లేక మా శ్రీకాకుళం జిల్లా చాలా వెనుకబడి ఉంది. వంశధార ప్రాజెక్టు 1990 నాటికి పూర్తి చేస్తామని సంవత్సరానికి 100 కోట్ల రూపాయలు యిస్తామని ఓట్ ఆన్ ఎకౌంట్ చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి గారు శలవిచ్చారు. వంశధార ప్రాజెక్టు గురించి ఒరిస్సా ప్రభుత్వముతో ఒడంబడిక చేసుకుని కేంద్ర ప్రభుత్వానికి వంపడం జరిగింది. ఎందువలనో ఆ ప్రాజెక్టు ఆగిపోయింది. ఆ కారణాలు ఏమిటో మీరే ఆలోచించవలసి ఉంది.

ఎందుకు అనుమతి యివ్వలేదో అనే విషయం మీరే ఆలోచించాలి. వంశధార ప్రాజెక్టు కనుక పూర్తి అయితే 8 జిల్లాలకు ధాన్యము సరఫరా చేసే పరిస్థితి మా శ్రీకాకుళం జిల్లాకు కలుగుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈ ప్రాజెక్టు పూర్తి చేయడానికి కృషి చేయవలసిందిగా కోరుతున్నాను. కేంద్రములో నున్నటువంటి కమిటీ మన రాష్ట్రములోనున్నటువంటి దుర్భిక్ష ప్రాంతాలకు సహాయ కార్యక్రమాలు అందించడానికి ప్రత్యేకమైన ఆర్థిక సహాయం చేయవలసిందిగా కోరుతున్నాను. మంచినీటి సమస్య గురించి చాలా మంది సభ్యులు చెప్పారు. రాష్ట్రములో మంచినీటి సమస్య తీర్చడానికి మంచినీటి బోరింగులు వేస్తున్నారు. అవి సక్రమంగా పని చేయడం లేదు. మా ఏరియాలో కంట్రాక్టరు లోపము వలన మరి ఏమి కారణమో- బోరులు ప్రవ్వడము లేదు. మినీ వాటరు స్కీమ్ను గురించి మూడు సంవత్సరములు నుంచి పనులు జరగడం లేదు. అధికారులు, మంత్రిగారు శ్రద్ధ తీసుకుని మంచినీటి ఎద్దడి తగ్గించాలి. వర్షాలుపడి చెరువులు నిండినవి కాని వాటికి మరమ్మత్తులు చేయాలంటే వెంటనే వీలుకాని పరిస్థితులున్నాయి. కేంద్ర ప్రభుత్వము యిచ్చినటువంటి డబ్బు మార్చి నెలాఖరులోగా ఖర్చు చేయాలనే నిబంధన ఉంది. అట్లాకాకుండా జూను నాటికి పనులు పూర్తి చేయాలని నిబంధన పెడితే బాగుంటుంది. వర్షాలు వలన చెరువులు నిండి ఉంటాయి కాబట్టి మార్చి నెలాఖరులోగా ఎట్లాగు పూర్తి చేయగలుగుతాము. జూను నెల వరకు టైము పెడితే మైనరు ఇరిగేషను ప్రాజెక్టు బాగు చేయడానికి అవకాశం ఏర్పడుతుంది. వీటికి కొంత వ్యవధి యివ్వవలసిందిగా కేంద్రాన్ని కోరుతున్నాను. అవకాశం యిచ్చినందులకు ధన్యవాదాలర్పిస్తూ శలవు తీసుకుంటున్నాను.

(మిస్టర్ డిప్యూటీ స్పీకరు ఇన్ ది ఛైర్)

శ్రీ ఆర్. శ్రీనివాసారెడ్డి:— అధ్యక్షా! 8వ శాసనసభా సమావేశాలలో గత నాలుగు సంవత్సరాలుగా ప్రతి సంవత్సరము చివరి రోజున అర్ధరాత్రి వరకు -అర్ధరాత్రి అంకమ్మ శివాలు- అన్నట్లుగా కరువు గురించి చర్చ చేసుకుంటూ ఉన్నాము. ఈ సారి క్రొత్త పరిణామంతో అంటే 9 మంది కరువు మంత్రులతో ఈ రోజున తీరికగా కూర్చుని కరువు గురించి చర్చించుకుంటున్నాము. గత నాలుగైదు సంవత్సరాలుగా- ఆంధ్రప్రదేశ్‌లో 80 శాతము ఉన్నటువంటి వ్యవసాయదారులు ఈ రాష్ట్రములోని కరువు పరిస్థితులతోను, వాటి దయాదాక్షిణ్యాలతోను బ్రతికే పరిస్థితి, దుర్గతి కలుగుతూంది. రాష్ట్రములో 294 మంది శాసనసభ్యులము ఉన్నాము. ప్రతి సంవత్సరము మన రాష్ట్రములో వరద పరిస్థితులు ఏర్పడుతున్నాయి. దురదృష్టకరమైన పరిస్థితి యిది. ఎప్పటికప్పుడు మనం ఈ కరువు పరిస్థితిపై ఆషామాషిగా చర్చించడం, దాని గురించి చిత్తరపోయే పరిస్థితి ఏర్పడడం జరుగుతున్నది. కాని యిక్కడ విషయం ఏమిటంటే ఈ చర్చ జరుగుతున్నప్పుడు అటువారు ఏవో వివరణలు యివ్వడం, యిటు వారు కొన్ని వివరణలు యివ్వడం, ప్రజలకి

బెంచెస్ నుంచి ఏవో వివరణలు యివ్వడం యివి అన్నీ చూస్తూ కూర్చోవడం- మేము స్థబ్దతగా ఉండవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. కరువు ప్రాంతాలలోని ప్రజలు అవహేళన చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఏమి సహాయం చేయడం లేదు అనేది క్షమించరాని విషయం. ఒకసారి ముఖ్యమంత్రి గారు అన్నట్లు నాకు జ్ఞాపకం. కేంద్ర ప్రభుత్వము డబ్బు యివ్వకపోతే- నా తెలుగు సోదరుల గురించి జోలిపట్టి భిక్షమెత్తి అయినా సరే, దొంగతనము చేసైనా సరే సంపాదిస్తాను, అని అన్నారు. దొంగతనము చేయనవసరం లేదు, భిక్షమెత్తనవసరంలేదు. కేంద్ర ప్రభుత్వము నిమ్మకు నీరు ఎత్తినట్లు కూర్చొనడం అనే విషయం చాలా గర్హించదగ్గ విషయం. మనం అంతా కలసి వెళ్ళి ఢిల్లీ లో ధర్నా చేద్దాము. పార్లమెంటును ముట్టడి చేద్దాము. మేము ఈ విషయంలో చెబితే అధికారపక్షము స్పందన కాలేదు. వారే ప్రకటనలు చేయడం, కేంద్రాన్ని దుయ్యబట్టడం జరుగుతూ ఉంది. కేంద్రము ఆర్థిక సహాయం చేయాలి. కేంద్ర ప్రభుత్వము యివ్వకపోవడం అనేది క్షమించరానటువంటి విషయం. మనము చేసిన వాగ్దానాలకు ఇవి పూర్తిగా విరుద్ధమైనవిగా వున్నాయి. కరువు మీద తమ తమ రాజకీయాల పాళిబల్యాన్ని పెంచుకోవడం విచారకరమైన విషయం. కేంద్రం ఏమీ యివ్వడం లేదు. నిధులు లేకపోతే దానికి తగిన పోరాటము చేసే పద్ధతిని అధికార పక్షము ఎంచుకోవడం లేదు. నిధులు లేవు వాస్తవమే. కాని నిధులు లేవన్న మాట వాస్తవము కాదని మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వము తాను అనుకొన్న పనిని ఖచ్చితంగా చేసి తీరుతుందనే విషయాన్ని తెలియ జేస్తున్నాను. ఈ సందర్భంగా ఒకటి తెలియజేస్తున్నాను. గత సంవత్సరం సారా బాటలింగ్ కొరకు 45 కోట్ల రూపాయలు యుద్ధ ప్రాతిపదిక మీద సంవత్సరము లోపల ఖర్చు చేయటం జరిగింది. పదికోట్ల రూపాయలు ట్యాంక్‌బండ్ వెడల్పు, బుద్ధ పూర్ణిమ, ఇంకా పది కోట్లు డిస్నిల్యాండ్ కోనము ప్రయత్నము చేస్తున్నారు. కనుక వారు అనుకొన్న దాన్ని ఖచ్చితంగా చేయగలుగుతారు. ఈ 45-75 కోట్ల రూపాయలు కరువువాత పడిన ప్రజలను ఆదుకోడానికి సరిపోదా ? మీరు ఖర్చు చేసిన దానికి ఈ ప్రజలకు ఏమి సమాధానము చెబుతారు? ఇది క్షమించరాని విషయం. ఇక్కడున్న కరువును పరిహాసం చేసినట్లవుతుంది. మనము ఆత్మవంచన కొరకు కేంద్రప్రభుత్వము యివ్వడం లేదనేమాటసామాన్యప్రజలు నమ్మరు. అవాస్తవాన్ని వాస్తవమని నమ్మించడం పొరపాటు. అవి కూడా అవసరమే ఎప్పుడు ? మన రాష్ట్రము సుభిక్షంగావున్నప్పుడు. దానివిషయంలోమేమేమీపక్షపాతంకాదు. మనరాష్ట్రము విపత్కర పరిస్థితులలో వున్నప్పుడు, ఇటువంటి కార్యక్రమాలు పెట్టవలసిన ఆవశ్యకత లేదని నొక్కి చెబుతున్నాను. మండల్ ఎలెక్షన్స్ సందర్భంగా కరువు జిల్లాలు వర్యటించిన సందర్భములో అనేక జిల్లాలలో కోట్లాది రూపాయలు ప్రకటించడం జరిగింది. మా మెదక్ జిల్లాకు 3 కోట్లు ప్రకటించారు; గత సంవత్సరంలో కరువు కిందట. అయితే మరల, ఎ. పి. ఎస్. ఐ. డి. సి.; ఎ. పి. ఎస్. ఇ. ఆర్. ఐ. సి; క్రింద కోటి రూపాయలు వాపసు

తీసుకొన్నారు. ఇది ఎంతవరకు సమంజసము ? చెప్పడం 3 కోట్లు, తిరిగి కోటి రూపాయలు వాపసు తీసుకోవడం. ఎ. పి. ఎస్. ఇ. డి. సి. గాని, ఎ. పి. ఎస్. ఇ. ఆర్. ఐ. సి. క్రింద గాని ఇన్వెల్ బోర్స్ భూమి మీదున్న సర్వేసు బోర్స్ వేసినట్లయితే, కరువు ప్రాంతాలయిన తెలంగాణా, రాయల సీమకు వరప్రసాదమైన కార్యక్రమంగా వుంటుంది. దాన్ని నిర్లక్ష్యము చేస్తూ యిచ్చిన డబ్బు కోటి రూపాయలు వాపసు తీసుకొన్నారు. చిత్తశుద్ధి ఎంత వరకుందని అడుగుతున్నాను. కేవలం మాటలతో మభ్యపెట్టడం, తిమ్మిని భమ్మిగా, భమ్మిని తిమ్మిగా చేసి — "తమలపాకు ఒకటంటే, నే తలుపు చెక్క రెండంటాను" అన్నట్లుగా అటు కాంగ్రెసు వారు, ఇటు మీరుఒకరిమీద మరొకరు తమ బాధ్యతలను విస్మరించి, ఆరోపణలు చేసుకోవడం, మరొకరి మీద ఆ బాధ్యతను రుద్దడం — ఈ విధానాన్ని మార్చు కోవలసిన పరిస్థితి ఈ ప్రభుత్వం మీదుందని సవినయంగా మనవి చేస్తున్నాను. ఇదొకటే కాదు. ఎన్నో ఆశలతో ఎన్నో ఆశయాలతో ముందుకు వచ్చిన మిమ్ములను ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు 30 సంవత్సరాలుగా వుంటున్న కాంగ్రెసును ఓడించి, మీకు పట్టము కట్టారు. అయితే ఇలాంటి మాటలను చెప్పుకోడానికి కాదు. ఏదేమైనా, మన హక్కులను తెస్తారని అనుకొన్నాము. అవన్ని లేకపోవడంవల్ల ఎన్ను కొన్న ప్రజలకు తీరని ద్రోహము చేసినట్లు కనిపిస్తున్నది. ఈనాడు రైతాంగము కరువు, పరదలతో గిలగిలలాడుతూ వుంటే, ప్రభుత్వము విలాసవంతమైన వాటికి ఖర్చు చేస్తున్నారు.

శాశ్వతంగా కరువును ఎదుర్కొవలసిన పరిస్థితి వుంటే, ఎప్పుడూ కరువు రాగానే 'మంచి నీటి కొరకు గడ్డపార, చెంబు పట్టుకొనే' పరిస్థితి ఈప్రభుత్వము కలుగజేయడం దురదృష్టకరం. బావులలో నీటి మట్టము తగ్గిపోయి, చెరువులలో, కుంటలలో నీరు లేక — జక్కా వెంకయ్యగారు మొన్న చెప్పారు — ఎన్నో సంవత్సరాల నుండి వున్న చెరువులకు నిజాంకాలంలో కూడా రెవిన్యూ రిజర్వేషన్ అనిచెప్పి, యాన్యువల్ మెయింటెనెన్స్ క్రింద కొంత డబ్బు పెడతారు. దురదృష్ట వశాత్తు సంవత్సరాలు గడచినా యాన్యువల్ ఎమౌంటు లేదు. చెరువులు, కుంటల మీద పూర్తిగా ఆధారపడిన తెలంగాణా, రాయలసీమ—ఎపుడయినా పెద్ద వర్షము వస్తే చెరువులు తెగి, తిరిగి వాటిని పూడ్చుకోడానికి నిధులులేక నానా బాధలు పడే పరిస్థితి వుంది. కరువు పరిస్థితిపై దూరదృష్టి లేదు. ఇపుడు 18 జిల్లాలలో కరువు ప్రకటించారు. కరువును కొలిచే విధానము ఏ విధంగా వుందంటే పురాతన నిజాం కాలంలోని పద్ధతిని కొనసాగిస్తున్నారు. పంట పండినా విత్తనాలు మొలకలెత్తేటప్పుడు 500 మి. మీ. నీరుపెట్టి, 2 నెలల నాటికి యింకో 200 మి. మీ. నీరు వస్తే, ఈ రెండు నెలల మధ్య కాలంలో ఈ వత్తిడికి మెట్ట పైరు వుంటుందా ? అది అసాధ్యం. రికార్డులో అధికారుల లెక్కప్రకారం అంతా సుభిక్షమని లెక్క వేస్తూ వుంటారు.ఇది దురదృష్టకరమైన విధానము. శాస్త్రీయ విధానముతో కరువును కొలవాలి. కేంద్ర బృందము రావాలని అంటాము. వాస్తవమే. మనము

కూడా రాష్ట్ర స్థాయి నుండి కిందిస్థాయిలోని జిల్లాలకు అదే విధానమును చెబుతున్నాము. మనము మార్గదర్శకంగా వుండాలి. మనము చేపట్టే కొత్త కార్యక్రమం ఎప్పుడూ కనిపించడం లేదు. ఒకరిని అనే ముందు మనము సరిచేసుకోవలసిన అవసరం వుంది. ఒక ప్లాన్డుగా చెరువులను, కుంటలను మరమ్మత్తు చేసి, చెక్ డ్యాంలను నిర్మించి, దాదాపు భూగర్భ జలాలను వెలికి తీసే బాధ్యత కేంద్రము మీద, రాష్ట్రం మీదుంది.

మంచి నీరుకు వచ్చినట్లయితే ఒక్కొక్కక్క బోర్—ఒక్కొక్కక్క నియోజక వర్గములో 1000–1200 బోర్లు వున్నాయి. బోర్స్ లేనిచోట బోర్స్ వేయడం ఒక కార్యక్రమం — వున్నవాటిని సక్రమంగా నియంత్రణ చేసి, నడిపించ వలసిన పరిస్థితి ఈ యంత్రాంగములో లేదు. 2–3 మండలాలకు ఒక మెకానిక్‌ని వేస్తే అతను ఎక్కడికిపోతాడోఏమోతెలియదు. బోర్ చెడిపోయింది అంటే కష్టము. కొత్త బోర్ అయినా వేయవచ్చు గాని చెడిపోయిందంటే రిపేర్ చేయడం సాధ్యము కాదు. చిన్న చిన్న గ్రామాలలో ఇటువంటి పరిస్థితిని ఎదుర్కోవలసిన అవసరం వుంది. దానికి ఖచ్చితమైన ఒక నిర్ణయం తీసుకొని ఒక ప్రత్యేకమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలి. విద్యాసాగరరావు గారు ఇదివరకే చెప్పారు. మొదటి పద్ధతి, 2వ పద్ధతి, 3వ పద్ధతి కింద కేంద్రము వివిధ పద్ధుల కింద కోట్లాది రూపాయలు మంచినీరు కొరకు ఇస్తున్నది. దానిని ప్రత్యేకమైన వ్యవస్థ ద్వారా గ్రామాలలో చెడిపోయిన బోర్స్‌ను బాగుచేయడానికి ఉపయోగించవలసిన అవసరంఎంతయినా వుంది.

నీటి మట్టము తగ్గటంవల్ల, వ్యవసాయానికి ఇన్వెల్ బోర్స్ అత్యవసర మైంది. మధ్య, చిన్న, సన్నకారు రైతులందరకు ఇన్వెల్ బోర్స్ వేయాలి. అది మంచి కార్యక్రమం. శాశ్వతంగా కొంతవరకు కరువును తట్టుకొంటుంది. సర్వేసు బోర్స్ హరిజన, గిరిజన పర్గాల వారికి పెద్దెత్తున వేయవలెను. ఈ విధంగా కొంతవరకు కరువును తట్టుకోవలెను.

కరువు విషయంలో అనేక అవకతవకలు జరిగాయి. మెదక్‌లోనే కాదు. మెట్ట వంట సర్వనాశనం అయిపోయింది. కొద్దో గొప్పో వస్తే అవి అకాల వర్షం రావడంవల్ల, మురిగిపోవడం, ధాన్యం రంగు పోవడం, గండ్లు చెడి పోవడం, ఇలాంటి పనులు జరిగాయి. మిగతా జిల్లాలను కరువు కింద పరికటించి, కేంద్రం నుండి డబ్బును తెప్పించవలసినబాధ్యత మనది. కేంద్రం ఇవ్వడం లేదని అంటే అది వారి సొమ్ము కాదు. మీరు ఇస్తున్నారంటే అది మీ సొమ్ము కాదు. కేంద్రం ఇస్తున్నదంటే అది కేంద్రం సొమ్ము కాదు. ఆమాటకు వస్తే ముఖ్యమంత్రిగారు ఆవేశంగా అంటారు. "ఎవడబ్బ సొమ్ము" అని అంటారు. అది ఎవడబ్బ సొమ్ము కాదు. అది ప్రజల యొక్క సొమ్ము. అయి వున్న కాంగ్రెసువాదులు కాదు ఫండ్సు తెచ్చేది. మీరు వారిని అనడం అసందర్భం, అనుచితం అని మీ ద్వారా మనవి చేస్తున్నాను. మీరు చేసేది చేసినప్పుడు అవసరమైనప్పుడు వారు రాను అంటే వారిని ఆరుకోట్ల మంది ప్రజలే చూస్తారు.

శ్రీ ఎ. మహీపాల్ రెడ్డి :— కరువు వచ్చినప్పుడు కొంతమందికి బాధ ఉంటుంది కొంతమంది సంతోషిస్తారు అని గౌరవ సభ్యులు అన్నారు. బాధ ఉండేవారిని గురించి చెప్పారు. కాని సంతోషపడే వారిని గూర్చి చెప్పలేదు.

శ్రీ ఆర్. శ్రీనివాసరెడ్డి :— కంట్రాక్టర్లు, ఇంజనీర్లు, ప్రభుత్వంలోవున్న వారు అందరు.

శ్రీ ఎం. బి. చౌహాన్ :— అధ్యక్షా! నేను శాశ్వతంగా కరువుకు గురిఅయ్యే ప్రాంతము దేవరకొండ నియోజకవర్గపు ప్రజాప్రతినిధిగా నేను నా బాధను తెల్పుకుందామనుకుంటే చివరకు అయినా నన్ను కరుణించి నాకు అవకాశం ఇచ్చినందుకు హర్షిస్తున్నాను. ఇక ఈ నోటు ప్రకారం కూడ మన ఆర్థిక శాఖామాత్యులు ఇక్కడ ఇచ్చిన వివరణ ప్రకారం 18 జిల్లాలలో 671 మండలాలు కరువువాత పడ్డాయి. దానికి గురి అయిన జనం 36,44,000 అని ఇచ్చారు. కాని కరీంనగర్ జిల్లా కలెక్టరు, కరీంనగర్ జిల్లా కరువుకు వాత బడింది అని రిప్రజెంటు చేశారు. మన ముఖ్యమంత్రిగారు ప్రజా సదస్సులు పెట్టినప్పుడు అక్కడ శాసనసభ్యులు అందరికి హామీ ఇచ్చి వచ్చారు. అక్కడ ప్రజలందరికి హామీ ఇచ్చారు. మరి ఆ 18తో సంతృప్తి పడ్డారు మన ఆర్థిక మంత్రివర్యులు. దీన్ని ఎందుకు ఇన్‌క్లూడ్ చేయలేదు. ఈవేళ యావత్తు రాష్ట్రంలో మంచి నీరు లేక మొన్నటిదాక ఈ మూడు తుఫానులకన్న ముందు రాష్ట్రంలో మంచి నీళ్లు లేక అలమటిస్తూ ఉంటే ఆ మూడు తుఫానులు వచ్చి ఈ రాష్ట్రంలో ఉన్న రెండు మూడు జిల్లాలు అంతా గోదావరి, కృష్ణ నదులను తీసుకువెళ్లి బంగాళాఖాతంలో కలిపివేస్తే ఆ తుఫానులకు వారు గురి అయితే ఏదో బారాణా నష్టమైతే చారాణా లాభం కలిగినట్టుగా ఈ తెలంగాణా రాయలసీమ ప్రాంతంలో తుఫానువల్ల కొత్త అక్కడక్కడ నీళ్లు కనిపిస్తున్నాయి. ఇలాంటి చర్చ జరుగుతున్న ఈ సందర్భంలో మన గౌరవ ముఖ్యమంత్రిగారు సభలో లేకపోవడం విచారకరం. తొమ్మిదిమంది గౌరవ శాసన సభ్యులు పాలకపార్టీకి సంబంధించిన తొమ్మిది మంది కరువు మంత్రులు అయ్యారు. ఆ 9 మందికి కరువు తీరింది గాని రాష్ట్ర ప్రజలకు కరువు తీరలేదు అని మీ ద్వారా నేను ఆర్థిక శాఖామాత్యుల వారి దృష్టికి తెస్తున్నాను. ఇక అసలైన విషయం అధ్యక్షా! ఈ కరువుకు గురి అయిన ప్రాంతాలు, ఈ నోటులో ఏమి ఇచ్చారు అంటే కేంద్ర అధికారులు వచ్చి పోయారు. ముఖ్యమంత్రిగారు పర్యటించారు. ప్రయిమ్ మినిష్టరుగారు హెలికాప్టరులో తిరిగారు. జీప్‌లో తిరిగారని ఆ వక్షంవారు అంటున్నారు. ఇవి అన్ని చెప్పారుగాని ఈ రాష్ట్రంలో ఈ వేళ ఏయే ప్రాంతాలకు కేంద్రం నుంచి వచ్చినది ఇంతా అంటూ చూపించారు, ఆర్. ఎల్. జి. పి. అంతా మొత్తం కేంద్రం నొమ్మే. ఇక ఎస్. ఆర్. ఇ. పి. మొత్తం మనం పగం, కేంద్రం సగం. ఈ రెండు వివరణలు మాత్రమే చూపించారు. ఇంక ఏ వివరణ చూపించబడలేదు. అది కూడా మంచినీటి కోసము చాలా తక్కువగా ఇచ్చారు. ఒకటి మాత్రం వివరణ ఇచ్చారు. ఆ మంచి నీటి కోసము వివరణలో వీరి

అంకెల గారడి ప్రకారంగా గ్రామీణ ప్రాంతాలకు పట్టణ ప్రాంతాలకు 15 కోట్ల 65 లక్షలు అని చూపించారు. అధ్యక్షా! ఈ వేళ మా ప్రాంతం ఒక్క దేవరకొండ అని చెప్పను, మహబూబ్‌నగర్, తెలంగాణాలో చాల చోట్ల రాయలసీమలో, హైదరాబాదు నగరంలో తుఫాను రాకుంటే మన అసెంబ్లీలో ఈ వేళ హాయిగా ఇంత కూల్‌గా ఉండేవారము కాదు. మన క్వార్టర్సులో నీరు వచ్చేది కాదు. అదృష్టవశాత్తు తుఫాను వచ్చింది. మంచినీటి సమస్యను గురించి ఒక మాట చెప్పి తరువాత కరువు నిధులకు వస్తాను. ఈ మంచినీటిని గురించి గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు 8వ మే 7వ తారీకు రోజున మా దేవరకొండ పట్టణంలో పెద్ద బహిరంగ సభలో బ్రహ్మాండంగా ఏమి అన్నారు అంటే "మీ నల్గొండ ప్రక్క నుంచి శ్రీశైలము జలాలు వచ్చి మీరు మంచినీళ్లు త్రాగే వరకు నేను అడుగుపెట్టను." అని నేను చాలా సంతోషించాను. నా ప్రజలు సంతోషించారు. కాని శ్రీశైలము లెఫ్టు కెనాలు గతి ఏమి పట్టిందో ఉదయం క్వశ్చన్ అవరులో వచ్చింది. ఇక అధ్యక్షా! గత సంవత్సరం మన గౌరవ ముఖ్యమంత్రిగారు నాగార్జునసాగర్ వచ్చారు. వచ్చి కరువు నిధుల కోసము అని మంచినీటి కోసముఅని కూడా ఎ.పి.ఎన్.ఆర్.ఐ.సి, ఎ.పి.ఐ.డిసి. ఈ బోర్డ కోసము మీరు శాసనసభ్యులు అంతా 25, 25 ఇవ్వండి మా గౌరవ జిల్లా మంత్రివర్యులు జానారెడ్డిగారు అక్కడే ఉన్నారు. అక్కడ ప్లానింగు బోర్డు ఛైర్మన్. వారు ఇవ్వమంటే నేను గంపెడు ఆశతో 15 ఐ.డి.సి. బోరులకు 30 ఎన్. సి. ఇన్‌వెల్ బోరులకు 30, పాస్కాకి 35 ఇవ్వమంటే ఇచ్చాను. అధ్యక్షా! అధికారుల దగ్గరకుపోతే మండల ఎన్నికలకంటే ముందు ఫిబ్రవరిలో నిధులు ఇట్లా వచ్చినాయి అట్లా పోయినాయి అన్నారు. మళ్లీ పంపించమని మాకు ఫోను వచ్చినది, వాపసు పంపాము అన్నారు. ఇప్పటిదాకా అవి ఇవ్వలేదు. కరువు నిధులు అవి. ఆ రోజు భోగి పండుగ. దీపావళి కంటే ముందు రోజు. ఆ రోజు ముఖ్యమంత్రిగారు ఏమి అన్నారు అంటే "పర్వదినాన ఆడబడుచులు వచ్చారు, ఊరికే ఉత్తచేతులతో పంపించడం సవ్యంకాదు అని." బ్రహ్మాండముగా మేము సంతోషించాము. మా ప్రజలు సంతోషించారు. కాని నిధులు మాత్రం మా చేతిలో ముందు పెడితే జేబులో పెట్టుకుంటే మేము తిరుగు ముఖము చూపించే వరకు జేబులు కత్తిరించినట్లుగా రాష్ట్ర ప్రభుత్వము మళ్లీ వాపసు తీసుకున్నది. కాబట్టి ఏ విధంగా కేటాయింపులు చేసిందో మన రాష్ట్ర ప్రభుత్వము ఏ విధంగా అమలు చేసిందో చూడండి అధ్యక్షా! ఇక ఈ వేళ మంచి నీళ్ళు లేక పశుగ్రాసం లేక....

శ్రీ ఎ. మహీపాల్‌రెడ్డి :— గౌరవ సభ్యులు ముఖ్యమంత్రిగారిని అపహాస్యంచేసే ధోరణిలో మాట్లాడడం బాగాలేదు. ఈ సభలో ఏ సభ్యుడు కూడా ఇంకో సభ్యుడిని గురించి ఆ విధంగా మాట్లాడడం చేయడం అయితే అదే మేము కూడా మొదలు పెడతాము అని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. బి. చౌహాన్ :— అధ్యక్షా! నేను మన గౌరవ ముఖ్యమంత్రి గారు ఎట్లా వాగ్దానం ఇచ్చారో అని చెప్పాను గాని మరి ఏమీ కాదు.

8-30 p.m. ప్రభుత్వం పశువుల గ్రాసం మండలానికి ఒక లారీ చొప్పున యిస్తున్నారు. మండలానికి 20 గ్రామ పంచాయితీలు ఉంటే వాటికి యీ లారీ పశు గ్రాసం పంపితే గడ్డిపోచకూడా రాదు. అట్లాగే కరువు ప్రాంతాలలో మంచినీటి సమస్యను పరిష్కరించడానికి ఏమీ చర్యలు తీసుకోవడం లేదు. మా ప్రాంతం శాశ్వతంగా కరువుకు గురి అయ్యే ప్రాంతం. అటువంటి పరిస్థితులలో శ్రీశైలం లెఫ్ట్ కెనాల్‌ను పూర్తి చేయడం లేదు. ఈ లోయరు మానేరు డామ్ కడితే లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద 2 లక్షల ఎకరాలకు వరంగల్, కరీంనగర్ ప్రాంతములలో సస్యశ్యామలం చేసే ప్రాజెక్టు అది. శ్రీశైలం ప్రాజెక్టుకు హెడ్ రెగ్యులేటర్ కట్టే విషయంలో ఉదయం ప్రశ్నోత్తరాల సమయంలో ప్రస్తావనకు వచ్చింది. నాకు టైము యివ్వలేదు. కాని ప్రభుత్వం శ్రీశైలంకు మూడు కోట్ల రూపాయలు కేటాయిస్తే డబ్బు విడుదల చేసింది కోటి రూపాయలు. అందులో 30 లక్షల రూపాయలు మాత్రమే ఖర్చు చేసారు. ప్రధాన మంత్రిగారు విమానంలో వచ్చారు, జీపులలో తిరిగారు. అట్లాగే కేంద్ర బృందాలు వస్తున్నాయి. కాని పనులు ఏమీ జరగడం లేదు. కాని ప్రభుత్వం యిచ్చే వివరణలో బ్రహ్మాండంగా మంచినీరు పథకాలు అమలు చేస్తున్నట్లు ఉంది. ముఖ్యమంత్రిగారు మా జిల్లాకు స్పెషల్ జనరల్ బాడీ మీటింగు పెట్టి వచ్చినారు. అప్పుడు దేవరకొండ నియోజకవర్గం ప్రజలకు నగ భాగానికి నీరు అందించే డిండి ప్రాజెక్టుకు షట్టర్లు కట్టడానికి 3 అడుగుల షట్టర్లుకు 5 లక్షల రూపాయలు కేటాయించామన్నారు. తరువాత నేను ఇరిగేషన్ మంత్రిగారిని ఆ ప్రాజెక్టుకు షట్టర్లు కట్టడం విషయంలో అడిగితే ముఖ్యమంత్రి గారి వెంట వెళ్లిన ప్రసాదు యిచ్చిన నోట్‌లో డిండి ప్రాజెక్టు గురించి లేదన్నారు. ఈ పరిస్థితులలో నేను జిల్లాలో ప్రజలకు ఏమి చెప్పాలి. మా జిల్లాకు సంబంధించిన మంత్రివర్యులు యీ విషయంలో ఏమి చెబుతారో నాకు తెలియదు. రాష్ట్రంలో మూడుసార్లు తుఫానులు వచ్చాయి. అప్పుడు తుఫానులో చచ్చినవారికి కూలీలేని వారికి 500 రూపాయలు, 200 రూపాయలు చొప్పున యిచ్చామని అన్నారు. ఇళ్ళు కూలిపోతే కట్టుకోవడానికి 500 రూపాయలు యిచ్చామన్నారు. ఇళ్లు కట్టుకోవడానికి ఆ 500 రూపాయలు సరిపోతాయా? ఇక గోదావరి వరదలలో పోలవరం నియోజకవర్గంలో గత సంవత్సరం ఇసుక మేటవేసింది. నేను వెళ్లి చూసి వచ్చాను. కాని ప్రభుత్వం ఆ ఇసుక మేటలను తీయించలేదు. గోదావరి వరదలవల్ల అక్కడ ప్రాంతం అంతా ఎడారిలాగా తయారు అయింది. వరంగల్ జిల్లా, ఏటూరు నాగారంలో కూడా గోదావరి వరదలకు యిసుక మేటలు వేసినపుడు వాటిని కూడా ప్రభుత్వం తీయించలేదు. కాని యీ తుఫాను పనులకు ఎపుడూ కేంద్రం డబ్బు యివ్వడం లేదని ఆ పార్టీవారిని యీ పార్టీవారు, యీ పార్టీవారిని ఆ పార్టీవారూ నిందించుకుంటున్నారు. అసలు పనులు ఏమీ జరగడంలేదు. ఇప్పుడు యీ సైక్లోన్, అనావృష్టి విషయాల మీద వివరణ యిచ్చినపుడు

అవి అసంపూర్తిగా ఉన్నాయి. అన్ పార్లమెంటరీ అనకుండా ఉంటే ఆ లెక్కలు *** రిపోర్టుగా యిచ్చారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— అలా అనకుండా సత్యదూరం అనే పదం వాడవచ్చును.

శ్రీ ఎం. బి. చౌహాన్ :— ఇపుడు కరువు ప్రాంతాలు తెలంగాణా రాయలసీమ ప్రాంతాలకు మంచినీటి కోసము 15 కోట్ల 65 లక్షల రూపాయలు కేటాయించారు. ఎన్నడో ఒక అధికారి ప్రాబ్లమాటిక్ విలేజ్‌గా గుర్తిస్తే దానికే మంచినీటి పథకాలకు డబ్బు యిస్తున్నారు. అట్లా కాకుండా మంచినీటి కొరత వున్న అన్ని ప్రాంతాలకు నిధులు కేటాయించాలి. ఇట్లా మంచినీటికి నిధులు కేటాయించకపోతే వ్యవసాయ కార్మికులు, బీద ప్రజానీకం గ్రామ ప్రాంతాల నుంచి పలస వెళ్లిపోతారు. అట్లాగే పశుగ్రాసం సప్లయి విషయంలో మండలానికి కోటి రూపాయలు చొప్పున అయినా కేటాయించాలి. లేకపోతే పశువులు ఒక్కటీ గ్రామ ప్రాంతాలలో కనిపించవు. మహబూబ్‌నగర్ రోడ్డుపైన లారీలను చూస్తే ఆవులు, గేదెలు, గొర్రెలుతో సిటీకి వస్తున్నాయి. అట్లా ఎందుకు తీసుకువస్తున్నారంటే ఆ పశువులను కోతకు తీసుకువస్తున్నారు. ఇటువంటి పరిస్థితులు పోవాలి. ఇక కమర్షియల్ బ్యాంకులు, సహకార సంఘాలు రైతులకు అప్పులు యిచ్చినారు. ఇదివరకు మార్చి నెల లోపల 31వ తేదీ వరకు ఉన్నవాటికి రుణాలకు వడ్డీ మాఫీ చేశారు. కాని 1988 మార్చి వరకూ ఆ గడువును పొడిగించాలి. వీలైతే రైతులు తీసుకున్న రుణాలను మొత్తం మాఫీ చేయాలి. తెలంగాణా అంతటా చెరువులలో నీరు యిపుడు కురిసిన వర్షాలకు నిండాయని మంత్రిగారు అనవచ్చును. కాని ఆ నీరు సకాలంలో రాలేదు. పడిన వర్షము నీరువల్ల పశువులు త్రాగడానికి నీరు మాత్రం సరిపోతుంది. అందులో కొంత నీరు కూడా ఎవాపరేట్ అయిపోతుంది. రెండవ పంటకు పరిపోయే నీరు ఏ ప్రాజెక్టు క్రింద చెరువులలో, కుంటలలో లేదు. అందువల్ల రైతులకు యిచ్చిన రుణాలను మాఫీ చేయాలని కోరుతున్నాను. అట్లా వీలుకాని పక్షంలో కనీసం మార్చి నెల 31వ తేదీ 1988 సంవత్సరం వరకూ వడ్డీని మాఫీ చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— టైం లిమిట్ మనం పెట్టుకొన్నది కాదు. కేంద్రప్రభుత్వం వారు సీలింగ్ పెడుతూ టైం లిమిట్ కూడా పెట్టారు. టైంను మార్చుకొనే అధికారం మనకు లేదు.

శ్రీ యం. బి. చౌహాన్ :— ఇక కరువు వాత పడిన ప్రాంతాలలోని కాలేజీ విద్యార్థుల వద్ద గతంలో వసూలు చేసిన ఫీజులు వాపస్ ఇస్తామని మంత్రిగారు చెబితే, జి. ఓ. లు ఇస్తే వాటిని చూసి సంబరపడుతున్నామేకాని కాలేజీ విద్యార్థుల గోళ్లూడగొట్టి ఫీజులు వసూలు చేస్తున్నారు. తక్షణమే కరువు ప్రాంతాల విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేయరాదని ప్రభుత్వం

*** expunged as ordered by the Chair.

ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ నేను అడిగిన ప్రశ్నలకు మంత్రిగారిచే సమాధానం ఇప్పించాలని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి :— అధ్యక్షా! కరువు సమస్యపై ప్రభుత్వానికి ఎంత శ్రద్ధ ఉందో గత మూడు రోజులుగా చర్చ ఏ విధంగా జరుగుతుందో చూస్తే తెలుస్తుంది.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— శ్రద్ధ వున్నది కనుకనే మూడు రోజుల నుంచి ఓపికగా వింటున్నాము.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి :— కరువుకు మీరు ప్రాధాన్యత ఇవ్వడంలేదు. బిల్స్‌కు ప్రాధాన్యత ఇస్తున్నారు. కరువు గురించి చర్చించాలని మేము బి. ఏ. సి. లో చెప్పాము. ఒకవైపు ప్రజలు కరువువల్ల ఇబ్బంది పడుతుంటే ప్రజల ఇబ్బందులను గురించి చర్చించకపోతే అసెంబ్లీ ఎందుకు, పార్లమెంట్ ఎందుకు: కరువు గురించి చర్చించడానికే సమావేశాలు ఏర్పాటు చేసారను కొన్నాము అని చెపితే మార్నింగ్ టైంలో కరువు గురించి చర్చిద్దామని కమిటీలో ఒప్పుకొన్నారు. దీని గురించి ఒక రోజు చర్చించి పూర్తిచేయకుండా మళ్ళీ మరునటి రోజు చర్చించడం- ఇట్లా మూడు రోజులనుంచి జరుగుతోంది. గత 3, 4 సమావేశాలనుంచి చూస్తున్నాం, ఎప్పుడు కరువు విషయం చర్చించినా అర్ధరాత్రే చర్చించడం అవుతోంది. కరువు గురించి చర్చించడానికి ప్రత్యేకమైన సమావేశం ఏర్పాటు చేయాలంటే ప్రభుత్వం ఎప్పుడూ చొరవ తీసుకోలేదు. ప్రతిపక్షాలు పట్టిడి చేస్తే అందుకు ఒప్పుకోవడం ఏదో చర్చించడం, మంత్రిగారు ఏదో సమాధానం ఇవ్వడం-అందరం ఇళ్ళకు వెళ్ళిపోవడం జరుగుతోంది. అంతేతప్ప దీనికి ఇవ్వవలసినంత ప్రాధాన్యత ఇవ్వకపోవడం చాలా బాధాకరమైన విషయం. 18 జిల్లాలలోని 600 మండలాలలో కరువుతో బాధపడుతోంటే- రాయలసీమ, తెలంగాణా ప్రాంతాల ప్రజలు కరువుతో బాధపడుతోంటే, కోస్తా జిల్లాలో పరుసగా మూడుసార్లు తుఫాన్లు వచ్చి ప్రజలు బాధపడుతోంటే దీనిని చాలా తీవ్రమైన సమస్యగా చూడవలసిన అవసరం ఉంది. ఈ సమస్యను కేంద్ర ప్రభుత్వంతో ముడిపెట్టి కేంద్ర ప్రభుత్వం సహాయం చేయడంలేదని అంటే సరిపోదు. కేంద్రంలో ఈరోజు కాంగ్రెస్-ఐ పార్టీ అధికారంలో వుండవచ్చు, రేపు మరొక పార్టీ అధికారంలోకి రావచ్చు. రాష్ట్రాలయొక్క అవసరాలను, రాష్ట్రాలలోని సమస్యలను అర్థం చేసుకొని పరిష్కంచవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై కూడా ఉంది. కాని కేంద్ర ప్రభుత్వం అర్థం చేసుకోనప్పుడు మీరు లీడ్ తీసుకోండి, మేము మీతో ఉంటాము, అవసరమైతే కేంద్ర ప్రభుత్వంతో పోరాటానికి సిద్ధం కమ్మని ముఖ్యమంత్రిగారితో చెప్పాము. కాని ముఖ్యమంత్రి గారు పత్రికల వారితో మాట్లాడతారు, అసెంబ్లీలో మాట్లాడతారు, కాని కేంద్ర ప్రభుత్వంతో పోరాడడానికి ముందుకు రారు, ఇది కేవలం వారి ఇద్దరి మధ్య సమస్యగా చిత్రించి ప్రజల మధ్య కాలం గడపాలని చూస్తున్నారని

అనుకోవలసివస్తోంది. ఈనాడు ప్రజలను ఆదుకొనడానికి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న డబ్బు ప్రధాన మంత్రిగారి ఇంటి నుంచి ఇవ్వడంలేదు, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న డబ్బు. ఎన్. టి. ఆర్. గారి ఇంటినుంచి ఇవ్వడం లేదు. ఇది ప్రజల డబ్బు, ప్రజల డబ్బును ప్రజలకొరకు ఖర్చు పెట్టడానికి ప్రజా ప్రతినిధులుగా మనను నియమించడం జరిగింది. కాని వారి స్వంత డబ్బు ఇవ్వడంలేదు. ఆ డబ్బును సరైన విధంగా ఉపయోగించాలి. ఈనాడు గ్రామాలలోని సన్నకారు, చిన్నకారు రైతులకు, వ్యవసాయ కూలీలకు ఏమాత్రం న్యాయం జరగడంలేదు. కేంద ప్రభుత్వం ఇచ్చిన డబ్బు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టడంలేదు. 20 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టామని ఆర్థిక మంత్రిగారు చెప్పారు. మిగతా డబ్బు కూడా ఖర్చు పెట్టి ప్రజలను యుద్ధ ప్రాతిపదిక మీద ఆదుకోవాలి. కేంద్రం డబ్బు ఇవ్వడంలేదని అనడమేకాక ఇచ్చిన డబ్బు ఖర్చు పెట్టలేదు.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— 14 అక్టోబర్‌నాడు కేంద్రప్రభుత్వం వారు సీలింగ్ గురించి తెలియజేశారు. ఈ లోపల వర్క్స్ సెలక్షన్ చేయడం, అంచనాలు వేయడం ఇవన్నీ అయ్యాయి. డిసెంబరు 1 వ తేదీ నుంచి పనులు ప్రారంభించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. అప్పుడే కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఇప్పటివరకు 20 కోట్లపై చిలుకు డబ్బు ఖర్చు అయిందని మనవి చేశాను.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి :— కేంద్ర ప్రభుత్వం డబ్బు ఇచ్చేవరకు మనం ఎందుకు ఎదురుచూడాలి? మన బడ్జెట్ నుంచి ఖర్చు పెట్టి తరువాత వచ్చే డబ్బు అడ్జెస్ట్ చేసుకోవచ్చు.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— దాదాపు 30 కోట్ల రూపాయలు కేంద్రం వారు సహాయం ప్రకటించకముందే రాష్ట్ర ప్రభుత్వపరంగా దాదాపు 22 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగింది.

శ్రీ యం. బాగారెడ్డి :— అధ్యక్షా! ఆర్థిక మంత్రిగారు కేంద్రం నుంచి అక్టోబరులోనే డబ్బు వచ్చిందని చెపుతున్నారు.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— డబ్బు రాలేదు.

శ్రీ యం. బాగారెడ్డి :— డబ్బు రాదు, ప్లాన్ అడ్వాన్స్ గురించి ఆర్డర్స్ వస్తాయి. ఈ మధ్య నేను నెల్లూరు వెళ్లాను. అక్కడి కలెక్టరుగారితో మాట్లాడితే కరువు పనులకు సంబంధించి దాదాపు కోటి రూపాయల మేరకు పెండింగ్ బిల్స్ ఉన్నాయని ఆయన చెప్పడం జరిగింది. ఏమైనా వర్క్స్ తీసుకోవాలంటే పెండింగ్ బిల్స్ వుండడంవల్ల కాంట్రాక్టర్లు ముందుకు రావడంలేదని ఆయన చెప్పారు. మీకు రిలీజ్ ఆర్డర్స్ వస్తే కరువుగానీ, సైక్లోన్ పనులకు గానీ సంబంధించిన బిల్స్‌ను ఎందుకు పెండింగ్‌లో పెట్టవలసి వచ్చింది?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— నెల్లూరు, ప్రకాశం జిల్లాలలో తుఫాను పనుల క్రింద 4 కోట్ల 40 లక్షల రూపాయలు ఏవైతే ఖర్చు చేయబడ్డాయో అవి విడుదల చేయబడ్డాయి. పెండింగు వుండవలసిన అవసరంలేదు. అయితే జిల్లా స్థాయిలో వేరే కారణాలవల్ల ఏమైనా పెండింగ్‌లో వుంటే ప్రభుత్వపరంగా చర్య తీసుకొంటాము.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి :— నేను చాలా సిగ్గుపడవలసిన విషయంగా భావిస్తాను. కరువు పనుల గురించి కరువు మంత్రులను నియమించడం ఏక్కడైనా ఉందా? 30 సంవత్సరాలుగా కరువు మంత్రులను నియమించడం గురించి ఎప్పుడూ వినలేదు. కరువు పనులకోసం తొమ్మిది మంది మంత్రులను నియమించారు. వాళ్ళకోసం కార్లకు పెట్రోలుకు, బంగళాలకు ఖర్చు పెట్టవలసి రావడం రాష్ట్రంపై అదనపు భారం ఏమిటిది?

(అంతరాయము)

గౌరవ సభ్యులు :— బంగళాలు లేవు.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి :— బంగళాలు లేకపోతే కార్లు ఇస్తున్నారు, పెట్రోలు ఇస్తున్నారు. ఇప్పుడు వున్న మంత్రులు ఈ పనులను నిర్వహించ లేరనా?

(ఈ సందర్భంలో శ్రీ ఎ. మహీపాల్ రెడ్డిగారు మాట్లాడేందుకు లేచి నిలుచున్నారు)

శ్రీ ఎన్. నరసింహారెడ్డి:— మహీపాల్ రెడ్డిగారూ, మీరు అయ్యప్ప స్వామి బట్టలు వేసుకొని ఈ విధంగా ఇంటరెప్ట్ చేయడం మంచిది కాదు.

శ్రీ ఎ. మహీపాల్ రెడ్డి :—నా సబ్మిషన్ ఏమిటంటే ఇండాక గౌరవ సభ్యులు మాట్లాడుతూ నేను "సిగ్గుపడుతున్నాను" అనే మాట వాడారు. వారు సిగ్గుపడకుండా అలా చెపుతున్నారు, ఒకసారి సిగ్గుపడమనండి.

(నవ్వులు)

శ్రీ ఎన్. నరసింహారెడ్డి :— కరువు మంత్రులను నియమించడం చూసి శాసన సభ్యుడిగా నేను సిగ్గుపడుతున్నాను. సిగ్గుపడకపోతే ఏమి చేస్తాను చెప్పండి. మీకు అయితే లేదు. మీకు అదిలేకనే కరువు మంత్రులను నియమించారు. తెలుగుదేశం వాళ్ళకు లేదు. ఉంటే కరువు మంత్రులను నియమించేవారు కాదు.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— నరసింహారెడ్డిగారి ఇంప్రూవ్‌మెంట్ కొరకు మనవి చేస్తున్నాను. కరువు మంత్రులెవరినీ అపాయింట్ చేయలేదు. కొంతమంది శాసన సభ్యులను ప్రత్యేకప్రతినిధులుగా మాత్రం నియమించడం జరిగింది.

8-50 p.m.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి :— తుఫాను మంత్రులుగా పెట్టారు ఏది ఏమైనా మంత్రుల మీద ఖర్చు పెట్టి, వారిని నియమించే దానికన్నా ప్రజలయొక్క అవసరాలను తీర్చడానికి మనమందరం కూడా కృషి చేయవలసిన బాధ్యత ఉంది. మంత్రులను నియమిస్తే అభ్యంతరం లేదు, ఇంకా నలుగురిని పెట్టండి, కాని పనులు చేయండి: 10 కాలాలు అధికారంలో ఉండండి: మేము వద్దు అనడంలేదు. ఈ కరువు సమస్య గురించి అఖిలపక్ష కమిటీలను ఏర్పాటు చేయాలని అడిగాము.ఇంతవరకు కూడా ముఖ్యమంత్రిగారు గాని, క్యాబినెట్ గాని అఖిలపక్ష కమిటీలు జిల్లా స్థాయిలో, గ్రామస్థాయిలో ఏర్పాటుచేసి కరువు పనులను చూడాలని ప్రతిపక్షాల తరఫు నుంచి ఇంతకు ముందు రెండు అసెంబ్లీ సమావేశాలలో సూచించడం జరిగింది...

శ్రీ పి. మహేంద్రనాథ్ :— వారి ప్రతిపాదనను నిరాకరించలేదు...

శ్రీ ఎన్. నర్సింహారెడ్డి :— కరువు పనులు అయిన తరువాత ఏర్పాటు చేస్తారా: కాబట్టి, ఇప్పటికైనా కరువు పనులను అఖిలపక్ష కమిటీలతో సంప్రదించి చొరవ తీసుకోవాలని మంత్రిగారితో కోరుతున్నాను. ఈనాడు హైదరాబాదులో- ట్యాంకుబండుపై విగ్రహాలు ప్రతిష్టాపన చేయడం జరిగింది. 30 కోట్ల రూపాయలు పెట్టారు. ఇదే విధంగా "తెలుగు సమాచారం" మీద ఎంత ఖర్చు చేస్తున్నారు: ఇవన్నీ కూడా బంద్ చేయండి: మీరు ఆ నిధులను ప్రజల కొరకు ఉపయోగించండి: ఈనాడు హైదరాబాదులో రోడ్లు బాగా లేవు. డ్రైనేజి పని చేయడంలేదు. త్రాగడానికి మంచినీరు లేదు. నరకకూపంగా హైదరాబాద్ నగరం తయారయింది దానిని బాగుచేయాలి. హైదరాబాదు సిటీలో మజిలీస్ వచ్చిందని, మీరు రాలేదని హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్‌కు బడ్జెట్ సరైన విధంగా ఎలాట్ చేయడంలేదు. పక్షపాత బుద్ధితో చేస్తున్నారు. మీకు క్రింద స్థాయిలో, జిల్లాపరిషత్తు స్థాయిలో, మండలాలలో మీకు వ్యతిరేకమైన వారు ఎన్నిక అయితే మీరు సహించరు. మీరు ఓర్చుకోలేరు. మీరు కేంద్రంలో ఉంటే మా గతి ఏమి అయ్యేదో: మాకు అర్థంకాకుండా ఉన్నది. ఈ పరిస్థితిని మీరు దయచేసి మార్చుకోవాలని కోరుతున్నాను. ఏ ప్రభుత్వాలు అయినా, ఏ ప్రజలతో ఏ పార్టీని ఎన్నుకున్నా, సమానంగాచూసే పద్ధతి ఆలోచించాలి...

(ఇంటరప్షన్)

ఇప్పుడు రాష్ట్రాన్ని సరిగా పరిపాలించడంలేదు, కాబట్టి కేంద్రానికి ప్రజలు వంపరు. ప్రజలు అర్థం చేసుకున్నారు. హైదరాబాదు నగరంలో మంచినీటి సమస్యను పరిష్కారం చేస్తారని శ్రీ మోహన్ రెడ్డిగారు, కొత్త మంత్రిగారు చేస్తారని అనుకుంటే ఆయన కూడా ఏమీ చేయలేదు. కాబట్టి మీరు హైదరాబాదు ప్రజలకు అన్యాయం చేస్తున్నారు. కరువు నిధుల గురించి సరైన విధానం, అఖిల పక్షాల ద్వారా ప్రజలకు మంచినీరు, పట్టణాలు లాంటి సమస్యలను, రైతు కూలీలకు పనికివచ్చే కార్యక్రమాలను చేపట్టాలని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. అప్పల నాయుడు (పరవాడ) :— అధ్యక్షా ! కరువు ప్రాంతాల గురించి, కరువు కాటకాల గురించి చర్చించడం ఈ సభలో మొదటి సారి కాదు. అనాది నుంచి, తరతరాలుగా కరువుకాటకాలు ఈ రాష్ట్రానికి దాపురించడం జరుగుతున్నది. అయినప్పటికీ కూడా ముఖ్యంగా ఈ సంవత్సరం రాష్ట్రంలో 18 జిల్లాలలో...

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఈ సంవత్సరం హైదరాబాదు వాటర్ వర్క్స్‌కు రు. 2. 50 కోట్లు కరువు గురించి ఇవ్వడం జరిగింది.

శ్రీ ఎం. భాగారెడ్డి :— మంత్రిగారు రు.2.50కోట్లు ఇచ్చారని అన్నారు. ప్రాబ్లమ్ ఏమిటంటే, హైదరాబాదు సిటీకి సోర్సు ఏర్పాటు చేయాలి: రు. 2.50 కోట్లు సింగూరుకు ఇస్తున్నారా: దేనికి ఇస్తున్నారు:

శ్రీ పి. మహేంద్రనాథ్ :— బోర్స్ వగైరా వేయడానికి...

శ్రీ ఎ. నరేంద్ర :— ఎప్పుడు అందిः రు. 2.50 కోట్లు ఎప్పుడు రిలీజ్ చేశారు ?

శ్రీ పి. రామచంద్రా రెడ్డి :— అధ్యక్ష! మెదక్ జిల్లాకు వద్దని హైదరాబాదుకు నీటిని తెస్తే కూడా ఊరుకున్నాము. రు. 2.50 కోట్లు ఇస్తే చిన్న చెరువులు కట్టుకుంటాము. మా నీరు తెచ్చి హైదరాబాదుకు ఇస్తే ప్రజల సమస్యయని ఊరుకున్నాము. అది మాకు ఇస్తే డామ్‌లో ఇళ్ళు పోయినవారు ఇళ్ళు కట్టుకుంటారుः చెరువులు, కుంటలు బాగుచేసుకుంటాము.

శ్రీ కె. అప్పల నాయుడు :— ముఖ్యంగా ఈ సంవత్సరం కరువు ప్రాంతాలలో మన ప్రియతమ ముఖ్యమంత్రి ఏ ముఖ్యమంత్రి చేయలేనటువంటి కార్యక్రమాలు చేశారని సవినయంగా మనవి చేస్తున్నాను. ఆయన 18 జిల్లాలలో అనేక మండలాలలో, స్థానిక కేంద్రాలలో ఆయనే కాకుండా, హైదరాబాదులో ఉన్న సాంకేతిక నిపుణులు, ఇంజనీర్లు, ఐ. ఎ. ఎస్. వివిధ శాఖల అధికారులను ఆయా ప్రాంతాలకు తరలించి తక్షణ చర్యలు తీసుకునేటటువంటి సద్భావంతో ఈ కార్యక్రమాలు చేసిన విషయం మనకందరికీ తెలుసు. నేను మా జిల్లా గురించి రెండు మాటలు చెప్పాలి. విశాఖపట్నం గాని, విజయనగరం గాని, శ్రీకాకుళం గాని ప్రాంతాలను తరతరాలుగా నిర్లక్ష్యం చేస్తున్నటువంటి ప్రాంతాలను సముద్ధరణ చేయడం ఎంతో అవసరం. ముఖ్యంగా నేను సవినయంగా మనవి చేసేది ఏమిటంటే, గత 5 సంవత్సరాల కాలంలో అన్ని ప్రాంతాలలో-జిల్లాలో ఏ ప్రాంతాన్ని తీసుకున్నా కూడా కేవలం రెండు సంవత్సరాలు మాత్రమే వంటలు పండాయి. ముఖ్యంగా ఈ పరిస్థితుల్లో ఈ సంవత్సరం చాలాతీవ్రమైన పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంది. ఆ ప్రాంతాలలో, ముఖ్యంగా విజయనగరం జిల్లా చాలా నిలుస్తుందనే పరిస్థితి లేదు. పూర్తిగా మెట్ట ప్రాంతాలైన శ్రీకాకుళం జిల్లా ప్రాంతాలను, ఇవతల విశాఖపట్నం జిల్లా నుంచి మెట్ట

ప్రాంతాలను తీసుకుని ఒక జిల్లాగా ఏర్పాటుచేసి దాన్ని అభివృద్ధి చేస్తే బాగుంటుంది. ఇటువంటి కార్యక్రమం చేసినప్పటికి కూడా అటువంటి అభివృద్ధిని సాధించలేదని మాత్రం నేను వినయంగా మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు పర్యటనలను ఏర్పాటుచేసి ఆయా శాఖలను సమీక్ష చేసి, ఆయా ప్రాంతాలను, మారుమూల ప్రాంతాలను కూడా సమీక్ష చేసి, నేను ముఖ్యంగా మనవి చేసేదేమిటంటే, ఏ ముఖ్యమంత్రి కూడా చూడని ప్రాంతాలకు వెళ్ళి చొరవచేసి బావులు చూసి, పొలాలు చూసిన పరిస్థితిని మేము కళ్లారా చూశామని నేను మనవి చేస్తున్నాను. ఆ రున ఎంతో పెద్ద ప్లాను చేసుకుని, యే ముఖ్యమంత్రికి తెలియని విషయాలను అవగాహన చేసుకుని ఈ రాష్ట్రంలో ఏ మారు మూల ఏ కార్యక్రమం చేస్తే రైతాంగానికి, లేబరుకు, వ్యవసాయ కూలీలకు ఉపయోగపడుతుందోననే అవగాహన వారికి ఉంది. దానికి అనువుగానే వివిధ డిపార్టుమెంట్లనుంచి కూడా అనేక కార్యక్రమాలను చేసి అనేక సమీక్ష చేసిన విషయం మనందరికి కూడా తెలుసు. ఇటువంటి కార్యక్రమాలు జరిపినట్లయితే ఉద్యోగులకూ, ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. ఈ ముఖ్యమంత్రికి కీర్తి వస్తుంది. ఈనాడు కేంద్ర ప్రభుత్వం ఈ రాష్ట్రాన్ని నిర్లక్ష్యం చేయడం జరుగుతున్నది. ముఖ్యంగా, తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత 1984 లో కరువు కాటకాలకు, వివిధ వధకాలకు రూ. 282.59 కోట్లు అడిగితే వారు ఇచ్చినటువంటిది 111.43 కోట్లు మాత్రమే. అదే రకంగా 1985 లో 129.35 కోట్లు అయితే 37.80 కోట్లు ఇచ్చిన పరిస్థితి మీకు తెలుసు. అదేరకంగా 1986 లో 263 కోట్లు అడిగితే 7 కోట్ల 13 లక్షలు ఇచ్చిన పరిస్థితి ఉంది. 1987లో దుర్భిక్షానికి, కరువు కాటకాలకు సామాన్య ప్రజానీకాన్ని, వారి జీవితాన్ని నిలపడానికి 1226 కోట్లు అడిగితే 132 కోట్లు మాత్రమే ఇచ్చారు. ఈ పరిస్థితి చూసినట్లయితే ఈ రాష్ట్రం పట్ల, ఈ గ్రామాల్లో ఉన్న ప్రజలపై కేంద్రప్రభుత్వానికి ఎంత అవగాహన, ఎంత అభిమానం ఉందో మీకు అర్థమవుతుందని నేను మనవి చేస్తున్నాను.

విజయనగరం జిల్లా అనేక విధాలుగా ఎంతో వెనుకబడిన ప్రాంతము. 9.00 p.m.
రాయలసీమ, తెలంగాణా ప్రాంతం కంటే కూడా ఉత్తర ఆంధ్ర జిల్లాలు విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలలో అనేక రకాలైన బాధలు పడుతున్న ప్రజలు వున్నారు. గోరుచుట్టుపైన రోకటి పోటు లాగ ఈ సంవత్సరం వచ్చిన కరువువల్ల ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. దానిని తట్టుకొనడానికి చర్యలు తీసుకోవాలి. పోలవరం బరాజ్ నిర్మాణం చేస్తే తప్ప విశాఖపట్టణానికి నీరు రాదు. గోదావరి నీరు వస్తే తప్ప అక్కడి రైతులకు మోక్షము ఉండదు. విజయనగరం జిల్లాలో శారదా, గోస్తనీ నదులున్నాయి. తాటిపూడి, రైవాడ రిజర్వాయర్ నుంచి నీటిని రైతులకు అందించాలి. ఏలేరు రిజర్వాయర్‌ని 1990 నాటికి పూర్తిచేసి విశాఖ స్టీలు ప్లాంటుకు నీరు కల్పించవలసి ఉంది. జంఝావతి తాటిపూడి రిజర్వాయరులో కలిపి విశాఖకు నీరు ఇవ్వడమే కాకుండా విజయనగరం జిల్లాలో వున్న మెట్ట ప్రాంతానికి

నీరు యిచ్చే ఉద్దేశం వుందని ముఖ్యమంత్రిగారు మీటింగులో సూచించిన తరువాత వాటిమీద సమీక్ష జరిపించారు. ఇంజనీర్స్ వచ్చారు. ఎస్టిమేట్స్ తయారు చేస్తున్నారు. అమలుచేసే పరిస్థితి కావాలి. నా నియోజకవర్గములో చిన్న చిన్న ఆనకట్టలు వున్నవి. వర్షము వస్తే నీరు సముద్రంలో కలుస్తుంది. వర్షము మీద ఆ ప్రాంతమంతా ఆధారపడి వుంది. లక్కవరపు కోట ఆనకట్ట స్కీము సుమారు 4 లక్షలతో పూర్తవుతుంది. పాంబయ్యపాలెం ఆనకట్ట స్కీము, మర్రిగడ్డ ఆనకట్ట స్కీము, చింతపాలెం ఆనకట్ట స్కీము, వీటన్నింటికి కలిపి 25 లక్షల కంటే ఎక్కువ ఖర్చు కాదు. దీనివల్ల 10 వేల ఎకరాలకు శాశ్వతమైన నీటి వసతి కలుగుతుంది. పాడి పరిశ్రమను అభివృద్ధి చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. జిల్లా కేంద్రమైన విజయనగరంలో పాలశీతల కేంద్రాన్ని ఏర్పాటుచేసి ఆయా ప్రాంతాలలో వున్న రైతులకు, వ్యవసాయ కూలీలకు జీవనోపాధి కలుగచేయాలి. ఇప్పుడు తీసుకొన్న స్కీములను అమలుచేసే విధానమును వెంటనే ఆలోచించి ఆయా ప్రాంతాల ప్రజలను ఆదుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. కాశిరెడ్డి (కనిగిరి) :— వరుసగా 4 సంవత్సరాలనుంచి మన రాష్ట్రం తీవ్రమైన కరువుకు లోనైవుంది. మా పెద్దలు డొక్కల కరువు వచ్చిందని లక్షలమంది చనిపోయారని చెప్పేవారు. అంతకంటే ఎక్కువ కరువు తీవ్రత 4 సంవత్సరాలుగా మన ఆంధ్రప్రదేశ్‌ని అవరించినది. రోడ్ మార్గాలు వున్నందువల్ల ఈ కరువు తీవ్రత డొక్కల కరువు అంత కన్పించకపోవచ్చు. ఆహారధాన్యాలు ఎక్కువగా వున్నా, వుండకపోయినా ఇంకొక ప్రాంతము తీసుకుపోవచ్చు. కిలో 2 రూపాయల బియ్యం మా ప్రాంతంలో వరప్రసాదంలా ఉంది. తాత్కాలికంగా మంచినీటి సదుపాయమును, పశుగ్రాసాన్ని అందచేస్తున్నారు. శాశ్వత చర్యలు తీసుకొనవలసిన అవసరం ఉంది. ఇక్కడ నూటికి 80 మంది సభ్యులు వ్యవసాయ కుటుంబాలనుంచి వచ్చినవారే. ప్రాధాన్యము లేని విషయాలు గంటల తరబడి చర్చించి, రైతు పడుతున్న ఇబ్బందులు కరువు పరిస్థితి గురించి తగినంతగా చర్చించడానికి అవకాశం లేకపోవడం విచారకరం. నవంబరులో తుఫాను రావడం వల్ల మెట్ట పంటలు కూడా లేని పరిస్థితి ఏర్పడింది. తాత్కాలికంగా ఈనాడు కొన్ని చోట్ల పశుగ్రాసం కొరత తీరినది. ప్రకాశం జిల్లాలో తినడానికి గింజలు లేక పట్టణాలకు ప్రజలు వలస పోతున్నారు. కోస్తా తీరప్రాంతాలలో, ప్రకాశం జిల్లాలో లక్షల ఎకరాల పరిస్థితి తీవ్రముగా దెబ్బతింది. ఎకరానికి 3 వేలు పెట్టుబడి పెట్టిన పరిస్థితి వుంది. చెక్ డామ్స్ ముఖ్యమైనవి. శాయిల్ ఇరోజన్ కాకుండా ముందు వాటర్ ఛార్జి కావడానికి చెక్ డామ్స్, పెర్కొలేషన్ డామ్స్ ఎక్కువ అవసరం. కెనాల్ ఇరిగిగేషన్ కాకుండా అప్‌లాండ్ ఏరియాలలో వ్యవసాయ బావులమీద ఆధారపడినవారికి చెక్‌డామ్స్ ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. బోర్‌వెల్స్ 200 అడుగులు వేసినా వాటర్ బేబుల్ పడిపోతున్నందువల్ల ఫెయిల్ అవుతున్నాయి. చెక్ డామ్స్‌కి, ఊట చెరువులకు ఎక్కువ ప్రాధాన్యత

యివ్వాలి. పశువుల కుంటలు ఉన్నాయి అక్కడక్కడ. అవి అన్నీ పూర్వం 9.10 p. m.
ఎప్పుడో 100 సంవత్సరాల క్రితానివి. ఈ పాండ్స్ అన్నీ కూడా ఎరోడెన్ అయిపోయి అక్కడ నీళ్లు నిల్వ లేని పరిస్థితులు ఉండడం అప్‌లాండ్‌లో పచ్చిన వర్షపాతం నేరుగా మొత్తం సముద్రంలోకి చేరిపోయే వ్యవహారం ఉంది. గత జిల్లా పరిషత్తు సమావేశములో కూడా చెప్పాము. మాకు కేటిల్ పాండ్స్ ఇంప్రూవ్ చేయండి అంటే మాకు పైనుంచి ఇనస్ట్రక్షన్స్ రాలేదు, కేవలం మైనర్ సోర్సెస్‌కి వాటికి పెట్టండని అంటున్నారని అన్నారు. మరి గౌరవనీయ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. గ్రౌండ్ వాటర్ ఛార్జ్ కావాలంటే కనీసం కేటిల్ పాండ్స్‌ను ఇంప్రూవ్ చేస్తే ఆ ప్రాంతములో ఉన్న వ్యవసాయ బావుల మీద ఆధారపడకుండా రైతాంగము పంటలు వండించుకోడానికి అవకాశం ఉంటుందని నేను సవినయముగా మనవి చేస్తున్నాను. ఈ నాలుగు సంవత్సరాల నుంచి కూడా వ్యవసాయదారులు వ్యవసాయ బావులు ఉపయోగించుకోలేకపోయినందువల్ల ఆ బావులలో గడ్డి పెరిగి మేట పట్టిన పరిస్థితి ఉంది. ఈ కరెంట్ ఛార్జెస్ కొన్ని మాసాల వరకైనా మాఫీ చేయండి. ఎక్కువగా వారు వాడుకోకపోయిన పరిస్థితులలో కూడా స్లాబ్ సిస్టం రేటున పెద్దఎత్తున అగ్రికల్చరల్ మోటార్స్‌కి కరెంట్ బకాయిలు కట్టవలసిన పరిస్థితి ఉంది. ఒక విధంగా బకాయిలు ఉంటే ఇంకోటి కరెంట్ ఫీజ్ కట్టించుకోకుండా మేము 100 సర్వీసుల వరకే కట్టుకోవాలన్న వర్ధతి వల్ల రైతాంగము ఇబ్బందికరమైన పరిస్థితిలో ఉన్నారు. రెండు సంవత్సరాలకు కూడా ఒకేసారి కట్టవలసిన పరిస్థితి ఉంది. దీని వల్ల రైతు మీద ఎక్కువ భారం పడుతుంది. విద్యుచ్ఛక్తి శాఖ వారు తొందరగా ఫీజులు వసూలు చేసేటట్లుగా చూడాలి. ఈ కరెంట్ ఫీజ్ మాఫీ చేయాలని ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను. ముఖ్యంగా ఈ కంటింజెన్సీ అగ్రికల్చరల్ ప్రొగ్రామ్‌కింద సబ్సిడీ టు స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్‌కి అగ్రికల్చరల్ ఇన్‌పుట్స్ కింద వ్యవకాశం జిల్లాలో చాలా తక్కువ. జిల్లాలో 5 లక్షల ఎకరాలలో గ్రౌండ్‌నట్ వేస్తున్నారు. రెండున్నర లక్షల ఎకరాలు దర్శి రైట్ కెనాల్ కింద రైతాంగము నీరు లేనందువల్ల ఈ గ్రౌండ్‌నట్ వేస్తూ ఉంది. మొత్తం మీద వ్యవసాయదారులు వేరుసెనగ విత్తనాలకు బాగా ప్రాకులాడుతున్నారు. ఈనాడు విత్తనాలు దొరకని పరిస్థితిలో వీరిని ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారు. మరి అటువంటి పరిస్థితిలో 45 లక్షలు వ్యవకాశం జిల్లాకు కేటాయిస్తే 5 లక్షల ఎకరాలలో వేసే రైతాంగము చాలా కష్టమైన పరిస్థితిలో ఉంది కాబట్టి ఈ విషయం ఆలోచించాలని సందర్భముగా మనవి చేస్తున్నాను. తుఫాను, వరదలు, కరువు మన రాష్ట్రానికి వరుసగా వస్తోంది. గత 20 సంవత్సరాల నుంచి స్టాటిస్టిక్స్ పరిశీలిస్తే 5 సంవత్సరాలలో 4 సంవత్సరాలు కరువు, వరదలు ఉన్నాయి. కాబట్టి, ఒక ప్రత్యేకమైన ఫండ్‌ను బడ్జెట్‌లో కేటాయిస్తే ఈ నేచురల్ కలామిటీస్‌ని ఎదుర్కోడానికి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం నవతిథల్లి ప్రేమ చూపెడుతోంది అన్న విషయం మనకు తెలుసు

కాబట్టి కేంద్రము నుంచి వస్తుందని ఆశించకుండా ఈనాడు రైతాంగాన్ని, రైతు కుటుంబాలను వారు ఉన్న పరిస్థితులో ఆదుకోవాలి. వారికి కనీసం యూనియన్స్ కూడా లేవు. ఎంప్లాయీస్‌కి, రిక్షా కార్మికులకు యూనియన్స్ ఉన్నందువల్ల వారు ఫైట్ చేసుకగలుగుతున్నారు. ఇటువంటి పరిస్థితులలో రైతులను ఆదుకోవలసిన బాధ్యత మన ప్రభుత్వం మీద ఎంతైనా ఉంది. ఈ యొక్క ప్రత్యేకమైన ఫండ్‌ను కరువు, వరదల పరిస్థితులలో ఎదుర్కొడానికి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించాలని, కొన్ని పన్నులు అదనముగా కలక్ట్ చేయాలని ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను. తరువాత కొన్ని చోట్ల, ఎక్కడైతే ఈ కెనాల్ ఇరిగేషన్ లేదో అక్కడ ఐ.డి.సి. ద్వారా సర్‌ఫేస్ బోర్‌వెల్స్ ఉన్నాయి. కాని చాలా చోట్ల ఫెయిత్ అవుతున్నాయి. జియాలజిస్ట్స్ సరిగా ఐడెంటిఫై చేయకపోవడం వారు నీరు పడతాయన్న చోట్ల నీరుపడకపోవడం, పడవన్న చోట్ల నీరు పడడం జరుగుతోంది. ఇటువంటి పరిస్థితి కాకుండా చూడాలి. మనకు నేషనల్ జియో ఫిజికల్ రిసెర్చ్ ఇనిస్టిట్యూట్, గ్రౌండ్ వాటర్ డిపార్టుమెంట్ ఉంది. సేటిలైట్ ద్వారా కాని ఎక్కడయితే వాటర్ ఉందో దానిని పిన్ పాయింట్ చేసి ఐడెంటిఫై చేస్తే గ్రౌండ్ వాటర్ వీలుగా పెరగడానికి అవకాశం ఉంది. ఈనాడు ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ఉంది. గ్రౌండ్ వాటర్ సర్‌ఫేస్ బోర్‌వెల్స్ ప్రకాశం జిల్లాలో దాదాపు 1000 వేసారు. లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్స్, డైవర్షన్ స్కీమ్స్, చెక్ డామ్స్ కడుతోంది. మరి ఇంకా ఎక్కువగా కాన్‌సెన్‌ట్రేట్ చేయాలి. చెక్ డామ్స్‌కి హైడ్రలాజికల్ క్లియరెన్స్ అంటున్నారు. ఎక్కడైనా ఇరిగేషన్ సోర్స్ ఉండాలి, ఇరిగేషన్ ఉంటేనే చెక్‌డామ్ పెట్టాలి అంటున్నారు. ఇరిగేషన్ 100 ఎకరాలు, 50 ఎకరాల పరిధిలో ఉంటే అక్కడ హైడ్రలాజికల్ క్లియరెన్స్ కావలసి వస్తోంది. దీనివల్ల డిలే అవుతోంది. కాబట్టి, పరిధిలో లేకపోయినా చెక్ డామ్స్ ఎలాచేయాలి. చెక్ డామ్స్ కట్టినందు వల్ల గ్రౌండ్ వాటర్ ఛార్జి అయ్యే అవకాశం ఉంటుంది కాబట్టి పర్కులేషన్ టాంక్స్‌ను వీలైనంతవరకు ఎక్కువ ఎలా చేయండి. ఈనాడు పర్కులేషన్ టాంక్స్ డి. ఆర్. డి. ఏ., డి.పి.ఎ.పి. క్రింద కూడా అక్కడ ఎస్.ఇ. ఆఫీసు నుంచి అక్కడ సి.ఇ. ఆఫీసుకు వస్తూ ఉంటే ఫైలులో ఒక కొర్రి పడితే మళ్ళీ క్రిందికి పోవలసివచ్చి అరు నెలలు పడుతూ ఉంది. అందువల్ల డిలే ఎక్కువ అవుతోంది. పొగిసెన్‌ను అధిగమించి ఎక్కువగా ఏవైతే సెమి డిజర్ట్‌డ్ కండిషన్స్, డిజర్ట్‌డ్ కండిషన్స్ ఉన్న ప్రాంతాలను ఐడెంటిఫై చేసి కాన్‌సెన్‌ట్రేట్ చేయాలి. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రతిపక్ష నాయకులు కాని పార్లమెంటు సభ్యులుకాని, ముఖ్యమంత్రిగారు కాని ఎక్కువ నిధులు రాబట్టే ప్రయత్నం చేయాలని మనవి చేస్తూ నాకు అవకాశం ఇచ్చిన అధ్యక్షుల వారికి ధన్యవాదాలు తెలుపుకుంటూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. మహేంద్రనాథ్:— అధ్యక్షా! ప్రతిపక్ష నాయకులు, గౌరవ నీయులు కాగారెడ్డిగారితో సహా అన్ని పార్టీలకు చెందిన గౌరవ సభ్యులు

వరుసగా నాలుగు సంవత్సరాల నుంచి అనావృష్టి కారణంగా ఏర్పడ్డ కరువు పరిస్థితుల వల్ల, తుఫానులవల్ల, తుఫాను భీభత్సమువల్ల ఏర్పడ్డ పరిస్థితుల వల్ల రాష్ట్రప్రజలు పడుతున్న బాధల పట్ల వారు వ్యక్తం చేసినటువంటి ఆందోళనతో తక్షణ సహాయచర్యలుచేపట్టి వారిని ఆదుకోవాలని తెలియపరచిన ఆందోళనతో, ఆవేదనతో రాష్ట్రప్రభుత్వం పూర్తిగా ఏకీభవిస్తుందని నేను మనవి చేస్తున్నాను. అందుకొరకే తుఫాను భీభత్సమువల్ల ప్రజలు నిరాశ్రయులై బాధపడ్డప్పుడు ముఖ్యమంత్రిగారు స్వయంగా ఆ ప్రాంతాన్ని సందర్శించడమే కాకుండా జ్యుడిషియరీ కోడ్‌లోని రూల్ నెం. 27 తీసి పక్కకుపెట్టి ఆయా జిల్లా కలెక్టర్స్ అవన్నులను ఆదుకోవడానికి ఎన్ని నిధులు అవసరమైనా ఉపయోగించి, వినియోగించి ఆదుకొమ్మని ఆదేశించడం జరిగింది. తక్షణమే ఆయా జిల్లా కలక్టర్స్ దగ్గర నుంచి అంచనాలు తెప్పించి కరువు పరిస్థితులపైన కేంద్రప్రభుత్వానికి మెమోరాండం సబ్మిట్ చేయడం జరిగింది. వెనువెంటనే కేంద్ర సహాయం అందకపోయినా రాష్ట్రప్రభుత్వ పరంగా దాదాపు రూ. 52 కోట్లు మంచినీటి వసతి కల్పించడానికి, చిన్నతరహా, మధ్యతరహా నీటి వనరులను బాగుచేసి ఉపాధి కల్పించడానికి చర్యలు తీసుకోవడం జరిగింది. ఆ తదుపరి ఇప్పుడే నేను మనవి చేసినట్లుగా ఈ సంవత్సరం అక్టోబరు నెల 14వ తేదీన మనకు కేంద్రప్రభుత్వము వారు రూ. 57 కోట్ల పైచిల్లరకు మనకు అడ్వాన్స్ ప్లాన్ అసిస్టెన్స్ సీలింగ్‌ని విధించి తెలియపరచడం జరిగింది. తెలియపరచిన వెంటనే జిల్లాస్థాయిలో అన్ని జిల్లాలలో ఆయా జిల్లాల మంత్రులే కాకుండా ఆ జిల్లాలో ఒక ఎమ్.ఎల్.ఏను ప్రత్యేక ప్రతినిధిగా రెండు జిల్లాలకు ఒకరు చొప్పున చేర్చి కమిటీలు ఏర్పాటు చేసి ఈ ఆవేదన అంతా అంటే ఇప్పుడే కొంతమంది గౌరవ సభ్యులు చెప్పినట్లు వారు కరువు మంత్రులుకాదు శాసన సభ్యులను ప్రత్యేక ప్రతినిధులుగా నియమించి కార్యక్రమాలు చురుకుగా జరిగి, ఇబ్బందులు వున్న వారిని ఆదుకోవడానికి కొంత చురుకుతనం కలిగించి తొందరగా వారినిఆదుకోవాలని, వారికి సహాయం అందాలనే ఆందోళనతోనే వారినికూడా చేర్చడం జరిగింది. పర్యవసానంగా మరి జిల్లా కమిటీలు చేపట్టవలసిన కార్యక్రమాలు, ఇప్పటివరకు ఇచ్చినటువంటి కరువు ఫొత్తాలకు అవసమైన కార్యక్రమాలు అన్ని, మంచినీటికి, ఉపాధి కల్పనకు ఇరిగేషన్ సోర్సెస్, అంటే సాగునీటి వనరులను ఆ ప్రాంతములో వున్నవాటిని బాగు చేయడానికి పనులు సెలక్ట్ చేయడం జరిగింది. డిశంబరు ఒకటవ తేదీ నుంచి కార్యక్రమాలు మొదలు పెట్టారు. ఈ కొద్ది కాలములో నేను ఇప్పుడే మనవి చేసినట్లు రూ. 20 కోట్లు ఖర్చుచేయడం జరిగింది. మిగతా ఖర్చుల క్రింద ఇంకా జిల్లాల నుంచి కావలసిన సమాచారం అందనందువల్ల తమరికి తెలియజేయడం సాధ్యం కాదు. అంతేకాకుండా 9.20. p.m. గౌరవ సభ్యులు చెప్పినట్లు ముఖ్యమంత్రిగారు స్వయంగా ఆయా జిల్లాలకు వెళ్లారు. అక్కడి ప్రతినిధులతో ప్రజలతో సంప్రదించి ప్లాన్ క్రింద కాని, నాన్ ప్లాన్ క్రింద కాని అక్కడి తక్షణ అవసరాలు మంచినీటి కోసం కాని, ఉపాధి

కోసం కాని, ఇతరత్రా సహాయం చేయడానికి అవసరమైన ముఖ్యమైన కార్యక్రమాలను వారు ప్రకటించారు. ఆ కార్యక్రమాలకు అన్ని జిల్లాలకు కలిపి దాదాపు 108 ....

శ్రీ డి. చినమల్లయ్య:— జిల్లాల నుంచి ఈనాటి వరకు సమాచారం అందలేదు. 9 మంది కరువు మంత్రులను పెట్టిన తరువాత సమాచారమందలేదంటే దీనివల్ల వుపయోగం ఏమి వుంటుంది? గవర్నమెంట్‌కు యిచ్చిన సమాచారం ఏమిటి? దానివల్ల ఖర్చేమిటి? దానివల్ల వచ్చే అనుభవం ఏమిటి చెప్పండి.

శ్రీ పి. మహేంద్రనాథ్:— చినమల్లయ్యగారికి తెలియని విషయం కాదు. లెక్కలు పంపేది ప్రత్యేక ప్రతినిధులు కాదు. లెక్కలు పంపేది జిల్లా కలెక్టర్స్, ఇంజనీర్స్. జరిగిన కార్యక్రమాలు, చేసిన ఖర్చులను వివరంగా తెలియచేయవలసి వుంటుంది. వారందచేసిన సమాచారాన్ని తమకు అంద చేశాను. ఏమి జరిగినదీ 4 రోజులలో సమాచారం అందలేదని చెప్పాను. నీమైనా రాష్ట్రప్రభుత్వం కరువుపరిస్థితులను ఎదుర్కొనడానికి, తుఫానువల్ల బాధపడుతున్న ప్రజలను ఆదుకొనడానికి తన వంతు కర్తవ్యాన్ని శక్తివంచన లేకుండా పూర్తిచేస్తున్నదని ఈ వేదిక నుంచి గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. కరువు పరిస్థితిపైన ప్రతిపక్ష నాయకులు గౌరవ బాగారెడ్డిగారు మాట్లాడుతూ ఈ నాలుగు సంవత్సరాల కాలములో కేంద్రప్రభుత్వం మనకు నిర్ధారించిన మేరకు ఎంత ఖర్చు పెట్టారనే వివరాలు సరియైన విధంగా మంత్రిగారు జవాబులో చెప్పలేదని అన్నారు. ఇతర సభ్యులు వారిసగ్గిరవున్న సమాచారాన్నిబట్టి కొన్ని ప్రకటనలు చేశారు. ఆ కన్‌ఫ్యూజన్ దూరం కావాలంటే వివరాలు రెండు నిమిషాలలో చెప్పడం బాగుంటుందని తెలియ చేస్తున్నాను. మనం 1983-84 లో ప్రభుత్వపరముగా కేంద్రాన్ని అర్థించిన సహాయం 342 కోట్ల 59 లక్షలు మనకు విధించిన అడ్వాన్సుల లిమిట్ 96 కోట్ల 70 లక్షలు. రాష్ట్రప్రభుత్వం ఖర్చుచేసినది 97 కోట్ల 21 లక్షలు. 1984-85 లో మనము కేంద్రాన్ని కోరినది 129 కోట్ల 35 లక్షలు. కేంద్రము మనకు తెలియ వరచిన సీలింగ్ 29 కోట్ల 73 లక్షలు. రాష్ట్రప్రభుత్వం ఖర్చుచేసినది 32 కోట్ల 22 లక్షలు. 1985-86 లో మనం కేంద్రాన్ని కోరినది 28 కోట్ల 73 లక్షలు, కేంద్రం మనకు ఇచ్చినది 7 కోట్ల 13 లక్షలు. రాష్ట్రప్రభుత్వం ఖర్చు చేసినది 4 కోట్ల 78 లక్షలు. 1986-87లో మనము కేంద్రాన్ని కోరినది 1228 కోట్ల 49 లక్షలు. కేంద్రము మనకు అనుమతించిన సీలింగ్ లిమిట్ 132 కోట్ల 32 లక్షలు. రాష్ట్రప్రభుత్వం ఖర్చుచేసినది 134 కోట్ల 88 లక్షలు. ఇది మనకు తుఫాను క్రింద యిచ్చిన సీలింగ్ లిమిట్స్. కరువు క్రింద 1983-84 లో మనము 165 కోట్ల 12 లక్షలు అడిగాము. మనకిచ్చిన సీలింగ్ లిమిట్ 28 కోట్ల 26 లక్షలు. ఖర్చు చేసినది 28 కోట్ల 18 లక్షలు. 1984-85లో కేంద్రాన్ని కోరినది 416 కోట్ల 58 లక్షలు. కేంద్రం విధించిన సీలింగ్ లిమిట్ 54 కోట్ల 68 లక్షలు. రాష్ట్రప్రభుత్వం ఖర్చుచేసినది 54 కోట్ల 42 లక్షలు. 1985-86లో

మనం కోరినది 95 కోట్లు. కేంద్రం ఇచ్చినది 69 కోట్ల 69 లక్షలు. మనం ఖర్చు చేసినది 67 కోట్ల 85 లక్షలు. 1986-87లో కేంద్రాన్ని అర్థించినది 375 కోట్ల 73 లక్షలు. కేంద్రము మనకు విధించిన సీలింగ్ లిమిట్ 69 కోట్ల 24 లక్షలు. రాష్ట్రప్రభుత్వం ఖర్చుచేసినది 75 కోట్ల 53 లక్షలు. ఈ సంవత్సరం 1987-88లో కరువు క్రింద అడిగింది 546 కోట్ల 50 లక్షలు. కేంద్రం ప్రకటించినది 79 కోట్ల 84 లక్షలు. మనకు అందచేసిన లిమిట్ 57 కోట్లు. మిగతా సాధారణపద్దుల క్రింద 22 కోట్ల 84 లక్షలు. మొత్తం 79 కోట్ల 84 లక్షలు. దాదాపు ఇప్పటి వరకు వారు మనకు 80 కోట్లు అందజేశారు.

శ్రీ ఎ. నరేంద్ర:— రాష్ట్రములోని ఎంత ఖర్చు పెట్టామో చెప్పారు. ఏయే కరువు జిల్లాలకు ఎంత ఎలాట్ చేశారు? ఎంత ఖర్చు పెట్టారు? జిల్లావారీగా చెబుతారా?

శ్రీ పి. మహేంద్రనాథ్:— నా దగ్గర వివరాలువున్నాయి. స్పీకరుగారు 9.30 p.m. అనుమతి ఇస్తే ఆ వివరాలు చదవడానికి అరగంటసేపు టైము పడుతుంది. లేకుంటే గౌరవ సభ్యులకు అందచేస్తాను.

డిప్యూటీ స్పీకరు:— ఆ విధంగా అందచేయండి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:— ఆయా జిల్లాలలో ఎంత నష్టము వచ్చినది? ఎంత ఎమౌంట్ ఎలాకేట్ చేశారు? ఖర్చు పెట్టిన ఎమౌంట్ ఎంత? అనే వివరాలతో అందచేయండి.

శ్రీ పి. మహేంద్రనాథ్:— గౌరవ సభ్యులు కోరినప్రకారంగా ప్రభుత్వ పరంగా అందచేయడం జరుగుతుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియ చేస్తున్నాను. బాగారెడ్డిగారు మాట్లాడుతూ కరువు, తుఫాను విషయంలో శాశ్వత చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రప్రభుత్వము వారి అభిప్రాయంతో ఏకీభవిస్తూంది. అందులో రెండవ అభిప్రాయం లేదు. దురదృష్టవశాత్తూ స్వరాజ్యమువచ్చి 40 సంవత్సరాలై నాకూడా రాష్ట్రములోని కరువుప్రాంతాలైనటోట్ల శాశ్వత చర్యలు తీసుకొనబడలేదు. ఆ విధముగా కరువు గురించి శాశ్వత చర్యలు తీసుకుని వున్నట్లయితే కరువు ప్రాంతాలు వుండేవి కావు. ఏ ప్రాంతములో అయితే ఫ్లో ఇరిగేషను 20 శాతం కంటె తక్కువగా వుందో ఆ జిల్లాలలోను, ఆ ప్రాంతాలలోను ఎక్కువ కార్యక్రమాలు తీసుకోవాలి అని అన్నారు. దాని విషయములో రాష్ట్రప్రభుత్వమునకు ఎటువంటి అభ్యంతరం లేదు. కేంద్రప్రభుత్వము నారమ్ను, రాష్ట్రప్రభుత్వము నారమ్ను ప్రకారం ఎక్కడైతే అవసరం వుందో ఆ ప్రకారంగా కార్యక్రమాలుతీసుకుని సహాయము చేయడం జరుగుతుంది. వారుచెప్పిన దాని గురించి ఆలోచిస్తుంది. ఎటువంటి భేదము లేదని మనవి చేస్తున్నాను. కరువు, తుఫానుల గురించి ప్రకటించిన మొత్తాలను గురించి ఖర్చు పెట్టిన వివరాలతో ఆడిట్ రిపోర్టు విడుదల చేయడం లేదు అని చెప్పారు. ఇది చాలా శోచనీయమైన విషయం. ఎడ్మినిస్ట్రేషను విషయంలో రాష్ట్రములోను, కేంద్రములోను ఆడిట్ చేయు

డానికి కొన్ని రూల్స్, నార్మస్ వుంటాయి. ఎక్కౌంటెంట్ జనరల్, ఆడిటరు జనరల్ రాష్ట్రప్రభుత్వమునకు సంబంధించిన లెక్కలు ఆడిట్ చేయాలి. రాష్ట్రప్రభుత్వము ఖర్చులు ప్రారంభించినది. ఫైనాన్స్ డిపార్టుమెంట్ వారు లెక్కలు తయారుచేశారు. సకాలములో ఆడిట్ చేయడానికి తగినంత సిబ్బంది లేని కారణంగా ఆలస్యము జరిగితే ఆ తప్పు రాష్ట్రప్రభుత్వానికి అంటగట్టడం, లెక్కలు చెప్పకపోతే నిధులు యిక యివ్వము అని అది శిక్ష అవుతుంది అని అంటే-బలవంతుడు బలహీనుని గొంతు పిసికే పద్ధతిగాను, ఆలోచనగాను రనబడుతున్నదని నేను మనవి చేస్తున్నాను. కరువు పరిస్థితి గురించి, తుఫాను పరిస్థితి గురించి ఆలోచించేటప్పుడు ప్రతిపక్షనాయకులు ఆలోచనలు పార్టిపరంగా వుండకూడదని మనవి చేస్తున్నాను. ప్రతిపక్షనాయకులు కరువు పరిస్థితులపై మాట్లాడుతున్నప్పుడు రాష్ట్రప్రభుత్వమును హేళ్చరించుతున్న ధోరణిలో మాట్లాడినారు. తుఫాను, కరువుకు సంబంధించి ప్లాను గురించి పెట్టిన ఫండ్సు నుంచి యిచ్చినటువంటి ఎక్స్ గ్రేషియా మొత్తాలు గురించి కేంద్రానికి ఖర్చు పెట్టిన వివరాలు రాష్ట్రప్రభుత్వము అందించితేనే గాని ఫర్దర్‌గా ఎక్కౌంట్ రిలీజ్ కావడానికి వీలులేదనే పద్ధతి సరియైన పద్ధతి కాదని, యిది రాష్ట్రప్రభుత్వము తప్పుకాదని మనవి చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం ఎకౌంటెంట్ జనరల్‌ను ఆదేశించండి. ఎకౌంట్స్‌కి సంబంధించి రిపోర్టు తయారుచేసి యివ్వమని ఎకౌంటెంట్ జనరల్‌ని, ఆడిటరు జనరల్‌గాని రాష్ట్రప్రభుత్వము డబ్బు దుర్వినియోగం చేసిందని ఎక్కడా చెప్పలేదు. బాగారెడ్డిగారు చెప్పినది నిజమైతే-అది సరియైనది కాదని మనవి చేస్తున్నాను. కేంద్రప్రభుత్వము 80 కోట్ల రూపాయిలు మార్చి 31 లోగా ఖర్చు పెట్టగలరా అని ప్రశ్న వేశారు. తప్పక ఖర్చు పెడతామని నేను ఈ వేదిక నుంచి చెబుతున్నాను. ఎన్.ఆర్.ఇ.పి, ఆర్.ఎల్.ఇ.పి నిధులు పూర్తిగా వినియోగించబడలేదని వారు చెప్పారు. వీరందరకు ఉపాధి కల్పన గురించి గ్రామీణ పథకాలు అమలు జరిపి వారిని దరిద్ర రేఖనుంచి పైకి తీసుకుని రావడం గురించి ఈ కార్యక్రమాలు చేపడుతున్నాము. ఏ రాష్ట్రప్రభుత్వమైనా ఈ కార్యక్రమాల గురించి కేటాయించిన మొత్తాలు ఖర్చుపెట్టడం లేదంటే ఆ విషయం క్షమించరాని విషయం. ఈ రాష్ట్రప్రభుత్వము జిల్లాల వారిగా ఆ కార్యక్రమాలు అమలు పరిచేందుకు తక్షణ చర్యలు తీసుకుంటూ వున్నది అని మనవి చేస్తున్నాను. తెగిపోయిన చెరువులుమరమత్తులు చేయాలని వుంది. కొందరుగౌరవ సభ్యులు చెప్పినట్లు తెగిపోయిన చెరువులు, కుంటలు తక్షణమే మరమ్మత్తు చేసి వర్షా ధారముతో ఆధారపడినటువంటి చెరువుల లోను కుంటలలోను నీళ్లు నిలువ చేసుకోవలసిన అవసరం వుందని మనవి చేశారు. కొంతమంది గౌరవసభ్యులు ఇంటరెస్ట్ ఫ్రీలోను, వారు విత్తనాలు కొనడానికి అవకాశం కల్పించాలని చెప్పారు. కరువు ప్రాంతాలలోను తుఫాను ప్రాంతాలలోను విత్తనాలు సప్లయి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవడం జరిగింది.

గౌరవ సభ్యులు:— ప్రభుత్వము సప్లయి చేసిన విత్తనాలు సబ్-స్టాండర్డు విత్తనాలు అధ్యక్షా....

